
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
సపరివార పత్రిక
₹20
24.8.2018
కరెన్సీ రిలేషన్స్
SMYFRIENDS.COM



ఆశ్చర్యకరమైన బహుమతులను అందించే ఆషాఢం
GRT
JEWELLERS
Since 1964
GRT
ఆషాఢ ఆశ్చర్యం
ఈ ఆషాఢ సీజన్‌లో GRTలో మీరు కొనుగోలుచేసే
ఆభరణాలతో ఆశ్చర్యకరమైన బహుమతులను పొందండి!
మీరు ప్రేమించేవారి సంతోషాన్ని రెట్టింపు చేయండి.
ఈ కొనుగోలుపై
ఆషాడ బహుమతిని
పొందండి
నెక్లెస్, రెండు గాజులు, చెవి రింగులు,
ఉంగరం ఇవన్నీ కలిపి పై ధరలో.
మైమరిపించే
వజ్రాల
నెక్లెస్ సెట్
₹ 4,99,900*
₹25,000 ప్రత్యేక
తగ్గింపుని కూడా పొందండి
గ్రాండ్
డైమెండ్ సేల్
డైమెండ్లపై
15%
వరకు
తగ్గింపు*
Offer valid till 19.08.2018
GUNTUR
BRODIPET
Ph: 0863-221 1515
TIRUPATHI
PRAKASAM ROAD
Ph: 0877-228 1515
VISAKHAPATNAM
SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515
GAJUWAKA
Ph: 0891-257 1515
HYDERABAD
CHANDA NAGAR
Ph: 040-4020 1515
KUKATPALLY
Ph: 040-4025 1515
SOMAJIGUDA
Ph: 040-2333 1515
Tamil Nadu | Puducherry | Karnataka
Dubai | Singapore
Shop online at: www.oriana.com | mail@grtjewels.com



నా పెళ్లిని
అలంకరించింది
టిబిజడ్-ధ ఒరిజినల్
tbz®
The original since 1864
TRIBHOVANDAS BHIMJI ZAVERI
SHRIKANT ZAVERI GROUP
HYDERABAD: 70 GREENSLAND ROAD, PUNJAGUTTA. PH.: 040 3043 5001, MOGUL'S COURT, BASHEERBAGH. PH.: 040 3024 5001/2.
VIJAYAWADA: M. G. ROAD, OPP GATEWAY HOTEL, LABBIPET, PH.: 0866 307 5001.
AHMEDABAD | AURANGABAD | BHAVNAGAR | DHANBAD | GANDHIDHAM | INDORE | JAMSHEDPUR | KOCHI | KOLKATA
MUMBAI | NAGPUR | PATNA | PUNE | RAIPUR | RAJKOT | RANCHI | SURAT | UDAIPUR | VADODARA | VAPI
tbztheoriginal.com
TBZ-The Original's product range is also available online on
amazon.in
Flipkart
snapdeal



THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

చదువులో మర్మం

'చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ'అని ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపుడితో పలికాడు. ఐతే "చదువులలో మర్మమనగానేమి" అనే విషయాన్ని గురించి మనమిప్పుడు తెల్సుకుందాం. చదువుల తల్లి సరస్వతీదేవి. ఈ దేవి తెల్లనిచీరను ధరిస్తుంది. ఇది సత్త్వగుణానికి ప్రతీక.

ఈ దేవి ఒక హస్తమందు పుస్తకాన్ని మరొక హస్తంలో వీణను ధరిస్తుంది కనుక వీణాపాణి అని సరస్వతికి పేరు.వీణ ఓంకారనాదానికి ప్రతీక. పుస్తకం ఆత్మజ్ఞానానికి ప్రతీక. కనుక సాధకుడు సత్త్వగుణాన్ని సముపార్జించుకుని, ఓంకారోపాసన ద్వారా ఆత్మజ్ఞానాన్ని ఆర్జించుటయే చదువులలోని మర్మమని స్పష్టమవుతోంది.

గణపతిది ఏనుగు తల. ఇది బుద్ధిశక్తికి ప్రతీక. గణపతికి చెవులు చేటల్లా పెద్దవిగా వుంటాయి. ఇది శ్రవణాసక్తిని సూచిస్తుంది.

గణనాథుని వాహనం ఎలుక. ఇది మనస్సు యొక్క నియంత్రణను సూచిస్తుంది. కనుక సాధకుడు బుద్ధిశక్తిని పెంపొందించుకుని, గురూపదేశ వాక్యములను బాగా శ్రవణమొనర్చి, మనస్సును నిగ్రహించి, మోక్ష సామ్రాజ్యాన్ని సాధించడమే చదువులలోని మర్మమని గ్రహించాలి.

గరుత్మంతుడు విష్ణుమూర్తికి వాహనం.శేషుడు విష్ణుమూర్తికి శయ్య. లక్ష్మీదేవి విష్ణుమూర్తియొక్క వక్షస్థలంలో నివసిస్తుంది. విషయవాసనలనే సర్పాలను భక్షించేవాడు గరుత్మంతుడు.

మనస్సనే శయ్యయే ఆదిశేషుడు.మోక్ష సామ్రాజ్యమే లక్ష్మీదేవి. కనుక సాధకుడు విషయవాసనలను వశింపచేసి, మనస్సును నిస్సంకల్పస్థితియనే శయ్యయందు శయనింపజేసినప్పుడే మోక్షసామ్రాజ్యాన్ని వరించగలరని తెలుస్తుంది.

ఇదే చదువులలోని మర్మం.

స్వామి హంసానంద



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్

వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 35 | 24.8.2018 | సంచిక 8

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Success is a lousy teacher



ముఖచిత్రం : నేహాశర్మ

Courtesy : MAXIM

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు

E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076

విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad

Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ అనూస్‌లో....


www.anoos.com

నా పేరు సుధా జైన్. వయసు 35 సం॥లు. ఈ వయసులో కూడ నా స్కిన్ ఏ మచ్చలు, గీతలు లేకుండా మంచి కండిషన్‌లో ఉంది. కాని వయసుతో కూడిన మార్పుల వల్ల అనుకుంటా నా చర్మం మెరుపు లేకుండా డల్‌గా అనిపించడం మొదలయింది. ఎలాంటి క్రీమ్స్ వాడటం ఇష్టం లేకపోవడం వలన నేను డెర్మటాలజిస్ట్ వద్దకు కూడ వెళ్ళలేదు. ఆ సమయంలోనే నా ఫ్రెండ్ నాకు అనూస్ గురించి చెప్పింది. డెర్మటాలజికల్ మరియు కాస్మెటిక్ ట్రీట్‌మెంట్స్‌తో పాటు నేచురల్ ట్రీట్‌మెంట్స్ కూడ అనూస్‌లో ఉన్నాయని తెలిసింది. నా ఫ్రెండ్ అనూస్‌లో హెయిర్ రిమూవల్, స్కిన్ ట్రీట్‌మెంట్స్ తీసుకోవడమేకాక వాటివల్ల వచ్చిన ఫలితాలు చూసి కంప్లీట్ మేకోవర్ కూడ తీసుకుంది. ఆరు నెలల్లో తనలో వచ్చిన మార్పు, కాన్ఫిడెన్స్ చూసి నాకర్థమయింది, ఇక నా అనుమానం పటాపంచలయింది. అంతే వెంటనే అనూస్‌కి వెళ్ళాను. అక్కడి డాక్టర్ నా చర్మాన్ని ఎనలైజ్ చేసి, నా స్కిన్ గురించిన ప్రతి చిన్న విషయాన్ని చక్కగా వివరించడంతో అనూస్‌లో స్కిన్ ట్రీట్‌మెంట్ తీసుకుందామని నిర్ణయించుకున్నాను. నేను జస్ట్ నా అందం గురించి ఆలోచన మొదలు పెట్టిన సమయంలో అనూస్‌కి వెళ్ళడం జరిగింది. ఏ కెమికల్స్ లేని అనూస్ ట్రీట్‌మెంట్‌తో ఒక్క సిట్టింగ్‌లోనే నా స్కిన్‌లో వస్తున్న గ్లో గమనించాను, అదే కాకుండా అనూస్ నేచురల్ స్కిన్ ట్రీట్‌మెంట్‌తో మంచి హెల్తీ స్కిన్ నా సొంతమయింది. ట్రీట్‌మెంట్ మాత్రమే కాకుండా అనూస్‌లో నాకు


సుధా జైన్
మిసెస్.ఇండియా ఏషియా పసిఫిక్,
అనూస్ క్లయింట్

రికమెండ్ చేసిన వేగన్ డైట్ మరియు హోమ్ కేర్ టిప్స్ ఇవన్నీ నాకు పై చర్మమే కాక ఇంటర్నల్‌గా నేను ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడ్డాయి. అలా నేను అనూస్‌కి వెళ్ళినప్పుడు **"అనూస్ L&W ఫేస్ మాస్క్"** ప్రేమలో పడ్డాను. నాకు నేచురల్ ప్రొడక్ట్స్ అంటే చాల ఇష్టం. నేను ఇతర ప్రొడక్ట్స్ చాల వాడాను, కాని ఇలా ఆల్ ఇన్ వన్ ప్రొడక్ట్‌ను మొట్టమొదటిసారి చూశాను. అనూస్‌లో ట్రీట్‌మెంట్ తీసుకొని నాకు నచ్చిన తరువాత హోమ్ కేర్ ప్రొడక్ట్‌గా ఈ **"అనూస్ L&W ఫేస్ మాస్క్"**ని సజెస్ట్ చేశారు. ఈ ప్రొడక్ట్ వాడుతున్న కొద్దీ ఇది ఎంత బాగా చర్మాన్ని మెయిన్‌టెన్ చేస్తోందో అర్థమయింది. ప్రతి హాలీడేస్‌లో ఒకసారి నేను టూర్‌కి వెళ్ళి రాగానే నా స్కిన్ డ్యామేజ్ అయ్యేది. కాని ఈసారి అలా కాలేదు సరికదా, చర్మంలో కొద్దిగా వచ్చిన మార్పు మరియు సన్ ట్యాన్ కూడ వారంలో మామూలుగా అయిపోయింది. ఈ ప్యాక్‌కు ఎక్కువ సమయం కూడ వెచ్చించనవసరం లేదు. ఉదయం స్నానానికి వెళ్ళేముందు ముఖం, మెడ, చేతులకు ప్యాక్ పెట్టుకొని 10 ని॥ల తరువాత కడిగేసుకొని స్నానం చేస్తే సరిపోతుంది. ఈ మాస్క్ వాడిన తరువాత ఇదివరకు రెగ్యులర్‌గా చేసుకొనే ఫేషియల్స్ కూడ అవసరం లేదని నాకు అనిపించింది అంతేకాక సీజనల్ వైజ్‌గా ప్రొడక్ట్స్‌ని మార్చే అవసరం కూడ లేదిప్పుడు. ఇది pH బ్యాలెన్స్‌ను సరిచేసి చర్మాన్ని ఆయా కాలానికి తగినట్లుగా ఉంచుతోంది. అనూస్‌లో నాకు టాప్ మోస్ట్‌గా నచ్చిన ప్రొడక్ట్ **"అనూస్ L&W ఫేస్ మాస్క్"** ఇపుడు నేను హెల్తీ అండ్ హ్యాపీగా అనూస్ ప్రేమలో పడ్డాను. థాంక్స్ టు అనూస్...**మీ సుధా జైన్.**

బ్యూటీ పార్లర్‌కు తరుచుగా వెళ్ళే కొరత తీరుస్తుంది.

- పిగ్మెంటేషన్ తగ్గిస్తుంది.
- సన్ ట్యాన్‌ను తొలగిస్తుంది.
- డెడ్ సెల్స్‌ను రిమూవ్ చేస్తుంది.
- స్కిన్‌లో ఫెరెనెస్ పెరుగుతుంది.
- ముడతలను తగ్గిస్తుంది.
- అండర్ ఐ డార్క్ సర్కిల్స్ తగ్గిస్తుంది.
- అండర్ ఆర్మ్ డార్క్‌నెస్ తగ్గిస్తుంది.
- చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది.

- రెగ్యులర్‌గా వాడవచ్చు.
- నీటిలో కలిపి పెట్టవచ్చు.
- రోజ్ వాటర్‌లో కలిపి పెట్టవచ్చు.
- స్క్రబ్‌లా వాడవచ్చు.
- ప్యాక్‌లా వాడవచ్చు.
- బాడీ మాస్క్‌లా వాడవచ్చు.
- ఏ స్కిన్ బ్యూటీ సమస్యకయినా వాడవచ్చు.
- కావాల్సిన రిజల్ట్స్ కోసం రెగ్యులర్‌గా వాడండి.



Black Xpert URL : https://www.youtube.com/watch?v=JIuUHIbfGxk&t=16s

Henna URL : https://www.youtube.com/watch?v=A0uyzQHlukg&t=3s

మా సేవలకై మీ ప్రశ్నలను ఈ నంబరుపై 99596 16106 సంప్రదించండి - అనూస్ సిస్టర్స్

అనూస్ వీడియోస్‌కై మీ వాట్సప్ నంబరును ఈ 91000 34054 కు షేర్ చేయండి, ఆన్‌లైన్‌లో కొనాలంటే www.anoos.com

అనూస్ హెర్బల్ ప్రొడక్ట్స్ మీ దగ్గరలోని సూపర్ మార్కెట్స్‌లోగాని, షాపులోగాని పొందాలంటే, పదే పదే అడిగి ఒత్తిడి పెంచండి.

ANOO'S
SALON & CLINIC Since 1982
TELANGANA | ANDHRAPRADESH
KARNATAKA | USA

Watch Anoo's Programme
Every Saturday in STAR MAA at 7.30 AM
Every Saturday in HMTV at 1.30 PM.
Every Saturday in CVR Health at 2.30 PM.
Every Saturday in V6 at 3.30 PM

Services & International Beauty School Courses: 99596 16106
Product Enquiries: 9100034054



సాక్షి

10.8.2018

మాతృదేవోభవ

అన్నయ్యా- నమస్తే.

జీవితమంటే ఇద్దరు తల్లుల మధ్య జరిగే ప్రయాణం. ఒకరు కన్నతల్లి... తొమ్మిది నెలలు మోస్తుంది.

లోపల వున్నంతవరకూ తల్లి పీల్చిన గాలీ, ఆహారమే గర్భస్థ శిశువుని బ్రతికిస్తుంది. బొడ్డుకోసిన మరుక్షణమే బిడ్డ సర్వస్వతంత్రుడు అవుతాడు. తన గాలి తనే పీల్చుకోవాలి. తన ఆహారం తనే అరిగించుకోవాలి.

భూమ్మీద (భూమితల్లి/ నేలతల్లి) మీద పడ్డ మరుక్షణంనించీ, కన్నతల్లి బిడ్డని సాకడం మొదలెడుతుంది. ఎన్ని నిద్రలేని రాత్రులు గడుపుతుందో.

అనుక్షణం కాపాడుతూ పెంచి పెద్ద చేస్తుంది. చేసిన తప్పులే మళ్ళీ మళ్ళీ చేసినా, ఓర్పుతో క్షమిస్తుందేగానీ, బిడ్డని ఉపేక్షించదు. ఆ కన్నతల్లిని మించిన దైవం ఎవ్వరూ?

కన్నతల్లి కడుపులోంచి బయటపడ్డ బిడ్డ, ప్రకృతి ఒడిలో పెరిగి పెరిగి సర్వం నేర్చుకుంటుంది. బ్రతుకుని 'సమకూర్చు'కుంటుంది.

తొంభైయేళ్ళో, నూరేళ్ళో ఈ భూమి మీద ప్రకృతి ఒడిలో పెరిగి, ఆ తర్వాత నేలతల్లి ఒడిలోకి వెళ్ళిపోతుంది.

కన్నతల్లి ఒడిలోంచి బయటికొచ్చాక మళ్ళీ లోపలికి పోలేము.

నేలతల్లి ఒడిలోకి వెళ్ళిపోయాక మళ్ళీ బయటికి రాలేము.

నేలతల్లి ఒడిలోకి చేరింది కన్నతల్లి అయితే? ఆ బాధ భరించలేము.

కన్నతల్లి ఉన్నంతకాలం అన్నలూ, తమ్ముళ్ళూ, అక్కలూ, చెల్లెళ్ళూ, అందరికీ ఓ 'పాశం' ఉంటుంది.

ఆ తల్లి పేగు తెగిపోగానే ఎవరికి వారే యమునాతీరే.

అసలు మనకీ సృష్టిని పరిచయం చేసిందే తల్లి కదా!

అన్నయ్యా,

అమ్మ 'వెళ్ళిపోవడం' మీకు ఎంత బాధ కలిగించి వుంటుందో నాకు తెలుసు. నేనూ ఒకప్పుడు ఆ పరిస్థితిలోనే వున్నాను.

సృష్టిలోని ఏ ఓదార్పులూ ఆ బాధని పోగొట్టలేవు. కానీ, ఒక్కటిమాత్రం నిజం. ఈ లోకంలోకి మనం కేవలం అతిథులుగా వచ్చాం.

అమ్మ 'పుట్టింటికి' వెళ్ళిపోయింది. దేవుడుండేది ఆ పుట్టింటిలోనే.

అక్కడనించి అమ్మ ఎల్లప్పుడూ మిమ్మల్ని దీవిస్తూనే వుంటుంది.

"చిరుగాలిగా మారి
జనని సీతారావమ్మ
మీకు దీవెనిస్తోందీ
ఆలకించవమ్మా"

మీరు ఆ 'అమ్మ' తీపిగురుతు. అందుకే చల్లగా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వుండాలనీ, ఈ బాధ అనే మబ్బు తొలిగిపోవాలనీ కోరుకుంటూ

మీ
భువనచంద్ర చెన్నై

వచ్చేవారం స్పెషల్

వరలక్ష్మి వ్రతం

ఇది మంచి సమయం



16.8.2018 నుండి 22.8.2018 వరకు శ్రీ విలంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణమాసం, శుక్లపక్షం.

16.8.2018 గురువారం
తిథి: షష్ఠి రా. 1.02 వరకు
నక్షత్రం: చిత్త మ. 3.48 వరకు
వర్జ్యం: రా. 9.29-11.07 వరకు
దుర్ముహూర్తం: ప. 10.00-10.51 వరకు. మ. 3.08-3.59 వరకు
రాహుకాలం: మ. 1.45-3.20 వరకు
మంచి సమయం: ఉ.6.00-7.50 వరకు
సూర్యోదయం: 5.47కి
సూర్యాస్తమయం: 6.26కి

17.8.2018 శుక్రవారం
తిథి: సప్తమి రా. 1.01 వరకు
నక్షత్రం: స్వాతి సా. 4.11 వరకు
వర్జ్యం: రా. 10.04-11.45 వరకు
దుర్ముహూర్తం: ప.8.19 నుండి 9.10 వరకు. మ. 12.35-1.36 వరకు
రాహుకాలం: మ. 1.45-3.20 వరకు
మంచి సమయం: ప. 11.05 నుండి 12.00 వరకు
సూర్యోదయం: 5.48కి
సూర్యాస్తమయం: 6.26కి

18.8.2018 శనివారం
తిథి: అష్టమి రా. 1.47 వరకు
నక్షత్రం: విశాఖ సా. 5.21 వరకు
వర్జ్యం: రా. 9.39-11.22 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5.45-7.27 వరకు
రాహుకాలం: ప. 8.58 నుండి 10.33 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.48కి
సూర్యాస్తమయం: 6.25కి

19.8.2018 ఆదివారం
తిథి: నవమి రా. 3.15 వరకు
నక్షత్రం: అనూరాధ సా. 7.13 వరకు
వర్జ్యం: రా. 1.23-3.09 వరకు
దుర్ముహూర్తం: సా.4.50-5.41 వరకు
రాహుకాలం: సా. 4.55 నుండి 6.32 వరకు
మంచి సమయం: ప. 8.00 నుండి 12.00 వరకు
సూర్యోదయం: 5.49కి
సూర్యాస్తమయం: 6.25కి

20.8.2018 సోమవారం
తిథి: దశమి తె. 5.17 వరకు
నక్షత్రం: జ్యేష్ఠ రా. 9.41 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : మ. 12.34 నుండి 1.25 వరకు. మ. 3.07-3.58 వరకు
రాహుకాలం: ఉ. 7.23 నుండి 8.58 వరకు
మంచి సమయం: ప. 10.00 నుండి 11.05 వరకు
సూర్యోదయం: 5.49కి
సూర్యాస్తమయం: 6.24కి

21.8.2018 మంగళవారం
తిథి: ఏకాదశి పూర్తి
నక్షత్రం: మూల రా. 12.33 వరకు
వర్జ్యం: ఉ. 6.38 నుండి 8.26 వరకు. రా. 10.45 నుండి 12.33 వరకు
దుర్ముహూర్తం: ప. 8.18-9.09 వరకు రా. 11.00-11.51 వరకు
రాహుకాలం: మ. 3.19-4.54 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.49కి
సూర్యాస్తమయం: 6.23కి

22.8.2018 బుధవారం
తిథి : ఏకాదశి ఉ. 7.41 వరకు
నక్షత్రం: పూర్వాషాఢ రా. 3.39 వరకు
వర్జ్యం: ప. 11.23 నుండి 1.11 వరకు
దుర్ముహూర్తం : ప. 11.43 నుండి 12.34 వరకు
రాహుకాలం: మ. 12.09-1.45 వరకు
మంచి సమయం: ఉ. 7.50 నుండి 8.55 వరకు
సూర్యోదయం: 5.49కి
సూర్యాస్తమయం: 6.23కి

* మీ ప్రతిభకు సలామ్.

ఫ్యాటీ లివర్

ఫ్యాటీ లివర్ (కొవ్వు చేరిన కాలేయం) అనేది కాలేయపు కణాల్లో భారీస్థాయిలో ట్రైగ్లిసెరైడ్స్ పేరుకుపోయేటటువంటి, తిరిగి సరిచేయదగిన ఒక పరిస్థితి. అసాధారణ కాలేయ రక్తపరీక్షలు చేయించేందుకు దారి తీసే అత్యంత సాధారణ కారణాల్లో ఇది ఒకటి.

కొవ్వుల నిర్వహణలో కాలేయం ఎంతో చురుగ్గా ఉంటుంది. అది లిపొప్రొటీన్ల (కొవ్వులు)ను రక్తం నుంచి స్వీకరిస్తుంది మరియు వాటిపై పని చేసి విభిన్న రూపంలో వాటిని స్రవిస్తుంది. కాలేయం కూడా కొవ్వుల్ని తయారుచేసి, కరిగిస్తుంది. ఈ చర్యల్లో మిగిలిన కొవ్వు బిందువులు కాలేయంలో పేరుకుపోతాయి.


సాధారణంగా ఫ్యాటీ లివర్ అనేది స్థూలకాయుల్లో లేదా టైప్ 2 (అడల్ట్ ఆన్‌సెట్) మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో చోటు చేసుకుంటుంది. ఫ్యాటీ లివర్ లో అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇన్సులిన్ నిరోధకత. శరీరం బరువు లేదా వయస్సు పెరుగుతున్న కొద్దీ లేదా కుటుంబంలో టైప్ 2 మధుమేహం పూర్వచరిత్ర ఉంటే ఇన్సులిన్‌కు శరీరం స్పందించే స్థాయి తగ్గుతూ ఉంటుంది. పొత్తి కడుపు చుట్టూరా అధిక కొవ్వు కలిగిన వారు, పొత్తికడుపు గాకుండా ఇతర ప్రాంతాల్లో కొవ్వు కలిగిన వారితో పోలిస్తే ఇన్సులిన్ నిరోధకత కలిగి ఉండేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ తగ్గడంతో, బ్లడ్ షుగర్‌ను నియంత్రించేందుకు శరీరం మరింత ఇన్సులిన్‌ను తయారు చేయాల్సి వస్తుంది. బ్లడ్ ఇన్సులిన్ అధిక స్థాయిలు బ్లడ్ ప్రెషర్ పెరిగేందుకు, ట్రైగ్లిసెరైడ్స్ అధికమయ్యేందుకు మరియు ఫ్యాటీ లివర్‌కు కారణమవుతాయి. పరిమితికి మించి ఆల్కహాల్ తాగడం కూడా ఫ్యాటీ లివర్‌కు కారణమవుతుంది.

కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం అనేది చాలా సందర్భాల్లో హానికరం ఏమీ కాదు. కానీ కొన్ని సందర్భాల్లో మాత్రం దాంతో పాటుగా పెరిగిపోయే కాలేయ వాపు కూడా చోటు చేసుకుంటుంది. దీన్నే స్టెటోహెపటైటిస్‌గా వ్యవహరిస్తుంటారు.

స్థూలకాయం అనేది సాధరణ ముప్పు అంశం. స్థూలకాయులైన వయోజనుల్లో మూడింట రెండు వంతుల మంది, స్థూలకాయులైన పిల్లల్లో సగం మంది ఫ్యాటీ లివర్‌ను కలిగి ఉన్నట్లు అంచనా. గత రెండు దశాబ్దాలుగా స్థూలకాయం ఉనికి పెరిగిపోతూ ఉండడంతో, ఫ్యాటీ లివర్ కలిగి ఉన్న వ్యక్తుల సంఖ్య కూడా పెరుగుతూ వచ్చింది. (వయోజనుల్లో ఇది 20% దాకా ఉంది).

ఫ్యాటీ లివర్ కలిగి ఉన్న వారిలో అత్యధికులు ఎలాంటి లక్షణాలను బహిర్గతం చేయరు. కాలేయం గనుక పెద్దదైతే, నొప్పి లేదా పొత్తికడుపు కుడిపై భాగంలో కొద్దిపాటి మంట ఉంటుంది. ఎస్‌జీపీటీ లేదా ఎస్‌జీఓటీ (ఏఎల్‌టీ మరియు ఏఎస్‌టీగా కూడా వ్యవహరితం) లివర్ బ్లడ్ టెస్ట్‌లు పొత్తికడుపు అల్ట్రాసౌండ్ ద్వారా దీన్ని ధ్రువీకరించుకోవచ్చు. ఫ్యాటీ లివర్ ఉన్న పక్షంలో కాలేయం ఎకోజెనిక్ (అల్ట్రాసౌండ్ శబ్దాలకు స్పందించే తీరు) అని మరియు కాలేయం పెద్దగా ఉందని ఈ పరీక్షల్లో వెల్లడవుతుంది. పరిమితికి మించిన కాలేయ కొవ్వును సీటీ స్కాన్ ద్వారా కూడా గుర్తించవచ్చు. సీటీ స్కా న్ ద్వారా కాలేయ కొవ్వు పరిమాణాన్ని కూడా అంచనా వేయవచ్చు.

ఫ్యాటీ లివర్ ఉన్న వారిలో 80% మందిలో ఎలాంటి తీవ్ర సమస్యలు కానరావు. వారు గనుక బరువు తగ్గించుకుంటే మరియు తీసుకునే ఆల్కహాల్‌ను తగ్గించుకుంటే కొవ్వు తొలగిపోతుంది మరియు కాలేయం సాధారణ స్థితికి చేరుకుంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో 10-20% మంది మాత్రం మరింత తీవ్రమైన సమస్యల (స్టెటోహెపటైటిస్, నాన్ ఆల్కహాలిక్ స్టెటోహెపటైటిస్ లేదా ఎన్ఏఎస్‌హెచ్)కు గురయ్యే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో ఈ విధమైన ఫ్యాటీ లివర్ సమస్యలు సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లేదా అరుదుగా లివర్ కేన్సర్‌కు దారితీసే అవకాశం ఉంది.



చాలా సందర్భాల్లో స్క్రీనింగ్ ద్వారా మరియు అబ్‌నార్మల్ లివర్ ఫంక్షన్ టెస్ట్స్ (ఎలివేటెడ్ ఎస్‌జీపీటీ మరియు ఎస్‌జీఓటీ) ద్వారా దీన్ని గుర్తించవచ్చు. మరీ ముఖ్యంగా స్థూలకాయుల్లో, ఎలివేటెడ్ లివర్ ఎంజైమ్‌లు గనుక 6 నెలలకు మించి ఉంటే, ఒక వ్యక్తి సాధారణ, హానికరం కాని రూపంలోని ఫ్యాటీ లివర్ (స్టెటోసిస్)ను కలిగి ఉన్నారా లేదా అత్యంత తీవ్ర రూపాన్ని (నాన్ ఆల్కహాలిక్ స్టెటోహెపటైటిస్, ఎన్ఏ ఎస్‌హెచ్)ను కలిగిఉన్నాడా అనేది నిర్ధారించుకునేందుకు లివర్ బయాప్సీ ఏకైక మార్గం. అయితే ఇది చికిత్సను మాత్రం ప్రభావితం చేయదు. ఫైబ్రోస్కాన్ చేయడం ద్వారా జరిగిన కాలేయ నష్టం పరిమాణం అంటే ఫైబ్రోసిస్ భాగం ఎంతనో గుర్తించేందుకు వీలవుతుంది. ఈ సమాచారం ఆ వ్యక్తి ఆరోగ్యపరిస్థితిని అంచనా వేసేందుకు తోడ్పడుతుంది.



Dr. E. Ramanjaneyulu
Consultant Gastroenterologist
& Hepatologist
స్టార్ హాస్పిటల్స్, రోడ్ నెం.10,
బంజారాహిల్స్, హైదరాబాద్.

ఫ్యాటీలివర్‌తో ఉన్న వ్యక్తులు గనుక స్థూలకాయులైతే వారు బరువు తగ్గాలి. బరువు తగ్గే కార్యక్రమానికి వ్యాయామాన్ని జోడించుకుంటే ప్రయోజనం లభిస్తుంది. బరువు తగ్గడం గనుక మొదలైతే, బరువు తగ్గేందుకు ఏ విధమైన డైట్ తీసుకుంటున్నారనేది ఇక అంత ముఖ్యం కాదు. నిజానికి ఫ్యాటీ లివర్‌కు హై ఇన్సులిన్ స్థాయిలకు కారణమయ్యే అధిక పిండిపదార్థాల డైట్ దారి తీస్తుంది.

విటమిన్ ఇ వంటి, యాంటీఆక్సిడెంట్స్ లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది. టైప్ 2 మధుమేహంలో ఉపయోగించే మెట్‌ఫార్మిన్, పియోగ్లిటాజోన్ వంటి చికిత్సలు ఆశాజనకపూర్వకమే అయినప్పటికీ, మధుమేహం లేని వ్యక్తుల్లో వాటిని ఉపయోగించకూడదు.

ఫ్యాటీ లివర్ అనేది ఇంతకు ముందు పేర్కొన్నట్లుగా సరిదిద్దుకోగల పరిస్థితి. కానీ ఇది తీవ్రరూపంలో (నాన్ ఆల్కహాలిక్ స్టెటోహెపటైటిస్, ఎన్ఏఎస్‌హెచ్) ఉన్న వారు మాత్రం దీర్ఘకాలంలో తీవ్రమైన కాలేయ నష్టానికి గురయ్యే అవకాశం ఉంటుంది. స్థూలకాయుల్లో ఇది మరెక్కువగా ఉంటుంది. అయితే ఇది నెమ్మదిగా జరిగే ప్రక్రియ.

అలాంటి వారు ఏవైనా సమస్యలు ఉంటే వాటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలి.

పౌరసత్వ సమస్యలు

ఒక కొత్తదేశం ఏర్పడే సమయంలో పలురకాల సమస్యలు వుండటం సహజం. అయితే ఒక దేశంగా రూపుదిద్దుకోగానే ఆ దేశనాయకులు తమ జాతి పురిటి సమస్యలను చక్కదిద్దుకునే ప్రయత్నం చేస్తారు. అవి త్వరగా పరిష్కరించుకోకపోతే ఆ సమస్యలు ముదిరి దీర్ఘకాలసమస్యలుగా, జాతికి తలనొప్పులుగా మారతాయి. ఇది అన్నిదేశాలకు వర్తించే విషయం.

కాని మన దేశం ఏమిటో స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు దాటినా ఇంకా ఆనాటి సమస్యలతో సతమతమవుతూనేవున్నది.ఆ సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలమౌతున్నాయి.

తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాడు ప్రదర్శించిన ఉదారవాదం వల్లనో, సమస్యలను మొగ్గలోనే తుంచివేసే ప్రయత్నంచెయ్యనందునో-

భారతదేశం 72వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే సమయాన ఆనాటి సమస్యల గురించి జాతి మాట్లాడుకోవాల్సిన పరిస్థితి మనది.

ఏ దేశమైనా ముందుగా సరిహద్దులను చక్కబెట్టుకుని జాగ్రత్తపడుతుంది. తమ దేశంలో పౌరసత్వం ఎవరికి ఎలా ఇవ్వాలో నియమనిబంధనలు ఏర్పరచుకుంటుంది. కాని మనదేశంలో ఆ పౌరసత్వం అంశం ఇప్పటికీ స్థిరమవలేదు.

అందుకే ఇప్పుడు రెండు సరిహద్దు రాష్ట్రాలలో పౌరసత్వ అంశం కొత్తగా తెరమీదకు వచ్చింది.

అస్సాంలో పౌరసత్వ ప్రశ్న

ఈశాన్యభారతదేశంలోని అస్సాంలో, ఉత్తర భారతదేశంలోని జమ్మూ-కాశ్మీర్‌లోనూ పౌరసత్వ అంశం సుప్రీమ్‌కోర్టు ముంగిట నిలిచింది.

ఆ రెండు ప్రాంతాల పౌరసత్వ అంశం మీద సుప్రీమ్‌కోర్ట్ తుది తీర్పు ఇవ్వాల్సివుంది.

అయితే ఆ అంశంమీద తుది తీర్పు రాకుండానే ఆ సమస్యను రాజకీయంగా, తమ తమ ఓటుబ్యాంక్‌లకు అనుకూలంగా మలచుకునే యత్నంలో రాజకీయపార్టీలు ఉన్నాయి. పౌరసత్వ అంశం జాతీయ ప్రాధాన్యతాఅంశమని అది రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అంశమని పార్టీల నేతలు భావించకపోవటం దురదృష్టం.

జమ్మూ-కాశ్మీర్‌కి సంబంధించిన పౌరసత్వ అంశాన్ని అసలు కోర్టు పరిశీలించటానికేవీలులేదంటూ ఆ రాష్ట్రంలోనిపార్టీలు బంద్‌కి పిలుపునిచ్చి ప్రజాజీవితాన్ని స్తంభింపచేస్తున్నాయి.

అస్సాం రాష్ట్రంలో భారతీయ పౌరులెవరో తేల్చేందుకు నేషనల్ రిజిష్టర్ ఆఫ్ సిటిజన్ (ఎన్.ఆర్.సి) తయారుచేసి, విదేశీయులను గుర్తించాల్సిందిగా సుప్రీమ్‌కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఆ ఉత్తర్వులను పురస్కరించుకుని నియమించబడిన ఎన్.ఆర్.సి. అస్సాం భారతీయ పౌరజాబితా తయారుచేసి 40 లక్షలమంది అక్రమ విదేశీ వలసదారులు వున్నారని తేల్చింది.

ఈ అక్రమ వలసదారుల గొడవ ఈనాటిది కాదు. 1947లో దేశవిభజన జరిగినప్పటినుండి ఈ సమస్య భారత్‌ని వేధిస్తున్నది.

దేశవిభజన జరగకముందు నేటి బంగ్లాదేశ్ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగమే. ఆ తర్వాత దేశవిభజనతో తూర్పు పాకిస్తాన్‌గా ఏర్పడింది. భాష, సంస్కృతిపరంగా వారు బెంగాలీలే అయినా 1947 ఆగష్టు 15 తర్వాత వారు పాకిస్తానీయులయ్యారు. హఠాత్తుగా జరిగిన దేశ విభజన, ఆపైన జరిగిన హిందూ-ముస్లిమ్ మత కల్లోలాలతో ఎవరు ఏ గ్రామంనుండి వచ్చి అస్సాంలో స్థిరపడ్డారో అందులో ఎవరు పాకిస్తానీ ప్రియులో తెలుసుకునేందుకు వీలులేకపోయింది.

నాటి తూర్పు పాకిస్తాన్‌కి చుట్టూ భారతదేశం ఉంటుంది. బెంగాల్, అస్సాం రాష్ట్రాలతో వున్న సరిహద్దులలోనూ స్పష్టత కరువైంది. సరిహద్దు భద్రతా దళాలకు కూడా పూర్తిగా అంతుచిక్కని సరిహద్దు ప్రాంతాలు ఉన్నాయి.

భారత్‌లో లభించే ఉపాధి అవకాశాలకోసం నాటి తూర్పుపాకిస్తాన్ నుండిఅక్రమ వలసలు జరిగేవి. ఆ సమయంలో వలసదారుల సంఖ్య తక్కువే.

అయితే 1971 యుద్ధసమయంలో పాకిస్తానీ సైనికులు తూర్పు పాకిస్తాన్‌లో బెంగాలీలమీద చేసిన దయనీయదాడులు తట్టుకోలేక లక్షలాదిమంది భారత్ భూభాగంలోకి కాందిశీకులుగా వచ్చారు.

అలా వచ్చినవారు యుద్ధం ముగిసి బంగ్లాదేశ్ అనే కొత్త దేశం ఏర్పడిన తర్వాత వెనక్కివెళ్ళాల్సింది. కాని అలా వెళ్ళకపోవటమేకాక మరెందరో తమ వారిని అక్రమంగా భారత్‌లోకి తీసుకువచ్చారు. వారంతా బెంగాలీ ముస్లిమ్‌లు.

వీరిరాకమీద అదుపు లేకుండాపోయింది. ఫలితంగా అస్సాంలో బెంగాలీ భాష, ముస్లిమ్‌లది పైచేయిగా మారడం మొదలైంది. బంగ్లాదేశ్ సరిహద్దు జిల్లాలుగా వున్నవన్నీ అక్రమవలసదారులతో నిండిపోయాయి. వారిని ఓటుబ్యాంక్‌గా వాడుకునేందుకు నాటి ప్రభుత్వం వారికి ఓటర్ కార్డుతో సహా ఇతర గుర్తింపుకార్డులన్నీ ఇచ్చింది.

ఇది అస్సామీ భాషకు,సంస్కృతికి చేటుగా మారిందని వారందరినీ వెనక్కిపంపాలని విద్యార్థి ఉద్యమం మొదలైంది. దశాబ్దంపాటు జరిగిన హింసాత్మక ఉద్యమంలోనుండి, విద్యార్థి నాయకులు అస్సాం గణతంత్రపరిషత్ (ఎ.జి.పి) అనే పార్టీ స్థాపకులు అయి,అస్సాంలో అధికారంలోకి వచ్చారుకూడా.

నాటినుండి వారు అక్రమవలసదారులను బయటకు పంపే డిమాండ్ చేస్తున్నా అది నెరవేరలేదు.

ఎ.జి.పి. పార్టీ కనుమరుగైనా అది రేకెత్తిన అంశం నిలిచివుంది. విదేశీయుల చొరబాటు అనేది నిజమని గణాంకాలు నిరూపిస్తున్నాయి.

అస్సాం మాట్లాడేవారి సంఖ్య, హిందూ జనాభా తగ్గటం మొదలై అస్సామీల జనాభా యాభై శాతానికి తగ్గింది. సరిహద్దుజిల్లాలలో ముస్లిమ్‌ల సంఖ్య యాభై శాతానికి చేరటం మొదలైంది.

సరిహద్దుజిల్లాల్లోని అక్రమ వలసదారుల మీద అదుపు లేదు. ప్రభుత్వంమాటకన్నా మత పెద్దలపెత్తనం పెరిగింది.

అక్రమ వలసదారులతోపాటు ఇస్లామిక్ ఉగ్రవాదులు ప్రవేశించారు.

అస్సాంను ఆనుకునివున్న బంగ్లాదేశ్ భూభాగంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద శిక్షణా కేంద్రాలు పనిచేస్తున్నాయి. పాకిస్తాన్‌లో ముద్రించిన భారత కరెన్సీ బంగ్లా



> దేశాభివృద్ధిలో ఎగుమతిదారులది కీలకపాత్ర...వారు లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలకు విస్తరించాలి.
> -సురేష్ ప్రభు, కేంద్రమంత్రి

దేశ్ ద్వారా భారత్‌లోకి తెస్తున్నారు. దేశ ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలను సవాలుచేసే స్థాయికి అక్రమవలసలు పెరిగాయి. ఈ అంశంమీద సుప్రీమ్‌కోర్టును ఆశ్రయించగా ఎన్.సి.ఆర్. తయారీకి సుప్రీమ్‌కోర్టు ఆదేశించింది. మొత్తంమీద ఎన్.సి.ఆర్. తయారీకి 32 ఏళ్ళు పట్టింది.

కోటికిపైగా అక్రమవలసదారులు వుంటారన్నది అంచనా నుండి పలురకాలుగా రాయితీలు ఇచ్చి చివరికి 40 లక్షల మందిని విదేశీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ జాబితామీద సుప్రీమ్‌కోర్టు తన తీర్పును ఇవ్వాల్సివుంది.

జమ్మూకాశ్మీర్ పౌరసత్వం వివాదం

ఐతే ఈలోగానే రాజకీయం మొదలైంది.అందరికన్నా ముందుగా మమతా బెనర్జీ 'రక్తపాతం ఏర్పడుతుంది'అంటూ ప్రకటనచేసి బెంగాలీ, ముస్లిమ్ ఓటు బ్యాంక్‌ని బలపరచుకునే యత్నం చేసింది.

మమతాబెనర్జీకి 'చెక్'చెప్పేందుకు బెంగాల్‌లో కూడా ఎన్.సి.ఆర్. తయారీ అవసరమన్న డిమాండ్ బిజెపి వర్గాలు చేస్తున్నాయి.

భారతీయులకు అన్యాయం జరిగితే ఊరుకోమంటూ కాంగ్రెస్ మధ్యేమార్గ ప్రకటన చేసింది. కాంగ్రెస్ అయినా, మమతాబెనర్జీ అయినా గతంలో విదేశీయుల చొరబాట్లమీద లోక్‌సభలో తీవ్రస్థాయిలో విరుచుకుపడినవారే.

ఇప్పుడు ఆ పార్టీలే ప్లేట్ ఫిరాయించి ఆ నలభై లక్షలమందిని భారత్ ఆదరించలేదా! అనే ప్రశ్న వేస్తున్నారు. ఆ 40 లక్షల మంది ముస్లిమ్‌లు కావటంతో వారిని ఇతర ముస్లిమ్ దేశాలు స్వాగతించవచ్చు కదా అనేది హిందూవర్గాల ప్రశ్న.

ఇలా ఒక జాతీయ అంశం ప్రాంతీయంగా, మతపరమైన అంశంగా మలచబడటమే ఒక పెద్దరాజకీయ ఎత్తుగడ.ఈ రాజకీయాలను ఎవరు ఎలా వినియోగించుకుని విజయం సాధిస్తారన్నది 2019ఎన్నికల్లో తేలిపోతుంది. ఈలోగా ఈ అంశం మీద సుప్రీమ్ కోర్టు ఏం చెపుతుందనేది కీలకమవుతుంది.

అస్సాంలో పౌరసత్వ అంశం ఇలా వుంటే అసలు జమ్మూ-కాశ్మీర్‌లో పౌరసత్వ అంశం తేల్చేది కేంద్రం కాదు రాష్ట్రప్రభుత్వానికే ఆ హక్కు, కావాలంటే

దేశవిభజన నాటి అపరిష్కృత అంశాలు

రాజ్యాంగంలోని '35 ఎ' అధికరణం చూసుకోండి అంటున్నారు కాశ్మీర్ రాజకీయవేత్తలు.

'ఆర్టికిల్ 35 ఎ'ని సవాలుచేస్తూ సుప్రీమ్‌కోర్టులో ఒక పిటీషన్ దాఖలైంది.అది ఆగస్టునెలలోవిచారిస్తామని సుప్రీమ్‌కోర్టు ప్రకటించగానే కాశ్మీర్‌లోయలో అలజడి మొదలైంది.

'ఆర్టికిల్ 35 ఎ' అనేది రాజ్యాంగం పూర్తయిన తర్వాత 1954లో రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా రాజ్యాంగంలోకి ఇరికించినది. రాజ్యాంగసవరణకు రాజ్యాంగంలో నిర్దేశించిన పద్ధతులను పక్కనబెట్టి దొంగదారిన రాజ్యాంగంలోకి చేర్చిన పద్ధతిని నేడు సుప్రీమ్‌కోర్టులో సవాలుచేశారు.

'ఆర్టికిల్ 35 ఎ' ప్రకారం కాశ్మీర్ పౌరులెవరో తేల్చుకునే హక్కు ఆ రాష్ట్రానికి ఇచ్చారు. భారతీయ పౌరసత్వమే కానీ కాశ్మీరీ పౌరసత్వం అనే పదం ప్రత్యేకంగా వాడడమే తప్పు. పౌరసత్వం ఇవ్వటం అనేది జాతీయప్రభుత్వం చేతిలో వుండాలి.

అలాకాక కాశ్మీర్‌లో శాశ్వతపౌరులు ఎవరో నిర్ణయించేందుకు తగిన విధి, విధానాలను రూపొందించుకునే హక్కును 'ఆర్టికిల్ 35 ఎ' ద్వారా జమ్మూకాశ్మీర్ శాసనసభకు ఇవ్వటం అనే 'అన్యాయం' జరిగింది.

'ఆర్టికిల్ 35 ఎ' ని అడ్డంపెట్టుకుని నాటినుండి జమ్మూ-కాశ్మీర్‌ని పరిపాలించిన నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పాకిస్తాన్ నుండి వెనక్కివచ్చిన వారికి కూడా కాశ్మీర్‌లో శాశ్వత ప్రాతిపదికన పౌరహక్కులు కల్పించే చట్టాలను తెచ్చారు.

ఇప్పుడు జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో వింత పరిస్థితి ఇతరరాష్ట్రాలలోని భారతీయులెవరూ ఆ రాష్ట్రంలోకి ప్రవేశించటానికి, అక్కడ ఆస్తులు కొనటానికి, ఓటువేయటానికి, ఉద్యోగం చెయ్యటానికి అనర్హులు. కాని ఆక్రమిత కాశ్మీర్‌నుండిగాని, పాకిస్తాన్ నుండి

సుప్రీమ్‌కోర్టు తేల్చాల్సిన పౌరసత్వ సమస్య

గాని వచ్చినవారెవరికైనా కాశ్మీర్ శాశ్వత పౌరుడిహక్కు ఇస్తుంది.వారు ఆస్తులు కొనవచ్చు,ఉద్యోగాలు చేయవచ్చు, ఓటు వేయవచ్చు.

ఇదేకాకుండా 'ఆర్టికిల్ 35 ఎ' ద్వారా జమ్మూ-కాశ్మీర్ మహిళలమీద వివక్షతను స్థిరపరిచారు. జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన మహిళ ఎవరైనా మరో ఇతర రాష్ట్రానికి చెందిన భారతీయుడిని వివాహం చేసుకుంటే ఆమెకు కాశ్మీర్‌లో శాశ్వత హక్కులేమీ వుండవు. ఆమెకు తల్లిదండ్రుల ఆస్తిలో వాటా కూడా రాదు.

మరో భారతీయుని వివాహం చేసుకోగానే ఆమె సర్వహక్కులు కోల్పోయేలా చేసే చట్టాన్ని ఎలా అంగీకరిస్తుంది భారత రాజ్యాంగం?

పైగా ఇతర రాష్ట్రాలకు చెందిన భారతీయ వనిత జమ్మూ-కాశ్మీర్‌కి చెందిన పురుషుడు వివాహం చేసుకుంటే ఆమె కాశ్మీర్ రాష్ట్రపు శాశ్వత నివాసిగా పరిగణించబడి అన్ని హక్కులు ఇస్తున్నారు. ఇది రాజ్యాంగపరంగా కాశ్మీరీ మహిళపట్ల చూపుతున్న వివక్షత. దీనిని ప్రశ్నించాల్సిన అవసరముంది.

ఇటీవలికాలంలో సుప్రీమ్‌కోర్టు మహిళల సమాన హక్కు అంశం సీరియస్‌గా తీసుకుని పలు తీర్పులను ఇచ్చింది. ముంబయిలోని హాజీ ఆలీ దర్గాలోకి ముస్లిమ్ మహిళల ప్రవేశం, కేరళలోని అయ్యప్పస్వామి దేవాలయంలోకి హిందూ మహిళల ప్రవేశాన్ని అనుమతించాల్సిందేనని తీర్పుచెప్పింది.

స్త్రీ, పురుషులమధ్య వివక్షతను రాజ్యాంగం సహించదన్నది సుప్రీమ్‌కోర్టు మాట. అటువంటి సుప్రీమ్‌కోర్టు రాజ్యాంగంలోని 'ఆర్టికిల్ 35 ఎ' ద్వారా జమ్మూ-కాశ్మీర్ మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని చక్కదిద్దాల్సివుంది.

1947 అక్టోబరులో జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం భారత్‌లో విలీనం అయింది. అంతకుముందు కొన్ని రాజసంస్థానాలు ఆ తర్వాత నైజాంప్రాంతంభారత్‌లో అంతర్భాగమయ్యాయి. ఆ యా సంస్థానాలు భారత్‌లో విలీనం అవటానికి ఎటువంటి అంగీకారపత్రం మీద సంతకం చేశాయో, సరిగా అటువంటి అంగీకార పత్రమే జమ్మూ-కాశ్మీర్ మహారాజు రాజా హరిసింగ్ కూడా సంతకం చేశాడు.

అటువంటి రాష్ట్రాన్ని భారత్‌లో సంపూర్ణభాగం చేసుకోవాల్సిందిపోయి, నాటి ప్రభుత్వం చేసిన పెద్దతప్పిదం జమ్మూ-కాశ్మీర్‌కి ప్రత్యేక హోదా ఇవ్వటం.ఆ రాష్ట్రానికి ఒక రాజ్యాంగసభను,ఆ రాష్ట్రాధిపతికి ప్రధాని అనే హోదాను.

ఆ రాష్ట్రానికిప్రత్యేకపతాకాన్ని అనుమతించారంటే జవహర్‌లాల్ నెహ్రూ చేసిన తప్పిదం ఎంత తీవ్రమైనదో భారతీయులు అర్థంచేసుకోవచ్చు.

ఇప్పటికి భారత్‌కి, జమ్మూ-కాశ్మీర్‌కి అడ్డుగోడగా 'ఆర్టికిల్ 370' నిలిచివుంది. తాత్కాలిక ఆర్టికిల్‌గా చేర్చిన 370 నేడు భారతీయుల పాలిటి శాశ్వత శాపంగా మారింది. ఆ ప్రత్యేక హోదా నుండి పుట్టినదే 'ఆర్టికిల్ 35 ఎ'. జమ్మూ-కాశ్మీర్‌లో పౌరులను విడగొట్టి శాశ్వత పౌరులు కొందరు మాత్రమే, హక్కులను వారికి మాత్రమే అనే అర్థంలేని వాదనను నేడు ప్రశ్నించారు. 'ఆర్టికిల్ 35 ఎ' రాజ్యాంగబద్ధత మీద సుప్రీమ్‌కోర్టు తీర్పు చెప్పాల్సివుంది.

అసలు సుప్రీమ్‌కోర్టుకి ఆ విషయం పరిశీలించే హక్కు లేదని నేషనల్ కాన్ఫరెన్స్ వంటి పార్టీ చేస్తున్న వాదన భారతజాతి అంగీకరించకూడదు.

'ఆర్టికిల్ 35 ఎ'ని సుప్రీమ్‌కోర్టు కొట్టివేసే అవకాశం వుందన్న భయం కాశ్మీర్‌లోయ నాయకుల మనసులలో వుంది. అది కొట్టివేస్తే ఆపైన ఆర్టికిల్ 370ని ప్రశ్నిస్తారని వారికి తెలుసు. అందుకే ఇప్పుడు కాశ్మీర్ లోయలో అలజడి.

అస్సాం, జమ్మూ-కాశ్మీర్ పౌరసత్వ ప్రశ్నలు సుప్రీమ్‌కోర్టు పరిష్కరించి,ఏ ప్రాంతానికి ఎటువంటి ప్రత్యేక పౌరసత్వ హక్కులు ఉండవని, భారతీయత అనేది మాత్రమే అసలు సిసలు పౌరసత్వ అంశమని స్పష్టం చేస్తే దేశంలోని పౌరసత్వ సమస్యలను పరిష్కరించినట్టవుతుంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

అవయవదానం

డా॥ కోడెల శివప్రసాదరావు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్

దానములలోకెల్లా గొప్పదానం ప్రాణదానం. ఆపదలోవున్నవారిని రక్షించటంలో దక్కే ఆనందం మరెందులోనూలేదు.అలాగని ఇతర దానాలకు విలువలేదనీ కాదు. విద్యాదానం, సంపద దానం వంటి వాటన్నింటినీ పెంచినది ప్రాణదానం. ఇతరుల ప్రాణాలను రక్షించటంలో భాగం అవయవదానం.

తన శరీరంలోని భాగాన్ని దానంగా మరొకరికి ఇవ్వటం అనే ఆలోచన మనదేశంలో కొత్తకాదేమో. శిబి చక్రవర్తి తన శరీరంలోని మాంసాన్నికోసి త్రాసులో పెట్టిన ఘటన వుంది. తనకు నష్టం కలిగించవచ్చని తెలిసినా శరీరంమీదున్న సహజకవచకుండలాలను కర్ణుడు దానంచెయ్యటం మహాభారతంలోచూశాం.

అవసరమైతే తమ ప్రాణాన్ని త్యాగం చేసి మరొకరిని రక్షించి ఆ సర్వేశ్వరుని కరుణకు పాత్రులై తిరిగి సజీవులైన సంఘటనలు అన్ని మతగ్రంథాలలోనూ మనకు కనిపిస్తాయి.

వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో శరీరంలోనిఅంగాలుదెబ్బతింటే రోగిమంచం పట్టి మరణించటంకన్నా మరోమార్గంవుండేదికాదు. కాని క్రమంగా వైద్యపరిశోధనలు ఫలించాయి. ఒకరి శరీరంలోని అంగాన్ని మరొకరి శరీరంలోకి అమర్చగలిగిన ప్రక్రియ విజయవంతమైంది. ఇప్పుడు అవయవదానం అనేది బాగా ప్రచారంలో వున్న విషయం.



ప్రజలను ప్రోత్సహించటం

భారతదేశం ప్రతి ఏటా ఆగస్టు పదమూడవ తేదీని అవయవదాన దినోత్సవంగా జరుపుకుంటుంది. అవయవదాన ఆవశ్యకతను వివరించటం, అవయవదానానికి ప్రజలను ప్రోత్సహించటం, అవయవదానం పట్లవున్న అపోహలను తొలగించటం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

దీనితోపాటుగా అవయవదానంచేసినవారిని లేదా అవయవదానం చేసిన కుటుంబపెద్దలను సత్కరించటంకూడా ఈ దినోత్సవంలో భాగం. అధికసంఖ్యలో అవయవదానం జరిగేందుకు వీలైన వాతావరణం సృష్టించే ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తారు.

అవయవదానం అనేది ఒక స్వచ్ఛంద కార్యక్రమం. 'పరోపకారం ఇదం శరీరం' అనేది ఆర్యోక్తి. ఇతరులకు ఉపయోగపడేందుకే మానవశరీరం అన్నది మన జీవన విధానం. మనిషి తన శరీరంలోని భాగాలను తన జీవితం పనికిరాని స్థితికి చేరుకున్నప్పుడు దానం చెయ్యటంలో తప్పేముంది. తమవారికోసం శరీర అంగాలను దానంచేసేందుకు చట్టం అంగీకరిస్తుంది. అడ్డగోలుగా, అక్రమంగా అవయవాల కొనుగోలును చట్టంనిషేధించింది. ఇప్పుడు స్వచ్ఛంద దాతలనుండి మాత్రమే అవయవాలను స్వీకరిస్తారు.

కాదేదీ దానానికి అనర్హం

మనుషులలో కొన్ని అంగాలను జీవించి వుండగానే దానం చేయవచ్చు. దానివలన వారికి ఎటువంటి ఇబ్బందీ వుండదు. ఉదాహరణకు కాలేయం దానం చేయటం వల్ల ఎటువంటి నష్టం లేదు. కాలేయంలోని కొంతభాగమే తీసుకుంటారు, తొలగించిన కాలేయ భాగం తిరిగి పెరుగుతుంది.

ఇక రెండుమూత్రపిండాలలో ఒకటి దానం చేసినా రెండవదానితో జీవించటం సాధ్యమే. రెండవ రకపు దానం తిరిగి కోలుకునే అవకాశం లేనివిధంగా కోమాలోనికి వెళ్ళిపోయిన (బ్రెయిన్ డెడ్) వ్యక్తుల నుండి కీలక అంగాలను దానం చెయ్యటం.

ఇది రక్తసంబంధీకుల అనుమతితో జరిగేది. ఇప్పుడు ఇటువంటి అవయవదానానికి చాలా కుటుంబాలు ముందుకు వస్తున్నాయి.

గత అనేకదశాబ్దాలుగా చేస్తున్న ప్రచారం, పెంచిన అవగాహన ద్వారా నేత్రదానం విస్తృతమైంది. ఐ బ్యాంక్‌లకు ముందుగానే తన నేత్రదాన అంగీకార పత్రాన్ని అందిస్తున్నారు. మరణం తర్వాత కార్నియా తొలగింపు విజయవంతంగా చేస్తున్నారు.

రక్తదానం గురించిన అవగాహన సంపూర్ణమైంది. ఒకనాడు వున్న అపోహలన్నీ తొలగిపోయాయి.

ఆరోగ్యవంతుడైన మనిషి రక్తాన్ని హాయిగా దానం చెయ్యవచ్చు. అండాలదానం, శుక్రకణ దానం వంటివి జరుగుతున్నాయి. అయితే అవి ప్రాణరక్షణకు సంబంధించినవి కాదు.

నవీన చరిత్రలో తొలిసారిగా సోదరుడి కోసం తన మూత్రపిండాన్ని దానం చేసిన వ్యక్తి రొనాల్డ్‌లీ హెరిక్. అతను 1954లో చేసిన ఆ దానం గత ఆరు దశాబ్దాల పైచిలుకు కాలంలో ఎంతగా విస్తృతమైనదీ, ఎందరి ప్రాణాలను కాపాడిందీ లెక్కలేదు.

నాడు మూత్రపిండ మార్పిడి ఆపరేషన్ చేసిన ముఖ్య సర్జన్ డాక్టర్ జోసెఫ్ మర్రేకి 1990లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందించారు.

శరీరంలో దానం చెయ్యటానికి అనర్హమైన అంగం అంటూ ఏదీ లేదు. జీవచ్ఛవంలా బ్రతికేకన్నా తన అవయవాలతో మరో ఎనిమిదిమందికి ప్రాణం పోయగలిగిన అవకాశం వినియోగించుకోవచ్చు.

ఐతే బ్రతికివుండగానే అంగాల తొలగింపా! అనే బాధ,ఒకరకమైన సెంటిమెంట్ రక్తసంబంధీకులను వేధించవచ్చు.కాని వాస్తవంలో అచేతనస్థితికి చేరిన వారిఅంగాల్ని దానంచేయుటంద్వారా ఆ దాతను పుణ్యలోకాలకు చేరేందుకు సహకరించినవారవుతారు.

మనిషిలోని మూత్రపిండాలు, కాలేయం, బోన్ మేరో, కార్నియా, ఊపిరితిత్తులు, పాంక్రియాటిక్ గ్రంథి, గుండెవంటి కీలక అంగాలన్నీ దానం ఇవ్వగలిగినవే. మనదేశంలో ప్రతిఏటా అంగాల వైఫల్యం వల్ల దాదాపు 5 లక్షలు పైబడిన మరణాలు సంభవిస్తున్నాయి. అటువంటివారికి అవయవదాతలు కొత్త జీవితం అందించగలుగుతారు.

కొత్త జీవితం అందుకున్నవారికి ప్రాణదాతలు,

* రక్తదానం, నేత్రదానం వంటిదే అవయవదానం * ఏ అవయవమైనా దానానికి అర్హమైనదే * 'జీవన్ దాన్'లో

నిజమైన దేవుళ్ళు అవయవ దానం చేసినవారు. అంగాల దానాన్ని ఏ వయసు వారైనా చేయవచ్చు.

పుట్టిన నాలుగు గంటల లోపే తిరిగి కోలుకోలేని అనారోగ్యానికి గురైన ఒక పాప మూత్రపిండాలు దానంగాతీసుకుని మరొకరి జీవితానికి దారి చూపగలిగారు. మరోవైపు 106 ఏళ్ళ వయసులో మరణించి తన నేత్రాలను దానం చేసింది ఒక స్కాట్లాండ్ మహిళ.



ఇప్పటివరకు అందుబాటులో వున్న రికార్డుల ప్రకారం అవయవ దానం చేసినవ్యక్తి తన 92వ ఏట ఆ సాహసంచేసిన వ్యక్తి టెక్సాస్ రాష్ట్రానికి చెందినవాడు.

ఏ వయసులో వున్నవారైనా

మూత్రపిండం వైఫల్యంతో బాధపడుతున్న రోగులను చూసిన తర్వాత అక్కడికక్కడే తన మూత్రపిండాన్ని దానం ఇచ్చింది 85 సంవత్సరాల బ్రిటీష్ వనిత. ఏ వయసులో వున్నవారైనా అవయవ దానం చెయ్యవచ్చనేందుకు ఉదాహరణ వారి జీవితాలు. ఆరోగ్యంతో వుండి ఏదైనా ప్రమాదవశాత్తు శాశ్వతకోమాలోకి జారుకున్నవారెవరైనా అవయవాలు దానం చేయవచ్చు.

అయితే క్యాన్సర్, హెచ్.ఐ.వి, రక్తంలో రోగకారక బ్యాక్టీరియా, కణజాలాల్లో రోగకారక సూక్ష్మజీవులు వున్నవారు అవయవదానానికి అంతగా పనికిరారు. మరణానంతరం తమ నేత్రాలు లేదా ఇతర శరీర భాగాల దానానికి ఆ వ్యక్తి ముందుగానే అనుమతి పత్రం ఇవ్వవచ్చు.

లేదా వారి రక్తసంబంధీకులు అవయవదాన నిర్ణయం తీసుకోవాల్సివుంటుంది. శరీరంలోని అంగాలను సేకరించి, అవసరమైన రోగికి చేర్చి, అమర్చటంలో వైద్యశాస్త్రం చాలా ముందంజ వేసింది. అవయవాల దానం తర్వాత వాటి రవాణాని అత్యంత వేగంగా చేసేందుకు ప్రభుత్వాలు, ప్రజలు కూడా సహకరిస్తున్నారు. ఒక్క మనిషి ద్వారా తొమ్మిది మంది ప్రాణాలు కాపాడబడుతున్నాయి.

ఇంతకాలం అవగాహనా లోపంతో అవయవదానం మన దేశంలో తగినస్థాయిలో లేదు. పలు స్వచ్ఛంద సేవాసంస్థలు అవయవదానానికి ముందుకువచ్చాయి. తమ అవయవాలను దానం చేసేందుకు సిద్ధమైన వారు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునే సౌకర్యముంది.

దీనివలన అవయవాల సేకరణ, వాటిని మరొకరికి అందించటం పారదర్శకంగా జరుగుతుంది. అవయవమార్పిడి ప్రాధాన్యతను గుర్తించి వారిపేర్లు సిద్ధంగా వుంటాయి. ఎవరికి అవయవాలు అవసరమో వారికి మాత్రమే లాభాపేక్ష లేకుండా అందించటమే ఈ సంస్థ చేస్తున్న పని.

ఇండియన్ సొసైటీ ఆఫ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వారు 2005 నుండి ఒక రిజిష్టర్‌ను నిర్వహిస్తున్నారు. పలు రాష్ట్రప్రభుత్వాలు అవయవదానాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. మొత్తం మీద ఒక అవయవ వైఫల్యంవల్ల జీవితం కోల్పోవాల్సిన అవసరంలేని పరిస్థితిని నేడు సృష్టించగలిగారు.

గతంలో పలుసందర్భాలలో అమాయకులైన ప్రజలనుండి మూత్రపిండాలను మోసపూరితవిధానం వల్ల సేకరించిన ఘటనలు నమోదయ్యాయి. ధనాపేక్షతో దళారీలు, ఆసుపత్రులు, వైద్యులు కుమ్మక్కై అవయవాలను తొలగించి, అమ్ముకున్న ఘటనలు వున్నాయి. అటువంటి అక్రమసేకరణ, రవాణాకి అడ్డుకట్ట వేసే చట్టాలు వచ్చాయి.

ఇదివరలోలా అంగాలకు ఖరీదు కట్టి కొనటం, అమ్మటం అనేవి పూర్తిగా నిరోధించగలిగాయి ప్రభుత్వాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జీవన్‌దాన్' కార్యక్రమం ప్రారంభించింది. 2013 గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో అవయవదానం విషయంలో రెండవ రాష్ట్రంగా నిలిచింది.

ముందంజలో ఆంధ్రప్రదేశ్

తాజాగా 10 రోజుల్లోనే లక్షా 20 వేలమంది అవయవదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు ఆంధ్రప్రదేశ్‌లో. ఇది జాతీయస్థాయి రికార్డు.

అవయవదాన అంశాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్ళటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా అవయవదాన పత్రం మీద సంతకంచేసి దేశంలోని రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున విమాత్న అవగాహనా అంశాలను అమలుచేయబోతున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లోనే అవయవదాన అంగీకారం చేసిన వ్యక్తి అనే విషయం చేర్చబోతున్నారు. ఇందుకోసం అవసరాన్నిబట్టి చట్టాన్ని సవరిస్తారు. పాఠశాలల స్థాయిలోనే అవయవదాన అవగాహనకోసం దానిని పాఠ్యాంశంగా చేర్చాలని నిర్ణయించారు. హైదరాబాద్ నగరంలోని నిమ్స్‌ని అవయవమార్పిడికి ప్రధాన కేంద్రంగా గుర్తించారు. ఆ నగరంలోని మిగిలిన పెద్ద ఆసుపత్రులలోనూ అవయవమార్పిడి జరుగుతోంది.

తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత విజయవాడ నగరాన్ని అవయవదాన, అవయవమార్పిడి అంశాలకు ప్రధాన కేంద్రంగా తయారుచేస్తున్నారు.

అపూర్వ త్యాగం

అవయవాలను దానం చేయటానికి ఒప్పించటం అంత సులభం కాదు.ఒకవైపు 'బ్రెయిన్ డెడ్' అయిన తమ రక్తసంబంధీకుడిని చూడటంతో కుంగుబాటుకు గురవుతున్న బంధువులు, లేదా తల్లిదండ్రులు, పిల్లలు ఎవరికైనా ఆ కోమాలోని రోగిశరీరంనుండి అవయవాలు ఇస్తారా! అని అడగటం ఆ క్షణంలో అమానుషంగానే అనిపిస్తుంది.

వారిని ఆ బాధలోనుండి బయటకు రప్పించి, మరొకరికి ప్రాణం పొయ్యటం ద్వారా ఎంతో గొప్ప మేలుచేస్తున్నారని వివరించి, వారి నుండి అంగీకార పత్రం తీసుకునేందుకు మానసిక నిపుణులు అవసరం. అందుకే ప్రధానకేంద్రాలలో కౌన్సిలర్స్‌ని నియమించాల్సిఉంటుంది.

ఒకసారి బంధువులు అంగీకారం ఇచ్చిన తర్వాత ఇక వైద్యబృందాలు తమ బాధ్యతలను మొదలు పెడతాయి. వైద్యశాస్త్రం, వైద్యుల నైపుణ్యత ఎంతగా పెరిగినా మనిషి ఆలోచనాధోరణిలో మార్పురాకున్నా, మానవత్వానికి పెద్దపీటవేసే స్థాయికి చేరుకున్నా అవయవదానమనేది విస్తృతమవదు. సాటి మానవుని ఆదుకోమనే చెపుతాయి.

అన్నిమతాలు, మత అంశాలు, సాంస్కృతిక అంశాలను ప్రస్తావించి అవయవదానానికి వెనకడుగు వారు మతంకన్నా మమత గొప్పదన్నవాస్తవం గుర్తించాలి. తమ అంగాలను తీసుకుని కోటీశ్వరులకు అమ్ముకుని వైద్యులు వ్యాపారం చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బాగా ఉంది.

దాన్నివైద్యులు, ఆసుపత్రులు తమ నిజాయితీతో తొలగించితే అవయవదానానికి మరెందరో ముందుకొస్తారు. అవయవదానానికి ఎవరూ ఫీజు చెల్లించనక్కర్లేదు. నేత్రదానమైనా, కణజాల, చర్మదానమైనా ఆ ఆపరేషన్ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుంది.

కాబట్టి అవయవదాన ఉద్యమంలో భాగస్వాములై ప్రాణదాతలుగా శాశ్వత గుర్తింపు పొందండి.

అంతా రాజకీయమే

తప్పక సడలింపు

2014 ఎన్నికల్లో గెలుపు తర్వాత బి.జె.పి. పెట్టుకున్న అప్రకటిత నిబంధన 75 సంవత్సరాల వయసు దాటితే పదవులు లేవని. అదొక రిటైర్‌మెంట్ వయసులాగా పెట్టుకుని సీనియర్లకు మంత్రి పదవులు ఇవ్వలేదు.

75 దాటిందని నజ్మా హెప్తుల్లాని మంత్రి పదవి నుండి తప్పించి గవర్నర్‌ని చేశారు. ఐదేళ్ళు గడిచాయి. 2019 ఎన్నికలకు పార్టీ సంసిద్ధమవుతున్నది. పదవులు రాని సీనియర్స్ ఇప్పుడు ఏమి చేస్తారో అంతుపట్టని పరిస్థితి.

మోడీ-షా ద్వయానికి షాకిచ్చే నిర్ణయాలు తీసుకుంటారేమోనన్న సందేహం. ఇటువంటి సమయంలో పెద్దలను బుజ్జగించకపోతే మొదటికే మోసం వస్తుందన్న విషయం అమిత్ షాకి కొంతమేరకు అవగాహన అయింది.

అందుకే 75 ఏళ్ళ వయోపరిమితనేది మంత్రి పదవులకే తప్పించి ఎమ్.పిలుగా పోటీ చెయ్యటానికి అడ్డంకి కాదని ప్రత్యేకంగా ప్రకటన చేశాడు. ఇది ఒకరకంగా అగ్ర, వృద్ధ నాయకులను బుజ్జగించి, ప్రసన్నంచేసుకునేందుకు చేసినదే. ◆

ఉపజాతీయవాదం

భాషా, మతం, ప్రాంతం వంటివాటిని కాదని భారతీయ జాతీయవాదంతో ఓటర్లందరినీ ఏకం చేసి,తమవైపుకు తిప్పుకోవాలన్న బి.జె.పి. జాతీయవాదానికి పోటీగా ఉపజాతీయ ఆయుధం భుజాన వేసుకుంటున్నాయి ప్రాంతీయ పార్టీలు.

అందులో అందరికన్నా ముందున్నది మమతా బెనర్జీ.అందుకే అసోమ్‌లో నేషనల్ సిటిజన్ రిజిష్టర్ (ఎన్.సి.ఆర్.) వెలువడగానే విదేశీయులుగా గుర్తింపబడిన 40 లక్షలమందిని వెనకేసుకువచ్చే యత్నం మొదలుపెట్టింది. తమ రాష్ట్రం పేరు పశ్చిమ బెంగాల్ నుండి బంగ్లాకి మార్చాలన్న తీర్మానం శాసనసభలో చేయించింది.

ఇప్పుడు విదేశీయులుగా గుర్తించబడిన వారిని బెంగాలీలుగా అక్కున చేర్చుకోవాలంటున్నది.అలా బెంగాలీ ఉపజాతీయవాదంతో అందరినీ ఏకంచెయ్యగలనన్నది మమత నమ్మకం.

పశ్చిమ బెంగాల్‌లో పెరిగిన విభేదాలలో ముస్లిమ్‌ల కొమ్ముకాసి హిందువులను దూరం చేసుకుంది. ఇప్పుడు అందులోనుండి బయటపడాలంటే ఈ బెంగాల్ ఉపజాతీయవాదమే తగిన అస్త్రంగా ఎంచుకుంది మమతా బెనర్జీ. ◆

సైకిల్‌పై హస్తం

ఇటు ఆంధ్రప్రదేశ్‌లో, అటు తెలంగాణలో జరుగుతున్న రాజకీయ పరిణామాలుచూస్తుంటే రాబోయే ఎన్నికల్లో హస్తం, సైకిల్ మీదకి పెట్టి ముందుకు నెట్టేలా కనిపిస్తున్నది.

అసలు సైకిల్ పుట్టుకే హస్తం సంస్కృతిమీద వ్యతిరేకతతో అనే విషయం ఒకనాటి హస్తం వీరుడు చంద్రబాబు నాయుడు కూడా మరచిపోయాడు. హాయిగా నా సైకిల్ ఎక్కమని, లిఫ్ట్ అడిగిన హస్తానికి స్వాగతం పలుకుతున్నాయి.

ఈ ఎన్నికల్లో మనం ఓడినా, కాంగ్రెస్ పార్టీ గెలవకూడదు అన్నది ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీ ఆలోచన. ఒక రాష్ట్రంలో కలిసిన తర్వాత పొరుగు రాష్ట్రంలో మా స్నేహమెలా కాదంటారు అన్నది తెలంగాణలో కాంగ్రెస్‌వారి ప్రశ్న.

ఒక దశలో కారుకు వెనకాలే సైకిల్ అనుకున్న తెలంగాణలో ఇప్పుడు హస్తాన్ని ఎక్కించుకుంటున్న సైకిల్ అయింది. ఈసారికి సైకిల్ మీద పడిన హస్తంని భరించండి అంటూ తన పార్టీ వాళ్ళకు నచ్చచెపుతున్నాడు సైకిల్ రథసారథి చంద్రబాబు నాయుడు. ◆

యోగి కొత్తదనం

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సి.ఎమ్‌గా అమలుచేస్తున్న కొత్త పథకాలు చిత్రంగా వుంటున్నాయి. సాధారణంగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్‌లు ఇస్తారు.

కొత్తతరంవారిని ఆకట్టుకునేందుకు ఉచితంగా సైకిళ్ళు, ల్యాప్‌టాప్‌లు వంటివి ఇస్తున్నారు. కాని యోగి ఆదిత్యనాథ్ అవన్నీ పక్కన పెట్టాడు. ఇప్పుడు స్కూల్ ఫైనల్, ఇంటర్‌లలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు వారి వారి గ్రామాలలో సౌకర్యాలు మెరుగుపరుస్తామని ప్రకటించాడు.

వారి గ్రామంలో తీవ్రంగా వున్న సమస్య ఏదో ఆ ర్యాంకర్ తెలియచెపితే వెనువెంటనే ఆ సమస్యను పరిష్కరించి, ఆ గ్రామానికి ఆ విద్యార్థిని హీరోగా చూపించమన్నారు.

విద్యార్థినుండి ప్రత్యేకంగా ఏ డిమాండ్ రాకపోతే ఆ గ్రామానికి మంచి రహదారివేసి సమీప ప్రధాన రహదారికి అనుసంధానంచేసే బాధ్యత తన ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించాడు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ◆

వర్గీకరణా! విడదీయటమా!!

వర్గీకరణ అనే పదానికి విభజించుట అనే పదానికి పెద్దగా తేడా లేదు. తమకు అనుకూలంగా ప్రజలను విడదీస్తే దానిని వర్గీకరణగా చెప్పుకుంటారు. అదే రాజకీయ ప్రత్యర్థిచేస్తే దానిని విభజించటం అంటారు.ఇప్పుడు ఆ విభజనను రాజ్యాంగబద్ధంగా చెయ్యనున్నారు.

జాతీయ స్థాయిలో ఇకనుండి ఓ.బి.సిలంతా ఒక్కటికాదు.ఓ.బి.సిలు బలమైన ఓటు బ్యాంక్‌గా ఉత్తర భారతదేశంలో రూపుదిద్దుకున్నారు. బి.సి. ఓటు బ్యాంక్ ఆధారంగా పార్టీలు వెలిశాయి.

ములాయంసింగ్ పెట్టిన ఎస్.పి., లాలూప్రసాద్ పెట్టిన ఆర్.జె.డి. అనేవి మొదట బి.సి. పార్టీలే. అయితే క్రమంగా అవి యాదవ్‌ల పెత్తనంతో యాదవ్‌ల పార్టీలుగా మారాయి.

మిగిలిన బి.సిలకు సరైన అవకాశాలు రావటం లేదు.వారంతా యాదవ్‌లకు వ్యతిరేకంగా ఏకమైనందునే బీహార్‌లో నితీష్‌కుమార్ గెలుపు సాధ్యమైంది.అదే ఫార్మ్యులానిప్పుడు జాతీయస్థాయిలో అమలుచేయనుంది మోడీ ప్రభుత్వం. ◆

అహమా! భయమా!

అధికారం ఒక గొప్ప మత్తుమందు. ఆ మత్తు ఎక్కిన తర్వాత బ్యాలెన్స్ తప్పకుండా వుండటం చాలా కష్టం.ఎంతో బ్యాలెన్స్‌డ్‌గా వ్యవహరిస్తున్నారనుకునేవారుకూడా ఎక్కడో ఒకచోట ఆ పదవీ మత్తు ప్రదర్శించకుండా వుండలేరు.

తెలంగాణ రాజకీయ వారసుడు, భవిష్య సి.ఎమ్. అని టి.ఆర్.ఎస్. క్యాడర్ కేకలు వేస్తున్న నేత కె.టి.ఆర్. అతగాడు కూడా అధికారం అనే నిషాలోకి వెళ్ళాడనిపిస్తున్నది మాటలు వింటుంటే. తమ గురించి గొప్పలు చెప్పుకోవచ్చు. సింహం సింగిల్‌గానే వస్తుందనే సినిమా డైలాగ్ తమ పార్టీ ఒంటరిగా పోటీలోకి దిగుతుందని చెప్పుకోవటంవరకు బాగానే వుంటుంది.

అక్కడినుండి మిగిలిన పార్టీలను గుంపులుగా వచ్చే కుక్కలు ఇతర మందజీవులవంటి వాటితో నర్మగర్భంగా పోల్చటం అంత మంచిది కాదు. అధికారులతో కూడిన ఒక సమీక్షలో కూడా తెలంగాణలో తక్కువచేసి చెప్పటానికి ఉపయోగించే పదం ఒకటి వాడి ఆ తర్వాత నాలుక కరుచుకున్నాడు.

ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in



ప్రపంచంలోకెల్లా అతిపెద్దదైన ప్రజాస్వామ్యం మనది. అంటే ప్రపంచంలో అన్ని దేశాల కంటే మన దేశంలోనే ఓటర్ల సంఖ్య ఎక్కువ.

దూర ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు, క్లిష్టమైన ప్రాంతాలు లెక్కలేనన్ని. రాకపోకలు, రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలు మరికొన్ని.ఇంత పెద్ద దేశంలో ఇన్ని భిన్నప్రాంతాలలో ఒకేసారి ఎన్నికలు జరిపించటం ఎవరికైనా గొప్ప సవాలే. గత 67 ఏళ్ళ అనుభవం, సాంకేతిక ప్రగతి 2019లో జరగబోయే ఎన్నికలకు సంసిద్ధతను చెప్పక చెపుతాయి.

1951లో ఈ దిశగా పడిన మొదటి అడుగే చిరస్మరణీయము.ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల పేర్లు నమోదు చేయటమేగాక అత్యధిక సంఖ్యలో నిరక్షరాస్యులున్న సమాజానికి ఓటు ఏమిటో, ఓటు విలువ ఏమిటో, ఓటు వేయటం ఎలాగో తెలియజెప్పటం కూడా సులభమైన విషయం కాదు.

మొదట్లో ఒక్కొక్క అభ్యర్థికి ఒక్కొక్క బ్యాలెట్ బాక్సు వారి చిహ్నంతో, పేరుతో ఏర్పాటుచేశారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థి పెట్టెలో ఓటువేసేవారు. మూడవసారి సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు ఎన్నికల గుర్తులున్న బ్యాలెట్ పేపరు అమలులోకి వచ్చింది.2005 వరకు బ్యాలెట్ పేపర్లతోనే ఓటింగ్ జరిగేది. అభ్యర్థుల సంఖ్య పెరిగేకొద్దీ బ్యాలెట్ పేపరు పరిమాణం పెరిగేది.

దానిని ఎన్నికలు నిర్వహించే అధికారులు ముందే మడిచి పెట్టెలో వేయటానికి వీలుగా తయారుచేసేవారు. బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరిగే రోజుల్లో ఎన్నికలలో అలజడులు, అశాంతి, శాంతిభద్రతలు వంటి సమస్యలు లెక్కలేనన్ని ఉండేవి.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎమ్‌లు) వచ్చిన తర్వాత చిక్కుసమస్యలు విడిపోయాయి.

కోట్లకొద్దీ బ్యాలెట్ పేపర్లు ముద్రించటం,వాటిని పరిరక్షించటం, వాతావరణ బీభత్సాల బారినపడకుండా చూడటం, ఓటింగ్ సమయంలో అదనపు విధులు నిర్వహించటం వంటి బాధలు తప్పాయి. ఓటింగ్ సమయంలో నేరాలూ తగ్గాయి.

ఎన్నికల దుస్స్వప్నాలు దూరం అయ్యాయి. ఇవిఎమ్‌లలో ఓటింగ్ ప్రక్రియ సవ్యమైనమార్గంలో ఉందని ఆలోచించినంతసేపు లేదు.

మళ్ళీ కొత్త సమస్యలు తలెత్తాయి. కొన్ని man-made, మరికొన్ని machine-made సమస్యలు సవాళ్ళుగా నిలుస్తున్నాయి.

మెషిన్ వల్ల వచ్చే సమస్యలకంటే మనుషులు సృష్టించే సమస్యలు ఎక్కువగా ఉన్నాయి.ఇవిఎమ్‌లు సరిగ్గా పనిచేయటంలేదని, వాటిలో మార్పులు, చేర్పులు చేసి ఒక పార్టీకే అనుకూలంగా ఓట్లుపడేటట్లు చూస్తారని ప్రతిపక్షాలు ఆరోపిస్తూ వచ్చాయి.

వాటిని స్వయంగా పరీక్షించమని, వాటిలో ఏ లొసుగూ లేదని,ఏ కారణంవల్లనైనా ఏదైనా మెషిన్ పాడైతే దాని స్థానంలో కొత్తది ఏర్పాటవుతుందని ఎలక్షన్ కమిషన్ నుండి ఎన్ని హామీలు వచ్చినా, ప్రతిపక్షాలు స్వయంగా పరీక్షించి వచ్చినా ఇవిఎమ్‌లమీద అపవాదు తప్పిపోలేదు. అరవింద్ కేజ్రీవాల్, మాయావతి, అజయ్ మకన్ వంటి వారు ఫిర్యాదులు చేశారు. మరెందరో లొసుగులున్నాయన్నారు. ఇవిఎమ్ కూడా ఒక పరికరమే, ఒక సాధనమే. దానిని పాడు చేయటం కుదరదు, అనుకూలంగా మార్చుకోవటానికి వీలుకాదు అని నిస్సందేహంగా ఎవరూ చెప్పలేరంటారు సాంకేతిక నిపుణులు. ఇదివరకు ఇవిఎమ్‌లు వాడిన కొన్ని దేశాలు పలు కారణాలవల్ల వాటిని విడిచిపెట్టాయి. పారదర్శకత లేదని నెదర్లాండ్స్ మానేసింది.

ఐర్లాండు ఎంతో ఖర్చుతో మూడేళ్ళు పరిశోధన జరిపి వాటిని పక్కకు పెట్టింది.రాజ్యాంగానికి విరుద్ధమని ప్రకటించి జర్మనీ వాటిని నిషేధించింది. ఇటలీ కూడా ఇ-ఓటింగును కాదనుకుంది.

ఇవిఎమ్‌లలో పెద్దఎత్తున ఓటింగు మోసాలు జరిగాయని వెనిజులా, మాసిడోనియా,ఉక్రెయిన్ ఇవిఎమ్‌లను వాడటం మానేశాయి. ఇంగ్లాండు, ఫ్రాన్స్ దేశాలు వీటి జోలికే పోలేదు.

మన దేశంలో ఓటర్ల సంఖ్యకు, ఈదేశాల ఓటర్ల సంఖ్యకు అసలు పోలికే లేదు. ఉపఎన్నికలు జరిగినప్పుడు మన దేశంలో ఇవిఎమ్‌ల మీద చర్చ మళ్ళీ మొదలయింది. ఈ వాగ్వివాదాలు కూడా చిత్రంగా తమ పార్టీలు గెలుపొందినప్పుడు, బి.జె.పి ఓడిపోయినప్పుడు ఉండవు. బి.జె.పి. గెలుపొందగానే ఇవిఎమ్‌ల మీద అనుమానం వెలిబుచ్చుతుంటారు.

ఈ వాదవివాదాలు ఎలా ఉన్నా రాబోయే ఎన్నికల కోసం బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (హైదరాబాద్) కలిసి ఆరునెలల్లో పదహారు లక్షల వివిప్యాట్లు (ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్) అందజేయవలసి ఉంది.

ఇవిఎమ్‌లు తగినంత సంఖ్యలో ఉన్నాయని ఎలక్షన్ కమిషన్ చెపుతుంది. ఏ ఎలక్షన్లలోనైనా ఇరవై ఐదు శాతం ఇవిఎమ్‌లు బఫర్‌గా ఉంటాయి. ఏదైనా మెషిన్ పాడైతే కొత్తది అక్కడ చోటుచేసుకుంటుంది. వివిప్యాట్ ఇవిఎమ్‌తో ఫిక్స్ అయినప్పుడు ఎలక్షన్లు సవ్యంగా జరుగుతాయని భరోసా.

ప్రతిపక్షాలు పదిహేడుదాకా కలిసి బ్యాలెట్ పేపరడుగుతున్నాయి. సాంకేతికంగా ముందుకా!వెనక్కా! అని అందరూ అడుగుతున్నారు. అందరి సమ్మతితోనే ఇవిఎమ్‌లు వచ్చాయి. అందరూ బ్యాలెట్ పేపర్ కోరితే అదే సరి అంటుంది బి.జె.పి.

ఓటింగు గురించి కూడా ప్రముఖుల వ్యాఖ్యలున్నాయి. తక్కువ హామీలిచ్చేవారికి ఓటువేస్తే నిరాశ ఉండదని అంటారు. "ప్రచారం కవిత్వంలో, పరిపాలన గద్యంలో" అని కూడా నానుడి ఉంది.

నిన్నుకోరి

బెల్లంకొండ ఉపేందర్

పదేళ్ళకే పుష్పాలంకరణ వేడుక జరిగింది! "ఏంటో ఈ కాలం పిల్లలు!" పేరంటాండ్ర మధ్య ఓ పెద్దావిడ నోటిమీద వేలేసుకుంది. మల్లె పూవు అనేమాట లతకి సరిగ్గా సరిపోతుంది. పదో తరగతికి వచ్చేసరికి ఆమె పక్వానికి వచ్చిన పండులా తయారయింది. లత ఉండేది మంగపల్లి.

చదివేది భానుపేటలో. రెండూళ్ళ మధ్య దూరం పదినిమిషాల కాలినడక అంతే. పొలాల మధ్య అడ్డ దారిన వెళ్తే ఆ దూరమూ దగ్గరే!

ఆరోజు ఆదివారం. లత పరికిణీ కట్టుకుంది. పసితనం పోలేదుగాని శరీరంలో ఆడతనంఅందంగా వంపులు తిరిగింది. స్నేహితురాళ్ళతోకలిసి మామిడి తోటకి వెళ్ళింది ఆమె.

ఆ ఊరినుండి ఈ ఊరిదాకా మధ్యలో ఉన్న ముప్పావువంతు భూములన్నీ భీమారావువే!

మామిడిపండ్లు విరగకాశాయి. నేలరాలిన ఓ పండుకోసం వంగింది లత. పమిటకాస్త పక్కకి తొలి గింది. చేత్తో ఓ పండు పట్టుకుని అప్పుడే అటుగా వస్తున్నాడు భీమారావు. ఆమెని ఆ స్థితిలో చూసే సరికి అతని కళ్ళు ఇంతయ్యాయి!

అటూ ఇటూ చూస్తే ఎవరూలేరు. ఆమె స్నేహితు రాళ్ళు విసిరేసినట్లుగా తలో చెట్టుకి వెళ్ళిపోయారు. లత పైకిలేచి కొమ్మకిఉన్నపండుకోసం ఎగురుతోంది. అప్పటివరకు కంట్రోల్‌గానే ఉన్న భీమారావు ఈ దెబ్బతో ఇక వశం కోల్పోయాడు. చురుకుగా నడచి ఆమెని వెనకనుండి వాటేసుకున్నాడు. పట్టుకుందెవరో గుర్తించటానికి ఆమెకి క్షణం పట్టలేదు.

"రేయ్ ఎదవ! వదల్రా!" గింజుకుంది లత.

ఆమెని తనవైపు తిప్పుకుని ఎగరేసి హృదయం మీదకి ఎత్తుకున్నాడతను. స్నేహితురాళ్ళు చూసి కేకలుపెట్టారు. పక్కనే పొలాల్లో పనిచేసుకుంటున్న వాళ్ళు పరుగున వచ్చారు అక్కడకి.

లతని వదిలేశాడు భీమారావు. ఘోరమేమీ జరగ లేదు. లత భయపడి ఏడుస్తోంది. అతన్ని క్రిందపడేలా తోసి అక్కడనుండి పరిగెత్తింది. విషయం ఇంట్లో తెలిసింది. "చుట్టూ జనాలుండబట్టి సరిపోయింది. లేదంటే నా కూతురు బ్రతుకేమయ్యేది" లత తండ్రి వెంకట్రావు కస్సుమన్నాడు.

"వరసైనదే కదా అని చనువుగా చేయి పట్టుకున్నా డేమో దానికే గొడవ చేయాలా" తప్పు తన కొడుకుదే అయినా పైమాటగా అంది భీమారావు తల్లి అచ్చ మాంబ. భీమారావుకి దూరపు బంధువు లత. వరసకి మరదలు అవుతుంది అతనికి. వయసులో ఎనిమి దేళ్ళు చిన్నది అతనికంటే.

"అదంటే నాకు ఇష్టం! పెళ్ళిచేసుకుంటాను!" చెప్పటానికి కాస్త ఇబ్బందిగా అనిపించినా అనుకున్నది తడబాటుగానైనా చెప్పాడు భీమారావు.

లత అతనివైపు ఏవగింపుగా చూస్తోంది. ఆమె అయిష్టతని గమనించాడు తండ్రి వెంకట్రావు. వారి మౌనం భీమారావుకి కోపం తెప్పించింది. "సరె! దాన్నిపట్టుకున్నందుకు తప్పునాదే! అందుకు జరి మానా కడతాను! నాకివ్వాల్సిన బాకీ వారంలోగా ఇచ్చేయండి!" అన్నాడు తీర్మానంగా.

ఒకటా రెండా! వడ్డీతో కలిపి దాదాపు 10 లక్షలు. వెంకట్రావుకి గుండె అదిరింది! దిగాలు పడిపోయాడు. చీకటిపడుతోంది. ఇంటిముఖం పట్టాడు.

భీమారావు వారంరోజుల్లో డబ్బు కావాలనేసరికి వెంకట్రావుకి కంటిమీద కునుకు కరువయింది.

వారం తర్వాత భీమారావు వచ్చాడు.

'నెలనెలా వడ్డీ డబ్బులు మాత్రం ఇస్తాను. అసలు నిదానంగా ఇస్తాను. దయచేసి అర్థంచేసుకో బాబూ!" అని అతని చేతులు పట్టుకుని మొరపెట్టుకున్నాడు వెంకట్రావు. భీమారావు కర్కశంగా నవ్వి అక్కడే చేతులు కట్టుకున్న లతవైపు ఆశగా చూశాడు.

ఆమె ఎత్తులు ఊరిస్తున్నాయి! మెల్లగా ఆమె నడుముపై చేయి వేశాడు. జివ్వుమంది ఆమె ఒళ్ళు. పెదాలు అదిరాయి.అతను ఆమెని సుతారంగా దగ్గరగా లాక్కున్నాడు. ఆమె మెత్తని స్పర్శ అతన్ని దృఢంగా మార్చింది. వెంటనే కౌగిలి బిగుసుకుంది. ఆమె అధరాల్ని అందుకున్నాడతను. ఇంతలో...





"నా కు నయాపైసా వద్దు! చెల్లు చీటీ రాస్తా కావాలంటే. లతని నాకు ఇచ్చి పెళ్ళి చెయ్యి. కట్నంకూడా తీసుకోను. సుఖంగా చూసుకుంటా నీ కూతుర్ని" సుఖాన్ని అనే పదాన్ని లతకేసి చూస్తూ ఒత్తి పలికాడు భీమారావు.

కాని వెంకట్రావు మనసు అంగీకరించలేదు. "అది చిన్నపిల్ల! డాక్టర్ చదువు చదవాలని ఆశపడుతోంది. చదువయ్యాకే దాని పెళ్ళి గురించి ఆలోచిస్తా"అన్నాడు తాత్కాలికంగా తప్పించుకుంటూ.

అసలు లేదనేదానికంటే ఆలోచిస్తా అన్నాడు నయంకదా అని సాలోచనగా తలూపాడు భీమారావు "నా పెళ్ళాం డాక్టరంటే మరి... నాకూ ఇష్టమే!" అని చేతిని పచ్చజెండాలా ఊపాడు.

కోపాన్ని ఏమాత్రం బయటకి కనిపించనీయకుండా గుర్రుగా అతన్నే చూస్తోంది లత.

మంగపల్లి, భానుపేట గ్రామపంచాయితీ ఒక్కటే. భీమారావుది భానుపేట. అతను అక్కడ బుల్లెట్ ఎక్కితే ఆ ఊరి గతుకుల రోడ్డుమీద నుండి అర నిమిషంలో మంగపల్లి చేరుకోవచ్చు. లత అతని కళ్ళెదుట ఉండటం ఎప్పటికైనా ప్రమాదమే! అందుకే పదోతరగతి పాసవగానే పై చదువులకోసమని ఆమెని పట్నం బస్సెక్కించాడు వెంకట్రావు.

ఆరు సంవత్సరాలు గడిచింది. లత మళ్ళీ కనిపించలేదు. ఆమె చదువు పూర్తిచేసుకుని వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నాడు భీమారావు.

"దాన్ని నీకిచ్చి పెళ్ళిచేయటం ఇష్టంలేక ఆ రోజు వాళ్ళు అలా దాటవేశార్రా. నామాట వినరా!" తల్లి అచ్చమాంబ అంది.

కాని లతని తప్ప మరో ఆడదాన్ని పెళ్ళిచేసుకోవటానికి భీమారావు మనసు అంగీకరించటంలేదు.

"పదో తరగతిలోనే కొరుక్కుతినాలనిపించేలా ఉంది లత. ఇప్పుడు ఇంకెలా తయారయిందో" పక్కమీద ఉన్నాడేగాని భీమారావుకి కంటిమీద కునుకన్నది రావటంలేదు.

ఎప్పుడెళ్ళినా లత వచ్చి ఇప్పుడే వెళ్ళిందనో లేక అసలు రాలేదనో చెబుతున్నారు వాళ్ళింట్లో. తెల్లవారితే ఊరిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన. ఆచారం ప్రకారం ఊరి ఆడపడుచులంతా ఆ సమయాన హాజరవ్వాలి. అంటే లత కూడా ఈపాటికి వచ్చి ఉండాలి! భీమారావుకి ఏదో ఆలోచన వచ్చింది!

సమయం పన్నెండు కావస్తోంది. అంత రాత్రివేళ మంగపల్లి బయల్దేరాడతను. వెన్నెల వెండిచాపలా ఉంది. గుట్టుచప్పుడు కాకుండా లతవాళ్ళింటి గోడ దుమికాడు భీమారావు.అతను ఊహించిందే నిజమయింది. లత ఇంట్లోనే ఉంది.

ఆమె లంగాఓణీకట్టి లయ తప్పి పడుకుని ఉంది. ఇప్పుడు పెద్దదయిందామె. బూరెల్లాంటి బుగ్గలు, కొరుక్కుతినాలనిపించే పెదాలు, చుక్కలాంటినాభి... ఒకటేమిటి, ఆమె అణువణువు అతన్ని స్తంభింపజేసింది. అలికిడిఅయ్యి మేలుకొందామె.అతన్ని చూసి కెవ్వుమంది. ఇంట్లో లైట్లు వెలిగాయి. ఆమె తల్లి



టెలివిజన్‌రంగంలో సెన్సేషన్‌సృష్టించిన 'నాగిని' సీరియల్. ఇంతకుమునుపు రెండు సీజన్‌లగా వచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

తెలుగులో... జెమిని టీవీలో ప్రసారమై గ్రాఫిక్ మాయాజాలంతోనూ, పట్టుసడలని కథనంతోనూ ప్రేక్షకులను కట్టిపడేసింది.

తన తండ్రి, ప్రేమించిన భర్తే శివాంగిని చంపేయడంతో నాగిని రెండో సీజన్ ముగిసింది. ఎందుకు వాళ్ళు చంపారో కారణం తెలుసుకోకుండానే శివాంగి కన్నుమూస్తూ ప్రతినబూనింది. అదెలా అన్న ఆసక్తి ప్రేక్షకులలో అలాగే మిగిలిపోతుంది.

శివాంగి కథ ముగిసిన తర్వాత నాగిని మూడో సీజన్‌లో కొత్తగా మరోచోట మరో నాగినితో కథ మొదలవుతుంది.

వంద సంవత్సరాల తర్వాత కొత్తగా ఇచ్ఛాధారణి నాగినిగా మారిన రూప, తన ప్రియసఖునితో ఏకాంతంగా ఏకమవుతున్న వేళ ఎదురైన అవాంతరం ఏంటి అన్న ఆసక్తితో...

మనకు సుపరిచితురాలైన "నువ్వు-నేను" సినిమా ఫేం అనిత నాగిని రూపంలో బుల్లితెరమీద గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ...

మునుపటికంటే మరింత అద్భుతమయిన గ్రాఫిక్స్‌తో, ఉత్కంఠతరేపే కథనంతో ఈ నెల 13వ తేదినుండి సోమవారం నుండి శుక్రవారం వరకు రాత్రి 9 గంటలకు ప్రసారంకానుంది. మిస్ కాకండి, అద్భుతలోకంలో విహరించండి. ◆

దండ్రులు లేచారు. వారికి, భీమారావుకి మధ్య పెద్ద వాదనే జరిగింది. అతనంటే ఇష్టంలేదని తెగేసి చెప్పింది లత. ఏం... ఎందుకు ఇష్టంలేదని రెట్టించి అడిగాడుఅతను. ఆమె ఏమాత్రం భయపడలేదు.

"మనిషంటే కండలు, డబ్బేకాదు కాస్త మంచి తనం కూడా! అది లేకే పోయిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఓడిపోయావు!" ఎద్దేవా చేసిందామె.

ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా నెగ్గుతానని,సర్పంచ్ అయ్యాకే ఆమెని పెళ్ళి చేసుకుంటానని మీసంమెలేసి పందెం కాశాడు అతను. ఆమె కూడా కోపావేశంలోనే ఉంది. ఢీ అని పందానికి ఒప్పుకుంది.

"జనానికి ఒక్క పైసా పంచకుండా గెలవాలి! అలా కాని పక్షాన నువ్వు నన్ను, మా నాన్నకిచ్చిన బాకీని మర్చిపోవాలి. ఈలోగా మేము నీ బాకీ తీర్చినా మన పందెం రద్దవుతుంది గుర్తుపెట్టుకో!" షరతుల మీద షరతులు పెట్టింది లత.

వారికి బాకీ తీర్చేంత స్థోమతలేదని భీమారావుకి తెలుసు."తాళికట్టించుకోవటానికి తయారుగాఉండు ఐతే!" అని ధీమాగా కదిలాడు అక్కడినుండి.

"అదేంటి తల్లీ అలా పందెంకాశావు! వాడు పశువు!" ఆమె తండ్రి వెంకట్రావు ఆందోళనపడ్డాడు.

"ఆ పశువుకి కళ్ళెం వేయటానికే నాన్నా ఈ పందెం!" అంది.

గ్రామపంచాయితీ ఎన్నికలకి ఇంకో సంవత్సరమే సమయముంది. ఎలాగైనా గెలిచి లత పొగరుదించాలని భీష్మించుకున్నాడు భీమారావు. ముందు ప్రజల్లో మంచిపేరు సంపాదించాలి. "మంచిపేరు సంపాదించాలంటే ఏం చేయాల్రా?" పొలంగట్టుమీద వెల్లకిలా పడుకుని ఆకాశంవంక చూస్తూ అన్నాడు భీమారావు.

"నాకు మాత్రం ఏం తెలుసు బాబుగోరు. మీ పక్కనే ఉండి మంచి ఎప్పుడో మర్చిపోయాను కదా!" పాలేరు పాపారావు కొబ్బరితాడు పేనుతున్నాడు.

కోపంగా చూశాడు భీమారావు. ఆ మరునాడు మండలస్థాయి కుస్తీపోటీలు జరుగుతున్నాయని చాటింపు జరిగింది. గత ఐదేళ్ళుగా తమ ఊరు ఫైనల్‌లో ఓడిపోతోంది.

"అందులోగాని మీరు పాల్గొని నెగ్గితే మంచి పేరొస్తుంది బాబుగారు"పాపారావు తనకితోచిన సలహా ఇచ్చాడు. భీమారావు రంగంలోకి దిగాడు. ఒక్కో ప్రత్యర్థిని ఓడించి ఫైనల్‌కిచేరాడు.

"ఆ పోటీలో గోచీపెట్టుకుని పోరాడటానికి నీకేం కర్మరా!" అని వారించింది తల్లి అచ్చమాంబ.

కాని భీమారావు వినలేదు. ప్రతిష్ఠకోసం పోరాటం ఇప్పుడు అతనిది! ఫైనల్‌పోటీలు మంగపల్లిలోనే జరిగాయి. అందరితోపాటు చూడటానికి లతకూడా వచ్చింది.పోటీలో బావ భీమారావునిచూసి ఆమె మూతి విరిచింది!

భీమారావు పోటీకి ముందు తన భారీకండలని ప్రదర్శించాడు. అరగంట పోరు తర్వాత ప్రత్యర్థిని మట్టికరిపించాడతను.

"మీ బావ పట్టు గట్టిదే పిల్లా!" అంది ఓ పెద్దావిడ. పక్కనే ఉన్న లత ఉలిక్కిపడింది ఆ మాటవిని!

పురిటినొప్పులు పడుతోంది ఒకావిడ. భర్త బండి కట్టాడు. మంచి చేయాలంటే అదే మంచి తరుణమని భావించాడు భీమారావు.

"బండిమీద ఎందుకు! రోడ్డు సరిగ్గా లేదు. నా కారులో రండి" అన్నాడు వెంటనే. గతుకుల రోడ్డు మీద కారు కూడా ముందుకు సాగటం కష్టంగానే ఉంది. పట్నం వెళ్ళే రోడ్డెక్కాలంటే ఊరిచివర ఏరు దాటాలి. ఆవిడ భర్త బక్క చిక్కి ఉన్నాడు.

సోదరిగా భావించి ఆమెని చేతులమీద ఎత్తుకుని ఏరు దాటించాడు భీమారావు. హాస్పిటల్‌కి వెళ్ళాక ఆమెకి సుఖప్రసవం అయింది.

బిడ్డ అడ్డం తిరిగిందట. కాస్త ఆలస్యమైనా తల్లీ బిడ్డలు దక్కేవారుకాదని చెప్పాడు డాక్టరు. సమయానికి ఆదుకున్నందుకు ఆవిడ భర్త కృతజ్ఞతగా భీమారావుకి చేతులుజోడించాడు.తనని ఓ దేవునిలా అభివర్ణిస్తుంటే భీమారావు హృదయం ఉప్పొంగింది!

ఏటికి వంతెన లేదు, రోడ్లు బాగోలేవు. ప్రభుత్వాధికారులని సంప్రదించి, తనూ భాగస్వామై వాటి నిర్మాణంచేపట్టాడు భీమారావు.త్రాగునీటిసమస్యని తీర్చటం, మొక్కలునాటించటం తదితరకార్యక్రమాలన్ని అతని అధ్యక్షతనచేశాడు. అందరూ వంగివంగిదండాలు పెడుతున్నారు. చూడబోతే గెలిచేలా ఉన్నాడు.

ఎం.బి.బి.ఎస్ ఉత్తీర్ణురాలయినందుకు దేవునికి గుళ్ళో నమస్కరిస్తోందామె. అక్కడకివచ్చి దణ్ణంపెడుతూ యాదృచ్ఛికంగా ఆమె పక్కన నిల్చున్నాడు భీమారావు.

అతన్ని గమనించి దూరం జరిగి తప్పుకుందామె. అతని మనసు చివుక్కుమంది! అతను ఊరిలో ఆసుపత్రి కట్టించాలని అనుకుంటున్నాడు.

"రేపే దివ్యమైనముహూర్తంఉంది బాబు. ఇంతకీ హాస్పిటల్‌పేరేం పెడదామనుకుంటున్నారు" అయ్యగారు అడిగారు. "లత హాస్పిటల్" చెప్పాడతను. హారతి వెలిగిస్తున్న లత చప్పునచూసి బిరబిరా గుడి మెట్లుదిగి అక్కడి నుండి వెళ్ళిపోయిందామె.

రెండ్రోజుల్లో ఎన్నికలు. లత ఇవ్వవలసిన బాకీని స్వయంగాతనేవచ్చి చెక్‌ఇచ్చింది ఆమె! భీమారావు షాకయ్యాడు! పందెంప్రకారం అతను సర్పంచ్ కాకపోయినా, ఈలోగా ఆమె బాకీ చెల్లించినా అతను ఆమెని శాశ్వతంగా మర్చిపోవాలి.

కంటనీరు వచ్చినంతపనయింది అతనికి.ఆలోచించుకునేలోపే ఆమె వచ్చిన దారినగడపదాటింది.

భీమారావు తల్లి ఖంగుతిన్నట్లు నిల్చుంది ఇంకా అలాగే! భీమారావుకి ఫోన్ వచ్చింది.

హాస్పిటల్‌కి ఎక్విప్‌మెంట్ కావాలట. సరె తెప్పించమన్నాడు "దానికి



వంశం పేరుతో పైకి వచ్చిన వాడు కాదు. దేశం గురించి ఆలోచించేవాడు... అందుకే నరేంద్రమోడీ మరోసారి గెలవాలి.

-కంగనా రనౌత్, నటి

నువ్వే ఇష్టంలేనప్పుడు ఎందుకురా ఇంకా ఇవన్నీ!" అచ్చమాంబ ససేమిరా అంది.భీమారావుమౌనంవహించాడు.

"లత ప్రేమ కోసం ఊరిని ప్రేమించానమ్మా. ఇప్పుడు ఊరంతా నన్ను ప్రేమిస్తోంది. అందరూ నన్ను ఓ దేవుడిలా చూస్తున్నారు.

ఇంతమంది సంతోషానికి కారణమైన అమ్మాయి ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్ళిచేసుకుని ఆమె మనసు ఇబ్బంది పెట్టమంటావా!" అన్నాడు బాధగా.

"అలా అనకురా! దాన్ని చూడకుండా నువ్వుఉండలేవని నాకుతెలుసు. రోజూ నువ్వు దానిఫోటోని చూసుకోవటంనేను గమనిస్తూనే ఉన్నాను" అంది.

"అందుకేనమ్మా ఆసుపత్రి కట్టిస్తున్నాను.లత డాక్టరుచదివిందిగా. వైద్యం చేస్తూ నా కళ్ళముందరే ఉంటుంది. అది చాలు నాకు"

"కనీసం వంశం నిలవటంకోసం వేరే అమ్మాయినైనా పెళ్ళిచేసుకోరా!"

"మనసంతా లత ఉన్నప్పుడు మరో అమ్మాయి పక్కన ఉన్నా ప్రయోజనం ఉండదమ్మా" భీమారావు అక్కడనుండి కదిలాడు. గుమ్మం వెనకే ఉన్న లత అంతా విని వేళ్ళుపిసుక్కుంది!

మీలోఎవరు కోటీశ్వరుడు ప్రోగ్రామ్‌లో లత డబ్బు గెలుచుకుంది. ఆ వార్త ఊరంతా వ్యాపించింది. భీమారావు ప్రత్యేకంగా వెళ్ళి మరీ అభినందించాడు ఆమెని.పంచాయితీ ఎన్నికలు జరిగాయి. భీమారావు గెలిచాడు. అందరూ వచ్చి అభిందించారు.

కాని లతమాత్రం రాలేదు.మరో రెండు రోజులకి భీమారావుకి ఓ విషయంతెలిసింది. ఆశ్చర్యపోయాడు! పరుగున వెళ్ళి లతని ఏకాంతంగా కలిశాడు! తనని ప్రాణంగా ప్రేమిస్తున్నాడు, తనకోసం ఎంతగానో మారిపోయాడు.

అలాంటివాడిని వదులు కోవటం అవివేకం! పెళ్ళంటూ చేసుకుంటే బావనే చేసుకుంటాననిపట్టుబట్టిందట లత. అది కలా నిజమా తెలియనంత ఆనందంగా అనిపించిందతనికి!

పెళ్ళి కుదిరింది. పెళ్ళి జరిగింది. లత అత్తారింట్లో అడుగుపెట్టింది.

వెన్నెల రాత్రి అది. అచ్చమాంబ శాలువా కప్పుకొని బయటకి బయలుదేరింది. "ఇన్నాళ్ళువాడికి వండి పెట్టటమే సరిపోయింది. ఇక కాలక్షేపానికి సమయం ఎక్కడదొరికింది. గుళ్ళో భజనకార్యక్రమం ఉందట వెళ్ళొస్తానమ్మా" కోడలితో అందామె.

ఇంట్లో పనివాళ్ళుకూడా ఆమెతో పాటు వెళ్ళిపోయారు.పదిమంది ఎత్తినా కదలని మంచంమీద పవళించి వేచి చూస్తున్నాడు భీమారావు.

పాలగ్లాసుతో ప్రత్యక్షమయింది లత. ఇంకా ఆమెకి అతనంటే బెరుకు పోలేదు! మెల్లగా ఆమె నడుముపై చేయివేశాడు. జివ్వుమంది ఆమె ఒళ్ళు! పెదాలు అదిరాయి! అతను ఆమెని సుతారంగా దగ్గరగాలాక్కున్నాడు.

ఆమె మెత్తనిస్పర్శ అతన్ని దృఢంగా మార్చింది! వెంటనే కౌగిలి బిగుసుకుంది! ఆమె అధరాల్ని అందుకున్నాడతను! గుళ్ళో రసరమ్య భాగవతం లీలగా వినిపిస్తోంది. పరువుపై అర్ధనగ్నంగా మారింది లత. అప్పటికే ఆమె కనుబొమ్మల మధ్య కుంకుమబొట్టు నుదురుమీదికి చెరిగింది.

బిడియంతో ఆమె ప్రతిఘటిస్తుంటే అతను సున్నితంగా ఆ చేతుల్ని అడ్డు తొలగిస్తూ మార్గం సుగమం చేసుకుని హత్తుకుని దొర్లాడు.

గుళ్ళో భజన మొదలయింది!

లత ఆలస్యంగా నిద్రలేస్తోంది రోజూ. కొత్తగా పెళ్ళయిందికదా అని అత్త అచ్చమాంబ అర్థం చేసుకుంది. భీమారావు వేకువనే పొలానికి వెళ్తున్నాడు. మంచంపై వేసిన దుప్పటి చెదరటంలేదు.

లత క్రిందపడుకుంటోంది. ఓరోజు గమనించింది అచ్చమాంబ. వెంటనే కోడల్ని నిలదీసి "ఎందుకు విడిగా పడుకుంటున్నావు" అంది. లత తత్తరపడి విషయం చెప్పింది.

అచ్చమాంబ ఫక్కున నవ్వింది!

"మూడు తరాల మంచం మొదటి రాత్రే విరిగిందట! అచ్చమాంబకితెలిస్తే బాగోదని ఆవిషయం బయటకి తెలీకుండా దుప్పటికప్పి ఆ రోజునుండి క్రిందనే పడుకుంటున్నారట ఆ దంపతులు! అచ్చమాంబ ఎక్కడికో ఫోన్ కొట్టి ఈసారి ఇరవైమంది ఎక్కితొక్కినా విరగని మంచం చేయించింది.

ఆలస్యంగానైనా అందమైన, అణకువగల అమ్మాయిని చేసుకున్నందుకు భీమారావుని అభినందించారు అతని ఫ్రెండ్స్. కాని లత ఆలస్యం చేయలేదు! ఆ సంవత్సరంలోనే ఆమె అతనికి ఇద్దరు వారసులనిచ్చింది!



సూర్యదేవర రామ్మోహనరావు

రొమాంటిక్ థ్రిల్లర్

"ఛ! వెధవ బతుకు! కడుపునిండా రుచిగా తినకపోతే నిద్రెలా వస్తుంది?! మందుకొట్టకపోతే మూడ్ ఎలా వస్తుంది?! ఇక సెక్స్ విషయానికొస్తే అది యోగావంటిదే కదా?! ఆ ఎంజాయ్‌మెంట్ కూడా లేకపోతే జీవితం ఉప్పులేని పప్పులా వుండదూ?! అంతెందుకు డియర్?! ఓ పూట నీతో శృంగారం లేకుంటే నువ్వూరుకుంటావా?!"

అతని మాటలకు ఆమెకు కోపం వచ్చింది!

ఆ కోపంతోపాటు నవ్వూ వచ్చింది ఎవరా జంట?!

చదవండి

డబ్బులెవరికీ ఊరికే రావు

7.9.2018 సంచికలో ప్రారంభం!

సత్యాన్వేషణ



శ్రీ పాండురంగ స్తుతి

విభుం వేణునాదం చరంతం దురంతం
స్వయం లీలయా గోప వేషం దధానమ్
గవాం బృందకానందనం చారుహాసం
పరబ్రహ్మలింగం భజే పాండురంగం॥

సర్వవ్యాపకుడు, వేణుగానలోలుడు, చిరంతనుడు, అవినాశి,
గోపవేషధారి, గోవులకు ఆనందం ఇచ్చేవాడు,
పరబ్రహ్మలింగమైన పాండురంగని సదా భజిస్తాను. ❐

విగ్రహం ఎలా ఉండాలి

విగ్రహం ఎలా ఉండా?లని అడిగితే 'ఇదేం ప్రశ్న?' అని అంటారు ఎవరైనా.కాని ఇదే నిజమైన గట్టి ప్రశ్న. ఎవరికి దేన్ని సాధించాలనే దృఢసంకల్పం ఉందో అదుగో ఆ వస్తువుని ఎదురుగా ఉంచుకుంటే అదే అతనిపాలిటి విగ్రహం.

ఏకలవ్యునికి ధనుర్విద్య కావాలి. అందుకే ద్రోణాచార్యుని విగ్రహాన్ని ముందుంచుకున్నాడు.

అర్జునునికి శివలింగపూజ అలవాటు. కృష్ణుణ్ణి అడిగాడు- శివలింగం లభించడంలేదు ఈ వనంలో. ఎలా?-అని. పంచభూతాలూ ఆయనే అవుతూంటే కన్పించడంలేదంటావేమిటి?

భూమిని, నీటిని, తేజస్సుని, వాయువుని, శూన్యాకాశాన్ని దేన్నైనా సరే శివునిగా భావించి అభిషేకించుకో! అన్నాడు. అలాగే చేశాడు అర్జునుడు.

మనం దేన్ని సాధించుకోవాలనుకుంటామో ఆ వస్తువునే మన ముందుంచుకుని ఆ ధ్యాసలోనే గడుపుతూంటే అదే మనపాలిటి విగ్రహమన్నమాట! ❐

సప్తమాతృకలు

బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ. వీరు సప్తమాతృకలు. ❐

{కోరికలను తగ్గించుకుంటే అశాంతి దానంతట అదే తగ్గిపోతుంది.}

ఆధ్యాత్మికం, ఆరోగ్యం

ఋషులు దేన్ని చెప్పినా దాంట్లో ఆధ్యాత్మిక ధోరణితోపాటు ఆరోగ్య విధానం కూడా ఉంటుంది. నీళ్ళని కూర్చునే తాగాలి. నిలబడి తాగకూడదు.

అలాగే ఎడమచేత్తో జలపాత్రని పట్టుకుని తాగడం సరికాదు.కుడిచేత్తోనే పానపాత్రని పట్టుకుని తాగాలి. ఎడమచేత్తో పనులు చేసుకునే అలవాటున్న వారైతే ఎడమచేత్తోనే పాత్రని పట్టుకుని తాగాలి.

సరైన తీరులో సరైన వేగంతో నీళ్ళు కంఠంలోనికి వెళ్ళాలంటే కుడిచేయి అలవాటువారు కుడిచేత్తో, ఎడమచేయి అలవాటు ఉన్నవారు ఎడమచేత్తోనూ తాగాలి. నిలబడి తాగుతూంటే కూర్చుని తాగినంత సవ్యంగా నీరు కంఠనాళంలోనికి పోవు.

శ్రోత్రియులు జలపాత్రని విస్తరికి కుడివైపునే ఉంచుకుని, భోజన మధ్యకాలంలో ఆ పాత్రని ఎడమ చేత్తో తీసుకుని కుడిచేతిని బోర్లించి ఆ మణికట్టు మీద ఉంచుకుని కుడివైపునుండే నీటిని తాగుతారు. నీళ్ళని సరైన పద్ధతిలో కంఠనాళంలోనికి పంపే పద్ధతే సరైనది. ❐

దైవానికి నైవేద్యంగా

దేవుడు ఏ విధమైన ఆకారమూ లేనివాడే నిజానికి. అయితే మనలో భక్తి నిలబడడంకోసం ఓ రూపాన్ని ఏర్పాటుచేసుకున్నాం. సరే! అలాటి భగవంతునికి పెట్టే నైవేద్యాలని ఆయన తింటున్నాడా? లేదు గదా! మరి నైవేద్యాలెందుకు?

మనం ఎలాటి ఆహారాన్ని తినాలో ఆ విషయాన్ని తెలియజేసేందుకే. శ్రీ వేంకటేశునికి మిరియాలూ, సొంఠీ బాగా దంచి పొడిగొట్టి కలిపిన అన్నాన్ని ఉదయం పెడతారు. ఇది ఆరోగ్యంకోసం మంచిదన్న మాట. ఉదయం ఆవుపాలూ, ఆవు వెన్ననీ పెడతారు. ఇది కూడా మంచిదన్నమాట.

భోజనం మధ్యలో తులసిరసంతో ఉన్న నీటిని అందిస్తుంటారు. ఇది మంచిదన్నమాట. నిద్రించబోయే ముందు దైవానికి గోరువెచ్చని ఆవుపాలు నైవేద్యంగా ఇస్తారు. ఇది సరైనదన్నమాట. వీటి వెనుక చెప్పలేనన్ని వైద్యరహస్యాలున్నాయి. ❐

దానాలు నాలుగు విధాలు

ఎవరికియ్యదలిచామో వారింటికి వెళ్ళి వాళ్ళని ప్రార్థించి, ఒప్పించి దానమియ్యడం ఉత్తమోత్తమ దానం. ఎవరికియ్యదలిచామో అతణ్ణి ఇంటికి పిలిపించుకుని ఇష్టంతో దానమియ్యడం ఉత్తమదానం. దానం తీసుకునే వ్యక్తే వచ్చి యాచిస్తే దానమియ్యడం మధ్యమదానం. దానానికి సరిపడినంత పనిని చేయించుకుని దానమియ్యడం అధమదానం.ఇస్తానని చెప్పి తిప్పించుకోవడం అధమాధమం.

కరెన్సీ రిలేషన్స్



డబ్బు అవసరం లేనివారుండరు. డబ్బులు సంపాదించాలి అన్న కోరిక లేనివారు వుండరు.

కాని ఆ విషయం బయటకు చెప్పుకునేందుకు ఏదో కాస్త మొహమాటం. డబ్బంటే లెక్కలేనట్టు, డబ్బుమీద ఆశ లేనట్టు కబుర్లు చెప్తుంటారు.

అది నిజం కాదని అందరికీ తెలుసు. డబ్బుకు సంబంధించినంత వరకు ప్రతి ఒక్కరిలో 'మనిషిలో మనిషి' ఉంటాడు. లోపలి మనిషి ఆలోచనలు చాలా భిన్నంగా ఉంటాయి. అదీ వాస్తవం.

డబ్బుకి రూపం ఏదైనా దానితో బంధం ప్రతి ఒక్కరికీ వుంటుంది. విద్యార్థి అయినా, ఉద్యోగి అయినా, వ్యాపారి అయినా డబ్బు గురించి తపన పడేవాడే. వయసు ఏది అయినా, నిర్వహించే బాధ్యత ఎటువంటిదైనా డబ్బుతో బంధం తప్పదు.

» మనిషికి విలువ

డబ్బు చాలా విలువైనది, దాని గురించి జాగ్రత్తగా ఉండి, దాన్ని పెంచుకునే మార్గాల గురించి అన్వేషించటం ఎలా! అనే అంశాల మీద వర్క్‌షాప్ నిర్వహించేవారు వేలల్లో ఫీజులు వసూలు చేస్తారు.

కాదుకాదంటూనే మన బంధాలన్నింటినీ తన వైపు, తన చుట్టూ తిప్పుకునే గొప్ప శక్తి కలిగినది డబ్బు. లేదులేదంటూనే ఆ డబ్బుకోసమే వెంపర్లాడే మనుషులం మనం.

ఇది ఈనాడు కొత్తగా వచ్చినది కాదు. డబ్బు రూపం మారుతూవచ్చి ఉండవచ్చు. వస్తురూపం పోయి, కాగితం రూపంలోకి మారి ఉండవచ్చు.

» మానవ సంబంధాలు

తమాషా ఏమిటంటే దానికి విలువ ఇచ్చింది, విలువ నిర్ణయించింది మనిషే. తాను సృష్టించిన డబ్బుకు తానే బానిస అవటం చిత్రమైన మనస్తత్వం. నిజానికి మనిషి ఈ కాలంలో ఎన్నింటికో బానిసగా మారాడు అంటాం.

అందులో కంప్యూటర్, స్మార్ట్ ఫోన్‌ల కొత్త వ్యసనాలవంటివి అని చెప్తాం.ఆ యంత్రాలన్నీ మనిషి కనిపెట్టినవే. మరి డబ్బుకూడా మనిషి సృష్టించినదే. అసలు మనిషి తొలిగా బానిస అయింది డబ్బుకే.



వయసు ఏదైనా, ప్రాంతం, సంస్కృతి ఎటువంటిదైనా డబ్బుపట్ల చూపించే గౌరవం ఒకలాంటిదే. సామాజికంగా వుండే విభేదాలన్నింటినీ అధిగమించినది, సరిహద్దులను దాటి సంబంధాలు పెంచేది, మహాత్ముడికైనా నేరస్థుడికైనా సంభాషణ జరపగలిగిన శక్తి వున్నది డబ్బు ద్వారానే.

డబ్బుతో మానవ సంబంధం పుట్టుకతోనే ఏర్పడుతుందేమో.ఉయ్యాలలో వేసినరోజే పసిబిడ్డకు బహుమతిగా రూపాయల నోట్లు అందిస్తారు.

వయసు పెరుగుతుంటే డబ్బుతో వుండే బంధం తమాషాగా మారిపోతుంటుంది. చిన్నతనంలో చేతికి కరెన్సీనోట్లు ఇస్తారేమో కాని నాణాలను మాత్రం ఇవ్వరు. మింగు తారేమో నన్న భయంతో.

అయినా ఎప్పుడైనా ఎక్కడైనా అవకాశం దొరికితే పాకే వయసులో పిల్లలు నాణెంవైపు చూసే చూపును గమనించండి. అది ఎంతో భిన్నంగా ఉంటుంది. ఇప్పుడంటే నాణాలకు విలువ లేకుండా పోయింది కాని, ఇరవై ఏళ్ళక్రితం వరకు పిల్లలకు విలువతెలిసేలా చేసింది నాణాల ద్వారానే.

» పాకెట్ మనీ

అప్పట్లో నాణాలు వేసుకునేందుకు తగినటువంటి భిన్నరూపాల్లో బొమ్మలను ఇవ్వటం జరిగేది. మట్టి ముంతలు నాణాలు వేసుకునేందుకు వాడేవారు. అందులో నాణాలు వెయ్యటమేగాని తీసేందుకు వీలుండదు. అందులో ఒక్కొక్క నాణెం పడుతుంటే దాని బరువు పెరుగుతుంటే మహా ఆనందంగా ఉండేది. ఆ ముంత ఎప్పుడు నిండుతుందా అని ఎదురుచూస్తూ రోజులు గడిపేవారు.

నాణాలు ఇచ్చి దాన్ని నోట్ల రూపంలోకి మార్చుకోవటంతోనే ఐదారేళ్ళ పిల్లలకు డబ్బుతో బంధం

మొదలవుతుంది. అప్పట్లో బ్యాంకులు పిగ్గీ బ్యాంక్ అకౌంట్స్‌ని ప్రోత్సహించేవి. హైస్కూల్ స్థాయికి వచ్చేసరికి పిల్లల మాటలు పాకెట్ మనీవైపు మళ్ళుతాయి. ఇదివరలో పిల్లలచేతికి డబ్బులివ్వటం వారిని పాడుచెయ్యటం అనుకునేవారు.

కాని మారిన కాలంతో ఆలోచనలు మారాయి. పిల్లలకు పాకెట్ మనీ ఇవ్వటం అనే పద్ధతి మొదలైంది. స్కూళ్ళలో పాకెట్‌మనీ పోటీలు పిల్లల మధ్య పెరిగింది. ఆ పాకెట్ మనీని బట్టి పిల్లలకు విలువ, స్నేహాలు వచ్చాయి. ఒకనాడు తెలివిగల వాడి చుట్టూ మిగిలిన వారు చేరితే నేడు పాకెట్ మనీ బలంగా వున్నవాడి చుట్టూ మిగిలిన వాళ్ళు చేరుతున్నారు.

» నెట్ బ్యాంకింగ్

ఇల్లువదిలి పై చదువులకు ప్రొఫెషనల్ కాలేజీలకో, యూనివర్శిటీలకో వెళ్ళిన వారి అనుభవాలు భిన్నంగా ఉండేవి. అప్పటికింకా బ్యాంకులు,అకౌంట్స్ తెరవటం వంటివి లేవు.

ప్రతినెలా ఇంటి నుండి వచ్చే మనియార్డర్ కోసం ఎదురుచూపులు చూడాల్సి వుండేది.

హాస్టల్‌లో ఒకడికి మనియార్డర్ వస్తే మిగిలిన వారందరిలో సందడి. అలా మనియార్డర్ కోసం ఆశగా ఎదురుచూసి, ఆ ఎమ్.ఓ. తెచ్చే పోస్ట్‌మ్యాన్‌ని దైవదూతగా చూసిన ఆ కాలం ఇప్పుడు లేదు.

ఆ తర్వాత బ్యాంక్ అకౌంట్స్ తెరవాల్సిన పరిస్థితి ప్రభుత్వాలు కల్పించాయి.

దానితో విత్ డ్రా కోసం బ్యాంక్‌లో క్యూలో నిలబడాల్సివచ్చేది. కాని అది చాలా తక్కువరోజులే నడిచింది. ఇప్పుడు కుప్పలు తెప్పలుగా ఎ.టి.ఎమ్.లు వచ్చి బ్యాంక్‌తో బంధాన్ని తెచ్చింది.

ఎన్నిరకాల మార్పులు వచ్చినా డబ్బుతో బంధం మాత్రం తెంచలేరు.

పాత తరంవారిని జీతం గురించి అడిగారా ఎప్పుడైనా. నెల తిరిగిన తర్వాత ఉద్యోగులంతా క్యూలో నిలబడి రెవిన్యూ స్టాంప్ చేతిలో పట్టుకుని, దాన్ని అంటించి, సంతకం చేసి జీతం అందుకున్న విషయం చెప్తే ఈ తరంవారికి నవ్వు వస్తుందేమో.

కాని కష్టించి సంపాదించినదాన్ని అందుకుని, అతి జాగ్రత్తగా లెక్క పెట్టుకుని, ఆనందంగా జేబులో పెట్టుకుని ఇంటికి చేరితే ఇంటి దగ్గర ఫస్ట్ తారీకు కోసం ఎదురుచూపులతో చూసే మనుషుల వాతావరణం పాత సినిమాలో చూసుంటారు.

ఇప్పుడు అటువంటి మధ్యతరగతి కుటుంబ వాతావరణం కనిపించటం కష్టమే. కొంతకాలం జీతాలను చెక్కుల రూపంలో అందుకున్నారు. కాని అది చాలా తక్కువ కాలమే నడిచింది.

కార్డులు కరెన్సీగా మారిన తర్వాత ఇప్పుడు జీవితాలు మరింతగా మారిపోయాయి. ఇల్లు వదిలి వెళ్ళే పిల్లలకు ఎ.టి.ఎమ్. కార్డు ఇస్తే చాలిప్పుడు. కరెన్సీ భారమై కార్డులు ముద్దు అయిన కాలం వచ్చింది. నెట్ బ్యాంకింగ్ వచ్చింది.

ఏ క్షణంలో కావాలంటే ఆ క్షణంలో ఒకరినుండి మరొకరికి డబ్బు బదిలీ చెయ్యగలం. తెల్లవారితే గాని బ్యాంక్‌కి పరిగెట్టాలి అనే ఆలోచనే లేదు.

డబ్బుకు సంబంధించిన ఇతర అంశాలు మారి వుండవచ్చు. యంత్రాల పెత్తనం పెరిగింది. కాని డబ్బుకు మనిషికి వున్న బంధం మాత్రం మారలేదు. డబ్బు గురించిన ఆలోచనలు ఒకలాంటివే. డబ్బు మీదున్న ప్రేమ అటువంటిదే. మనిషిని మరింతగా శాసించగలిగిన స్థాయికి డబ్బు చేరింది.

అన్ని సంబంధాలు ఆర్థికపరమైనవే అని ఎప్పుడో ఒక మహానుభావుడు, ముందుచూపున్న మనిషి చెప్పాడు. ఆ మాట అన్నరోజు ఆయన్ని పిచ్చివాడిగా చూసి వుంటారు. మానవ సంబంధాలను, స్నేహాలు, బంధుత్వాలను డబ్బుకు ముడిపెడతారా! అని తప్పు పట్టి వుంటారు.

మానవ విలువలు, బంధుత్వాలు శాశ్వతం.



Courtesy : Woman's Era

డబ్బుకు సంబంధం లేనివి అని ఎదురు పాఠాలు చెప్పేవుంటారు. కాని వాస్తవంలో నేడు లోకమంతా డబ్బుచుట్టూనే తిరుగుతున్నది.

» సంపదే ఆనందం

ప్రభుత్వాలు జి.డి.పి. గురించి మాట్లాడుతుంటే, పెళ్ళిసంబంధాలు జీతాన్నిబట్టి సాగుతున్నాయి. ఈ పెళ్ళికి అంగీకరిస్తే జీవితం హాయిగా, కష్టం లేకుండా సాగుతుందా! అని ఆలోచించేవారు.

సుఖంగా సంసారం సాగితే చాలు! అనే ఆలోచన నుండి ఒకవేళ విడిపోతే భారీగా భరణం రాబట్టే అవకాశముందా! అనే ఆలోచన పెళ్ళిరోజే చేస్తున్నారంటున్నాయి సర్వేలు. సంసారంలో సమస్యలకు డబ్బు కారణమవుతున్నది.

ఆ డబ్బు సంపాదనకన్నా దానిమీద పెత్తనం కోసం పోటీపడుతున్నారు. కాలంతో సంబంధాలు ధన సంబంధాలయ్యాయి. సర్దుబాటు సంసారంకోసం కాక పంపకాల కోసం చేసుకుంటున్నారు. ఒకవైపు సమాజంలో విలువలు తగ్గాయి.

కాని అదే సమయంలో డబ్బు విలువ పెరిగింది. వయసులో డబ్బుకున్న విలువ మారుతూరావటం మనం గమనించాం. కాని ఒక వయసుతర్వాత డబ్బే విలువైనదన్న అభిప్రాయం స్థిరపడిపోతున్నది.

డబ్బుఅంశంలో వచ్చిన మార్పు అందరికీ వర్తించేది. ఒకనాడు రంగురాళ్ళు విలువైనవిగా మార్పిడికి వాడుకుంటే ఇప్పుడు పిన్ నెంబర్ మార్పిడితో జీవితాలు తారుమారవుతున్నాయి.

సంపద మనిషిని మారుస్తున్నది. సంపదతో పాటు దాని ప్రదర్శన, ఆ ప్రదర్శనతోపాటు వచ్చే దర్జా, దర్పం, అహం స్పష్టంగా కనిపిస్తాయి. డబ్బు కోరుకున్నవన్నీ అందించలేవన్న విషయం ఆలస్యంగా అర్థమవుతుంది. డబ్బుతో చాలా వస్తాయి.

విలాసవంతమైన భవనం, పాలరాతి నేల, వాతావరణం చల్లబరిచే యంత్రాలు, మెత్తని పరుపులు వగైరాలు వస్తాయి. కాని మనసుకి ప్రశాంతతనిచ్చే నిద్ర రాదు. కోరుకున్న తోడు కరువు. సంపద పెరిగి, మమతలు, మనసులు తరిగి, మనుషుల మధ్య దూరం అధికమవుతుంది.

అధికంగావుంటే ఆనందం అధికంఅనేది డబ్బుకు వర్తించదంటారు అనుభవజ్ఞులు. డబ్బుతో అనుబంధం అవసరమేకాని డబ్బే లోకం అనుకుంటే జీవితంలో కష్టాలు తప్పవు అంటారు.

ఎంత సంపద వున్నా సామాన్యుడిగా గడపగలిగిన మనస్సు అవసరం. ఎంత సంపదవున్నా మరిదేని కోసమో బ్రతిమలాడుకునే కోటీశ్వరుడి జీవితం అనవసరం అన్నది నేటి సూక్తి.

మనసుకు డబ్బుకు వున్న బంధం చిత్రమైనది. అంత సులభంగా తెగదు. మరీ బలమైన బంధంగా మారినా చిక్కులు తప్పవు.

అందుకే డబ్బుతో జీవితం ఎలా అనేది చిత్రమైన ప్రశ్నగా మిగులుతుంది.

ఇదిగో ఇది సరైన బంధం, ఈ మేరకే వుండటం అవసరం అని నిర్వచించలేని పరిస్థితి. మరి ఎవరికి వారే సృష్టించుకోవాలేమో పరిమితులు.

డి.వెంకటేశ్వరరావు

ఉచ్చు

"ఎందుకో... మనిషి అంత ఫెయిర్‌కాదనిపించింది. అతడు నన్ను చూసే విధానంచూసి అంత మర్యాదస్తుడు కూడా కాదనిపించింది. అందుకే అతడు నాతో మాట కలిపి ముందుకుపోతూ ఉంటే తప్పించుకుని వెళ్ళిపోయాను కూడా" పెదవి విప్పింది సుహాసిని.

"ఓకే... ఇంతకీ అతడు మీరున్న ఆ చోటుకి ఎందుకొచ్చాడో మీకేమన్నా తెలుసా?" అటూ ఇటూ పచార్లు చేస్తూ అడిగాడు ధనుంజయ్.



"ఇది మరీ విడ్డూరంగా ఉంది ఎస్సైగారూ... నాకు పరిచయం లేని వ్యక్తి నేనున్న చోటుకి ఎందుకొచ్చాడో నాకెలా తెలుస్తుంది! మా గేటెడ్ కమ్యూనిటీలో మూడువందల ఇళ్ళున్నాయి.

అందులో ఏ ఇంటికి వచ్చాడో నేనెలా ఊహించగలను!" విసురుగా పలికింది సుహాసిని.

"ఓకే మేడమ్... కోపరేట్ చేసినందుకు చాలా థ్యాంక్స్. అప్పుడప్పుడు ఇన్వెస్టిగేషన్ కోసం మిమ్మల్ని కలవాల్సిరావచ్చు.

మాకు ఇన్ఫామ్ చేయకుండా మీరు ఈ ఊరు దాటి వెళ్ళకూడదు... మీరిక వెళ్ళవచ్చు" మర్యాద నిండిన స్వరంతో చెప్పాడు ధనుంజయ్.

బతుకుజీవుడా అని ఊపిరి తీసుకుంది సుహాసిని. ఇంకా అక్కడే ఉంటే అతడింకెలా వేపుకుతింటాడో నన్న భయంతో దాదాపు పరుగెడుతున్నట్లే పోలీస్ స్టేషన్ బయటకు నడిచింది.

తన స్కూటీ తీసి స్టార్ట్ చేసి, కాస్త దూరం వచ్చే వరకు కూడా ఆమె గుండెదడ తగ్గలేదు. ఉరుము ఉరిమి మంగళం మీద పడిందన్నట్లు... వైశాలి తన మీద అనుమానపడడమేమిటో ఆమెకు ఎంత తల బద్దలు కొట్టుకున్నా అర్థం కావడంలేదు.

ఉదయం జూనియర్ ఇంటర్ వాళ్ళకి క్లాసు తీసుకుంటూంటే ప్యూన్ వచ్చి పిలిచాడు "మీకోసం ఎవరో వచ్చారంటూ"

తనకి ఆశ్చర్యం అనిపించింది. సాధారణంగా తనకోసం కాలేజ్‌కి ఎవరూ రారు. ఒకవేళ అవసరార్థం వచ్చినా ముందు తనకి ఫోన్ చేసి తాను రమ్మంటేనే వస్తారు. అలాంటిది ఇలా చెప్పాపెట్టకుండా తనకోసం వచ్చే చుట్టం ఎవరై ఉంటారబ్బా! అని ఆలోచిస్తూనే వరండాలోకి చేరుకుంది సుహాసిని.

అక్కడ... ఇదివరకు తానెన్నడూ చూడని, తన కన్నులు పరిచయంలేని వ్యక్తి ఒకరు నిలబడి ఉండడం చూసి ఖంగుతింది.

ఆమె తనని చూస్తూనే దగ్గరకు వచ్చి "సుహాసిని అంటే మీరేనా మేడమ్" అంటూ అడిగింది.

"యస్... నేనే. కాని, మీరు? మీరెవరో నాకు తెలియదే... నాతో మీకేం పని?" వింతగా అడిగింది సుహాసిని.

"నేను టూటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి వస్తున్నా... మఫ్టీలో ఉన్న కానిస్టేబుల్‌ని. మా ఎస్సైగారు మిమ్మల్ని ఓసారి తీసుకుని రమ్మన్నారు?" చెప్పింది ఆ అపరిచిత యువతి.

"నేనా! పోలీస్‌స్టేషన్‌కా? వై?" కాస్త కంగారుగా ఆ లేడీ కానిస్టేబుల్‌ని అడిగింది సుహాసిని. ఆమె మనసు పరిపరివిధాలపోయింది.

"అదంతా అక్కడే చెబుతాము... మీరు వస్తే బయలుదేరుదాము" అంది ఆమె.

"కారణం చెప్పకుండా నేనెందుకు రావాలి?" బింకంగా అంది సుహాసిని.

"వచ్చి తీరాలి మేడమ్... రానని మొండికేస్తే బలవంతంగా తీసుకెళ్ళాల్సివస్తుంది" కటువుగా అందా మహిళాకానిస్టేబుల్.ఆమె వాలకం చూస్తే అన్నంత పనీ చేస్తుందనిపించింది. అందుకే మాట్లాడకుండా తన స్కూటీమీద ఆమెని అనుసరించింది. దారంతా ఏవో భయాలు, ఆలోచనలు. తనని స్టేషన్‌కి రమ్మనడానికి కారణం ఏమైఉంటుందా అని అన్వేషించింది ఆమె మనసు.

తీరా అక్కడకు వెళ్ళాక ఇదీ సంగతి. అసలు... వైశాలి ఎందుకిలా చేసిందో సుహాసినికి అర్థం కాలేదు. ఆ పట్టునే వెళ్ళి నాలుగూ ఛడామడా దులిపేసివద్దామా అనిపించింది. అంతలోనే ఏదో వివేకం ఆమెనువెనక్కి లాగింది. 'అసలే... నువ్వు అనుమానితురాలివి... ఈ పరిస్థితులలో ఆమె ఇంటికివెళ్ళి, ఆమెతో తగవుపడడం అవసరమా! ఆమె పుట్టెడు దుఃఖంలో ఉంది.

ఏం చేస్తోందో తెలియని స్థితిలో నిన్ను మరింత అవమానిస్తే నువ్వు తట్టుకోగలవా! దీనితో పోలీసులు నిన్ను మరింత ఇబ్బందిపెట్టే ఛాన్స్ కూడా లేకపోలేదు.

కె.కె.భాగ్యశ్రీ



గత సంచికలో ప్రారంభమైన 'ఉచ్చు' సీరియల్ జరిగిన కథ

ఓ హత్యకేసులో తనకి తెలియకుండానే అభియోగం మోపబడి పోలీసుస్టేషన్‌కి రావలసి వస్తుంది సుహాసినికి. ఎస్.ఐ. ధనుంజయ్ ఆమెను ఇంటరాగేట్ చేయడం మొదలుపెడతాడు. సత్యకుమార్ అనే ప్రముఖ వ్యాపారవేత్త హత్యచేయబడతాడు.

'సత్యకుమార్ భార్య వైశాలి మీమీద అనుమానపడి మీ మీద కంప్లయింట్ ఇచ్చారు' అని ధనుంజయ్ చెప్పేసరికి ఆశ్చర్యపోతుంది సుహాసిని. వైశాలికి, తనకీ స్నేహం పెద్దగా లేదని ఆమె భర్త చనిపోవడానికీ తనకీ సంబంధం లేదని చెబుతుంది సుహాసిని.

చదువుకునే రోజుల్లో వైశాలి తన క్లాస్‌మేట్ మాత్రమేనని చెబుతుంది. గవర్నమెంట్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న సుహాసిని భర్త చనిపోతాడు. ఒక్కతే కూతురు.

సత్యకుమార్ హత్య గురించి ధనుంజయ్ వేసే ప్రశ్నలు ఆమెను ఇబ్బందికి లోనుచేస్తుంటాయి. ఇక జరిగేది చదవండి.

ఎందుకొచ్చినయాతన. ఇవాళ కాకపోతే రేపు... నువ్వు నిర్దోషివని బుజువౌతుంది. అప్పటివరకు సంయమనంతో వేచిచూస్తే మంచిది" బుద్ధి హితవు పలకడంతో ఆ ఆలోచనకి స్వస్తిచెప్పింది సుహాసిని.

పలురకాల యోచనల మధ్య ఇల్లు చేరింది సుహాసిని. గేటుదగ్గరున్న సెక్యూరిటీ అలవాటు ప్రకారం సెల్యూట్ చేశాడు.

అన్యమనస్కంగానే తలూపింది సుహాసిని.

తన ఫ్లాటు చేరేసరికి తలుపు తెరచి ఉండడం చూసి "అప్పుడే అభిజ్ఞ వచ్చేసిందా?" అనుకుంటూ వరండాలో చెప్పులు విప్పి, స్టాండుమీద పెట్టి ఇంకా చిందరవందరగా పడి ఉన్న కూతురి చెప్పులనుకూడా సర్దేసి తలుపు ముందున్న గేటు తీసుకుని లోపలికి వెళ్ళింది సుహాసిని.

గేటు శబ్దానికి హాల్లోకి వచ్చిన అభిజ్ఞ తల్లిని చూసి పలకరింపుగా నవ్వి "హాయ్ మా... గుడీవినింగ్..." అంది నవ్వుముఖంతో.

"హాయ్ బంగారం... ఇవాళ త్వరగా వచ్చావా?" కూతురి హసితవదనం చూడగానే అప్పటివరకు తాను పడిన టెన్షన్, వేదన అన్నీ మరచిపోయింది సుహాసిని. జీవితంలో తాను ఎన్ని బాధలుపడ్డా, ఎన్ని కష్టాలను ఎదుర్కొన్నా ఉగ్గబట్టుకుని, నిబ్బరంతో బతుకుతున్నది ఈ చిన్ని చిరునవ్వు చూసేకదా!

జీవితపు లోతులను తరచి చూడవలసిన అగత్యం ఏర్పడిన ప్రతిసందర్భంలోనూ, ఎదురవుతున్న విపత్కర పరిస్థితులను పరిష్కరించలేక తాను అగాధాల అంచులలోకి జారిపోతోందేమో... అని భీతిల్లిన ప్రతిసారీ.. జీవం కోల్పోయినవాటిని తిరిగి బతికించే మృతసంజీవనియై, బీడువారిన భూమిని తడిపే తొలకరిజల్లై తనని సేదతీర్చి బతుకుతీపి కలిగించేది తన ముద్దులతనయే కదా!

"ఎల్లుండినుంచీ కాలేజ్‌లో ఇంటర్నల్స్ ఉన్నాయి కదమ్మా... అందుకే కాస్త ముందు విడిచిపెట్టారీరోజు... నేను, సుష్మ ఇద్దరం కలిసి చదువుకుంటున్నాము" తల్లి దగ్గరగా వచ్చి ఆమెను కౌగిలించుకుంటూ చెప్పింది అభిజ్ఞ.

అప్పుడు గమనించింది సుహాసిని లోపల గదిలో ఆమెతో పాటుగా ఉన్న సుష్మని.

"హాయ్ ఆంటీ..." విష్ చేసింది సుష్మ.

"హాయ్ రా... కంబైండ్ స్టడీసా... గుడ్... బట్... నో హస్క్ ప్లీజ్... నైట్ నీ డిన్నర్ ఇక్కడే... మమ్మీకి ఫోన్‌చేసి చెప్పేయ్" చెప్పింది సుహాసిని నవ్వుతూ.

సీరియల్

అర్థంకావడంలేదు

చేస్తున్న ప్రతి సినిమాకూ పరిణతిని పెంచుకుంటూపోతున్నది అనుపమా పరమేశ్వరన్.తనకు నూటయ్యే కథల్నే ఎంచుకుంటూ విజయాలను చవిచూస్తున్నది. కథల ఎంపిక గురించి అడిగితే నవ్వులతో సమాధానం ఇచ్చింది.

"నిజానికి ఏ కథలు ఎంచుకోవాలో, వేటిని వదులుకోవాలో నాకే అర్థంకావడంలేదు.

కథలన్నీ నచ్చేసే మాదిరి సినిమాలూ, నటనూ ప్రేమిస్తున్నానేమో. బహుశా ఈ వయస్సులో ఇటువంటి డైలమా వుంటుందేమో. ఇన్ని సినిమాలు చేస్తున్నా కన్‌ఫ్యూజన్ వుంటూనే ఉంది" అంటూ ఫ్రాంక్‌గా చెప్పింది అనుపమా పరమేశ్వరన్.



"ఎందుకాంటీ మీకు శ్రమా..." అంది సుష్మ.

"ఇందులో శ్రమేముందిరా! మేము వండుకున్న దాన్లోనే నీకూనూ..." బ్యాగ్ టేబుల్‌మీద పెట్టేసి లోపలికి నడిచింది సుహాసిని.

నిజానికి ఆమె ఉన్న పరిస్థితిలో ఎవరితోనూ మాట్లాడాలనిలేదు. ఏ పనీ చేయాలని కూడా అనిపించడంలేదు. ఇందాక తగిలిన గాయానికి దెబ్బతిన్న మనసు ఏకాంతాన్ని కోరుకుంటోంది.

ఒక్కతే గదిలో తలుపులు మూసుకుని కూర్చుని ఏకాంతంలో తనివిదీరా ఏడవాలనిపిస్తోంది.

కాని, అది కుదరని పని. ఇంట్లో అభిజ్ఞ ఉంది. అలాచేస్తే ఏమైంది అని అడగక మానదు.

తనకి అబద్ధం చెప్పడం రాదు. ప్రస్తుతం తానున్న స్థితిలో నిజం చెప్పి కూతురి మనసు పాడుచేయడం కూడా ఇష్టంలేదు. అందుకే... గుండెలని కుదిపేస్తున్న అవమానపు అలల్ని అదుపులో ఉంచుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తోంది సుహాసిని.

ఇంకా ఆ అలలతాకిడికి గుండె ముక్కలై, ఎక్కడ తాను బద్దలవుతుందోనన్న భయంతో బాత్‌రూమ్‌లోకి వెళ్ళి దుఃఖమంతా తీరేలా భోరుమనిఏడ్చింది. మీద నుంచి సన్నగా కురుస్తున్న షవర్ ధారలలో ఆమె కన్నీటిజల్లు కూడా కలగలిసి ప్రవహించింది. కాసేపటి తరువాత శోకభారం కొంచెంతీరాక బాధాతప్తహృదయంతో బయటికి వచ్చింది సుహాసిని.

తడితల తుడుచుకుని దేవుడిముందు సందె దీపం వెలిగించి కాసేపు చేతులు జోడించి కూర్చుండిపోయింది పూజగదిలోనే.

"అమ్మా! రాత్రికేం చేస్తున్నావు?" అభిజ్ఞమాటలతో ఇహలోకంలోకి వచ్చింది.

"ఏం కావాలి రా?" లాలనగా కూతురి తల నిమిరింది సుహాసిని.

"ఏదైనా ఫరవాలేదులే... పూరీ అయితే బాగుంటుంది! సుష్మకి నువ్వు చేసిన పూరీలంటే మహాఇష్టం. అవునూ! నీ కళ్ళేంటి... అంత రెడ్డిష్‌గా ఉన్నాయి. ఉబ్బిపోయాయి కూడా! ఆర్ యు ఆల్‌రైట్?" అనుమానంగా తల్లిముఖంలోకి చూసింది అభిజ్ఞ.

"ఏం లేదురా... ఐయామ్ ఓకే..." అంటూ బలవంతాన నవ్వింది సుహాసిని.

"నో... నో... ఏదో తేడాగా ఉంది నీ ఫేస్... ఏదో అబ్నార్మల్‌గా కనిపిస్తోంది. రోజులా మాత్రం లేవు నువ్వు. ఒంట్లో బాగాలేదా అమ్మా?" ఆప్యాయంగా తల్లికేసి చూసింది అభిజ్ఞ.

"ఏంలేదురా... నేను బాగానే ఉన్నాను. అయినా మా అమ్మవి నువ్వుండగా నాకేం లోటు చెప్పు! పోయి చదువుకో... నేను క్షణంలో పూరీ చేసిపెడతాను కదా!" నవ్వుతూనే కూతురి భుజాలు పట్టుకుని సున్నితంగా అవతలికి తోసింది సుహాసిని.

"వద్దులే అమ్మా! ఎందుకో నువ్వీరోజు బాగా స్ట్రైయిన్ అయినట్లున్నావు. ఫిజికల్లీ అండ్ మెంటల్లీ ఆల్సో. సరదాగా ఈపూట నా చేతివంట రుచి చూస్తావేమిటి?" అంది అభిజ్ఞ.

"నా మాట వినరా... నాకేం లేదు... బయట పొల్యూషన్‌లో బైక్ మీద తిరిగివస్తే ఎలా ఉంటాను చెప్పు. ఎందుకో ఇందాక కూరల మార్కెట్ దగ్గర హెల్మెట్ తీసినప్పుడు కళ్ళలోకి దుమ్ముపడింది. అంతకుమించి ఇంకేమీలేదు" సర్దిచెప్పింది సుహాసిని. ఆమె మాటలు అభిజ్ఞని సమాధానపరిచాయో లేదో తెలియదు గాని, తల్లికేసి తేరిపార చూసి తన గదిలోకి వెళ్ళిపోయింది.

ఫ్రిజ్‌లోనుంచి మెంతికూర తీసిసన్నగా కట్‌చేసి కొంచెం నీటితో ఉడకపెట్టి అందులో గోధుమపిండి కలిపి ఓ పక్కన ఉంచింది. అభిజ్ఞకి మేథీపూరీ అంటేఇష్టం. అందులోకి పాలక్‌పనీర్ అంటే మరీ ఇష్టం. సరిగ్గా గంట తరువాత మేథీ పూరీ, పాలక్‌పనీర్ తయారుచేసి పిల్లల్ని భోజనానికి పిలిచింది సుహాసిని.

తల్లి తనకిష్టమైన వంట చేసిపెట్టగానే అభిజ్ఞ ముఖం వికసించింది.

"ఎందుకమ్మా... ఓపికలేకపోయినా ఇవన్నీచేశావు. సింపుల్‌గా చేసేయాల్సింది" తల్లిమెడ చుట్టూ చేతులువేసి గారాలు పోయింది అభిజ్ఞ. ముద్దులు గునుస్తున్న తన ముద్దుల పట్టిని కుర్చీలో కూర్చోబెడుతూ... "ఉదయంపూట ఎలాగూ ఉరుకులూ పరుగులే... కనీసం రాత్రన్నా ఏదో చేసుకోవాలి కదా!

కూతురికిష్టమైన వంటకాలు చేసిపెట్టాలని ఏ తల్లికి ఉండదు చెప్పు!

అక్కరలేని ఆరాలు మాని కడుపు నిండా తిను... రామ్మా సుష్మా... ఇవి మా అభికి ఫేవరెట్ డిషెస్... టేస్ట్ చేసి ఆంటీవంటకి మార్క్స్‌వేయి..."

వేరే ప్లేట్‌లో సుష్మకికూడా వడ్డించింది సుహాసిని.

ఓ ముక్కతుంచి, పాలక్ పనీర్‌తో కలిపినోట్లోపెట్టుకున్న సుష్మ-"వావ్ ఆంటీ...యమ్మీ... సో టేస్టీ... ఇంత అద్భుతంగా చేయడం ఏ స్టార్ హోటల్ వాడివల్లా కాదంటే నమ్మండి.

అసలు ఇండియాలో ఉన్న చెఫ్‌లందరినీ మీ దగ్గరకే ట్రైనింగ్‌కి పంపేయాలి" అంటూ సుహాసినిని ఆకాశానికి ఎత్తేయసాగింది సుష్మ.

"చాల్లే కబుర్లు... ముదిరిపోయావు బాగా!" మురిపెంగా ఆమె చెంపమీద తట్టింది సుహాసిని.

తినడం పూర్తయ్యాక ఇంటికి ఫోన్‌చేసి తాను ఆ రాత్రి రావడంలేదని, అక్కడే ఉండిపోయి చదువుకుంటానని చెప్పింది సుష్మ. అది అలవాటైన సంగతే కాబట్టి అందుకు ఒప్పుకుంది ఆమె తల్లి.

పిల్లలు గదిలోకి వెళ్ళిపోయాక ఏదో తిన్నాననిపించి, వంటిల్లు సర్దుకుని... మూసిఉన్న ఆ గది తలుపుకేసి ఓసారి చూసి, నెమ్మదిగా తలుపుతట్టింది. తలుపు తీసిన అభిజ్ఞ "ఏంటమ్మా?"అంది కాస్త చిరాగ్గా.

"సారీరా డిస్టర్బ్ చేశాను... పాలు కలిపి ఫ్లాస్కులో పోశాను. ఇద్దామని..." అంటూ చేతిలోని వాక్యూమ్ ఫ్లాస్క్, గ్లాసులు అందించింది ఆమెకి.

"ఓ థాంక్యూఅమ్మా... యు ఆర్ గ్రేట్... మై స్వీట్ మామ్"అంటూ తల్లిబుగ్గని చప్పున ముద్దాడింది.

"గుడ్‌నైట్ బంగారం" అంటూ తనగదికేసి నడి

చింది. ఆమె వెనకే తలుపులు మూసుకున్న చప్పుడు.

మూసుకున్న ఆమె గదితలుపుల వెనక ఏ తలపులు దాగున్నాయో... ఏ నేరరచనకు వ్యూహాలు సిద్ధమవుతున్నాయో సుహాసిని ఊహాకి కూడా అందే వీలే లేదు.

పక్కమీద వాలి కళ్ళుమూసుకున్న సుహాసినికి కమ్మని నిద్ర రావడానికి బదులుగా ఆ రోజు తానెదుర్కొన్న అనూహ్య సంఘటనే కళ్ళముందు మెదలసాగింది.

"ఏమిటీ విపరీతం! కాలేజీరోజుల దగ్గరనుండీ తానేమిటో వైశాలికి బాగా తెలుసు... తమ నడుమ సాన్నిహిత్యం లేకపోయినా వ్యక్తిగా తానేమిటో వైశాలి ఎరుగుదును.

అలాంటిది ఇన్నాళ్ళ తరువాత తారసపడి, తేరుకోలేని అభాండం తన మీద వేయడం! నిజంగా నమ్మలేకపోతోంది. ఇది ఏ ప్రళయానికి నాంది!

తన ప్రమేయం ఎంతమాత్రం లేని ఈ సంఘటన తన జీవితంలో ఏ కల్లోలం రేపనుంది. ఈ తుఫానులో తను, తనబిడ్డ కొట్టుకుపోకుండా ఏ శక్తి ఆపుతుంది! ఎదురుగా గోడమీద ఉన్న ఫోటోలోనుంచి తేజస్వి నవ్వుతున్నాడు.

తనకేసి చూసినట్లుగా ఉన్న ఆ భంగిమ చూసి సుహాసినికి ఏడుపాగలేదు. "నీకేం...నీమట్టుకు నువ్వు హాయిగా వెళ్ళిపోయావు... నేనే ఇక్కడ నానా అగచాట్లు పడుతున్నా. ఇంకా ఎన్నాళ్ళు నాకీ నరకయాతన!" హృదయభాండం బద్దలైంది ఒక్కసారిగా.

> ఇమ్రాన్‌ఖాన్ అప్పుడు పాకిస్తాన్ క్రికెట్ జట్టును ఐక్యంచేసినట్టే ఇప్పుడు పాకిస్తాన్ ప్రజలను ఏకంచేస్తాడేమో.
>
> -కపిల్‌దేవ్, మాజీ క్రికెటర్



డొక్కలెగిసిపడుతూ ఉంటే అలా ఎంతసేపో దిండులో ముఖందూర్చి ఏడుస్తూనేఉంది. అంతులేని మనోవేదనతో కుమిలిపోతున్న ఆమె కనురెప్పలని ఎప్పటికోగాని నిద్రాదేవత అధిష్టించలేకపోయింది.

ఏదో ప్రేమవ్యవహారాన్ని పరిష్కరించమని స్టేషన్‌కి వచ్చినయువజంటకి, వారి తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ నిర్వహించి వాళ్ళకి సర్దిచెప్పి పంపించే సరికి తలప్రాణం తోకకొచ్చింది ఎస్సై ధనుంజయ్‌కి.

కానీకి ఠికాణాలేనివాడికిపిల్లనిచ్చి గొంతుకోయలేం అని అమ్మాయి తల్లిదండ్రులు, అంత ఇష్టంలేనప్పుడు తమకికూడా ఈసంబంధం అక్కరలేదని అబ్బాయి కన్నవారు, ఆ అబ్బాయిని తప్ప వేరే వ్యక్తిని భర్తగా ఊహించుకోలేనని అమ్మాయి, అవకాశం ఇచ్చి చూస్తే తానే మిటో నిరూపించుకుని అమ్మాయిని పూవుల్లో పెట్టి చూసుకుంటానని అబ్బాయి...

ఇలా... దాదాపు ఒకరెండుగంటలసేపు... నానా గందరగోళం జరిగింది. ఇరువర్గాలవారినీ సమన్వయపరచి, రాజీకుదిర్చేసరికి బుర్రవేడెక్కిపోయి సన్నగా తలనొప్పి మొదలైంది ధనుంజయ్‌కి.

కాఫీ తెప్పించమని కానిస్టేబుల్‌కి ఆర్డరిచ్చి కాస్త రిలాక్స్‌గా కూర్చున్నాడు. కాసేపటిలో పొగలుకక్కే వేడివేడి కాఫీ అతడి టేబుల్‌మీద ఉంది.

ఈ నేరాలు ఘోరాలతో బుర్ర పిచ్చెక్కిపోతోంది. ఇన్వెస్టిగేషన్ పేరుతో అనుమానమున్న ప్రతివాడినీ ప్రశ్నించడం ఒక ఎత్తయితే వారినుంచి నిజం రాబట్టటం మరొక ఎత్తు.

ఈ ప్రక్రియంతా జరుగుతూ ఉండగానే పై అధికారుల నుంచి ఫోన్లమీద ఫోన్లు... దర్యాప్తు త్వరగా పూర్తిచేయమని ఆర్డర్లు.

ఒక్కోసారి ఈ ఉద్యోగం మానేసి ఎక్కడికన్నా పారిపోవాలని అనిపిస్తుంది.

కాని, జీతంరాళ్ళనే నమ్ముకుని బతుకుతున్న మధ్యతరగతి మనుషులు ఉద్యోగం మానేసికూర్చుంటే సాగరంలాంటి సంసారాన్ని ఎలా పోషిస్తారు!

సీరియల్

కెరీర్ పరుగు

'టిక్‌టిక్', 'మెంటల్‌మదిలో' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన నివేధా పేతురాజ్ నటనలో, గ్లామర్‌లోనూ మంచి మార్కులు కొట్టేస్తున్నది. వరసగా ఒకదాని వెంట ఒకటిగా అవకాశాలు వస్తున్నాయి.

తమిళంలో మూడు సినిమాలు, తెలుగులో ఒక సినిమాతో బిజీగా వుంది. ఇప్పుడు తాజాగా మరో బంపర్ ఛాన్స్‌కొట్టేసిందీ తమిళ నాయిక.

ఆరేళ్ళనాడు తమిళంలో 'కుమ్‌కి', తెలుగులో 'గజరాజు' పేరుతో విడుదలైన సినిమా సీక్వెల్‌లో నివేధాపేతురాజ్ పేరు జోరుగా వినపడుతున్నది. సైలెంట్‌గా కెరీర్‌లో భలే పైకొచ్చేస్తున్నది కదా!



అందుకే... ఇష్టం ఉన్నా లేకపోయినా ఈ పోలీస్ కొలువు తప్పనిసరైపోయింది.

అలా ఆలోచిస్తూనే కాఫీ తాగడం పూర్తిచేశాడు. తల దిమ్ము కాస్త వదిలినట్లుగా అనిపించింది. కాస్త విశ్రాంతిగా కూర్చున్నాడో లేదో... టేబుల్ మీదున్న ల్యాండ్‌లైన్ మోగింది. బద్ధకంగా చేయిచాచి రిసీవర్ చెవికానించి "హలో" అన్నాడు.

అవతల గొంతు కూడా "హలో" అనగానే ఉలిక్కి పడి సర్దుకు కూర్చుని 'ఇలా తలచుకున్నాడో లేదో... అలా కాల్ చేశాడు.. తన మొగుడు' చిరాగ్గా అనుకుంటూ "నమస్తే సార్... చెప్పండి" అన్నాడు వినయాన్ని గొంతులోకి అరువు తెచ్చుకుంటూ.

"నీ నమస్కారాలకేం గాని, ఆ సత్యకుమార్ కేస్ ఎంతవరకు వచ్చింది? అవతల నామీద ప్రెషర్ ఎక్కువైపోతోంది... త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేయవయ్యా..." ఆర్డర్ వేశాడు సిఐ లోహితుడు.

"నేను అల్ రెడీ అదేపనిమీద ఉన్నానండీ.. హత్య జరిగిన చోటుకి వెళ్ళి ఏమన్నా ఆధారాలు దొరుకుతాయేమోనని ట్రై చేశాను.

బట్... హంతకుడు చాలా తెలివైనవాడనుకుంటా... ఏ ఒక్క ఆధారమూ విడిచిపెట్టకుండా పక్కాగా ప్లాన్‌చేసి మర్డర్ చేశాడు.

హత్యాయుధం కూడా దొరకలేదు" చెప్పాడు ధనుంజయ్.

"దొరక్కపోతే ఇంకా లోతుగా ఇంటరాగేట్ చేయవయ్యా... హంతకుడి తెలివితేటలని పొగడడం కాదు. హంతకులకన్నా పోలీసులు ఇంకా పవర్‌ఫుల్ అని జనాలకి తెలిసొచ్చేలా చేయాలి కాని, ఇలా చేతకాని మాటలు మాట్లాడకూడదు" మరి నాలుగు రకాల మాట్లాడి ఫోన్ పెట్టేశాడు సిఐ.

'చక్కగా సెలవుపెట్టి తిరుపతి యాత్రకెళ్ళిన మహానుభావుడు ఎంచక్కా గుండుకొట్టించుకుని, మనశ్శాంతిగా ఆ వెంకన్న సేవ చేసుకోక... పేద్ద సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌లాగా అక్కడినుంచే ఈ క్లాసుపీకడమెందుకో!' అనుకున్నాడు ధనుంజయ్.

సిఐ గుర్తు చేశాడని కాకపోయినా ఎందుకో అతడి దృష్టి వైశాలివైపు మళ్ళింది.

ఆ రోజు సత్యకుమార్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి, బాడీని అతడి కుటుంబసభ్యులకి అప్పగించడానికి వెళ్ళినప్పుడు వైశాలిని కొన్ని ప్రశ్నలు అడగాలనుకున్నాడు.

బట్... భర్త అంత దారుణమరణాన్ని పొందడం జీర్ణించుకోలేక, డీప్‌షాక్‌లో కూరుకుపోయి కన్నీరు మున్నీరవుతున్న వైశాలి ఏమీ చెప్పే స్థితిలో లేదని ధనుంజయ్‌కి అర్థమైంది.

"అయాం సారీ మేడమ్ ఈ పరిస్థితిలో మిమ్మల్ని ఇబ్బందిపెట్టడం ఇష్టంలేకపోయినా తప్పదు. దయచేసి మా దర్యాప్తుకి సహకరించండి. పూర్తివివరాలకి మిమ్మల్ని మళ్ళీ కలుస్తాను. మీకు ఎవరిపైనన్నా అనుమానం ఉంటే చెప్పండి.... వాళ్ళని విచారించి, ఈ కేసు పరిశోధించడానికి అవసరమైన సమాచారం ఏమన్నా దొరుకుతుందేమో ప్రయత్నిస్తాము" అంటూ అడిగాడు ధనుంజయ్.

జుట్టు చెదిరి, కళ్ళు లోతులకి పోయి, చెంపల మీదుగా ఎండిపోయిన కన్నీటిచారికలతో, ఇంకా ఉబికివస్తున్న కన్నీటిధారలతో శోకదేవతకి మారురూపులా ఉన్న వైశాలి "ఆయనకి ఉన్న సర్కిల్ గురించి నాకు పెద్దగా తెలియదండీ... ఆయన స్నేహితులు ఎవరో, ఆయనకున్న పరిచయాలేమిటో నేను పెద్దగా పట్టించుకోను. నాకు తెలిసి ఆయనకి శత్రువులెవరూ లేరు. ఆయన్ను చంపేంత పగ ఎవరికి ఉందో నాకు బోధపడడంలేదు. కాని, మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను.

నాకు... నాకు... ఒక వ్యక్తిమీద కొంచెం సందేహంగా ఉంది. ఆమెకి ఈ హత్య గురించి ఏమన్నా తెలుస్తుందేమోనన్న అనుమానంతో ఆమెపేరు మీకు చెప్తున్నా" అంటూ సుహాసిని పేరు, ఆమె వృత్తి గురించి చెప్పింది వైశాలి.

ఆమె సమాధానంతో సంతృప్తిచెందలేదు ఎస్సై ధనుంజయ్. ఆమెకు సుహాసిని మీద ఎందుకు అనుమానమో, కేవలం ఆమెనే ఎందుకు సందేహించిందో తరచి అడగాలని ఉన్నా, భర్తను కోల్పోయి బాధలో ఉన్న ఆమెను ఇంకా ఇంకా బాధించటం ఇష్టంలేక ముందు సుహాసినివైపు నుంచి దర్యాప్తు మొదలెడదాం అనుకుని మౌనంగా బయటకొచ్చేశాడు.

ఇప్పుడు సిఐ తన మెదడు తిన్నమీదట ఆనాడు అసంపూర్తిగా వదిలేసిన ఆ కార్యక్రమాన్ని ఇప్పుడు పూర్తిచేయాలన్న దృఢసంకల్పంతో టేబుల్ మీదున్న టోపీ తీసి పెట్టుకుంటూ స్టేషన్ చూసుకుంటూ ఉండమని హెడ్‌కానిస్టేబుల్‌కి చెప్పి తన బైక్‌మీద సత్యకుమార్ ఇంటివైపుగా దూసుకుపోయాడు ధనుంజయ్.

"చెప్పండి మేడమ్... అసలు సుహాసినిగారిపైన అనుమానం మీకెందుకు మొదలైంది? మీరు అనుమానించారని పిలిచి విచారించాం. ఆమేమో మీరు తన క్లాస్‌మేట్ మాత్రమేనని, మీతో తనకి పరిచయమేకాని స్నేహంలేదని చెప్పారు. అసలు మిమ్మల్ని తిరిగి కలవడం కూడా ఈమధ్యే యాదృచ్ఛికంగా జరిగిందని చెప్పారు.

అలాంటిది... మీరు ఆమెను సందేహించడం ఏమిటని బాధపడ్డారు కూడా.

అసలు తాను మీ భర్తను ఒకటిరెండుసార్లు మాత్రమే చూశానని చెప్పారు.ఆమెను సందేహించేందుకు మీకున్న ఆధారమేమిటో మీరు చెప్తే కాని, ఈ కేసు ముందుకు సాగదు.

మీరు ఓపెన్‌గా మాట్లాడి మీ మనసులో మాట చెప్తేకాని, మేము దోషిఎవరోతేల్చలేము" ఎస్సై ధనుంజయ్ అన్నాడు వైశాలితో.

ఇంకా ఉంది

పదవి, సంపాదన కావాలనుకునేవారు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌ని వదిలి వెళ్ళిపోయారు.
-రఘువీరారెడ్డి, ఎ.పి. కాంగ్రెస్ అధ్యక్షుడు



పర్సనల్ ఎజెండా

రిచా చద్దా

'దాస్‌దేవ్' సినిమాలో నటించినప్పుడు రిచా చద్దా వార్తల్లోకి ఎక్కింది. ఆమె తాజా విడుదల సినిమా 'లవ్ సోనియా'. రిచా చద్దా తన స్వంత ప్రయత్నాలతో పరిశ్రమలో స్థానం దక్కించుకోగలిగిన బాలీవుడ్ తార.

▸ **'దాస్‌దేవ్' పాత్రలో :** నా వరకు నాకేమీ క్లిష్టత కనపడలేదు. సుధీర్ మిశ్రా సర్‌తో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. పాత్రను చాలా బాగా రాశారు. ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా అతనితో కలిసి పని చేయాలనుకుంటారు

▸ **లవ్ సోనియా :** సినిమా కమర్షియల్ కబుర్లతో నిమిత్తంలేనిది. తీసుకున్న అంశం చాలా కష్టమైనది

▸ **నా దృష్టిలో :** ప్రతిపాత్రా కష్టమైనదే. వెబ్-షో ఇన్‌సైడ్ ఎడ్జ్‌లో నా పాత్ర క్లిష్టమైనది. భారతీయ ప్రేక్షకులు మెచ్చని పాత్ర

▸ **చాలాకాలం తర్వాత :** థియేటర్‌కు తిరిగివచ్చాను. నటన నేర్చుకోవడానికి ఇదో గొప్ప మాధ్యమంగా భావిస్తుంటా. నటి కావాలన్న కోరిక వున్నవారంతా థియేటర్‌తో ఆరంభిస్తే, బాగా ఉపయోగపడ్తుంది

▸ **వెబ్ సినిమా గ్రాండ్ సక్సెస్‌కు :** ఫ్రెష్ కంటెంట్ కారణమని అనుకుంటారు. టీ.వీలో సాధారణంగా కనపడని గొప్ప కంటెంట్స్‌ను వెబ్ సినిమా ఆఫర్ చేస్తుంది. ఇన్‌సైడ్ ఎడ్జ్ విజయానికి అదే కారణం

▸ **వెబ్ సిరీస్‌కు :** సెన్సార్‌షిప్ ఫ్రీ గొప్ప ఎడ్వాంటేజ్ అనే అనుకోవాలి. అయితే, ఇంటర్నెట్‌లో సెన్సార్‌షిప్ లేకపోవడాన్ని మాత్రం కొందరు దుర్వినియోగం చేసే అవకాశాలున్నాయి

▸ **పాత్రల ఎంపికలో నా ప్రాధాన్యం :** స్క్రిప్టుకు తొలి ప్రాధాన్యం ఇస్తాను. తర్వాత నా పాత్రకు, దర్శకుడికి, నిర్మాణ సంస్థకు ప్రాధాన్యం ఇస్తా.

నా పాత్ర కథను ముందుకు తీసుకువెళ్తుందా? లేదా? అన్నది కూడా నాకు చాలా ముఖ్యం

▸ **'రామ్‌లీలా' సినిమాలో :** నా పాత్ర చాలా చిన్నది. కాని, సినిమా నుంచి నా పాత్రను తొలగిస్తే కథలో అంతగా పురోగతి వుండదు

▸ **గాడ్‌ఫాదర్ లేకుండా :** పరిశ్రమలో మనుగడ గురించి ప్రశ్నిస్తే, పరిశ్రమలో ప్రతిరోజూ కష్టంగానే ఉంటుంది. సినీ నేపథ్యంగలవారికి సులువు అవుతుందేమో. మాలాంటి వెలుపలి వ్యక్తులకు ప్రతిదీ స్వంతంగానే సాగాల్సివుంటుంది. అయితే మా విజయం మా స్వంతం. అది ఎవ్వరి క్రెడిట్ అవ్వదు

▸ **షకీల బయోపిక్ కోసం :** మేము సిద్ధం అవుతున్నాం. ఆసక్తిదాయకమైన కథ

Courtesy : YOU & I



వారఫలం

ఆగష్టు 16 నుండి 22, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఆర్థికంగా సామాన్యతలు గోచరించుచున్నా క్రయ-విక్రయాలకు శక్తికిమించి వ్యవహరించుకునే సూచనలున్నాయి. వృత్తి, వ్యాపారాలలో బాధ్యతలు పెరుగుతాయి. ప్రయాణాలు ఊహించుకుని విరమించుకోవలసి రావచ్చును. ఆశించుకున్న పనులకు జాప్యాలు ఏర్పడినా పూర్తిచేసుకోగలరు. ఈ రాశివారికి గురు, శుక్ర వారాలు అనువైనవి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1,2 పా. ఈ వారంలో లగ్నాధిపతి నీచకారణంచే మనోధైర్యాలు సన్నగిల్లకుండా వ్యవహరించుకోవాలి. ఊహించుకున్న పనులను పట్టుదలలతో పూర్తిచేసుకోవాలి. వృత్తి, ఉద్యోగాలు సాధారణ స్థాయిలో సాగగలవు. నిరుద్యోగులు, అవివాహితులు క్రమ విధానాలు చూపుతూ రావిచెట్టును పూజించుట, పెద్దలను గౌరవించుట వంటివి చేసుకోవాలి.మంగళ, బుధవారాలలో అన్నిటా మెలకువలు అవసరం.



మిథునం: మృగశిర 3, 4పా,ఆరుద్ర,పునర్వసు 1,2,3 పా. ఈ వారంలో కొన్ని టెన్షన్లుపొందే సూచనలున్నాయి.ఆర్థికంగా కొన్ని సర్దుబాట్లుంటాయి. రాని బకాయిలు వసూలవ్వగలవు. వాహన, యంత్రాదుల వాడకంలో రూల్స్‌కు ప్రాధాన్యతనిచ్చుకోవాలి. వివాదాలు ఏర్పరచే వ్యవహారాలకు దూరంగా ఉండాలి. నిరుద్యోగులకు, అవివాహితులకు శుభములేర్పడతాయి. ఈ రాశివారికి శని, ఆది, సోమ, బుధవారాలు చాలా అనువైనవి.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష.పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటూ మీపనులనుపూర్తిచేసుకోగల్గుతారు.ముఖ్యమైన వ్యవహారాలలో నిపుణుల సలహా-సూచనలకు ప్రాధాన్యతనివ్వాలి. తోటివారితో వృత్తి, ఉద్యోగాలందు ముభావంగా సాగుటయే మేలు. భాగస్వామిక వ్యాపారాలు చేయువారికి వృద్ధికరంగా ఉండగలదు. విమర్శ, ప్రతివిమర్శలకు దూరంగా ఉండండి. ఈ రాశివారికి ఆది, బుధవారాలు చాలా అనువైనవి.



సింహం: మఖ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. మీ ప్రతీపని వ్యాపారధోరణితో సాగించుటచే బంధుమిత్రుల నుండి వ్యతిరేకతలు పొందగలరు. ఆర్థికంగా, ఆరోగ్యంగా బావుంటుంది. సలహాలు, సూచనలు వంటివి ఇచ్చుటకు దూరంగా ఉండండి.నూతనమైన స్థిరాస్తులను కొనుగోలు చేయు సూచనలున్నాయి. ముఖ్య విషయాలలో జాప్యాలు ఏర్పడకుండా జాగ్రత్తలు అవసరం. ఈ రాశివారికి గురు, శుక్ర, శని వారాలు అనువైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. వ్యయరవిచే అనారోగ్య భావనలు కొన్ని ఎదుర్కోవలసి వచ్చినా మీ ప్రయత్నాలను పూర్తిచేసుకోగలరు. నలుగురిలో గుర్తింపు పొందేటట్లు ఆకర్షణీయంగా వ్యవహరించుకోవాలి. క్రయ-విక్రయాలలో ఆచితూచి వ్యవహరించుకోవాలి. ఆదాయాలందు పెట్టుబడులుంచేటప్పుడు అనుభవజ్ఞుల తోడు ఉండేటట్లు జాగ్రత్తలు అవసరం. విద్యార్థులు 'హయగ్రీ వాయ నమః' జపించుకోవడం మేలు. ఈ రాశివారికి శని, ఆది, సోమవారాలు చాలా అనువైనవి.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. చెల్లింపులు పూర్తిచేసుకోగలరు. యంత్ర, వాహనాలతో వ్యవహారాలందు జాగ్రత్తలు అవసరం. ఇతరుల అవసరాలను తీర్చగలుగుతారు. ఆరోగ్యం మేలుగా ఉండగలదు. మానసిక సంతృప్తికై కొన్ని అదనపు ఖర్చులు చేయగలరు. ఆత్మీయులచే ఆహ్వానాలు ఉంటాయి. వ్యాపారాలందు లాభశాతాలు కొంత తగ్గే సూచనలున్నాయి. సోదరులతో చిన్నతరహా సర్దుబాటుతనంతో వ్యవహరించుకోవలసి ఉంటుంది. గురు, శుక్ర, బుధవారాలు అనుకూలం.



వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. శన్యేతర గ్రహాలు అనుకూలంగా ఉన్నాయి. వృత్తి, ఉద్యోగాలలో నైపుణ్యత ప్రదర్శనలు ఉంటాయి. విలాసాలకు ఖర్చులు కొన్ని ఎక్కువ చేసే సూచనలున్నాయి. క్రయ-విక్రయాలందు అవగాహనారాహిత్యంగా వ్యవహరించుకునే సూచనలున్నాయి. నూతన ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూలతలు పొందగలరు. ఇతరులను కలుపుకుని వ్యవహరించుకోవడంచే శీఘ్ర విజయాలు పొందగలరు. ఈ రాశివారికి శని, ఆది, సోమవారాలు చాలా అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో ఆరోగ్యమునకై మెలకువలు అవసరం. ఆర్థికంగా కొన్ని చికాకులుఎదుర్కోవలసిరావడం,రుణభారాలు పెంచు సూచనలున్నాయి. ప్రయత్నాలకు తెలియని ఆటంకాలుంటాయి. ఆధ్యాత్మికతలకు తప్పనిసరి సమయ కేటాయింపులు ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలి.వృత్తి, ఉద్యోగాలందు క్రమవిధానాలకు ప్రాధాన్యతనివ్వాలి. గురు, శుక్ర, బుధవారాలు అనువైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం,ధనిష్ఠ 1, 2పా. ఈ వారంలో మాతాపితరుల ఆరోగ్యమునకై ఆందోళనలు ఎదుర్కోవలసి రావచ్చును. వృత్తి, ఉద్యోగాలందు చిన్నచిన్న తరహా ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చును. ఆధిపత్య ధోరణి ఉండాలి. వీసా పనులు చేపట్టి పూర్తిచేసుకొనేందుకు వీలైన సమయం. మీ ప్రయత్నాలకు అదనపు ఖర్చులు చేయవలసి రావచ్చును. వీరికి గురు, శుక్ర, శని, ఆది వారాలు చాలా అనువైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2,3పా. ప్రయత్నకార్యాలలో విజయాలు పొందగలరు. ఆర్థిక వ్యవహారాలలో ఇచ్చిపుచ్చుకోవడాలలో నష్టాలు ఏర్పడకుండా మెలకువలు పాటించుకోవాలి. కుటుంబ వ్యక్తుల ఆరోగ్యమునకై ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవలసి రావచ్చును. విద్యార్థులకు, నిరుద్యోగులకు మేలుకరంగా ఉండగలదు. మీరు లలితా పారాయణ తప్పనిసరి చేసుకోండి. శని, ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.



మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. ఆచరించే కార్యాలలో విజయాలు పొందుతారు. ఆర్థికపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించుకోవలసి ఉంటుంది. అవసరాలకు తగినట్లుగా కొన్ని ఏర్పాట్లు దైవికంగా జరిగే సూచనలున్నాయి. గృహం లేదా స్థలం వంటివి కొనుగోలకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి.ఈ రాశివారికి గురు, శుక్ర వారాలందు అన్నిటా మెలకువలు అవసరం.

విపత్కర పరిస్థితుల్లోనూ
సంయమనం పాటించి, స్థితప్రజ్ఞత
వహించినవారే మహనీయులు.

అనిల్

At the touch of
love everyone
becomes a poet



స్నేహితుల మాదిరి

ఓ వయస్సు వచ్చేదాకా పిల్లలు అమ్మను అంటిపెట్టుకుని వుంటారు కాని, ప్రీటీనేజ్ మొదలైన దగ్గర నుంచి వారి తీరు, ధోరణి అన్నీ కూడా సహజంగా మారిపోతాయి.

బాల్యం వీడే సమయంలో తమకు అన్నీ తెలుసునన్న ఓ భావం వారిని చుట్టేసి, ఎదిరించే నైజం తలెత్తుతుంది. ఇంతకు ముందు మాదిరే తమకు నచ్చినట్లే ఉండాలని, తమ మాటే వినాలని పెద్దలు భావిస్తే,తమకు స్వేచ్ఛ కావాలని పిల్లలు కోరుకుంటారు. దీంతో వాదాలు, చర్చలు, కోపాలు, అలుగుళ్ళు తప్పవు.

అయితే, పిల్లల వయస్సు పెరుగుతున్నకొద్దీ పెద్దల ధోరణి తప్పనిసరిగా మారాలి. ఎదిగే పిల్లలతో స్నేహితుల మాదిరి వ్యవహరిస్తూ, కలివిడిగా వుంటుంటే పరిస్థితి అంతా కూడా త్వరలోనే సద్దుమణుగుతుంది. *

తెలివి ఎక్కువ

మామూలుగానే కాకులకు తెలివి ఎక్కువ అన్న నానుడి వుంది.

దక్షిణ పసిఫిక్ సముద్రంలోని న్యూ కాలెడోనియా ద్వీపంలో నివసించే కాకుల్లో మరింత అద్భుతమైన తెలివితేటలు ఉన్నాయని ఇటీవల పరిశోధనల్లో గుర్తించారు.

ఈ కాకులు ఆహార అన్వేషణకు గాలాలను స్వయంగా తయారుచేసుకుంటాయి.చెట్టు బోదెలకు రంధ్రాలు చేసి, వాటి లోపలి పురుగుల్ని వెలికి రప్పించడానికి ఈ గాలాలను వాడతాయట. అడవిలో వేలరకాల చెట్లు ఉన్నా, కాకులు ఆహారపు వేట కోసం ఎప్పుడూ ఒకే రకమైన చెట్లు ఎంపిక చేసుకుంటాయట.

కేంబ్రిడ్జి యూనివర్సిటీ పరిశోధకులు కాకుల మేధస్సును మరింత లోతుగా పరీక్షించేందుకు ఓ ప్రత్యేకమైన మెషిన్ కూడా రూపొందించారట. కాకుల తెలివితేటలపై ఇంకా, విస్తృత పరిశోధనలు కొనసాగిస్తూనే వున్నారు. 'కావ్‌కావ్' అని అంటూ తిరిగే కాకుల కబుర్లు ఎన్నో ఉన్నాయి కదా! *

ఎంత రక్తం ఉంటుంది!

మనిషి శరీరంలో ఎంత రక్తం ఉంటుంది? ఆరోగ్యవంతుడైన ఒక వ్యక్తి శరీరంలో దాదాపు ఐదులీటర్ల రక్తం వుంటుంది. గుండె తన సామర్థ్యంతో ఆ రక్తాన్ని రోజుకు కొన్ని వేలసార్లు మన రక్తనాళాల్లోకి పంపుతుంటుంది.

అంటే ఒక రోజుకు దాదాపు పాతిక లీటర్ల రక్తాన్ని, శరీరంలోకి పంప్‌చేస్తూ వుంటుంది. అలాగే గుండె నిమిషానికి దాదాపు 72 సార్లు కొట్టుకుంటుంది. దాన్ని లెక్కలుకట్టి వందేళ్ళు బతుకుతామని అనుకుంటే, ఆ కాలంలో మన గుండె దాదాపు మూడున్నరకోట్లసార్లకు పైగా కొట్టుకుంటుంది.

రక్తనాళాల్లోకి అన్నిసార్లూ రక్తాన్ని పంపిస్తూనే వుంటుందన్నమాట! *

నీటి ఏనుగు

కొంచెం పెరిగాక, ఓ వయస్సు వచ్చాక నీటి ఏనుగు తీసుకునే ఆహారం లెక్కలుకడితే, 'ఔరా' అనుకోవాల్సిందే. అది రోజుకు తీసుకునే ఆహారం యాభై కిలోలు అట.

ఆరోగ్యంగాగల నీటి ఏనుగు బరువు అక్షరాలా 300 కిలోలు.

అది నీటిలో దాక్కుని ఉన్నప్పుడు సైతం నీటి మొక్కలు తింటుంటుంది. అంటే, దాని నోరు ఎప్పుడూ కదులుతూనే వుంటుందన్నమాట.

ఇక, పులి మాటకొస్తే తన శారీరక బరువులో ఐదోవంతు బరువుగలఆహారాన్ని ఒక్కపూటలో తినేస్తుంది! *

పిల్లలకు టానిక్

పిల్లలకు మంచి ఆహారంతోపాటు మానసిక టానిక్‌కూడా అత్యంత అవసరం. ప్రేరణ, ప్రశంసలు, ప్రోత్సాహం వంటివి పిల్లలకు అత్యంత అవసరమైన టానిక్‌లా పనిచేస్తాయి.

ప్రతి పనినీ విభిన్నంగా ఆలోచించి, పూర్తిచేసే విధంగా స్వేచ్ఛ ఇస్తుండాలి. ప్రతిదానికీ కసురుకోవడం,విమర్శించడం, తప్పుల్ని ఎత్తిచూపడం వంటివి అస్సలు చెయ్యకూడదు.

ఇటువంటి ప్రతికూల విషయాలు వారిలోని ఆత్మస్థైర్యాన్ని బాగా దెబ్బతీసి, ఆత్మన్యూనతకు గురిచేస్తాయి.

వీలయినంతమేరకు వారిని స్వతంత్రంగా ఆలోచించుకోనిస్తూ, పనుల్ని స్వంతంగా చేసుకోగలగడం, ధైర్యంగా మాట్లాడగలగడం నేర్పించాలి.

దీనివల్ల ఎదిగేకొద్దీ వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. ఇవన్నీ వారి భావికి అత్యవసరాలు. *

బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లోగల ఐదు వ్యత్యాసాలను గుర్తించండి. *







బంగారు పాప

ఒక మహారణ్యంలో ఒకానొకదంపతులు కట్టెలు కొట్టుకుని జీవనం చేసేవాళ్ళు. వాళ్ళకు చంద్ర అనే చక్కనిచుక్క కూతురు. చంద్ర చాలా మంచి పిల్ల. ఆ పిల్లకు అడవిలో వుండే దెయ్యాలూ దేవతలూ తెలుసు. వాళ్ళు ప్రయోగించే మంత్రాలూ మహిమలూ తెలుసు.చంద్ర ఇంటిపొరుగునే మల్లు అనే కుర్రవాడు ఆమెకు నేస్తగాడు. చంద్ర యెంతమంచిదో మల్లు అంత గడుగ్గాయు, సాహసి, దురుసున్ను.

చంద్ర ఎనిమిదో యేట పుట్టినరోజు పండుగకు వాళ్ళమ్మ ఒక చిత్రమైన బొమ్మ బహుమతి ఇచ్చింది. ఆ బొమ్మకు చంద్ర ముస్తాబు చేసింది. 'బంగరుపాప' అని పేరు కూడా పెట్టుకుంది.

బంగరుపాపను చంకని పెట్టుకుని ఒక రోజున ఆమె అడవులలోకి వెళ్ళిఆడుకోబోయింది. అంతలోనే మల్లుగాడు ఎక్కడినించో పరుగుపరుగున రొప్పు కొంటూ వచ్చాడు. "ఏమిరా మల్లూ! ఎందుకంత కంగారు?' అని చంద్ర వానినడిగింది.

"కంగారూ లేదు, ఏమీ లేదు. ఇదుగో గమ్మత్తు'... అంటూ, చొక్కా కింద దాచితెచ్చిన ఒక వస్తువు తీసి చూపించాడు. అది ఒక బంగరుపాత్ర. ఆ పాత్ర నిండా ధగధగ మెరిసిపోయే వరహాలు చూసేసరి కల్లా చంద్రకి కన్నులు జిగేల్‌మన్నయ్.

"ఓరి నీ గోల కూలా! ఇదెక్కడ దొరికిందిరానీకు? ఇది 'మరుగుజ్జులు' సంపాదించుకొన్న బంగరుపాత్ర. నూరేళ్ళు శ్రమపడి వాళ్ళు దీనిని సంపాదించారు. వాళ్ళ మనసు బాధపడిందంటే, దీనిని దొంగిలించిన వాళ్ళకు చెప్పరాని చిక్కులు కలుగుతై. అందుకని, ఎక్కడనుండి తెచ్చావో అక్కడనే పెట్టేసిరా, పో!" అని మందలించింది చంద్ర.

"ఈ పిచ్చికబుర్లకేమిలే, పోదూ" అని నిర్లక్ష్యంగా నవ్వేశాడు మల్లు.

అంతలోనే ఏదో అలికిడిఅయింది. ఒక్కక్షణంలో వందలూ వేలూ మరుగుజ్జులు, బిలబిలమంటూ అక్కడికి వచ్చేశారు. మల్లుగాడు కాలికొద్దీ పరుగుచ్చు కొని, వెనకకు తిరిగి చూడకుండా పారిపోయాడు.


ఆ వచ్చిన మరుగుజ్జులు భూమికి ఆరంగుళాల ఎత్తున ఉన్నారు.

వాళ్ళకు పదేసి అంగుళాల పొడవు గెడ్డాలున్నాయి. పచ్చటి దుస్తులూ, మిఠాయి పొట్లాల లాగా చివరని కోసు తేరివున్న గుడ్డటోపీలూ వున్నాయి.

వాళ్ళు వచ్చినట్టే వచ్చి, కనుమూసి తెరిచేటంతలో చంద్ర చంకని వున్న బంగరుపాపను ఎగరేసుకుని చక్కాపోయారు.



పాపం, చంద్ర బిత్తరపోయింది. అయితే అంత లోనే ధైర్యం తెచ్చుకున్నది. ఆ మరుగుజ్జులు నివసించే కలుగు తనకు తెలుసు కనుక ఆ కలుగు దగ్గిరికి పోయి వాళ్ళని ఏదోవిధంగా వేడుకుని, వాళ్ళ మనస్సు కరిగించి తన బంగరుపాపను తెచ్చుకుందామని నిశ్చయించుకుంది.



అదేప్రకారం బయలుదేరి వెళ్ళి మరుగుజ్జులుండే కలుగు దగ్గరకు చేరుకుంది. 'ఓయ్ మరుగుజ్జులూ! - నా బంగరుపాపను నాకు ఇచ్చివేయండయ్యా!" అని శతవిధాల బతిమలాడింది.

"ఊఁ-పాప కావాలేం నీకు? పట్టుకురా, పో, మా బంగరుపాత్ర పట్టుకువచ్చి మరీ మాటాడు" అంటూ అందరూ ఒక్కపెట్టున వెటకారంగా నవ్వారు.

ఇప్పుడు చంద్రకు ఆరాటం మరింత ఎక్కువైంది.

వామనులు తన బొమ్మను ఎత్తుకుపోయారే అని విచారం ఒకవంక.ఇంటికి వెళ్ళగానే 'అమ్మాయీ! - బొమ్మ ఏదే?' అని వాళ్ళమ్మ అడిగితే ఏమని చెప్పటమా! అనే భయం ఒక వంక.

అందుచేత చంద్ర తిన్నగా ఇంటికి పోలేదు. కొండమీదవుండే పశువుల కాపరిదగ్గరికి పోయి, తనకు వచ్చిన కష్టం వలపోసుకొన్నది. అసలు, మరుగుజ్జులను గురించీ వాళ్ళ బంగరుపాత్రను గురించీ చంద్రకు చెప్పింది ఈ పసువులకాపరే.


"అమ్మడూ, నీకు వచ్చిన భయం లేదు. ఇదుగో, ఈ వేరుముక్క నీవద్ద వుంచుకో. ఇది వుంటే మరుగుజ్జులు నిన్నేమీ చేయలేరు, ఇది తాకితే వాళ్ళ మంత్రాలూ తంత్రాలూ పనిచెయ్యవు" అని చెప్పి ఒక వేరుముక్క చేతికిచ్చాడు.

"అయితే, వాళ్ళకు బాధ కలిగిందంటే ఏమన్నా చేసిపోతారు. కనుక, వాళ్ళ బంగరుపాత్ర వాళ్ళకు వప్పగించేసేయమని మల్లుగాడితో చెప్పు" అని సలహా ఇచ్చాడు.

ఇంటికిబయలుదేరింది చంద్ర. అయితే, దారిలోనే పిడుగువంటివార్త ఒకటి చెవిని పడ్డది. తన నేస్తుడు మల్లుగాడు బండికింద పడ్డాడట. ఒంటి నిండా గాయాలు తగిలినాయుట!!

"అయ్యో! నేను అనుకున్నంత పనీ జరిగింది. పశువులకాపరి చెప్పినదంతా అయింది. మా మల్లుకు అప్పుడే మరుగుజ్జులు పెట్టిన శాపం తగిలేసింది!!" అనుకుని ఆమె దుఃఖించసాగింది.

ఈ స్థితిలో యేమి తోస్తుంది చంద్రకు?తలవని తలంపుగా ఇప్పుడు రెండు విపత్తులు వచ్చిపడినాయి. తనకు ప్రాణసమానమైన బంగరుపాపను మరుగుజ్జులు కాజేసిపోయినారాయె.



వాళ్ళ శాపంవల్ల తన నేస్తుడైన మల్లుకు అప్పుడే చిక్కులు ప్రారంభమయినాయి.గత్యంతరం ఏమిటా అని ఆలోచిస్తూనే ఇల్లు చేరుకున్నది.

అప్పుడే మల్లు ఇంటికిపోయి మరలివచ్చిన చంద్ర తల్లిదండ్రులు "అమ్మా చంద్రా! మన మల్లుకు అమితంగా జ్వరం వచ్చేసింది. ఆ జ్వరంలో వాడు "ముళ్ళతుప్ప... ముళ్ళతుప్ప... చంద్రతో చెప్పు..." అంటూ పలవరిస్తున్నాడు. ఆ ముళ్ళతుప్ప సంగతి నీకు ఏమైనా తెలుసా తల్లీ?" అని అడిగారు.

అందుకు చంద్ర "ఏ ముళ్ళతుప్ప అని చెప్పాడే అమ్మా!" అని ఆత్రంతో అడిగింది.

తల్లికి తెలియలేదు. "అయితే, నేను పోయి కనుక్కువస్తా"నన్నది చంద్ర. కాని, తల్లి ఆమెను వెళ్ళనివ్వలేదు. చంద్రకి మనసులో ఆందోళనప్రారంభమైంది. రాత్రి అందరూ పడుకొన్న సమయం చూసి ఆమె మల్లు ఇంటికి ఉడాయించింది.

చంద్ర వెళ్ళేసరికి అక్కడ మల్లుకు వచ్చే ప్రాణం, పోయేప్రాణంగా వున్నది. కంగారుతో చంద్ర లోపలకువెళ్ళి, "పిన్నీ! - ఏ ముళ్ళతుప్ప అని చెప్పాడు తమ్ముడు?" అని మల్లు తల్లిని అడిగింది.

అందుకు ఆమె "ఏదో మర్రిచెట్టు కింద ముళ్ళతుప్పట!" అని చెప్పింది ముక్తసరిగా.

ఈ మాట వినగానే "సరే, తమ్ముడికి నయమవుతుందిలే!" అంటూ చంద్ర తిన్నగా పెద్ద మర్రిచెట్టు కిందకు వెళ్ళింది.

అక్కడ తుప్పలో బంగరుపాత్ర కనిపించింది.

ఆ పాత్ర పట్టుకుని ఒక్క పరుగున ఆమె మరుగుజ్జులుండే కలుగువద్దకు వెళ్ళి పిలిచింది.

బిలబిలమంటూ వేలకొద్ది మరుగుజ్జులు వచ్చేసి, ఆమెను చుట్టివేశారు. "ఓయి మరుగుజ్జులూ! ఇదుగో మీ బంగరుపాత్ర.ఇది తీసుకుని, మా మల్లుకు ఒళ్ళు నయంచేయండయ్యా, పుణ్యముంటుంది" అని దీనంగా బతిమలాడింది.

అందుకు వాళ్ళు అందరూ కలసి ఒక్కపెట్టున వెటకారంగా నవ్వుతూ "నీవు ఏమి కోరినా ఇస్తాముగాని, మల్లుగాడి సంగతిమట్టుకు ఎత్తకు.

వాడు గజదొంగ, మాయలమారి, దుర్మార్గుడు. ఈమారు వాడికి తగిన శాస్తి చేస్తేగాని వదిలేదిలేదు" అన్నారు కోపంగా.

అందుకు చంద్ర "నాకు మా మల్లుగాడి ఆరోగ్యమే కావాలి. అది తప్ప మీరేమిచ్చినా నాకు అక్కరలేదు" అని పట్టుపట్టింది.

అప్పుడు మరుగుజ్జులు ఆలోచనలో పడ్డారు. వాళ్ళలోవాళ్ళు వాదనలు జరుపుకొన్నారు. చివరకు ఎలా అయితేనేం, చంద్రను కటాక్షించి మల్లుగాడిని రక్షించటానికి వాళ్ళు నిశ్చయం చేసుకొన్నారు.

వాళ్ళ మంత్రమహిమవల్ల చంద్రకు నించున్నపాటునే కునుకుపట్టేసింది. ఆమెకు మెలకువ వచ్చి చూసేటప్పటికి బంగరుపాత్రా లేదు, మరుగుజ్జులూ లేరు!!

అప్పటికి సరిగా తెలతెల్లవారుతున్నది. చంద్రకి మెలకువవచ్చి కళ్ళు తెరిచి చూచేసరికి పసులకాపరిని వెంటబెట్టుకుని ఆమెను వెతుక్కుంటూ వచ్చిన తన తండ్రి ఎదుట నిలబడివున్నాడు.

అతడు చంద్రను ఎత్తుకుని ముద్దాడి, తన వెంట ఇంటికి వచ్చేసెయ్యమన్నాడు. కాని ఆ మాట వినిపించుకోలేదు ఆమె. తండ్రి కంటబడేసరికల్లా చంద్ర-

"నాన్నా! మన మల్లుకు ఎలావున్నది? ముందు ఆ సంగతి చెప్పు?" అని ఎంతో ఆత్రంతో అడిగింది.

"నయమైపోయింది తల్లీ! ఘనవైద్యులంతా వచ్చి చికిత్సచేశారు. ఒక్కరోజులో నిమ్మళించేసింది"అనిచెప్పాడు తండ్రి.

అందుకు చంద్ర "నాన్నా! -పిచ్చివాడవల్లే వున్నావే! ఆ జబ్బేమిటి, వైద్యులు నయంచేయడమేమిటి? మరుగుజ్జులు పెట్టిన శాపంవల్లనే మల్లుకు ఇన్ని కష్టాలు కలిగినాయి. వాళ్ళిప్పుడు శాపం తీసివేశారు. అందుకనే అంతలో నిమ్మళించింది. ఇదంతా వాళ్ళ మహిమేగాని మరొకటి కాదు" అని చెప్పింది.

ఈ మాటలు అతనికేమీ అర్థంకాలేదు.కాని,తోడు వచ్చిన పశువులకాపరి మాత్రం అంతా గ్రహించాడు. తండ్రి ఎంత బతిమాలినా చంద్ర ఇంటికి పోలేదు. "నేను తర్వాత వస్తాను. మీరు వెళ్ళండి" అన్నది.

అప్పుడు తండ్రి "అబ్బాయీ! నీవుకూడా వుండి చంద్రను వెంటబెట్టుకురా" అంటూ పశువుల కాపరికి ఒప్పచెప్పాడు. వాళ్ళు మరలిపోగానే ఆమె మళ్ళీ కలుగువద్దకుపోయి మరుగుజ్జులను పేరుపెట్టి పిలిచింది. వాళ్ళు బిలబిలమంటూ వచ్చేశారు.

"ఓయ్ మరుగుజ్జులూ! బంగరుపాత్ర మీకు ఇచ్చేశాను కదా, ఇంకా నామీద కోపమెందుకయ్యా? నా బంగరుపాపను నాకిచ్చివేయండి. అది లేకుండా నిమిషమైనా నిలువలేను"అని జాలిగా వేడుకుంది.

అందుకు వాళ్ళు "చంద్రా- మా పాత్ర మాకు ఇచ్చివేయటం చేసిన తప్పు దిద్దుకోవడమన్నమాట. అలా దిద్దుకొనటంచేతనే మీ మల్లుకు ఒళ్ళు నయమైంది. అయినా, నువ్వంతగా ప్రాధేయపడుతున్నావు గనుక ఒక పని చెయ్యి.

మేము ఒకపాట చెబుతాం. దానిని గబగబ ముప్పయిసార్లు పాడు. సరిగా పాడితే నీ పాపను నీకు ఇచ్చివేస్తాం" అన్నారు.

ఎంతో ఆత్రంతోనూ సంతోషంతోనూ చంద్ర ఆ పాట చెప్పమనగా వాళ్ళు ఇలా చెప్పారు. "వాలా



- ఊలా - జాలా - బూలా! ఊషీ-ఊఫీ- ఊ...!ఉంఫా - ఫుంఫా - డుంఫా - ముంఫా! వూఫీ- వూఫీ - వూ...!!!" ఈ పాట పాడటానికి చంద్ర ఎన్నోసార్లు యత్నించింది. కాని పాపం! - నోరు తిరగలేదు.

"సరే, నువ్వు ఎప్పుడు పాడగలిగితే అప్పుడు మళ్ళీ రా" అని చెప్పి మరుగుజ్జులు కలుగులోకి దూరిపోయారు. ఈ పాట వస్తేనే తప్ప తనకు బంగరు పాప దక్కదాయె. అందుకని చంద్ర ఇప్పటికీ ఆ పాట అలా సాధనం చేస్తూనే వుంది!!!

కె.రామలక్ష్మి





కామెడీ కథ

కవచం

ఉమా మహేష్ ఆచాళ్ల

"నువ్వు కొట్టిన ముక్కేంటి బ్రదర్" అడిగాడు సుబ్బారావు ఆదుర్దాగా.

"ఆఠీన్ రాణి" అన్నాడు సుబ్బారావుకి ఎడమవైపు కూర్చున్న విలాసరావు.

"షో" అన్నాడు సుబ్బారావు ఆఠీన్ రాణి అందుకుని ముక్క ముడుస్తూ పట్టరాని ఆనందంతో.

ఇంతలో "ఏవండీ" అన్న పిలుపు వినిపించి ఆ కంగారులో చేతిలో ఉన్న పేకముక్కలన్నీ జారి కింద పడ్డాయి. అంతే, అక్కడ వున్న మిగతా ఐదుగురూ ముక్త కంఠంతో "రాంగ్ షో" అన్నారు ఆనందం మాకూ సొంతమే అన్నట్టు.

"ఏవండీ ఇలా వస్తారా" అన్న పిలుపు ఈసారి కొంచెం గట్టిగా వినబడేటప్పటికి సోఫాలో కూర్చుని పేపర్ చదువుతూ నిద్రలోకి జారిన సుబ్బారావు ఉలిక్కిపడి లేచాడు కల చెదరడంతో. లేచి లుంగీ సర్దుకుని వంటింట్లోకి పరిగెత్తాడు.

"ఏంటి బంగారం" అన్నాడు ముద్దుగా. బాగా భయమేస్తే అతను భార్యని అలాగే పిలుస్తాడు.

"ఈ బెండకాయలు ఎక్కడ కొన్నారు...?" అడిగింది కాంతం.

"ఇక్కడే, మసీదు సెంటర్‌లో, ఏం లేతగానే ఉన్నాయిగా, చివర్లు విరిపే తెచ్చాను" అన్నాడు నిద్రపోకుండా డ్యూటీ చేసినా, దొంగలు ఎలా పడ్డారబ్బా అని ఆలోచించే నైట్ వాచ్‌మేన్‌లా.

"మీ మొహం మీకేం తెలియదు. లేతగా ఉంటే చాలా, ఇవి బాగా పెస్టిసైడ్స్ వాసన వస్తున్నాయి. కొనేటప్పుడు వాసన చూడక్కర్లేదా" అంది కాంతం విసుగ్గా. తీరా ఎవరెస్టు ఎక్కాక పాతడానికి జెండా పట్టుకువెళ్ళడం మర్చిపోయిన పర్వతారోహకుడిలా బిక్కమొహం పెట్టాడు సుబ్బారావు.

"సరే వెంటనే వెళ్ళి వాడికి తిరిగి ఇచ్చేసి రండి" అంది బెండకాయల కవరు అతని చేతిలో పెడుతూ.

'వాటి ధర పదిరూపాయలు. వెళ్తే పెట్రోలుకు పదిరూపాయలవుతుంది' మనసులోనే అనుకున్నాడు సుబ్బారావు టీవీ సీరియల్‌లో పాత్రలా. లాజిక్కులు పెళ్ళాం దగ్గర చెప్పడం అంటే పట్టాభిరామ్‌గారిముందు మ్యాజిక్ చేసినట్టే.

"సరే బంగారం" అన్నాడు నీరసంగా.

సుబ్బారావుకి చిన్నప్పుడే తండ్రి పోయాడు. కొంచెం అమాయకుడు. ఎవరేం చెప్పినా ఇట్టే అట్రాక్ట్ అయిపోతాడు. అమ్మ గారాం చేయడంతో, ఎలా అబ్బిందో తెలియదుకానీ, పేకాటపిచ్చి పట్టుకుంది. తల్లి ఒకటి రెండుసార్లు మందలించినా, ఇతరత్రా మంచివాడు అవటంచేత గట్టిగా పట్టుబట్టి మాన్పించలేకపోయింది.

సుబ్బారావు అమాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని దగ్గరి సంబంధమైతే మంచిదని తన మేనకోడలు కాంతాన్నిచ్చి పెళ్ళి చేసింది అతని తల్లి.

కాంతంతో ఈ విషయం చెప్పి కొంచెం కటువుగా ఉండైనాసరే, తాను చేయలేకపోయిన పనిని కాంతాన్ని చేయమని సుబ్బారావునప్పచెప్పి కన్నుమూసింది.

కాంతం చాలా మంచిది, తెలివైనది. వాళ్ళ నాన్న మిలటరీలో పనిచేయడంవల్ల బాగా క్రమశిక్షణ ఉన్న వాతావరణంలో పెరిగింది. అంతే... జీవితంలో పేకముక్కలు ముట్టుకోనని శోభనంనాడే సుబ్బారావు చేత ఒట్టేయించుకుంది.

అంతేకాదు, ఆ ఫ్రస్ట్రేషన్‌లో సుబ్బారావుకి వేరే ఎటువంటి చెడు అలవాట్లు అబ్బకుండా కొంచెం స్ట్రిక్ట్‌గా ఉన్నట్టు నటించడం మొదలుపెట్టింది. అది క్రమేపీ ఇద్దరికీ అలవాటయిపోయింది.

సుబ్బారావు కూడా కాంతం అంటే చిన్నప్పటినుంచి ఇష్టం ఉండటంచేత, మిగతా విషయాల్లో కాంతం చాలా అనుకూలంగా ఉండటం, ఇంటిని చక్కగా

మేనేజ్ చెయ్యడంతోనూ, పెద్దగా ఇబ్బందిపడలేదు. అప్పుడప్పుడూ ఫ్రెండ్స్ సిట్టింగ్ ఉందని చెప్పినప్పుడు చేతులుపెట్టే దురదతప్ప. ఆ తీరని కోరిక పర్యవసానమే ఈ పగటి కల.

ప్రస్తుతంలోకి వస్తే, సుబ్బారావు బెండకాయలు మార్చడానికిగాను బట్టలు మార్చుకునే సమయం. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. తలుపు తీస్తే ఎదురుగా ఒక అమ్మాయి "నమస్తే సర్, ఈ సర్ఫ్ ప్యాకెట్లు రెండు తీసుకుంటే ఒకటి ఫ్రీ సర్" అంది బలవంతంగా మూడు ప్యాకెట్లు అతని చేతిలో పెడుతూ.

ఆమె చెయ్యి తగలడంవల్లో, ఓ ప్యాకెట్ ఫ్రీగా రావడంవల్లో, సుబ్బారావు అవి అందుకుంటూ డబ్బులు ఇవ్వబోయాడు. ఇంతలో సిగ్నల్ దాటిన కుర్రాడిని పట్టుకోవడానికి వచ్చిన ట్రాఫిక్ పోలీసులా అక్కడికి వచ్చింది కాంతం.

"ఏంటండీ ఎవరితో మాటలు" అంటూ ఎదురుగా ఉన్న అమ్మాయినీ, సుబ్బారావుని చూసి చిర్రెత్తుకొచ్చింది కాంతానికి.

"అబ్బే ఏంలేదు కాంతం, మొన్న సర్ఫ్ అయిపోయింది వెళ్ళి తెచ్చుకోవాలని నువ్వు పనిమనిషితో అంటుంటే విన్నాను. ఇంటికే వచ్చాయి కదా, నీకు శ్రమ తగ్గిద్దామని..." అంటూ నసిగాడు పదమూడో ఎక్కం అప్పచెప్పలేని కుర్రాడిలా.

"మీ మొహం. మీకేం తెలియదు" అంటూ "అఖ్ఖర్లేదు, నువ్వెళ్ళమ్మా" అని ఒక్క కసురు కసిరింది కాంతం. తల గోక్కుంటూ లోపలికి వెళ్ళిపోయాడు సుబ్బారావు. ఆ సాయంత్రం అప్పటికే బాసుతో బాగా చీవాట్లు తిన్న సుబ్బారావు ఎంత లేటైనా ఆ ఫైలు పూర్తిచేసి వెళ్ళాలని ఓ పక్క పంతంగా పనిచేస్తూనే ఇంకోపక్క ఈ శని ఆది వారాల్లో ఎలాగైనా కాంతానికి ఓవర్ టైమ్ అని చెప్పి విలాసరావు గ్రూప్‌తో సిట్టింగ్‌లో కూర్చోవాలని ఆలోచిస్తున్న సమయం.

అంతలో కాంతం నుంచి ఫోన్ వచ్చింది. ఒక్కసారి అలర్ట్ అయిపోయి ఫోను అందుకుని "చెప్పు బంగారం" అన్నాడు సుబ్బారావు.

"ఏవండీ ఏం చేస్తున్నారు?" అడిగింది కాంతం. జవాబు చెప్పబోయాడు. కానీ ఇంటర్వ్యూ చేసే టీవీ యాంకర్‌లా అతనికి అవకాశం ఇవ్వకుండా, "సరే వినండి. ఇంటికి తొందరగా రండి. బిగ్‌బజార్‌లో ఏవో ఆఫర్లు ఉన్నాయట. ఈ రోజే ఆఖరట.

నెలసరి సరుకులు కొనాలి. అలాగే రేపు మా ఫ్రెండ్ వాళ్ళ గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతం. వాళ్ళకి గిఫ్ట్ కొనాలి. ఎల్లుండి ఆదివారం అరసవిల్లి వెళ్ళాలి. ముందే చెబుతున్నాను. మళ్ళీ మీరు, బాసు, పెండింగ్ వర్క్ అంటూ వంకలు పెట్టకండి. కాస్త త్వరగా ఇంటికి రండి" అంటూ ఫోన్ పెట్టేసింది.

తాను బ్యాటింగ్ చేయకుండానే మ్యాచ్ ఓడిపోయిన కెప్టెన్‌లా నీరసంగా ఇంటికి చేరుకున్నాడు సుబ్బారావు. అలా ఇంకో శని, ఆదివారాలు కూడా చప్పగా గడిచిపోయాక, సెకండ్ సాటర్‌డే స్కూల్ పెడితే బాధపడే పిల్లాడిలా సోమవారం దిగులుగా ఆఫీస్‌కి

ప్రతిభ ఆకాశం నుండి ఊడిపడదు. లోపలనుంచి మేలుకొంటుంది.

చేరాడు సుబ్బారావు. ఆఫీస్‌కి వెళ్ళాడేగాని, మనసంతా శుక్రవారం తనకు వచ్చిన అందమైన కల చుట్టూనే తిరుగుతోంది. చేతులు పేకముక్కలకోసం ఒకటే దురద పెడుతున్నాయి.

అదే బాధతో ఫైల్స్ చూస్తున్నాడు. పెళ్ళికాకముందు ఎంత ఎంజాయ్‌మెంట్ ఉండేది. ఫ్రెండ్స్‌తో వీకెండ్ వస్తే చాలు, దాదాపు అరవైగంటలు ఏకబిగిన పేకాట, మధ్యమధ్యలో సిగరెట్టూ, ఓ చిన్న పెగ్గూ. కాంతం స్ట్రిక్ట్ అవడంతో పెళ్ళితర్వాత అస్సలు కుదరటంలేదు.

ఇంతలో సహోద్యోగి విలాసరావు వచ్చాడు. "ఏంటి తమ్ముడూ ఏం చేస్తున్నావు?" అడిగాడు నవ్వుతూ. మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ ఓనర్‌లు కూడా అంత సంతోషంగా ఉండరేమో. ఎప్పుడూ ఆనందాన్ని పొట్లంగట్టి జేబులో పెట్టుకుని తిరుగుతున్నట్టుంటాడు.

"మామూలే అన్నా, నీకు తెలియందేముంది" అన్నాడు నీరసంగా సుబ్బారావు.

"రా తమ్ముడూ అలా వెళ్ళి టీ తాగి వద్దాము" అని విలాసరావు పిలవగానే లేచివెళ్ళాడు సుబ్బారావు. కనీసం అతనితో తిరిగితే, వచ్చే జన్మలో అయినా ఈ దాస్యశృంఖలాలు తప్పుతాయేమోనని చిన్న ఆశ. టీ తాగుతూ మొదలుపెట్టాడు విలాసరావు-

"తమ్ముడూ, జీవితాన్ని జుర్రేసుకోవాలి. కష్టపడినంత కాలం కష్టపడ్డాం. ఇప్పుడు పిల్లలు ఎదిగారు. మనకి ఇదే కదా మంచి సమయం. ఇంట్లో ఆడవాళ్ళకి భయపడకూడదు. అప్పుడే మన లైఫ్ మనం హాయిగా బ్రతకగలం. నన్ను చూడు, రోజూ ఆఫీస్ అవగానే క్లబ్బుకి వెళ్ళి పేకాడుకుని ఏ రాత్రి పన్నెండుకో ఇంటికెళ్తా. ఇక శని, ఆదివారాలైతే జాతరే. మీ వదిన నేనెక్కడికి వెళ్ళినా అడగదు, ఎప్పుడొచ్చినా గొడవ చేయదు" అన్నాడు గర్వంగా విలాసరావు.

"బావలు సయ్యా" పాటలో సిల్కుని చూసే ముసలాళ్ళలా గుడ్లప్పగించి చూస్తూవుండిపోయాడు సుబ్బారావు విలాసరావుని.

"నా మాటలు విని, సాయంత్రం నాతో క్లబ్బుకి రా. కుమ్మేద్దాం" అన్నాడు విలాసరావు సిగరెట్ పొగ గాల్లోకి రింగు రింగులుగా వదులుతూ. మధ్యాహ్నం అంతా అదే ఆలోచన సుబ్బారావుకి. మొత్తానికి తెగించి సాయంత్రం భార్యకి ఫోను చేశాడు.

"బంగారం" ప్రేమగా పిలిచాడు ఫోనులో.

"చెప్పండి" అంది కాంతం, లీవ్ అడిగే స్టాఫ్ అభ్యర్థన అయిష్టంగా వినే మేనేజర్‌లా అసహనంగా.

"అదే బంగారం, ఫ్రెండ్స్ పార్టీ ఇస్తున్నారు. సాయంత్రం వెళ్ళాలి. ఏమంటావ్?" నసిగాడు.

"రేపట్నుంచి పండుగాడి హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్. మీరు త్వరగా వచ్చి వాడిని చదివిస్తే, నేను వంటపని చూసుకోవాలి" అంటూ సుబ్బారావుకి మరో అవకాశం లేకుండా ఫోన్ పెట్టేసింది.

'నా మాటే శాసనం' అనే బాహుబలిలో శివగామి డైలాగ్ గుర్తొచ్చింది సుబ్బారావుకి. వరల్డ్ కప్‌లో మొదటి రౌండ్‌లోనే ఓడిపోయిన టీమ్ కెప్టెన్‌లా దిగులుగా కూర్చున్న సుబ్బారావు దగ్గరికి వచ్చి అడిగాడు విలాసరావు. "ఏం బ్రదర్ వస్తున్నావా" అని.

"లేదు గురూ, చంటోడి పరీక్షలు..." అన్నాడు సుబ్బారావు.

"డోంట్‌వర్రీ బ్రదర్, ఈ వీకెండ్ రామ్మోహన్ ఇంట్లో ప్లాన్ చేస్తున్నాము. ఇంట్లో ఏదో ఒకటి చెప్పి వచ్చేయ్" అని సముదాయించి వెళ్ళిపోయాడు విలాసరావు. అంతే అప్పటినుంచి సుబ్బారావు మనసు మనసులో లేదు. చేతులు దురదపెట్టడం ఎక్కువైపోయింది.

పేరుతోపాటే పారితోషికం

పారితోషికంకంటే చేసే పాత్రకే తన ప్రాధాన్యం అంటున్నది అను ఇమ్మానుయేల్.

అవకాశాలు బావున్నప్పుడే ఆర్థికంగా స్థిరపడాలన్న అభిప్రాయాన్ని అంగీకరిస్తూనే, మంచి కథ లభిస్తేమాత్రం పారితోషికం విషయంలో రాజీపడిపోతానంటున్నది అను.

"మంచి కథల్లో నటిస్తే, మంచి పేరు వస్తుంది. సంతృప్తి దక్కుతుంది. తర్వాత సహజంగానే మంచి అవకాశాలు వస్తాయి. అప్పుడెలాగూ డిమాండ్‌కు తగినట్లే పారితోషికం లభిస్తుంది" అంటూ తెలివైన విశ్లేషణ చేస్తున్నది. నిజమే కదా!



ఈసారి ఎలాగైనా వెళ్ళాలి అనుకుంటూ నెమ్మదిగా ఆ రోజునించే కాంతాన్ని ప్రిపేర్ చెయ్యడం మొదలు పెట్టాడు. ఆ రోజు రాత్రి భోజనాలదగ్గర నెమ్మదిగా చెప్పటం మొదలుపెట్టాడు.

"కాంతం, ఈ శని ఆదివారాల్లో కాకినాడ క్యాంపు ఉంది.బ్రాంచ్ ఆఫీస్ ఇన్‌స్పెక్షన్.టి.ఏ, డి.ఏలు బాగానే వస్తాయనుకో, కానీ నిన్ను, చంటాడిని వదిలివెళ్ళాలంటే బెంగగా ఉంది. పైగా హోటల్‌లో తినాలి.నాకు పడదు" అన్నాడు విపరీతమైన బాధ నటిస్తూ.

"మరేం పర్లేదండీ... రెండురోజులే కదా. పండుగాడిని నేను మేనేజ్ చేస్తాను. మీరు వెళ్ళిరండి..."

ఆఖరి పరీక్ష పోస్ట్‌పోన్ అయ్యిందట. కాకినాడలో మా పిన్ని కూతురుంది. ఎప్పటినుంచో నన్ను వాళ్ళ ఇంటికి రమ్మంటోంది. ఎలాగూ ఆఫీసు కారులోనే వెళ్తారు కదా, మేమూ మీతోపాటు వస్తాము.


పైగా మీక్కూడా ఈ రెండురోజులు బయట తినే బాధ తప్పుతుంది. మీరు అక్కడికి వచ్చేయొచ్చు. త్వరగా పదండి, మళ్ళీ లేటైతే మీకు ఇబ్బంది" అంది సుబ్బారావుని బలవంతంగా బయటకి లాగి ఇల్లు తాళంపెడుతూ. తీరా విజయవంతంగా రిగ్గింగ్ చేశాక బ్యాలెట్ బాక్స్ నీళ్ళల్లో పడిపోయినట్టయింది సుబ్బారావు పరిస్థితి.

చిన్న న్యూస్- "నగరంలో పేకాటరాయుళ్ళ అరెస్ట్. నగరంలో ఓ అపార్ట్‌మెంటులో గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరచగా, మేజిస్ట్రేట్ వారిని మొదటి తప్పుగా మందలించి మూడొందల ఫైన్ విధించారు..." ఇదీ ఆ వార్త సారాంశం.

దానికిందే అంతే సైజు ఫోటోలో ముఖానికి జేబురుమాళ్ళు అడ్డుపెట్టుకుని విలాసరావు అండ్ కో. స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొడుతూ ఉండగా మొసలిని చూసినట్టు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు సుబ్బా

చిలిపి

సినిమా మధ్యలో విద్యుత్ అంతరాయమేర్పడితే ప్రేక్షకులు ఈలలు వేస్తారెందుకు?
రక్షించబడ్డామన్న సంతోషంపట్టలేక.



కోర్టులో దేవునిమీద ప్రమాణంచేసి అని ఎందుకు చెబుతారు?
కోర్టులో దేవుని బొమ్మలు ఉండవుకనుక.

ప్రయివేటు బస్సులలో 'దేవుని స్మరింపుము' 'హరేరామ హరేకృష్ణ' అని రాస్తారు ఎందుకు?
ఎక్కడా బస్సు ఆగకుండా భజన చేయమని.

స్కూటర్ వెనక కూర్చున్న స్త్రీలు అవసరం లేకున్నా భర్త నడుంచుట్టూ చేయివేసి ఉంచుతారెందుకు?
పొరపాటున తను జారిపోవడం జరిగితే భర్తని కూడా తనతోపాటుగా లాగడానికి అనువుగా ఉంటుందని!

పండుగలకు అడ్వాన్స్‌లు ఇచ్చేది?
ప్రత్యేక సంచికలు కొనుక్కోడానికి!

పావలా కాసు ఇస్తే మనల్ని మహరాజులా పొగిడేదెవరు?
జ్యోతిష్కుడు.

పబ్లిక్ పరీక్షలకు హాల్‌టికెట్ తెచ్చుకోమంటారు. ఎందుకు?
విసురుకోవటానికి.

అంది కాంతం. ఆస్కార్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఆ బాధని అలాగే మెయిన్‌టెయిన్ చేస్తూ మిగిలిన నాల్గురోజులూ గడిపాడు సుబ్బారావు.

శుక్రవారం రాత్రిమాత్రం సుబ్బారావుకి అసలు నిద్రపట్టలేదు. ఓ పక్క ఆనందం, మరో పక్క భయం. కాంతానికి ఇలాంటివి అస్సలు నచ్చవు. తెలిసిందంటే ఇంతే సంగతులు. ఇలా ఆలోచిస్తూనే తెల్లవారింది. శనివారం రానేవచ్చింది.

కొత్త పెళ్ళికొడుకు శోభనానికి తయారయినట్టు సుబ్బారావు గబగబా తయారైపోయి, ఓ జత బట్టలు బ్యాగ్‌లో పెట్టుకుని కాంతానికి బై చెప్పబోయి అప్పుడు చూశాడు కాంతాన్ని. హడావిడిలో గమనించలేదు కానీ తాను కూడా పొద్దున్నే లేచి తయారయినట్టుంది.

"ఏంటి బంగారం నిన్ను దారిలో ఏదయినా గుడిదగ్గర దింపాలా..." అన్నాడు రైల్వేస్టేషన్‌లో ఎవరో వదిలేసిన సూట్‌కేస్‌ని చూసినట్టు కాంతం కేసి అనుమానంగా చూస్తూ.

"అబ్బే అదేం లేదండీ, పండుగాడి

మారుమాట్లాడకుండా కారులో కూర్చున్నాడు. దారి పొడుక్కీ అతని ఆలోచనలన్నీ విలాసరావు అండ్ కో మీదే. వాళ్ళు ఈ పాటికి పారాయణం మొదలుపెట్టేసి ఉంటారు.

తన ఖర్మ ఇలా కాలింది అనుకుంటూ, చేసేదేం లేక ఉసూరుమంటూనే బ్రాంచ్ ఆఫీస్ స్టాఫ్‌కి ఫోన్ చెయ్యడం మొదలుపెట్టాడు ఫైల్స్ రెడీచేయమని.

ఆ వీకెండ్ కూడా అలా చప్పగా ముగిశాక ఇంటికి వచ్చి, సోమవారం యధావిధిగా ఆఫీస్‌కి బయలుదేరుతూ, కాంతం ఇంకా లంచ్‌బాక్స్ ఇవ్వకపోవడంతో, సోఫాలో కూర్చుని పేపర్‌లో లోకల్ ఎడిషన్ తిరగేయసాగాడు సుబ్బారావు.

ఆరో పేజీలో క్రైమ్ కార్నర్‌లో ఓ

రావు. మొత్తం న్యూస్ చదివాక, తాను మిస్సయిన ఫ్లైటు హైజాక్ చేయబడినప్పుడు కలిగే మిక్స్‌డ్ ఫీలింగ్. ఓ పక్క తన సహచరులు ఇబ్బందిలో ఉన్నారన్న బాధ, మరోపక్క తాను తృటిలో తప్పించుకున్నానన్న సంతోషం.

అంతే వెంటనే వేసుకున్న షూస్ విప్పి మరీ వంటింట్లోకి వెళ్ళి కాంతం బుగ్గమీద సుతారంగా ముద్దుపెట్టి అంతే వేగంగా క్యారేజ్ పట్టుకుని ఆఫీస్‌కి బయల్దేరాడు సుబ్బారావు.

ఇవేమీ తెలియని కాంతం భర్త ప్రవర్తన విచిత్రంగా అనిపించి, ఓసారి నవ్వుకుని, తన పని తాను చేసుకోసాగింది. అచ్చం గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్టు-



మహిళలు తమ స్వీయ ప్రతిభతోనే రాజకీయాల్లో రాణించాలి. రిజర్వేషన్‌ల కల్పనవల్ల కాదు. -రేఖాశర్మ
జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్

(భార్యలు హెల్మెట్‌లాంటివాళ్ళు. రోజా ధ(భ)రించేటప్పుడు కొంచెం ఇబ్బంది అనిపించినా, అప్పుడప్పుడు మన 'అతివేగం'వలన వచ్చేటువంటి ప్రమాదాల నుంచి మనల్ని రక్షించే కవచం వాళ్ళే. తాబేలుకి డిప్పలా, రోబోలకి చిప్‌లా.)



ప్రతీ వారం శ్రీ బాపు బొమ్మ



SEX AND సైకాలజీ

Try to mix in the passionate sex with games and fun

ఆ రోజుల్లో ఆమెలో తేడాలు సహజం

ఒక్కొక్కరోజు సాయంత్రం ఇంటికివచ్చేసరికి మీ ఆవిడ చక్కగా డ్రెస్ చేసుకుని కనిపించిందా! చాలా ప్రేమగా టిఫిన్‌చేసి వుంచిందా! బయటకు వెళదామని ప్రపోజ్ చేసిందా! అవన్నీ చూసిన తర్వాత రోజూ ఇలాగే ఆమె ఎందుకు వుండకూడదు అనే సందేహం కలగటం సహజం.

ఒక్కొక్కసారి ఒక్కోలా ఎందుకు ప్రవర్తిస్తుంది. రోజూ ఇలా మంచి డ్రెస్ వేసుకుని కనిపించవచ్చు కదా అనుకుంటున్నారా! అది కుదరదు. అలా డ్రెస్ చేసుకుని, భర్తతో ఎక్కువ సమయం గడపాలని ఆమెలో అలాంటి ఆలోచన రావటానికి కారణం ఆమె శరీరంలో వస్తున్న మార్పులు.

ఆడవారు నెలవారీ చక్రానికి తగినట్టే డ్రెస్‌లు వేసుకుంటారు. కాలేజీల్లోకాని, మరోచోటగాని ఆడపిల్లల్లో కొందరు ప్రత్యేకంగా డ్రెస్ వేసుకుని కనిపించటం చూసేవుంటారు. ఆ ప్రత్యేక డ్రెస్‌కి కారణం ఆమె పుట్టినరోజు అనుకుంటున్నారేమో! కాదు ఆమెను జాగ్రత్తగా పరిశీలించండి.

ఆ డ్రెస్ వేసుకున్న సమయంలో చాలా హుషారుగా ఉంటుంది.వీలుచూసుకుని అబ్బాయిలతో మాట్లాడుతుంది. ఆ సమయంలో అబ్బాయిలతో పూసుకుని తిరగటానికి, షేక్‌హ్యాండ్ ఇవ్వటానికి వాళ్ళు పిలిస్తే పార్టీకి వెళ్ళటానికి అభ్యంతరం పెట్టదు.

అదంతా ఆమె శరీరం కోరుకునే మగ పొందుని ప్రదర్శించడం. దాదాపు ముప్పై కాలేజీలకు చెందిన అమ్మాయిల డ్రెస్‌లు వేసుకున్న తీరు, వారి ఋతు చక్రాన్ని అధ్యయనం చేశారు.

శరీరం లోపల వస్తున్న మార్పులకు, బాహ్యంగా చూపే స్పందనలకు లింక్ వుంది. లోపల అండం విడుదలవుతుంటే అందంగా డ్రెస్ చేసుకుంటారు.

తమ శరీరభాగాలు ప్రదర్శించబడే డ్రెస్ వేసుకుంటారు. ఆ సమయంలో మగవారిని ఆకట్టుకునే యత్నం ఎక్కువగా వుంటుంది. సరిగ్గా ఆ ప్రయత్నమే వివాహం తర్వాత మగవాడిని ఆకట్టుకునే యత్నం చేస్తారు. తాను ఆ రతి కలయికకు సిద్ధంగా వున్నానని సంకేతం అందించటమే సాయంకాలం వేళ వేసుకునే డ్రెస్, చేసుకునే అలంకరణ.

అది మగాడిమీద ప్రేమతో కాదు. తన శరీర అవసరం కోసం. శరీరంలో హార్మోన్‌లపరంగా వచ్చిన మార్పు. ఆ రోజు పురుషుడితో కలిస్తే అండం ఫలదీకరణమవుతుందని చెపుతుంటుంది.

ఆడదాని లైంగిక అంశాలన్నీ తాను పొందబోయే సంతానపరంగానే ఉంటాయి. ఆ సమయంలో కలిస్తే తన కడుపు పండుతుందని శారీరక మార్పు లందించే సంకేతం ఆమెలో మార్పు తెస్తుంది.

ఆ మార్పు ఫలితమే సాయంత్రం నుండి మొగుడిని ఆకట్టుకునే యత్నం. ఇది నాలుగైదు రోజులపాటు వుంటుంది. ఆ సమయంలో డ్రెస్ ఎంపిక, దాన్ని ధరించే తీరు అంతా ప్రత్యేకంగానే కనిపిస్తుంది. ఆకట్టుకునే రంగుల చీరను ఎంచుకుంటారు. బీరువాలో ఉన్నవాటిలో ఆయన బాగా ఇష్టపడిన చీరను తీసి ధరిస్తారు.

అంతేకాదు, కొత్త బ్రా, పారదర్శక జాకెట్, తలలో పూలు అన్నీ ఆ సమయంలో వాటంతట అవే ఇష్టంగా ధరిస్తారు. వంటకాల తయారీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. వారికి ఇష్టమైనవి, రుచికరమైనవి తయారుచేస్తారు.

వంటకాలు తయారుచేయటంలోనే కాదు, వాటిని వడ్డించటంలోనూ చాలా ప్రత్యేకత కనిపిస్తుంది. వారి ముఖంలో ఆ సమయంలో తెలియని ఒక కొత్త అందం వస్తుంది.

ఆడవారి లైంగిక ప్రవర్తన అండం విడుదల సమయంలో, విడుదలైనరోజు చాలా భిన్నంగా వుంటుంది. ఆలోచనలన్నీ లైంగిక అంశాలమీదికి వెళ్తాయి. ఆ సమయంలో భర్త ఇలా చేయివేస్తే అలా దగ్గరవుతారు.

ఎంతో ఆనందంతో సెక్స్‌లో పాల్గొంటారు. ఇదంతా తల్లి కావాలన్న తపనతో చేసే పని.

ముద్దు వచ్చినప్పుడు చంక ఎక్కమన్నది తెలుగు సామెత. ముద్దుగా పిలిచినప్పుడు మంచం ఎక్కటం మగవారు నేర్చుకోవాల్సిన పని అంటున్నారు ఈ రంగంలోని పరిశోధకులు. ◆



డా॥ జి. సమరం

జె.ఎమ్. అదిలాబాద్

ఎయిడ్స్ సోకిన వ్యక్తి మామూలు వ్యక్తిలాగా కుటుంబంలో అందరితో కలిసిమెలిసి ఉండవచ్చా? ఎయిడ్స్ సోకిన వ్యక్తి వాడిన టవల్స్‌గాని, తిన్న కంచాలుగాని మరొకరు వాడవచ్చా? టాయిలెట్స్ ఉపయోగించవచ్చా?

మా ఇంట్లో ఒకరికి ఎయిడ్స్ వ్యాధి ఉంది. నిరంతరం అతని గురించి నాకు భయమే. ఏఏ విషయాల్లో అతనిపట్ల జాగ్రత్తగా ఉండాలి? అతన్ని మాతో ఉండనివ్వవచ్చా? వేరుగా ఉంచాలా?

ఎయిడ్స్ ఉన్నప్పటికీ ఆ వ్యక్తి అందరితో కలిసిమెలిసి ఉండవచ్చు. అతను తాగిన గ్లాసులు, తిన్న కంచాలు,రుద్దుకున్న సోప్‌లు, తుడుచుకున్న టవల్స్, ప్రతి ఒక్కటీ ఇతరులుకూడా ఉపయోగించవచ్చు.

ఎయిడ్స్ వ్యాధి ఉన్న వ్యక్తితో సెక్స్‌లో పాల్గొనడం వల్ల, ఎయిడ్స్ రోగి రక్తాన్ని పరీక్ష చేయించుకోకుండా ఎక్కించడంవల్ల, అతను వాడిన ఇంజక్షన్ సూదులని వెంటనే మరొకరు ఉపయోగించడంవల్ల ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందేతప్ప మరి ఇతరత్రా ఏ విధంగానూ వ్యాధి మరొకరికి రాదు.

అందుకని ఎయిడ్స్‌ఉన్న వ్యక్తిని వేరుగా చూడటం తప్పు. మీ ఇంట్లో ఉన్న ఎయిడ్స్ రోగిని ప్రేమగా చూడండిగాని వేరుగా ఉంచకండి.

ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు. అందుకని దానిగురించి భయపడవలసిన అవసరం లేదు.

సి. హెచ్.ఎల్.కె. ....


నాకు రక్తపోటు వచ్చింది. ఎక్కువగానే ఉందన్నారు. రక్తపోటు వచ్చినవాళ్ళు సెక్స్‌లో పాల్గొనవచ్చా, పాల్గొనకూడదా? జవాబు చెప్పగలరు.

రక్తపోటు మరీ ఎక్కువగా ఉన్నట్లయితే ముందు రక్తపోటు తగ్గడానికి మందులువాడి కొంత కంట్రోలులోకి వచ్చినతర్వాత అప్పుడు సెక్స్‌లో పాల్గొనడం మంచిది. ఒక మాదిరిగా రక్తపోటు ఉంటే నిరభ్యంతరంగా సెక్స్‌లో పాల్గొనవచ్చు.

పి.ఎమ్. చీరాల

వేశ్యతో సెక్స్‌లో పాల్గొంటే ఒక్కసారికే సుఖవ్యాధులు వస్తాయా? చిన్న వయస్సులో ఉన్న వేశ్యతో సెక్స్‌లో పాల్గొంటే వ్యాధులు రావా?

వేశ్యకి సుఖవ్యాధులు ఉన్నట్లయితే ఒక్కసారికే వ్యాధులు రావచ్చును. చిన్నవయస్సులో ఉన్న వేశ్య



అయినప్పటికీ ఆమెదగ్గర సుఖవ్యాధులుండవచ్చు. అందుకని చిన్నవయస్సు అమ్మాయి కనుక ధీమాగా ఉండటం అంత మంచిదికాదు.

ఆర్.కె. హైదరాబాద్

మాకు ఒక బాబు ఉన్నాడు. రెండవ బిడ్డకి కొంతకాలం ఆగాలనుకుంటున్నాము. గర్భనిరోధక మాత్రలు ఎంత కాలం వాడవచ్చు?

గర్భనిరోధక మాత్రలు మూడు నుంచి అయిదు సంవత్సరాలవరకు నిరభ్యంతరంగా వాడవచ్చు. ఆపైన వాడవలసివస్తే డాక్టర్‌కి చూపించుకుని అంతా బాగున్నట్లయితే మరో మూడు సంవత్సరాలు వాడవచ్చు.

హెచ్.ఎస్. కోదాడ

'సేఫ్ పిరియడ్' అంటే ఏమిటి?

సెక్స్‌లో పాల్గొన్నప్పటికీ గర్భం రాని కాలాన్ని సేఫ్ పిరియడ్ అంటారు.

స్త్రీకి నెలకి ఒక్కసారి అండం విడుదల అవుతుంది.

అలా విడుదలైన అండానికి వీర్యకణంతో కలిసి పిండంగా మారే శక్తి కేవలం ఒక్కరోజుమాత్రమే ఉంటుంది. స్త్రీలో సాధారణంగా మెన్సస్ అయిన పన్నెండవ రోజునుంచి పదహారవ రోజు మధ్య కాలంలో అండం విడుదల అవుతుంది. ఆ రోజుల్లో సెక్స్‌లో పాల్గొంటే గర్భం వచ్చే అవకాశం ఉంటుంది.

అలా కాకుండా మెన్సస్ అయిన రోజునుంచి 10వ రోజువరకు అలాగే 18వ రోజునుంచి తిరిగి మెన్సస్ వచ్చే వరకు ఉన్న కాలాన్ని సేఫ్ పిరియడ్ అంటారు.ఆ రోజుల్లో సెక్స్‌లో పాల్గొంటే గర్భంవచ్చే అవకాశం చాలా తక్కువ.

సి.ఎస్. వరంగల్

నాకు కొంతకాలంగా డిప్రెషన్ వ్యాధి ఉంది. మందులు వాడుతున్నాను. ఈ వ్యాధి రాకముందు నాకు సెక్స్‌మీద బాగా ఆసక్తి ఉండేది.

ఇటీవల నాకు సెక్స్‌మీద ఏమాత్రం ఆసక్తిలేకుండా పోయింది. డిప్రెషన్ వచ్చినవాళ్ళకి శాశ్వతంగా సెక్స్‌మీద ఆసక్తి లేకుండా పోతుందా?

డిప్రెషన్ ఉన్నప్పుడు సెక్స్‌మీద ఆసక్తి ఉండదు. ఉన్నప్పటికీ చాలా తక్కువగా వుంటుంది. డిప్రెషన్ మందులు వాడితే కొద్ది నెలల్లోనే సెక్స్ మీద తిరిగి ఆసక్తి కల్గుతుంది. మీరు జాగ్రత్తగా మందులు వాడండి. తిరిగి సెక్స్‌లో యాక్టివ్ అవుతారు.

ఎమ్.ఎస్. కాకినాడ

నాకు వీర్యం పలచగా ఉంటుంది. వీర్యం పలచగా ఉంటే గర్భంరాదా?

వీర్యం పలచగా ఉన్నప్పటికీ గర్భం వస్తుంది. వీర్యం పలుచగా వున్నా, చిక్కగా ఉన్నా ఒక్కటే. గర్భం రావాలంటే వీర్యంలో వీర్యకణాలుండాలి.

వీర్యంపలచగాఉన్నా, చిక్కగాఉన్నా వీర్యకణాలు ఒకటేలాగా ఉంటాయి. గర్భం రానప్పుడు పరీక్ష చేయించుకుని వీర్యంలో వీర్యకణాలు పరిస్థితి ఎలా ఉందీ చూడాలి.

ఒ.పి. ఒంగోలు

మా ఆయన అంగచూషణయెడల అతి ఆసక్తి చూపుతాడు. నాకు అంగచూషణ అంటే ఎటువంటి ఇంట్రెస్ట్ లేదు. పైగా అంగచూషణ చేస్తే నా ఆరోగ్యం చెడుతుందని భయం ఉంది. నన్ను ఏం చేయమంటారు?

పురుషుని పురుషాంగం ఆరోగ్యంగా ఉంటే అంగచూషణ చేస్తే ఎటువంటి వ్యాధులూ రావు.

పురుషాంగం క్లీన్‌గా లేకపోయినా, అనారోగ్యంగా వున్నా నోటిలో పుళ్ళు వంటివి రావచ్చు. ఆయన పురుషాంగం ఆరోగ్య పరిస్థితినిబట్టి మీరు అంగచూషణ చేయవలసిందీ, చేయకూడనిదీ మీరు డిసైడ్ చేయండి.

జె.కె.ఆర్. సీతానగరం

ఇటీవలనే నాకు వివాహం అయింది. రోజుకి రెండుసార్లు సెక్స్‌లో పాల్గొంటున్నాను. కాని మా ఆవిడ ఇంకా ఇంకా కావాలని అంటుంది.

నాకు సెక్స్‌లో పాల్గొనే సామర్థ్యం ఉన్నప్పటికీ ఎక్కువసార్లు సెక్స్‌లో పాల్గొంటే ఏమైనా అవుతుందేమోనని పాల్గొనడం లేదు.

సెక్స్‌లో ఎక్కువసార్లు పాల్గొంటే ఆరోగ్యం చెడుతుందా?

ఆరోగ్యం చెడకుండా ఉండాలంటే రతిలో ఎన్నిసార్లు పాల్గొనవచ్చు?

ఓపిక ఉంటే ఎన్నిసార్లు అయినా సెక్స్‌లో పాల్గొనవచ్చు.రోజుకి ఇన్నిసార్లే సెక్స్‌లో పాల్గొనాలని నియమం ఏదీ లేదు. ఎన్నిసార్లు సెక్స్‌లో పాల్గొన్నప్పటికీ ఆరోగ్యం చెడదు.

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

పరదేశీ ప్రేమకథ

"ఖరవాలేదులే, మరెక్కడన్నా ఉందేమోచూస్తాను" అన్నాడు బెనర్జీ. "ఆ పక్కవీధిలో భోష్కర్ ఛటర్జీ ఇంట్లో ఖాళీ ఉందని నిన్న చెప్పాడు. అక్కడికి వెళ్ళి అడుగు" అంటూ సలహా ఇచ్చాడు సేన్‌దా.

మెల్లమెల్లగా బెంగాలీ ఉచ్చారణను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు ప్రఫుల్. భోష్కర్ అంటే భాస్కర్ అనేది కొన్ని నిముషాలకు శ్రమపడి గ్రహించ గలిగాడు ప్రఫుల్. "అలాగే" అంటూ బయటకు నడిచాడు బెనర్జీ.

తను ఎవరో కూడా అడగకుండా తనతో మర్యాదకైనా మాట్లాడకుండా సేన్‌దా బెనర్జీతో మాత్రమే మాట్లాడేసరికి ప్రఫుల్‌కి ఎందుకో ఆ వాతావరణం కొంచెం ఇబ్బందికరంగా అనిపించింది.

పిజి అంటే పేయింగ్‌గెస్ట్ అని అర్థంకదా!అందులో పేయింగ్ అనే మాట కన్నా గెస్ట్ అనే పదానికి ఎక్కువ ప్రాముఖ్యం ఉండాలి.

తనను గెస్ట్‌గా ఆదరించగలగాలి. ఆ ఇంటిలో ఉంటే తనకు బంధువుల ఇంట్లో ఉన్నట్లు అనిపించాలి. అలాంటి సీన్ ఈ సేన్‌దా ఇంటికి లేదని అనుకున్నాడు. అతని దగ్గర ఖాళీ లేకపోవడం మంచిదే అనుకున్నాడు.

మరో రెండు ఇళ్ళు తిరిగారుకానీ ఎక్కడా ఖాళీలు లేవు. సేన్‌దా ఇంట్లోలాగా కాక తక్కిన ఇళ్ళ వాళ్ళు ఇంట్లోకి సాదరంగా, గౌరవంగా ఆహ్వానించి, మంచి నీళ్ళు ఇచ్చారు.

టీ, స్నాక్స్ ఇవ్వబోతే వద్దని వారించాడు బెనర్జీ.

ఆ రెండు ఇళ్ళల్లో ఖాళీలు లేవుగానీ ఉంటే వాళ్ళ దగ్గర చేరడానికి ప్రఫుల్‌కి అభ్యంతరం ఉండేది కాదు. అప్పటికే రెండు గంటలకుపైగా బెనర్జీతో గడిపే సరికి, ఆ రోజుకి ఇక చాలిద్దాము అనుకున్నాడు ప్రఫుల్. అమిత్ గుర్తుకువచ్చాడు అతనికి.

తన తండ్రితో ఆడుకోవడానికి ఆ పసివాడు ఎదురుచూస్తూ ఉంటాడేమో అనిపించింది. తనకోసం పాపం బెనర్జీ అంత శ్రమ తీసుకుంటున్నాడు. తనకు భాషాపరమైన ఇబ్బందులు లేకపోతే తనంతట తానే అకామిడేషన్ వెతుక్కునేవాడు.

"బెనర్జీదా, ఈ వేళకి ఇక చాలు. మీరు ఇంటికి వెళ్ళండి. నేను హోటల్‌కి వెళ్తాను. రేపు వెతుకుదాము. ఈలోగా నేనుకూడా ప్రయత్నం చేస్తాను.

మీ సమయం నాకోసం చాలా ఖర్చు చేశారు. ధన్యవాదాలు" అన్నాడు ప్రఫుల్.

"అరే ఇందులో ఏముంది. నాకు ఇలాంటి పరిస్థితిగాని, అవసరంగాని వస్తే సాయం చేయడానికి రావా నువ్వు" అన్నాడు బెనర్జీ నవ్వుతూ.

"తప్పకుండా! ఎప్పుడయినాసరే నావల్ల మీకు ఎలాంటి పని కావలసినా నిరభ్యంతరంగా అడగండి. మీ సొంత తమ్ముడిలా చేస్తాను" అన్నాడు ప్రఫుల్ నవ్వుతూ.ఆ మాటలు నిజాయితీగా అతని మనసులో నుంచి వచ్చాయి.

"సరే ప్రఫుల్ బాబూ, నేను నిన్ను హోటల్ దగ్గర డ్రాప్ చేస్తాను" అన్నాడు బెనర్జీ.

"వద్దు బెనర్జీదా. ఇలా నడుచుకుంటూ వెళ్తే నాకు ఈ వీధులు అవీ పరిచయం అవుతాయి" అని అక్కడనుంచి బయల్దేరాడు ప్రఫుల్.

వచ్చినదారినే నడుస్తూ వెళ్తుంటే అతని ఫోన్ రింగయింది. జేబులోనుంచి మొబైల్ తీయగానే నవ్వు ముఖంతో శర్మిష్ఠ ముఖం ప్రత్యక్షమయింది స్క్రీన్ పైన. అప్పటివరకు ఉన్న అలసట క్షణంలో మాయమైపోయింది ప్రఫుల్‌కి. ఆమె పిక్ తీసుకుని మంచి పని చేశాను అనుకున్నాడు. కాల్ ఆన్సర్ చేశాడు.

"హలో" అన్నాడు. "హాయ్" అంది శర్మిష్ఠ 'హా'ని కొద్దిగా సాగదీస్తూ.

కళ్ళు మూసుకోకపోయినా ఆమె ముఖం అలా అతనిముందు ప్రత్యక్షమయినట్లయింది.


ఆమె నవ్వు తనలో కూడా ఒక మందహాసాన్ని వెలిగించగా తనుకూడా నవ్వుతూ, ఆమెలాగానే "హాయ్..." అన్నాడు.

"ఎక్కడ?" అంది శర్మిష్ఠ.

"ఎక్కడో తెలియదు. సరిహద్దులలో ఉన్నవాళ్ళ గురించి ఖచ్చితమైన లొకేషన్ చెప్పకుండా దేశ వాయవ్యమూలలో ఒకచోట అని చెప్తారు చూడు అలా, నేను బోల్‌పూర్‌లో ఒకానొక వీధిలో ఉన్నాను" అన్నాడు ప్రఫుల్.

"అదేమిటి బోల్‌పూర్ వీధుల్లో ఏం పని?" అంది శర్మిష్ఠ.బెనర్జీ తను వచ్చిన పని గురించి టూకీగా చెప్పాడు ఆమెతో. "వాట్ ఏ కో ఇన్సిడెన్స్! నేను కూడా నీకు ఆ విషయంగానే ఫోన్ చేశాను.నాకు తెలిసిన వాళ్ళ ఇంట్లో ఒక పెంట్‌హౌస్ ఉంది. అది ఇంత వరకు వాళ్ళే వాడుకునేవాళ్ళు. కానీ ఇప్పుడు పిజి అకామిడేషన్‌గా ఇవ్వాలనుకుంటున్నారు" అంది శర్మిష్ఠ.

"బాగుంది, మీకు తెలిసినవాళ్ళ ఇల్లు అన్నావు కాబట్టి అప్పుడప్పుడు నువ్వు అక్క



గొర్తి శ్రీనివాస రావు

జరిగిన కథ 6

టాగూర్ గారు శాంతినికేతన్ స్థాపించడంలో ఆయనకున్న ఉద్దేశ్యం,ఆయనతాత్త్వికత గురించి ప్రఫుల్‌కి వివరించి చెపుతుంది శర్మిష్ఠ.అలా కొంతసేపు టాగూర్ గొప్పతనం గురించి చెప్పుకున్నతర్వాత శర్మిష్ఠ తన ఫ్రెండ్స్‌తో హాస్టల్‌కి వెళ్ళిపోతుంది.

శర్మిష్ఠ తనని ప్రేమిస్తుందని, తనతో చక్కగా మాట్లాడిందని తన స్నేహితులతో ఆనందంగా చెపుతాడు బిప్లవ్.

ఫ్రెండ్స్ అందరూ తమకు పార్టీ ఇవ్వమని బిప్లవ్‌ని అడుగుతారు.

ప్రఫుల్‌కి పిజి అకామిడేషన్ కోసం బోల్‌పూర్‌కి వెళతాడు బెనర్జీ.తన మిత్రుడైన అమిత్ ఇంటికి ఫ్రుల్, బెనర్జీ వెళతారు.

అమిత్ భార్య రంజిత ప్రఫుల్‌కి, బెనర్జీకి స్నాక్స్ ఇచ్చి ఎప్పుడు వీలయితే అప్పుడు తమ ఇంటికి రమ్మనమని ప్రఫుల్‌తో చెబుతుంది. అక్కడనుండి బయలుదేరిన ప్రఫుల్, బెనర్జీలు దారిలో సేన్‌దాదాని కలుస్తారు.

డకు రావచ్చు" అన్నాడు ప్రఫుల్.

"ఏమో ఎందుకు అలా అనుకున్నావు.

అదే కారణం వల్ల నేను అక్కడకు రావడానికి ఆటంకంగా ఉంటుందేమో కదా!" అంది శర్మిష్ఠ కొంచెం గంభీరంగా! "ఓ, అలా అయితే ఆ ఇల్లు వద్దులే" అన్నాడు ప్రఫుల్.

"అదేంటి. నువ్వు ఇక్కడకు వచ్చింది నీకు ప్యాషన్ అయిన చిత్రకళలో మాస్టర్స్ సంపాదించడానికి. మీ అమ్మ కోరిక ప్రకారం శాంతినికేతన్‌లో ఉండి ఆ వాతావరణంలో చదువుకోవడానికి.

అంతేగాని శర్మిష్ఠతో మాట్లాడడానికి ఇక్కడకు వచ్చావా?" అంది గడుసుగా.

"ఏమో నాకేమీ తెలియదు. నువ్వు ఎలా చెప్తే అలా చేద్దాంలే. ముందేమిజరుగుతుందో ఆ భగవంతుడికి తెలియాలి" అన్నాడు ప్రఫుల్.

"డిన్నర్ ఎక్కడ?" అడిగింది శర్మిష్ఠ. "హోటల్‌లోనే. కానీ కొద్దిగాలేట్‌గా తింటాను" అన్నాడు ప్రఫుల్.

"ఓకే టేక్ కేర్"అంది శర్మిష్ఠ.

"యూ టూ" అన్నాడు ప్రఫుల్. ఇద్దరూ బై చెప్పుకున్నాక కాల్ కట్ చేశాడు ప్రఫుల్. శర్మిష్ఠతో తనకంత ఫాస్ట్‌గా చనువు ఏర్పడటం అతనికి కొత్తగా ఉంది. బెనారస్‌లో కూడా అమ్మాయిలతో మాట్లాడేవాడు. కానీవాళ్ళు ఎవరూ తనతో ఇంత చొరవగా ఉన్నట్లు అనిపించ లేదు. తనకు కూడా వాళ్ళపైన అంత అభిమానం కలగలేదు.కానీ శర్మిష్ఠ విషయం మాత్రం టోటల్‌గా వేరు అనుకున్నాడు.

ఈమె కోసమే తను ఇక్కడకు వచ్చాడేమో అనిపించింది అతనికి. తన బయోగ్రఫీ ఎవరైనా రాయదలచుకుంటే తన జీవితంలో శర్మిష్ఠతో పరిచయం కలగకముందు, అటు తర్వాత అంటూ రెండు స్పష్టమైన భాగాలను గురించి రాయాల్సివస్తుంది అనుకున్నాడు. మెల్లమెల్లగా నడుస్తూ హోటల్‌కి చేరుకున్నాడు. స్నానం చేసి డిన్నర్ ముగించి పడుకోవడానికి ఉపక్రమించాడు కాని నిద్రరాలేదు.

ఫోన్ నెంబర్ ఉండగా ఎందుకు ఇలా ఆలోచనలతో సతమతమవడం అను కుంటూ మెసేజ్ చేశాడు ఆమెకు. ఆమె నుంచి రిప్లై రాలేదు. మెసేజ్ రిసీవ్డ్ అని వచ్చింది కాని రెస్పాన్స్ లేదు. ఆమె నెంబర్ వాట్సప్‌లో చెక్ చేశాడు.

డిపిలో శాంతినికేతన్ బిల్డింగ్ ముందు కనబడే స్టాట్యూ పెట్టింది. కాని లాస్ట్ సీన్‌లో చూస్తే సాయంత్రం ఆరు తర్వాత చూసినట్లు లేదు.





సంతోషంగా వుంది

తెలుగులో తొలిసారిగా 'మనస్సుకు నచ్చింది' సినిమాలో నటించిన ముంబయి భామ అమీరా దస్తర్ సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె మంజుల దర్శకత్వంలో పనిచేసినందుకు సంతోషంగా ఉందంటున్నది. తెలుగులో రెండో సినిమా 'రాజుగాడు' కూడా మహిళా దర్శకురాలితోనే పనిచేశానంటూ నవ్వులు విరజిమ్మింది.

"నా రెండు తెలుగు సినిమాలూ మహిళా దర్శకులే కావడం ఆనందం కలిగించింది.

స్వతహాగా నాకు పుస్తకాలు చదవడమంటే అమిత ఇష్టం. నాకు నేనే విమర్శకురాలిని. నా తప్పొప్పులు ఇతరులకంటే నాకే బాగా తెలుస్తాయి" అని చెప్పింది అమీరాదస్తర్.

తనతో మాట్లాడిన తర్వాత ఆమె ఫోన్ పట్టించుకోలేదన్నమాట అనుకున్నాడు.

అంటే ఆమె మామూలుగానే ఉంది. తనే ఏవేవో ఊహించుకుని మనసుని భ్రమింపచేసుకుంటున్నాడేమో అనుకున్నాడు ప్రఫుల్.ఎనిమిది గంటలకే నిద్రపోయిందంటే నమ్మబుద్ధి కాలేదు.

కలతనిద్రపోయాడు. మెళకువ వచ్చినప్పుడల్లా ఫోన్ చెక్‌చేస్తూనే ఉన్నాడు, ఆమెనుంచి ఏమైనా మెసేజ్ వస్తుందేమో అని. కానీ ఆమె ఆన్‌లైన్‌లోకి రాలేదు. అతని మెసేజ్‌కి కూడా స్పందించలేదు.

ఆ రాత్రి నిద్రపట్టని మనుషులలో బిప్లవ్ కూడా ఉన్నాడు. అతనితో పాటు సౌబిక్ కూడా ఉన్నాడు. రీతూకి నచ్చిన గిఫ్ట్ కొనిపెట్టి ఆమె నుంచి ప్రఫుల్ పిక్ సంపాదించడానికి వాళ్ళకి తల ప్రాణం తోకకి వచ్చింది. చివరికి ఆ పిక్ చూసేటప్పటికి సమయం రాత్రి ఎనిమిది అయింది.

"ఈ ఫోటోలో మనిషిని ఎక్కడో చూసినట్లుంది కదా" అన్నాడు బిప్లవ్ రీతూ పంపిన పిక్ చూస్తూ.

అతను అతని ఫ్రెండ్స్ హాస్టల్‌లోని అతని రూమ్‌లో కూర్చుని ఉన్నారు. వాళ్ళ ముందు ఓపెన్ చేసి ఉన్న చికెన్ బిర్యానీ ప్యాకెట్స్, ఓపెన్ చేసి ఉన్న డ్రింక్ బాటిల్స్, సగం తాగి ఉన్న మందు గ్లాసులు ఉన్నాయి. బిర్యానీ ప్లేట్లలో వేసుకుని తినేవాళ్ళు తింటున్నారు.

బిప్లవ్‌తో పాటు అతని ఆలోచనలకు, మాటలకు వంతపాడుతూ తందానా అనే వాళ్ళు ఆపనిలో పీకలదాకా మునిగి ఉన్నారు.

"అవును బిప్లవ్‌దా. ఇతనే మనల్ని ఆర్ట్స్ బ్లాక్‌కి అడ్రస్ అడిగింది" అన్నాడు సౌబిక్ తనకు ఆ ఫోటో చూడగానే వచ్చిన ఆలోచనను అప్పుడు బయటకుపెడుతూ.

"అంటే వీడు మనల్ని అడిగి శర్మిష్ఠను కలవడానికి వెళ్ళాడంటావా" అన్నాడు బిప్లవ్ నమ్మలేనట్లు చూస్తూ.

"అవును. అలాగే అనిపిస్తోంది నాకు కూడా..." అన్నాడు సౌబిక్.

"నాకు కడుపు మండిపోతోంది దాదా. వాడి కాళ్ళు చేతులు విరిచేస్తాను. ఎన్ని గుండెలు వాడికి? మనల్ని అడిగి వాడు మన శర్మిష్ఠ.. అదే బాభీని కలవడానికి పోతాడా?" అన్నాడు సమర్జిత్.

మందు ఎక్కువయి ఏం మాట్లాడాలో కూడా తెలియక కన్ఫ్యూజ్ అయిపోయాడు. "ఎక్కడ ఉంటాడురా వీడు" గట్టిగా అన్నాడు బిప్లవ్.

"కనుక్కుందాం. రేపు ఉదయాన్నే వీడు ఎక్కడ ఉంటాడు. ఎక్కడ నుంచి వచ్చాడు. అన్నీ కనుక్కుం టాను" అన్నాడు సౌబిక్.

"సౌబిక్‌దా నువ్వు కనుక్కో. వాడి రెండు కాళ్ళు విరిచేస్తా. ఇక జీవితంలో వాడు ఎవరినీ కలవడానికి ఎక్కడకూ వెళ్ళలేడు" అనౌన్స్ చేశాడు ప్రసేన్‌జిత్.

"ఏంచేసినా శర్మిష్ఠకి అది మనం చేశామని తెలియకూడదు. జాగ్రత్తగా చెయ్యాలి. లేదంటే మొదటికే మోసం... అర్థమయిందా" అన్నాడు దత్తు.

"ఏం ఎందుకని" అన్నాడు ప్రసేన్‌జిత్.

"అరే దాదా, అలా తెలిస్తే బిప్లవ్‌దా పైన ఆమెకి ఇంప్రెషన్ చెడిపోతుంది.

ఇప్పటివరకు హీరోలా ఉన్న వాడుకాస్తా విలన్ అయిపోతాడు. ఎట్టి పరిస్థితులలోనూ మన బిప్లవ్‌దా పేరు బయటికి రాకూడదు" ఖచ్చితమైన స్వరంతో చెప్పాడు దత్తు.

బిప్లవ్ వారి మాటలు శ్రద్ధగా వింటున్నాడు. దత్తుమాటలు అతన్ని ఆలోచింపచేస్తాయి. తన ఇమేజ్ చెడకూడదని జాగ్రత్తలు తీసుకుంటున్న దత్తుపైన అతనికి అభిమానం పెరిగింది.

బొటనవేలు పైకి ఎత్తి దత్తువైపు చూపాడు.

అతను అది చూసి నవ్వాడు.

"అలా అయితే దత్తూ నువ్వే ప్లాన్ చెయ్. ఎప్పుడు ఎలా ఎటాక్ చెయ్యాలో. అలా చేసి వాడిని డిజేబుల్ చెయ్యాలి మనం. అది కూడా వీలైనంత తొందరగా" అన్నాడు ప్రసేన్‌జిత్.

"అలాగే... ముందు అతని వివరాలు సేకరించాలి మనం. అతని ఫోటో మన గ్రూపులో షేర్ చెయ్యండి. అతను ఎవరు, ఎక్కడ ఉంటాడు అనేది తెలిస్తే మనకు చెప్పాలి అని రిక్వెస్ట్ చేస్తూ ఆ ఫోటో షేర్ చెయ్యండి" అన్నాడు దత్తు.


వెంటనే అందరూ మొబైల్స్ అందుకున్నారు. తమ తమ సోషల్ మీడియాలలో అతని ఫోటో షేర్ చేసి 'హు ఈజ్ దిస్ గై' అంటూ మెసేజ్ పెట్టారు. సోషల్ మీడియా శక్తి చాలా గొప్పది. అందులోనూ స్టూడెంట్స్‌కి ఉన్న సోషల్ మీడియా కాంటాక్ట్స్ మరీ చురుకైనవి. వాటి వేగం అపారం.

ఆ విషయం దత్తుకి తెలుసు. అందుకే ఫ్రెండ్స్‌ని ప్రఫుల్ ఫోటో షేర్ చెయ్యమన్నాడు. ఐతే స్టూడెంట్స్ గ్రూపుల్లో ఉండే ఒక వీక్ పాయింట్ మరిచిపోయాడు దత్తు. అదేమిటంటే స్టూడెంట్స్‌కి ఉండే ఆవేశం. మరో మాటలో చెప్పాలంటే దూకుడు!

ఆ ఫోటో షేర్ చేసిన అరగంటకల్లా గ్రూపుల్లో మెసేజ్‌లు రావడం మొదలైంది. "నేను ఇతన్ని శ్రీనికేతన్‌లో చూశాను" అని ఒకడు మెసేజ్ పెట్టాడు.

"ఈమధ్య ఒక చైన్ స్నాచింగ్ కేసులో ఇతని ఫోటో పోలీసులు వాళ్ళ వెబ్‌సైట్‌లో పెట్టారు" అన్నాడు మరొకడు.

"ఇతన్ని లైబ్రరీలో చూశాను" అన్నాడు ఒకడు.మొదట నెమ్మదిగా మొదలయినా మెల్లమెల్లగా వాటి




చర్చిలలో కన్ఫెషన్ పద్ధతి రద్దుచేయాలన్న జాతీయ మహిళా కమిషన్ సిఫార్సుకు నేను మద్దతునిస్తాను.

-స్వామి అగ్నివేష్,
సామాజిక ఉద్యమకారుడు

మన దేశం ఆర్థికంగా అత్యున్నత స్థాయికి చేరుకోవటంలో వున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు పౌరసమాజాన్ని, ప్రభుత్వాన్ని జాగృతం చెయ్యాలి.

-రామనాథ్ కోవింద్, రాష్ట్రపతి



సంఖ్యపెరిగిపోయింది.ఒకరికొకరు క్రాస్ మెసేజీలు కూడా మొదలు పెట్టారు.

అదంతా చాలా కన్‌ఫ్యూజింగ్‌గా అయిపోయింది. అందరూ ఆ మెసేజ్‌లు దత్తుకిచదివి వినిపించసాగారు. అవి వింటుంటే తిక్కరేగింది బిప్లవ్‌కి.

"దత్తూ, ఏంటిది?" అన్నాడు కోపంగా.

"బిప్లవ్‌దా నువ్వు కొంచెం శాంతించు. మనవాళ్ళు చిన్న పొరపాటు చేశారు.

అందుకే ఇలాంటి కన్ ఫ్యూజన్ వచ్చింది. ఒక్క క్షణంలో అంతా సరిచేస్తారు. కొద్దిగా ఓపిక పట్టు" అంటూ గబగబా ఒక మెసేజ్ టైప్ చేసి తన ఫ్రెండ్స్ అందరికీ పంపించాడు.

"స్నేహితుల్లారా నేను మీకు పంపిన మెసేజీలు రావడం ఆగింది. మళ్ళీ సద్దుమణిగింది.

సడెన్‌గా తన స్నేహితులంతా తిండిపైన మందు పైన మాత్రమే కాన్సెంట్రేట్ చేయడం చూసి బిప్లవ్ దత్తువైపుచూసి కళ్ళెగరేశాడు. ఏమి చేశావు?అన్నట్లు.

దత్తు తను పంపిన మెసేజ్ బిప్లవ్‌కి చూపించాడు.

"ఫ్రెండ్స్ ఈ వ్యక్తి మన విశ్వభారతి యూనివర్సిటీలో కొత్తగా చేరాడు.

ఇతని పర్స్ నాకు క్యాంపస్‌లో దొరికింది. అతనికి తిరిగి ఇవ్వాలనుకుంటున్నా. మీలో ఎవరైనా ఇతన్ని చూస్తే నా నెంబర్‌కి అతన్ని ఎక్కడ చూశారు?

అతను ఏ కోర్సులో ఉన్నాడో వివరాలు పంపండి. థ్యాంక్స్" అని ఉంది. దానితోపాటు దత్తు స్పేర్ నెంబర్ కూడా ఉంది.

"ఓకే! ఇప్పుడు ఆ మెసేజీలన్నీ నీ మొబైల్‌కు వస్తాయి" అన్నాడు బిప్లవ్.

"అవును. వేరే ఎక్కడో అతన్ని చూసినట్లు వచ్చే లేనిపోని ఊహాగానాలకు తెరపడుతుంది. మనకు వచ్చే సమాచారంలో కరెక్ట్ వివరాలు ఉండడానికి అవకాశం ఎక్కువ" అన్నాడు దత్తు.

"సరే! నిద్రపో. పొద్దున్నే లేచి ఏమైనా వివరాలు తెలిస్తే నాకు చెప్పు" అన్నాడు బిప్లవ్.

హాస్టలర్స్ వారి వారి రూమ్స్‌ల్లోకి వెళ్ళారు పడుకోవడానికి. సాబిక్ బైక్ తీసి బోల్‌పూర్‌లోనే ఉన్న తన ఇంటికి బయల్దేరాడు.

ఆ మెసేజ్‌లు సాబిక్ చెల్లెలు రీతూకి, సోహిణికి మరికొంతమంది ఆడపిల్లలకు కూడా అందాయి. వారిలో శర్మిష్ఠకూడాఉంది.

ఆమెసేజ్ చూసి శర్మిష్ఠ ఆశ్చర్యపోయింది. అతని పిక్‌లో ఉన్న డార్క్ నేవీ కలర్‌షర్ట్‌తోనే అతను తనను కలుసుకోవడానికి వచ్చాడు.

అదే షర్ట్‌తో తీసుకున్న ఫోటో ఒకటి అతని పర్స్‌లో ఉందా?విడ్డూరంగా ఉందే అనుకుంది. మొబైల్ తీసి ప్రఫుల్‌కి మెసేజ్ చేసింది.

"నీ పర్స్ పోయిందా?" అని.

నిద్రపట్టక ఇర్వింగ్ స్టోన్ రాసిన 'ద ఎగొనీ అండ్ ఎక్స్టసీ' చదువుతున్నాడు ప్రఫుల్.

మైఖెలాంజిలో జీవితం గురించిన ఆసక్తికరమైన వివరాలు ఉన్నాయి ఆ బుక్‌లో.

అంతలో అతని మొబైల్‌లో మెసేజ్ వచ్చిన సౌండ్ విని మొబైల్ అందుకుని ఓపెన్‌చేసి చూశాడు. శర్మిష్ఠ నుండి మెసేజ్ చూడగానే అతని కళ్ళు మిల మిలలాడాయి. ఏం రాసిందో అని చదివి చూశాడు. పర్స్‌పోయిందా అంటుందేమిటి అనుకున్నాడు.

కానీ ఆమె కూడా తనలాగే మొహమాటపడుతూ ఏదోవిధంగా సంభాషణను మొదలుపెట్టాలను కుంటోందేమో అనుకున్నాడు. చమత్కారమైన జవాబు ఇద్దామనుకున్నాడు.

"పర్స్ పోలేదు కానీ నా మనసు ఎక్కడోపోయింది" అని మెసేజ్ చేశాడు.

ప్రఫుల్ పంపిన జవాబు చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంది శర్మిష్ఠ. "నాకు దొరికింది. రేపు ఇస్తాలే" అని మెసేజ్ చేసింది.

"నోనో ఒకసారి నీకు దొరికితే, అది నీదే. బదులుగా ఏమైనా ఇవ్వు"అని మెసేజ్ చేశాడు ప్రఫుల్.

"బదులుగా ఏమివ్వాలి. పోనీ రేపు ఒక సిల్క్ ఇవ్వనా" అని పంపింది శర్మిష్ఠ.

సిల్క్ అంటే చాక్లెట్ అని అర్థమయింది ప్రఫుల్‌కి. "సిల్క్ తినడానికి నేనేమయినా చాక్లెట్ బాయ్‌నా?" అని రాసి పంపాడు.

"అవును. అలాగే కనిపిస్తావు. కానీ కొద్దిగా నాటీ బోయ్‌వి కూడా" అని రాసింది శర్మిష్ఠ.

"ఒక పనిచెయ్. బదులుగా నీ మనసు ఇవ్వు" అని చొరవగా మెసేజ్ చేశాడు ప్రఫుల్.

"అది ఇవ్వాలంటే నేను చాలా ఆలోచించాలి. నాకు టైమ్ అవసరం అవుతుంది" అని రాసింది.

"నేను ఎక్కువకాలం వేచి ఉండలేను. మేక్ ఇట్ ఫాస్ట్" అని రాశాడు ప్రఫుల్.

"అంత తొందరైతే ఎలా?! మామిడిపండు కావాలంటే సీజన్ వచ్చేవరకు ఓపిక పట్టాలి" అని రాసింది శర్మిష్ఠ.


"ఓకె. నిన్ను చూస్తూ ఉంటే ఎలాగూ నాకుటైమ్ తెలి యదు. నీ నవ్వు ముఖం చూస్తూ ఎంత కాలమయినా ఉండగలనులే" అన్నాడు ప్రఫుల్.

"నైస్ బోయ్. ఓకె ఇక గుడ్ నైట్" అంది శర్మిష్ఠ.

"గుడ్‌నైట్" అన్నాడు ప్రఫుల్.

ఇద్దరూ హ్యాపీగా నిద్రకు ఉపక్రమించారు.

కానీ శర్మిష్ఠ అతనితో తనకు వచ్చిన మెసేజి గురించి చెప్పడం మరిచిపోయింది వారి సరససల్లాపాలలోపడి. ప్రఫుల్ కూడా ఆమెను ఆ విషయమై అడగడం మరిచాడు.



ఒక్కటే ఆలోచన

అనుకోకుండా నటినయ్యా అని తమన్నా ఏనాడూ చెప్పలేదు. ఎందుకంటే చిన్నతనం నుంచి ఆమె కల నటనే. చిన్నవయస్సులోనే ఆ కల తీర్చేసుకున్నది.

కొత్తవారికి సలహాలిస్తారా? అని ఆమెను కదిలిస్తే, ఈ పరిశ్రమలో సలహాలకు తావు లేదని, ఠక్కున సమాధానం ఇచ్చేసింది.

"ఇక్కడ పరిస్థితులకు తగినట్లు ఎవరికివారే నిర్ణయాలు తీసుకోవాల్సివుంటుంది.

నేను పరిశ్రమలోకి వచ్చిన కొత్తల్లో నటించడం అన్న అంశంమీద మినహా నాకు మరే ఇతర ఆలోచనలూ లేవు" అని చెప్పింది.



ధైర్యం వచ్చింది

ఓ నటిగా తనలోగల అభద్రతాభావాన్ని తొలగించుకున్నాకే తన సినీప్రయాణం మారిందని, కథల ఎంపికలో స్వేచ్ఛ లభించిందని ఫ్రాంక్‌గా చెప్తోంది సమంత. పైగా, మంచి పాత్రలు రాకపోతే సినిమా నుంచి వైదొలుగుతానని చెప్పిన సమంత పెళ్ళి తర్వాత జోరు పెంచింది.

"ఒకప్పుడు నా ఆలోచనలు అలాగే సాగేవి. అదృష్టవశాత్తూ నాకు అటువంటి పరిస్థితి ఎదురవలేదు.నిజానికి నాకే కాదు- చాలామంది తారలకు మంచిపాత్రల అవకాశాలు లభిస్తున్నాయి. ఇది గొప్ప పరిణామం.

నా ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా ఇప్పుడు మరింత ధైర్యంగా, వినూత్నంగా ఆలోచిస్తూ కథలు ఎంపిక చేసుకోగలుగుతున్నాను" అని వివరించింది సమంత.

అడిగి ఉంటే తన జాగ్రత్తలో తను ఉండేవాడేమో! మరునాడు ఉదయం సూర్యోదయానికి పూర్వమే లేచాడు ప్రఫుల్. ఎలక్ట్రిక్ కెటిల్‌లో నీళ్ళు వేడి చేసుకుని గ్రీన్‌టీ చేసుకుని ఆ కప్పులో పోసుకున్నాడు. బాల్కనీలో కూర్చుని వాతావరణంలోని చల్లదనాన్ని ఎంజాయ్ చేస్తూ టీ తాగుతున్నాడు.

కార్తీక మాసం ఆఖరిరోజులు కావడంవల్ల ఉదయం వేళల్లో మంచు కురవడం మొదలయ్యింది. శీతాకాలంలో పుష్పించే మొక్కలు పూలతో సింగారించుకుంటున్నాయి. వేకువనే లేచి జాగింగ్ చేసి ఫిట్‌నెస్ ఫ్రీక్‌లు స్పోర్ట్స్ షూస్ వేసుకుని రోడ్లపైన పరిగెడుతున్నారు.

ఆ రోజు బుధవారం కావడం వల్ల విశ్వభారతికి సెలవు. సుమారుగా రెండు శతాబ్దాలక్రింద (1828లో) ఆగస్ట్ 20న రాజారామ్‌మోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని స్థాపించాడు.

మహర్షి దేబేంద్రనాథ్ బ్రహ్మసమాజానికి తన జీవితాన్ని అంకితం చేసినవాడు.

ఆ జ్ఞాపకాన్ని పురస్కరించుకునే విశ్వభారతిలో ఆదివారానికి బదులుగా ప్రతి బుధవారం సెలవు.

మరి సెలవురోజున ఇంత పొద్దున్నే శర్మిష్ఠ లేచి ఉంటుందా, లేదా? ఇప్పుడు తను ఏం చేస్తూ వుంటుందో అనుకున్నాడు.

హోటల్ ఖాళీచేసి త్వరగా ఏదైనా పిజి అకామిడేషన్ చూసుకోవాలి అనుకున్నాడు. ఖర్చుల మాట అలా ఉంచినా అదే తరహా తిండి ప్రతిరోజూ తినడం తనవల్ల కాదు అనుకున్నాడు. ఇంచుమించు అదే సమయానికి దత్తుకూడా మేల్కొన్నాడు.

రాత్రి తన మెసేజ్‌కి బదులుగా వచ్చిన ప్రతి మెసేజ్‌ని జాగ్రత్తగా చదవడం మొదలుపెట్టాడు.

వాటిల్లో అవసరంలేనివి, ఊహాగానాల వంటివి జల్లెడ పట్టి తీసిపారేసి పనికివచ్చే మెసేజ్‌లు అన్నీ ఎంచుకుని మళ్ళీ మళ్ళీ చదివాడు.

వాటిల్లో ఒక పాటర్న్ ఉంది. ఫోటోలోని మనిషిని క్యాంపస్‌లో ఎక్కడో ఒకచోట చూశామని చెప్పేవాళ్ళు ఎవరో ఒకరు ఉన్నారు.

అయితే ఎక్కువమంది అతన్ని కళాభవన్‌కి దగ్గరలో చూశామని చెప్పారు.

దాన్నిబట్టి చూస్తే అతను కళాభవన్‌లో ఏదైనా కోర్స్‌లో చేరి ఉంటాడు అని తీర్మానించాడు దత్తు. శంతను అడ్మిషన్ లిస్ట్‌లోనుంచి కంప్యూటర్ ద్వారా తీసిన ప్రింటవుట్‌లో ప్రఫుల్ అనే పేరు ఉన్న న్యూ అడ్మిషన్ ఎవరైనా కళాభవన్‌లో ఉన్నారా అని వెతికాడు. ప్రఫుల్ రావ్ అనే పేరు కనిపించింది.

అతను మాస్టర్స్ ఇన్ ఫైన్ ఆర్ట్స్‌లో చేరాడని తెలిసింది దత్తుకి. తమకు కావలసిన మనిషి అతనే అని గట్టిగా అనిపించింది అతనికి.

అయితే ఖచ్చితంగా తెలుసుకోవాలంటే క్రాస్ చెక్ చేసుకోవాలి. అలా క్రాస్ చెక్ చేసుకోవడానికి శంతను సహకారం ముఖ్యం. అతను గనుక కంప్యూటర్‌లో నుంచి న్యూ అడ్మిషన్ రికార్డులోనుంచి ప్రఫుల్ రావ్ ఫోటో తీసి ఇస్తే సరిపోతుంది.

ఆ ఫోటో తమ దగ్గర ఉన్న పిక్‌తో పోల్చుకుని చూసుకుంటే తమకు కావలసిన వ్యక్తి అతనేనా అన్నది తెలిసిపోతుంది.

కానీ అలా తెలియాలంటే ఒకరోజు వేచి ఉండక తప్పదు అనుకున్నాడు దత్తు చిరాకుగా.

ఎందుకంటే ఆరోజు బుధవారం కాబట్టి! గట్టిగా నిట్టూర్చాడు దత్తు.

కనీసం తన 'రిసెర్చ్'చేసి కను క్కున్న వివరాలను బిప్లవ్ చెవిలో వేద్దామని అతని రూమ్‌కి వెళ్ళాడు. బిప్లవ్ ఉదయాన్నే లేచి జాగింగ్‌కి వెళ్ళి అప్పుడే రూమ్‌కి వచ్చాడు.

అంత చల్లగా ఉన్న వాతావరణంలోనూ అతనికి ఒళ్ళంతా చెమటలు పట్టి ఉన్నాయి.

దత్తుని చూడగానే, "ఏమైనా తెలిసిందా?" అన్నాడు ఆత్రంగా! తన దగ్గరున్న ప్రింటవుట్ అతనికి అందించాడు దత్తు మౌనంగా.

గబగబా ఆ పేపర్ మడతలు విప్పి చూశాడు బిప్లవ్. ప్రఫుల్ రావ్ పేరుచుట్టూ పెన్‌తో ఒక రౌండ్ గీసి ఉంది. దాన్ని చూపుడు వేలితో చూపిస్తూ "వీడేనా?" అన్నాడు.

"యస్. కాని కన్ఫర్మ్‌డ్‌గా తెలియాలంటే రేపటి వరకు ఆగాలి.

ఎందుకంటే శంతనుని అడిగి కంప్యూటర్ డేటాబేస్ నుంచి అడ్మిషన్ రికార్డుల్లో నుంచి ఇతని ఫొటో తీసుకోవాలి" అన్నాడు.

"ఎందుకు మనకి కళాభవన్‌లో చదువుతున్న స్టూడెంట్స్ ఎవరూ తెలియదా ఏంటి" అన్నాడు బిప్లవ్.

ఇంకా ఉంది

నా విజయానికి నా తెలివితేటలు, సాంకేతిక ప్రతిభ, వ్యాపార నైపుణ్యం కారణం కాదు. నాలోని రిస్క్ తీసుకునే గుణమే నన్ను విశ్వకుబేరుడిని చేసింది.

-జెఫ్ బెజోస్, అమెజాన్ వ్యవస్థాపకుడు



Whats App

ఆధ్యాత్మిక మార్గమంటే, కష్టాలను, అడ్డంకులను ఎదుర్కోకుండా పలాయనం చిత్తగించటం కాదు. ఎదురయ్యే ప్రతిదాన్నీ అభివృద్ధికి సాధనంగా మలుచుకోవటం.

ఒక వ్యక్తికి కోపం ఎందువల్ల వస్తుంది అన్న దాన్నిబట్టి, అతనిగొప్పతనాన్ని అంచనా వేయవచ్చు. -అబ్రహాం లింకన్

కీటోపి సుమనః సంగాత్ ఆరోహతి సతాం శిరః। అశ్మాపి యాతిదేవత్వం మహద్భిఃసుప్రతిష్ఠితమ్॥
పురుగుకూడా పువ్వుని ఆశ్రయించి వుండటం వల్ల మహాత్ముల శిరసును అధిరోహిస్తుంది. బండరాయి కూడా మహాత్ములచే ప్రతిష్ఠింపబడి, దేవుడిగా మారుతుంది.

పళ్ళ డాక్టరు : మీ పన్ను ఎలా విరిగింది ?
దినేష్ : మా ఆవిడ చేసిన చపాతీలు రాళ్ళలా వున్నాయి డాక్టర్.
డాక్టరు : తిననని చెప్పకపోయారా?
దినేష్ : నేను చేసింది అదే సార్.

గొడవపడితే మాట్లాడదేమో అని భయపడేవాడు ప్రేమికుడు. మాట్లాడితే గొడవపడుతుందేమో అని భయపడేవాడు భర్త.

టీచర్ : 5-5 ఎంత రాకేష్?
రాకేష్ అర్థం కానట్టు మొహం పెట్టాడు.
టీచర్ : నీ దగ్గర 5 ఇడ్లీలు వున్నాయి. అవి నేను తీసుకుంటే నీకు ఏం మిగులుతాయి?
రాకేష్ : సాంబారు, చట్నీ

ప్రయత్నించి ఓడిపోయినవాడు గెలిచినట్టా? ఓడినట్లా?


జీవితం మనిషికి ఎల్లప్పుడూ రెండో అవకాశాన్ని ఇస్తుంది. అదే "రేపటి రోజు"

అలసిపోకుండానే విశ్రాంతి తీసుకునే అలవాటుని "బద్ధకం" అంటారు.

ఈ కాలంలో అన్ని వస్తువులూ కల్తీవే. ఒక్క కరెంటు (విద్యుత్) మాత్రమే కల్తీ లేకుండా దొరుకుతుంది. నమ్మకపోతే ప్లగ్‌లో వేలుపెట్టి చూస్తే సరిపోతుంది.

సజీవ సత్యాలు: కోపాన్ని వదలలేకపోవటం, ఎర్రగా మండే బొగ్గుని ఉత్తచేతితో పట్టుకొని ఎదుటివారిపైకి విసిరివేయటం, రెండూ సమానమే. నిప్పు కణికను పట్టుకుంటే మొదట కాలేది మన చేతివేళ్ళే.

అగ్నిపర్వతానికి ఎలా బద్దలవ్వాలో ఎవరూ నేర్పక్కర్లేదు. సునామీకి ఎంత ముంచెత్తాలో ఎవరూ చెప్పక్కర్లేదు. అలాగే, పెళ్ళాన్ని ఎలా ఎన్నిక చేసుకోవాలో మగాడికి బోధించనవసరంలేదు. ప్రకృతి వైపరీత్యాలు వాటంతటవే జరిగిపోతాయి.



"మీ కుక్కపిల్ల తప్పిపోయిందని పేపర్లో ప్రకటన వేశారుకదా. అది మా దగ్గరకొచ్చింది"
"ఇంతకీ మీరెవరు...?" ఆత్రుతగా అడిగింది కాంచన ఫోనులో.
"మొన్నరాత్రి వృద్ధ దంపతులను మా ఆశ్రమంలో చేర్పించారుగా. మీ కుక్కపిల్ల వారితో ఆడుకుంటోంది"

భార్య : ఏమండీ! భార్యను "అర్ధాంగి అని అంటారు కదా. మరి మగాళ్ళనేమంటారు?"
భర్త : పూర్ణాంగీ.
భార్య : ఎందుకలా?
భర్త : మీ ఆడవాళ్ళు మేం ఏం చెప్పినా సగమే వింటారు కాబట్టి అర్ధాంగులు.
మీరు చెప్పేది మేం పూర్తిగా వినేదాకా వదలరు కాబట్టి పూర్ణాంగీ అంటారు.
అర్థమైందా? మళ్ళీ చెప్పాలా?"
భార్య : "వద్దులెండి బాబు, నాకు ఒకసారి పూర్తిగా వినాలంటేనే విసుగు. మళ్ళీ రెండోసారా?"

కామేశం ఎన్నికల్లో ఓటు వేసిన తరువాత అక్కడున్న అధికారిని అడిగాడు-
"మీరు చేతిమీద వేసిన ఇంకుమరక నీళ్ళతో కడిగితే పోతుందా?" అని.
అధికారి : "పోదు"
కామేశం : షాంపూతో కడిగితే పోదా?
అధికారి : పోదు
కామేశం: ఎన్ని రోజులదాకా అలా పోకుండా ఉంటుంది?
అధికారి : "సంవత్సరమైనా పోదయ్యా" అన్నాడు చికాగ్గా.
అప్పుడు కామేశం ఆనందంగా, ఆశగా...
"సారూ! అయితే కొంచెం నా జుట్టుకు కూడా రాయండి. ఎంత ఖరీదైన డై వేసుకున్నా, వారం రోజులకే జుట్టు మళ్ళీ తెల్లగా వచ్చేస్తుంది" ◆

కరుకైన నిజాలు :

- డబ్బుతో సంతోషాన్ని కొనలేం, కానీ సైకిల్ మీద కూర్చొనేకంటే బి.ఎమ్.డబ్ల్యు కారులో కూర్చొని ఏడవటం సౌకర్యంగా వుంటుంది.
- శత్రువును క్షమించండి.కానీ ఆ వెధవ పేరుని మాత్రం గుర్తుపెట్టుకోండి.
- కష్టంవున్న మనిషికి సహాయంచేయండి.కష్టం వచ్చినప్పుడు మిమ్మల్ని తప్పక తలుస్తాడు.
- మద్యం తాగితే కష్టాలు తీరవు.ఫ్రూట్ జ్యూస్ తాగినా అంతే.
- ప్రపంచంలో దోమలు లేని ఒకే ఒక్క దేశం ఐస్‌లాండ్.

చిక్కుప్రశ్నలు :

- విషం సీసామీద వున్న ఎక్స్‌పైరీ డేట్ దాటిపోయింది.అది విషంగా మారుతుందా! లేక దాంట్లో విషం పూర్తిగా పోతుందా?
- కవలలో అనుకోకుండా ఎవరు పుట్టారో తెలుసుకోవటం ఎలా?
- మనం పీల్చే ఆక్సిజన్ నిదానంగా మనల్ని చంపుతోందా?
- ఒక వస్తువును శుభ్రంచేసిన ప్రతిసారీ, మరో వస్తువును మురికిచేస్తున్నామా?
- పూర్తిస్థాయిలో పనిచేయటానికి 75-100 ఏళ్ళు పడుతోందా?


అసలు రహస్యం
నామని సుజనాదేవి
Kadali





"అరె... ఇదేమిటి ప్రపంచంలో ఎనిమిదో వింత శ్రీవారేమిటి ఇలా రాత్రి కనీసం తొమ్మిదైనా కాకుండా రానివారు... ఇలా ఆరు గంటలకే విచ్చేయడమేమిటి?

కలయా... నిజమా... శ్రీవారు విచ్చేసిన మహిమా... మాయా... మహిమా" భర్త చేతిలోని సూట్‌కేస్ అందుకుంటూ అల్లరిగా అంది భానుమతి.

శ్రీధర్ అదేమీ వినిపించుకున్నట్లుగా లేదు. అలాగే వెళ్ళి కనీసం షూ విప్పకుండా సోఫాలో పడుకుండిపోయాడు. అప్పుడుగాని అతని మొహంలోని అలసట, బడలిక గమనించలేదామె.

"అయ్యో... ఏమయ్యిందండీ..." జ్వరం వచ్చిందేమోనని నుదుటిపై చెయ్యేస్తూ అంది. లేదు.

"చెప్పాగా... ఒళ్ళంతా నొప్పులు. జ్వరం ఏం లేదు కానీ... నొప్పులు తగ్గట్లేదు. ఇక్కడికొచ్చాకే ఇలా అవుతోంది అంటే ఈ నీళ్ళు పడటంలేదా... ఏమీ అర్థంకావడంలేదు"

"అలా అయితే ఘాకందరకూ కూడా రావాలి కదా... మీరలా అన్నారని మొన్న వారంరోజులు మీకు మినరల్ వాటర్ ఇచ్చారు.

అప్పుడు ఇలాగే అన్నారు కదా... ప్రమోషన్ ప్రమోషన్ అని వచ్చి జాయిన్ అయ్యి నెలయినా అవలేదు.

క్షణం తీరికలేని ఉద్యోగం... ఎప్పుడైనా కాస్తంత స్థిమితంగా ఉన్నట్లుందా. పొద్దున్న ఏడుకెళితే రాత్రి ఎనిమిదయ్యాకే పునర్దర్శనం.

ఇంత రెస్ట్ లేకుండా పనిచేస్తే, శరీరం యంత్రం కాదు కదా తట్టుకోవడానికి..." అన్నదేగాని తర్వాత అసలే ఆయన బాధలో ఉంటే నా క్లాసులేంటి అనుకుందో ఏమోగాని-

"గీజర్ ఆన్ చేశాను... ముందర ఫ్రెషప్‌కండి. వేడినీళ్ళతో స్నానం చేస్తే ఒళ్ళునొప్పులైనా తగ్గుతాయి. కొంచెం వేడివేడిగా టిఫిన్ తినండి. రోజూ ఇలాగే అంటున్నారు, ఈరోజు తప్పక డాక్టర్ దగ్గరకెళదాం..." అంది భానుమతి.

ఒళ్ళంతా ఏ కీలుకాకీలు నొప్పులు పెడుతున్నా, బలవంతంగా లేచిస్నానం చేసి వేడి వేడి టిఫిన్ తినే సరికి కొంచెం ఓపిక వచ్చింది. భార్యతో కలిసి ఎండీ ఫిజీషియన్ దగ్గరకెళ్ళాడు.

కుర్ర డాక్టర్ పరీక్ష చేసి "ఏమీ లేదని అన్నీ బావున్నాయని, కేవలం మెంటల్ స్ట్రెస్‌వల్ల వచ్చి ఉంటుందని చెప్పి, ఈ టాబ్లెట్లు వేసుకోండి" అని ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చాడు.

అవి వేసుకున్న అయిదు రోజులు కొంచెం బాగానే ఉన్నాడు. కానితర్వాత మళ్ళీ నెమ్మది నెమ్మదిగా ఇదివరకులా నొప్పులు ఎక్కువయ్యాయి.

అయినా అలాగే ఆఫీస్‌కి వెళుతున్నాడు, వస్తున్నాడు.

ఆ రాత్రి పక్క అపార్ట్‌మెంట్‌లో ఉండే అతను వచ్చాడు పలకరించడానికి. "ఏమిటండీ... బావగారు ఏదో అనీజీగా ఉంటున్నారని నిన్న చెల్లెమ్మ మా ఆవిడతో అందంట. ఏమిటీ ప్రాబ్లం" అంటూ అడిగాడు.

"ఏం లేదండీ... జ్వరంగానీ, మిగతా ఏ సమస్యా గానీ లేదు. కాని విపరీతమైన ఒళ్ళునొప్పులు..."

"అందుకేనండీ బావగారు... మాలా అన్నీ తినాలి, తాగాలి అంటాను.నేను చూడండి నాన్‌వెజ్ తింటాను, మందు తాగుతాను, మంచిగా తింటాను, తిరుగుతాను. నాకే బాధల్లేవు.

మీరేమో పొద్దుటే వాకింగ్, యోగా, ఆకులు, అలములు తింటారు.

చూడండీ ఆ టాబ్లెట్లు... ఎన్ని మందులో... నేను మద్యం మందు తప్పితే ఇంకే మందు వాడను" టేబుల్ పైన ఉన్న మందుల్ని చూస్తూ సరదాగా అని కాఫీ తాగి వెళ్ళిపోయాడు.

అతనెళ్ళగానే అతనన్నది నిజమే కదా అనుకున్నాడు. "షుగర్ వచ్చినా ఇలాగే ఉంటుంది" అని ఎవరో అంటే షుగర్ టెస్ట్ కూడా చేయించాడు. కొలెస్ట్రాల్ పరీక్ష చేయించాడు.

కాని అన్నీనార్మల్‌గానే ఉన్నాయి. కాలం ఎవరికోసం ఆగదన్నట్లు రోజులు గడిచిపోతున్నాయికాని, ఒళ్ళునొప్పులు మాత్రం తగ్గడం లేదు. చూసేవారికి ఒళ్ళునొప్పులు అంటే చిన్నగానే అనిపిస్తుందేమో గాని అతనికి మాత్రం నరకప్రాయంగా ఉంది.

ఆ రోజు శ్రీధర్ చెల్లెలు, బావ వచ్చి మరో పదిరోజుల్లో జరిగే కొడుకుపెళ్ళికి నాలుగురోజులు లీవ్ పెట్టుకుని రావాలని మరీమరీ చెప్పి వెళ్ళారు.

"ఈ నొప్పులతో అక్కడికొచ్చి ఇబ్బందిపడలేను. పైగా ఇక్కడ చాలా వర్క్ ఉంది" అన్నాడు శ్రీధర్.

"మీరు మరీ చెబుతారు. దూరప్రయాణం, స్వంత చెల్లెలి కొడుకు పెళ్ళికి మీరెల్లకపోతే రేపు మన పిల్లల పెళ్ళిళ్ళకు ఎవరు వస్తారు.

పైగా మీరు ఇలా ఆఫీస్‌కే అంకితమవడంవల్ల ఆ స్ట్రెస్‌తో ఆరోగ్యం బావుండటం లేదు. ఒక నాలుగు రోజులు లీవ్ పెట్టండి.

ఎప్పుడైనా ఆరోగ్యం బాలేకపోతే స్థల మార్పిడి కావాలంటారు. దానివల్ల అయినా కొంచెం ఆరోగ్యం కుదుటపడుతుందేమో... ఆ ఊళ్ళోని నవగ్రహాలు చాలా మహిమ గలవి.

ఆ దర్శనమూ అయినట్లుంటుంది. బాబుతో సరదాగా వెళ్ళినట్లుంటుంది" అంది భానుమతి. అదీ నిజమే అనిపించడంతో సరేనన్నాడు.

ముందే రిజర్వేషన్ చేయించడంతో ఆ రాత్రి రైలెక్కారు. తెల్లవారి దిగే సరికి ఉదయం ఆరయ్యింది. అక్కడి నుండి దాదాపు మరో రెండు గంటల తర్వాత గాని బస్సు లేదు.



అన్నీ మంచిరోజులే

'ఎమ్.ఎస్.ధోని' బయోపిక్‌లో బాలీవుడ్‌లోకి, 'భరత్ అనే నేను'తో తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన కైరా అద్వానీకి అన్నీ మంచిరోజులే అన్నట్లుంది. తెలుగు తొలిసినిమా విడుదలకు ముందే ఇక్కడ మరో ఛాన్స్‌కొట్టేసింది.

ఇంకోపక్క 'లవ్ స్టోరీస్'తో డిజిటల్ ప్రేక్షకులకు చేరువ అయింది.హిందీలో 'గుడ్‌న్యూస్'లో కీలకపాత్ర పోషిస్తున్నది.

మరో తాజా వార్త ఏమిటంటే తమిళంలో విజయ్, అట్లీ కాంబినేషన్‌లో తీయబోతున్న సినిమాలో కైరా అద్వానీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. లక్కీ గాళ్ కదా.

రైల్వేస్టేషన్ నుండి బస్‌స్టేషన్‌కి కనీసం రెండు కిలోమీటర్లు ఉంటుందేమో కాని ఆటోవాళ్ళు చాలా డబ్బులు అడుగుతుంటే-

"నాన్నా... అందరివీ చక్రాలున్న సూట్‌కేస్‌లే కదా... ఎవరి సూట్ కేస్ వారికి ఉంది. దారి అంతా మంచి రోడ్డు... పొద్దుటే ట్రాఫిక్ ఉండదు.

కొత్త ఊరు చూసినట్లు ఉంటుంది. మీకు మార్నింగ్ వాక్‌లా ఉంటుంది. నడుద్దాం...

ఒకవేళ ఎక్కడ అలసటగా అనిపిస్తే అక్కడే ఆటో ఎక్కేద్దాం" అన్నాడు భార్గవ్.

అది అందరికీ బాగా అనిపించడంతో ముగ్గురూ తెలతెలవారు తున్న ఆ ప్రకృతి అందాలు తిలకిస్తూ నడవడం మొదలుపెట్టారు.

చల్లటిగాలి... అప్పుడప్పుడే ఉదయిస్తున్న సూర్యుని లేతకిరణాలు చెట్లపై పడి బంగారు కాంతిలో మెరుస్తుంటే... తలలూపు తున్న చెట్లు ఆహ్వానిస్తున్నట్లనిపించాయి వాళ్ళకి. ఉత్సాహంగా నులివెచ్చని తల్లి ఒడి వెచ్చదనం లాంటి ఆ కిరణాల సోయగాన్ని ఆస్వాదిస్తూ ముచ్చట్లు చెప్పుకుంటూ సరదాగా నడిచారు.

వెళ్ళగానే చాలా సంవత్సరాల నుండి చూడని ఎందరో బంధువులను కల పడం వాళ్ళ మాటల్లో, ఛలోక్తులతో కాలం ఇట్టే గడిచింది.తెల్లవారి నాలుగు గంటలకు లేచారు.

అబ్బాయి వాళ్ళు కావడంతో అంతా ఉదయం ఆరుగంటలకల్లా బయల్దేరారు.

అమ్మాయి ఇంటికి దాదాపు కిలోమీటరు దూరంలో వీరి బస్ ఆగింది.

అక్కడ ఉన్న చిన్న గార్డెన్‌లో చాపలు పరిచి అబ్బాయికి ఒక కుర్చీ వేసి కూర్చోబెట్టి అంతా చుట్టూ కూర్చున్నారు.

అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు.

చల్లని గాలి, చుట్టూ రకరకాల పూలు... చాలా ఆహ్లాదంగా ఉంది వాతావరణం.

అమ్మాయి వాళ్ళు దాదాపు మరో గంట తర్వాత వచ్చారు. అక్కడి నుండి అంతా బాజాభజంత్రీలతో నడుస్తూ వెళ్ళారు.

పెళ్ళయింది. తెల్లవారి రాత్రికి వీళ్ళింట్లో రిసెప్షన్.. ఆ రాత్రి అక్కడే ఉన్నారు.

తెల్లవారి అమ్మాయి తండ్రి శ్రీధర్‌ని, మరో నలుగురిని కలిపి వాళ్ళపొలాలు చూపించడానికి తీసుకెళ్ళాడు. ఆ పచ్చని పొలాల్లో తిరుగుతుంటే చాలా ఆహ్లాదంగా అనిపించింది అందరికీ.

వెంటనే తిరుగు ప్రయాణమై ఆ రాత్రి రిసెప్షన్ కాగానే తెల్లవారి పెండలాడే భర్తతో కలిసి ఆ ఊళ్ళోని శివాలయానికి బయల్దేరింది.

ఆ రోజు ఎక్కువమంది భక్తులులేరు. గేటు తెరవగానే ఎదురుగా ధ్వజస్తంభం, దానికి ఎదురుగా గర్భగుడిలో శివలింగం ఉంది. ధ్వజస్తంభానికి కుడివైపు ఆరుబయటనే నవగ్రహాల విగ్రహాలు ఉన్నాయి.

లేలేత సూర్యుని కిరణాలు సరిగ్గా నవగ్రహాల్లోని సూర్యునిపై పడి మెరుస్తున్నాయి. భక్తిగా 'జపాకుసుమ సంకాశం...' అని చదువుతూ పూజ, ప్రదక్షిణాలు చేశారు. తర్వాత ఆ రాత్రే రైలెక్కేశారు.

తెల్లవారి ఇల్లు చేరగానే, నాలుగురోజుల దిన పత్రికలూ ఇంటి ముందు దర్శనమిచ్చాయి. పక్కింటి అబ్బాయి వాళ్ళ నాన్నకి రాత్రి స్ట్రోక్ వచ్చిందనిచెప్పాడు. వెళ్ళి పలకరించాలనుకున్నారు.

తాళం తీస్తుంటే, "అయ్యో... నామతిమండ.... నేను ఈ నాలుగు రోజులు మీకు టాబ్లెట్లు ఇవ్వడం, అక్కడికి తేవడం మర్చిపోయాను. చా... ఎంత కష్ట పడ్డారో..." అంది భానుమతి.

"అరె.. నిజమే కదా.. ఈ హడావుడిలో నేను గమనించలేదు... నేనూ నిన్ను అడగలేదు. కాని నిజంగా ఈ నాలుగు రోజులు నా ఒళ్ళునొప్పులన్నీ మటుమాయం... ఇట్స్ గాన్... చిత్రంగా నువ్వన్నట్లు స్థల మార్పిడి ప్రభావమేమో..."

"అదేమీ లేదు. అంతా అక్కడ గుడిలోని నవగ్రహాల ప్రభావం... నే చెప్పలేదూ అక్కడికి ఎవ్వరు వెళ్ళినా పరిష్కారం వస్తుందని"

'తండ్రీ... ఎప్పటికీ ఇలాగే ఉంటే నేను మొక్కుకున్న మొక్కు తీరుస్తాను తండ్రీ" భక్తితో మొక్కింది భానుమతి.

"నిజమే కావచ్చు...కాని మనం అక్కడికి చివరి రోజు వెళ్ళాం కదా... కాని ముందు మూడు రోజులు కూడా నాకు నొప్పులు లేవు కదా..."

"ఆ... దేవుడి దగ్గరకు వస్తామని అనుకున్నాం కాబట్టి ఆ మహత్యమే అంతా... మళ్ళీ ఆఫీస్ అని తొందరపెడతారా ఏమిటి..."

"లేదులే ఈరోజు ఆదివారమే కదా కంగారు పడకు" అంటూ భానుకి అభయమిచ్చి, స్నానం చేసి ఆరుబయట కుర్చీలో కూర్చుని పేపర్లు తిరగేయ సాగాడు శ్రీధర్.

"యురేకా..." అని పెద్దగా అరిచిన అరుపుకు... వంటగదిలోన ఉన్న భాను స్టడీరూమ్‌లో ఉన్నకొడుకూ పరుగెట్టుకొచ్చారు.

"ఏమయ్యింది నాన్నా" అంటూ...

"కనిపెట్టాను. నేను కనిపెట్టాను. నా రోగానికి మందు కనిపెట్టాను" అన్నాడు శ్రీధర్ వెలుగుతున్న మొహంతో.

"నిజమా... ఏంటది..." ఆశ్చర్యంగా అడిగారు ఇద్దరూ ఒకేసారి.

"ప్రమోషన్ రాకముందు అక్కడ ఉన్నప్పుడు నేను వాకింగ్‌కి ఎప్పుడు వెళ్ళేది" అడిగాడు శ్రీధర్.

"ఉదయం ఆరున్నర ఏడు గంటలకి... ఇక్కడికొచ్చాక అయిదున్నర నుండి ఆరు గంటల వరకు... దానికి దీనికేం సంబంధం..." అడిగింది భానుమతి.

"ఉంది సంబంధం ఉంది... డీ విటమిన్

ఉత్తమ క్రికెటర్లు రాజకీయాలలో ఉత్తమ నాయకులుగా నిలుస్తారు.
-గ్లెన్ మెక్‌గ్రాత్, ఆస్ట్రేలియా క్రికెటర్



లేత సూర్యకాంతిలో పుష్కలంగా ఉంటుంది...

ఇక్కడికి వచ్చిన దగ్గరనుండి పొద్దున్న ఏడుకి కార్లో వెళితే అక్కడ ఏసీ చాంబర్... పనంతా టేబుల్ వర్క్, ఫోన్లలో మాట్లాడ్డమే.

రాత్రి ఏడుకన్నా ముందర రాలేదు. పొరపాటున వచ్చినా ఆరయిపోయాకనే... అదీ కార్లోనే...

మనది అపార్ట్‌మెంట్. ఆదివారాల్లాంటి సెలవు దినాల్లో కూడా ఈ నెలంతా ఆఫీస్‌కు వెళ్ళడమో... చేతకాక పడుకోవడమో చేశాను.

ఈ పరిస్థితుల్లో ఎక్కడా సూర్యకాంతి నాపై పడ లేదు... మనం ప్రయాణమైన తెల్లవారి దాదాపు రెండు కిలోమీటర్లు లేతఎండలో నడిచాము.

ఆ తెల్లవారి కూడా పెళ్ళికి ఎదుర్కోలలో లేత ఎండలోనే ఊరేగింపు తదితరాలకుదాదాపు గంట ఉన్నాము. ఆ తెల్లవారి పొలాలు చూడడానికి పొద్దుటే వెళ్ళి లేత ఎండలోనే ఉన్నాను.

ఆ తెల్లవారి నవగ్రహాల చుట్టూ లేత ఎండలోనే తిరిగాను. పూజచేశాను... దానితో డి విటమిన్ పుష్కలంగా దొరికి ఒళ్ళు నొప్పులు ఎగిరిపోయాయి.

అంతేకాదు డి విటమిన్ లేకపోతే కాళ్ళనొప్పులకు, ఎముకల బలానికి కాల్షియం మాత్రలు ఎన్ని వేసుకున్నా అవి పనిచేయవు.

పక్కింటి ఆయన రోజూ ఎండలో కూర్చుని పేపర్ చదువుతాడు కాబట్టి నేను బేషుగ్గా ఉన్నానన్నాడు.

థ్రిల్లింగ్ థ్రిల్లర్

పాత్రల ఎంపికలో రెజీనా కెసెండ్రా రూటు మార్చేసింది. యాక్షన్ చిత్రాలపట్లే ఎగ్జయిట్ అవుతున్నది. 'అడవి శేషు' థ్రిల్లర్‌కోసం థ్రిల్లయిపోతున్నది రెజీనా కెసెండ్రా.

తమిళ సినిమాలకు సంతకాలు చేయడంలోనూ జోరుమీదున్న రెజీనా ఈ పాత్ర కేవలం ఐక్యాండీగా మాత్రమేకాక, తనకంటూ ఓ ప్రత్యేకతను ఇవ్వగలదని ఉత్సాహపడుతున్నది.

'ఆ...' తర్వాత తెలుగులో తనకిది సరైన అవకాశం అన్నది ఆమె ఫీలింగ్.

విభిన్న చిత్రాలు, పాత్రలకే ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే రెజీనా కెసెండ్రా థ్రిల్లర్‌లో అవకాశం రాగానే పాత్ర, స్క్రిప్టు విభిన్నంగా ఉన్నాయని వెంటనే 'ఎస్' చెప్పేసిందట.



అది నాన్‌వెజ్ వల్ల కాదు"

"అమ్మా... నువ్వు ప్రతిరోజూ సూర్యోదయానికి ముందే లేవాలి... అని పట్టుబట్టి లేపుతావు కదా... మొన్న మా ఫ్రెండ్స్ కూడా ఎందుకురా అని అడిగారు. నేనే నిన్ను అడగాలని అనుకున్నాను.

ఇందుకేనా... సూర్యదేవుడు ఆరోగ్యప్రదాత అని మాకు ఎప్పటికీ చెబుతావు కదా. మరి నాన్నకు చెప్పలేదా..." అడిగాడు భార్గవ్.

"ఎందుకు లేపుతానంటే... మన కంటికి కనిపించే ప్రత్యక్షదైవం సూర్యుడు. మన ఇంటికి ఎవరైనా అతిథులు వస్తున్నారంటే ఏం చేస్తాం... శుభ్రంగా తయారైఎదురెళ్ళి ఆహ్వానిస్తాంకదా.

అలాంటిది అంత పెద్ద దేవుడు పొద్దుటే మనకు ఆరోగ్యం ఇవ్వడానికి మనం తలుపులు పెట్టుకున్నా, ఏ కిటికీ సందులో నుండి అయినా మనల్ని పలకరించడానికి వస్తాడు.

ఆయన వస్తే పాచి మొహంతో ముసుగు తన్ని పడుకుంటే ఎలా ఉంటుంది.

పైగా మన పూర్వీకులు పొద్దుటే లేచి అన్ని పనులు చేసుకునేవారు. వాళ్ళు అంత ఆరోగ్యంగా ఉండడానికిఅదే కారణం... అందులో మగవాళ్ళు ఆడవాళ్ళకన్నా ముందరే చనిపోతారు. అందుకూ ఇదే కారణం. ఎందుకంటే వాళ్ళు దర్జాగా సూర్యోదయం అయ్యేంతవరకు పడుకుంటారు కాబట్టి... అని ఒక అభిప్రాయం"

"నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయమ్మా..."

"మా బామ్మ రోజూ రాత్రి చందమామను చూస్తూ కథలు చెప్పేది. ఆమె చెప్పిందే ఇదంతా... అయినా నాన్నకు జ్ఞానోదయం ఇలా అకస్మాత్తుగా ఎలా కలిగిందో..." అన్నది భానుమతి.

"పుస్తకం భానూ...రోజూ వార్తలు చూశాక కూడా గంటలు గంటలు అలా పేపర్ చదువుతారెందుకు అంటూ విసుక్కుంటావు కదా...

ఇదిగో ఇందులో 'డి విటమిన్' లోపాల గురించి, లాభాలగురించి ఆరోగ్యంశీర్షికన వివరంగా చెప్పారు. మనం పుండోచోట ఉంటే మందోచోట రాశాం..."

"చూశారా... నేను నవగ్రహాల మహాత్యం అన్నానా లేదా... సూర్యుడు దానికి అధిపతే కదా..."

"అవును... కరక్టే... జ్ఞానోదయం చేయించాడు. ఇప్పుడు కూడా అపార్ట్‌మెంట్ అయినా ఇలా ఈ బాల్కనీలో ఎండపడుతున్న చోట కూర్చుని పేపర్ చదువుతున్నా కదా... రోజూ ఇలాగే చేయాలి..." తథాస్తు అన్నట్లు పూజగదికి ఉన్న గంటలు గాలికి మనోహరంగా మోగాయి.



Courtesy : Parent Circle

మీ క్వాలిటీ విజయం తెస్తుంది

చదువులు గొప్ప కాలేజీలో, స్కూల్‌లో చదువుతారు. మార్కులు అద్భుతంగా సంపాదిస్తారు. కాని జీవితంలో విజయం సాధించలేరు. తెలివితేటలు, మార్కులకు ఆవల విజయానికి అవసరమైన లక్షణాలు ఏవో వున్నాయి. వాటిని అందించే ప్రయత్నమే నేడు జరగటంలేదు.

అందుకే పిల్లలు సంపూర్ణ వ్యక్తిత్వంతో తయారవటం లేదు. ర్యాంక్‌ల మీదనే దృష్టిపెట్టి పిల్లల ఎదుగుదలను అడ్డుకుంటున్నారు.

పిల్లలు పార్కుల్లోపెంచే పూలుపూయని,కాయలు కాయని మొక్కలవంటి వారు కాదు. తమకు ఇష్టమైన రీతిలో కత్తిరించి ఒక కొత్తరూపంలో ప్రదర్శించటానికి. వారిని మహావృక్షంలా ఎదగనివ్వాలి. వృక్షాల కొమ్మలు అన్నివైపులకు విస్తరించినట్టుగానే పిల్లలు ప్రతిఒక్క అంశంలో పరిజ్ఞానం కలవారిగా, ఎదురయ్యే కష్టనష్టాలను అధిగమించేలా చెయ్యగలగాలి. అది నిజమైన వ్యక్తిత్వ వికాసం.

›› సకల గుణాలు

కొత్త విషయం తెలుసుకునేఆసక్తి పిల్లల్లో వుండాలి. వారి ఆసక్తిని చంపకుండా పెద్దలు చూసుకోవాలి. ప్రకృతిలోని వింతలు, కళ్ళ ఎదురుగా కనిపించే సాంకేతిక పరికరాలు, ప్రతిదానిలో ఏదో ఒక అర్థంకాని విషయం ఉంటుంది.

దాన్ని తెలుసుకోవాలనే కోరిక ఉంటుంది. ఇది నీకుఅనవసరం అని కసురుకోక,ఏమేరకు వారికి అర్థమవుతుందో ఆ మేరకుచెప్పటంమంచిది.కొత్త విషయం తెలుసుకుంటే పిల్లల్లో తెలియని ఉత్సాహం వస్తుంది. చురుకుదనం పెరుగుతుంది.

నలుగురిలోకి ధైర్యంగా వెళ్ళగలుగుతారు. నా దగ్గర ఈ పరిజ్ఞానముంది. దీనితో నేను ఇతరులను ఆకట్టుకోగలనన్న ఆత్మస్థైర్యం వస్తుంది.

వారిలోని ఇతర లోపాలను విజ్ఞానంతో అధిగమించగలుగుతారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రశ్నలతో వచ్చే పిల్లలను నిరుత్సాహపరచవద్దు.

పిల్లలను చక్కగా తీర్చిదిద్దాల్సినవారు తల్లిదండ్రులు, గురువులు. కాని నేడు తల్లిదండ్రులు చదువులోఒత్తిడి పెంచుతున్నారు.గురువులు తమ అసలు బాధ్యత వదిలి ర్యాంకులు, మార్కులు సాధించటానికి అవసరమైన 'టిప్స్' అందించి తమ బాధ్యత తీరిందనుకుంటున్నారు.

వ్యక్తిత్వం పెంపొందించే పాఠాలులేవు. ఒడిదుడుకులు తట్టుకునేందుకు పిల్లలని సిద్ధం చెయ్యటం లేదు. ఇటువంటి బలహీనతల వల్ల పిల్లలు డిగ్రీలతో బయటకు వస్తున్నారు. కాని జీవితంలో ముందడుగు వేసేందుకు అవసరమైన నైపుణ్యాలు కరువవుతున్నాయి. చివరికి ఆ నైపుణ్యాల కోసం తిరిగి వ్యక్తిత్వ వికాస కేంద్రాలను ఆశ్రయించాల్సివస్తున్నది.

ఒక వయసు తర్వాత అటువంటి వ్యక్తిత్వవికాస అంశాలు వంటపట్టటం అంత సులభం కాదు. సరైన వయసులో సరైన పాఠం, అనుభవం అందుకున్నవారే తగినమార్గంలో గబగబా పైకి ఎదుగుతారు.

వ్యక్తిత్వానికున్న ప్రాధాన్యతను ఇప్పటికైనా తల్లిదండ్రులు గుర్తించాలి.

బట్టీ పట్టించే పాఠశాలలు వదిలి మెదడుకు మేత అందించే స్కూళ్ళవైపు మొగ్గాలి. పిల్లలను గమనిస్తూ తగిన సూచనలు చెయ్యాలేకాని ప్రతిక్షణం వారు తల్లిదండ్రులవైపు చూసి 'ఇప్పుడేం చేయాలి!' అని అడిగే పరిస్థితి రానివ్వకూడదు.

పిల్లలు విజయం సాధించాలంటే ఎటువంటి లక్షణాలు వారిలో అవసరమో తెలుసుకుని, వాటిలో ఏవి మీ పిల్లల్లో లేవో అర్థంచేసుకుని వారికి తగిన మార్గదర్శకులుగా నిలవటం అవసరం.

- ధైర్యం పట్టుదల అనేవి పిల్లలకు అవసరం. పట్టుదల వేరు, మొండితనం వేరు. పట్టుదల అనేది తాను అనుకున్నది సక్రమమైన మార్గంలో సాధించటానికి పనికివచ్చేది. మొండితనం అనేది ఎలాగైనా తాను కావాలనుకున్నది పొందేందుకువాడాలి. జీవితంలో ఎన్నోరకాల ఒత్తిడులు వస్తాయి. ఎదురుదెబ్బలు తగులుతాయి. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తట్టుకునే ధైర్యంవుండాలి. అదే సమయంలో ఆ సమస్యలను అర్థం చేసుకుని తట్టుకుని నిలబడి వాటికి పరిష్కారమార్గాలు వెతుక్కునే పట్టుదల ఉండాలి.

›› సమగ్ర వ్యక్తిత్వం

- క్రమశిక్షణ జీవితంలో చాలా ముఖ్యం. క్రమశిక్షణ అనేది కేవలం సమయపాలనకి మాత్రమే పరిమితం కాదు. తన ఆలోచనలమీద అదుపు వుండి తీరాలి. ఆవేశం అనర్థం. తమ ఆలోచనలకు, చేతలకు పొంతన అవసరం. ఏమి చేస్తున్నారు, ఎలా చేస్తున్నారు, సాధిస్తున్న ఫలితాలు ఎలా వున్నాయి అనేది ప్రశాంతంగా విశ్లేషించుకోవాల్సిన అవసరం వుంటుంది. జీవితంలో అటువంటి విశ్లేషణ నేర్పు విద్యార్థిదశలోనే క్రమశిక్షణ ద్వారా సాధించటం అవసరం.
- ఆశావాదం అనేది పిల్లలకు అలవరచాలి. వ్యతిరేక భావాలకు తావుండకూడదు.సరైన పద్ధతిలో వారు ఎదగాలంటే తల్లిదండ్రులు సరైన నమూనాగా వారికి కనిపించాలి. స్నేహితులు, బంధువులు, కుటుంబపెద్దలతో తల్లిదండ్రులు ప్రదర్శించే తీరునుబట్టే పిల్లలు వారి పద్ధతులు అలవరచుకుంటారు. చిన్నతనంలో పెంచుకున్న ఆశాభావం,

గెలుపు ఓటములు అంగీకరించాలి

- ఆలోచనలు బాగున్నప్పుడు, ముందుచూపు ఏర్పడుతుంది. అన్నింటినీ ముందుగానే ఒక పథకం ప్రకారం పూర్తి చెయ్యటం అనేది అవసరం. చివరి క్షణంవరకు వేచి ఉండి, అనవసరపు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు ఎలా తయారవ్వాలని పిల్లలకు నేర్పిస్తారో అదే పద్ధతి ముందు జీవితంలోని అన్ని అంశాలకు వర్తింపచేసే శిక్షణ ఇవ్వాలి.

జీవితంలో ఎన్నోరకాల ఒడిదుడుకులు ఉంటాయి. వాటిని ముందుగానే ఊహించి, ఆశావాదంతో వాటిని అధిగమించటం అవసరం. అనుకున్న దానిని కడదాకా తీసుకువెళ్ళి పూర్తిచేయగలిగిన పట్టుదల వున్నవారు విజయం సాధిస్తారు. పథక రచన చేయటమంటే అంశాల మీద స్పష్టత ఏర్పరచుకోవటం. అవగాహన బాగా వున్నవారే పలుకోణాల నుండి ఆలోచించి దానికి తగిన పరిష్కారం చూపగలుగుతారు. సరైన ఆలోచనలను చేయటం పిల్లలకు అలవాటు చేయాలి.

- తెలివితేటలు కొందరికి సహజంగా వస్తాయి. సాధనతో సంపాదించగలరు మరికొందరు. 'నాకురాదు' నేను చెయ్యలేను అనే వ్యతిరేక ఆలోచనలను వదిలింపచేయగలిగితే యిక తెలివితేటలు వాటంతట అవే వస్తాయి. తెలివితేటలు చదువుకే పరిమితం కాదు. చదువు సరిగా లేకపోయినా హేతుబద్ధంగా ఆలోచించి,నలుగురి క్షేమం కోరి ముందుకు వెళ్ళిన వారెందరో వున్నారు. హేతుబద్ధ ప్రాముఖ్యతను పిల్లలకు తెలియచెప్పాలి.
- తన చుట్టూ జరిగే ప్రతి పరిణామ ప్రభావం పిల్లల మీద పడుతుంది. కాబట్టి చుట్టూవున్న మనుషులు, జరిగే సంఘటనలను అర్థం చేసుకుని, వాటిమీద తగిన విధంగా విశ్లేషణ చేయగలిగిన స్థితికి పిల్లలు చేరాలి. అంటే పిల్లల్లో అవగాహనా జ్ఞానం పెరగాలి. మనుషులు వారితో స్నేహాలు, బంధువుల్లో వారితో బాంధవ్యం వంటివి పిల్లలకు నేర్పాలి. దీనివలన పిల్లల్లో స్వార్థంపాలు తగ్గుతుంది. వారు ఇతరులకు సహాయపడతారు. ఇతరులనుండి సహాయం పొందుతారు. ఇచ్చిపుచ్చుకోవటంలో వున్న గొప్పతనం చిన్నవయసులోనే అర్థమవ్వాలి. ◆


Courtesy : Child

అలవడిన మెరుగైన సామాజిక సంబంధాలు పిల్లలను సరైన దారిలో నడిపిస్తాయి. వ్యతిరేక భావాలు దరిచేరని జీవన గమనం వారికి అందించటంద్వారా పిల్లల విజయానికి తగిన బాట వేసినవారౌతారు.

- ఓటమిని అంగీకరించి, తిరిగి గెలవటానికి అవసరమైన మానసిక స్థితి కలిగినవారే చిట్టచివరిగా విజేతలవుతారు. ఆడిన ప్రతి ఆటలో తామే గెలవరు. గెలుపు, ఓటములకు పలు ఇతర అంశాలు కారణమవుతాయి. కాబట్టి ఓటమిని వ్యక్తిగతంగా తీసుకుని కుంగిపోకూడదు.

ఓటమికి కారణాలు విశ్లేషించి చక్కదిద్దుకుని తదుపరి పోటీ ఆటలో విజేతగా నిలవగలనన్న ధైర్యం వారికి ఇవ్వండి.

ఈ రోజు ఆటల గురించి చెపుతున్నది పిల్లలకు జీవితపాఠంగా నిలుస్తుంది. జీవితంలో ఎదురైన ప్రతిఒక్క వ్యతిరేకఘటనను దాటుకుని ముందుకు వెళ్ళగలనన్న ధైర్యసాహసాలు సంపాదించుకుంటారు. చదువు, ఉద్యోగం, వ్యక్తిగతజీవితంలో ఎక్కడ ఎటువంటి సవాళ్ళు ఎదురైనా వాటిని కాదని ముందడుగు వేయగలిగిన మనస్తత్వం పునాది బాల్యంలోనే పడాలి.

▸▸ మార్కులు, ర్యాంకులు సరిపోవు

- భావోద్వేగాల ప్రదర్శన మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. తీవ్రభావోద్వేగం,అదికూడా తరచుగా కలిగేది, ప్రదర్శించేది అయితే వ్యక్తిత్వంలో లోపమున్నట్టు. భావోద్వేగాల మీద అదుపు ఉన్నప్పుడే తక్షణం స్పందించటం ఆగుతుంది. విశ్లేషణకు సమయం వుంటుంది. తప్పొప్పుల బేరీజు ప్రశాంతంగా వేసుకుంటారు.

భావోద్వేగాలమీద అదుపుకలిగినవారు ప్రతి సమస్యను సరైకోణంనుండిచూడగలుగుతారు.విస్తృత పరిధిలో పరిష్కారాల వెతుకులాటచేస్తారు. భావోద్వేగాల అదుపువల్లజీవితంలో తప్పులు తగ్గుతాయి. ముందు హడావుడిగా చేసి ఆ తర్వాత తీరిగ్గా చింతించాల్సిన అవసరంరాదు.చేపట్టినఏ అంశాన్నీ మధ్యలో వదిలిపెట్టక, చివరి వరకు తీసుకువెళ్ళి ముగించటం అనేది ప్రశాంతచిత్తులకే సాధ్యమవుతుంది.

ఎటువంటి అవరోధాలు ఎదురైనా ఆగరు, తప్పులకు ఇతరులను బాధ్యులుగా చూపి తప్పించుకునే యత్నం చెయ్యరు. భావోద్వేగాల మీద అదుపు అనేది పరిపక్వ వ్యక్తిత్వ నిర్మాణం,ప్రదర్శనలో భాగం.

- అనుకున్నది అనుకున్న రీతిలో సాగితే అది జీవితమే కాదు. అనుకోని సంఘటనలు, అనుభవాలు లేనివారంటూ ఎవరూ వుండరు.అటువంటి వ్యతిరేక ఘటన ఎదురవగానే చేస్తున్న పని ఆపి దిగాలుపడిపోయి మరింత నష్టాన్ని కొని తెచ్చుకునే వ్యక్తులు జీవితంలో పలురకాల ఇబ్బందులకు గురి అవుతారు.

చేదు అనుభవం ఎదురవగానే ఆ అనుభవంలోని చేదుమీద కాక దాన్ని అధిగమించే తీపిమార్గాల మీదకు ఆలోచనలను మళ్ళించగలగాలి. ఒత్తిడిని, బాధను తట్టుకోగలిగిన నైపుణ్యం వున్నవారికి పరిష్కార మార్గాలు ఇట్టే తడతాయి.

వెనువెంటనే తను గమనాన్ని మలుపు తిప్పుకుని ముందుకు వెళ్ళగలుగుతారు.

- నిజాయితీగా వ్యవహరించటం అవసరం. తాను చేస్తున్న సహాయం, మాట్లాడుతున్న మాటల్లో చిత్తశుద్ధివుంటే అవతలివారు స్వాగతిస్తారు. వారి వ్యక్తిత్వానికి ఆకర్షితులవుతారు.

నిజాయితీ అనేది మాటల్లో, చేతల్లో ప్రదర్శించటం చాలా చాలా అవసరం. అందులో భాగమే తాము అందుకున్న సహాయాన్ని మరువలేకపోవటం. సహాయపడినవారికి కృతజ్ఞతలు తెలియచెయ్యటం. పొరపాటు జరిగినప్పుడు క్షమాపణ కోరటం. ఈ రెండూ పిల్లలకు నేర్పాలి. తాము పొందిన సహాయాన్ని గుర్తుపెట్టుకుని తిరిగి అవతలివారికి సహాయం అందించటం అలవరచుకోవాలి. క్షమాపణ అడగటం తమనితాము తగ్గించుకోవటం కాదు. నిజానికి దానివల్ల వ్యక్తిగా ఎదుగుతారన్న విషయం పిల్లలకు నేర్పాలి.

సారీ చెప్పటానికి చాలామంది పిల్లలు మొండికేస్తుంటారు. వారిని చక్కదిద్దేందుకు తల్లిదండ్రులు తమప్రవర్తనద్వారా మార్పు తీసుకునిరాగలరు.

- మార్పును స్వాగతించే మనసు జీవితంలో చాలా కీలకం. కాలానుగుణంగా, తామున్న ప్రదేశానికి తగినట్టుగా జీవితాన్ని మలచుకోవాలి. ఆ మలుచుకోగలిగిన శక్తివుంటే జీవితంలో గెలుస్తారు.

వి.శిరీష

మనిషిలో మనిషి

"పిలుచుకొస్తాను ఉండండి" అంటూ మెట్లమీదకు పరుగుతీసింది.

మందాకిని చురుకైన యువతి. తెలివిగా ఆలోచింపగలదు. కార్తికేయ సరయిన టైమ్‌కే వచ్చాడనిపిస్తోంది. అవతల గజేంద్రతోడా మేడమ్‌కోసం ఏ క్షణంలోనైనా వచ్చిపడే అవకాశం ఉంది.

కార్తికేయలాంటి వ్యక్తి ఆమె పక్కనుంటే భయపడాల్సిన పనిలేదు. మెట్లెక్కి సుదీప బెడ్‌రూమ్ డోర్‌మీద చప్పుడు చేసింది.

"మేడమ్. నేను మందాకిని... తలుపు తెరవండి" అరిచింది. పదిసెకన్లతర్వాత తెరుచుకుంది డోర్.

సుదీప ముఖంలో ఆందోళన కొట్టొచ్చినట్టు తెలుస్తోంది. "ఏమైంది? వాడొచ్చాడా?" బెరుగ్గాఅడిగింది.

"వచ్చాడు... కాని వాడుకాదు"అంది నవ్వుతూ.

"ఇంకెవడు వచ్చాడు?"

"గాడిదల్ని వెంటేసుకుని గజాసురుడు వస్తాడని భయపడుతుంటే నెమలి వాహనంమీద కార్తికేయుడు వచ్చాడు" అని చెప్పింది మందాకిని.

విసుగ్గా చూసింది సుదీప.

"అసలే టెన్షన్‌తో చస్తుంటే నీ సెటైర్లేమిటే. కాస్త అర్థమయ్యేలా చెప్పు. వచ్చిందెవరు?" అనడిగింది.

"సైంటిస్ట్... తన పేరు కార్తికేయట. మిమ్మల్ని చూడాలంటున్నాడు. ఈపాటికి నేనెవరిగురించి చెపుతున్నానో మీకు అర్థమైవుండాలి"

"ఆగాగు. సైంటిస్ట్అంటే..." అర్ధోక్తిలో ఆగిపోయింది. ఒక్కసారిగా సుదీప హృదయస్పందన పెరిగింది. "అంటే నువ్వు చెప్పేది... అతడేనా... సాదూభాయ్ శరీరంలో చేరి నాతో..."

"ఔను. చింపాంజీలో చేరి అమెరికాలో విధ్వంసం చేసినవాడు. అతడే..."

"ప్రపంచంఅంతా సంచలనం రేపినవాడు.... తప్పకుండా మళ్ళీ వస్తానంటూ సాదూభాయ్‌గాఆరోజునాకు మాట ఇచ్చినవాడు"

"అయ్యో వాడేనమ్మా... డౌటే లేదు. నా మాట నమ్మండి" అని చెప్పింది మందాకిని.

సుదీప ముఖం సంతోషంలో ట్యూబ్‌లైట్‌లా వెలిగిపోతోంది. కాని అంతలోనే సందేహం.

"వయసైనవాడా... సైంటిస్ట్‌గదా..." అడిగింది.

"మీకన్నా ఓ మూడేళ్ళు తక్కువే ఉంటాయి. సరేనా... ఎంత అందంగా ఉన్నాడంటే మాటల్లో చెప్పలేను. మీరు కాదంటే... వద్దంటే... నేనే అతన్ని లేపుకెళ్ళి నరకంలోనైనా సంసారం పెట్టేస్తా... మీరు





E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్‌మోహనరావు

జరిగిన కథ

40

మరణించిన ఓ కోడెగిత్త శరీరంలోకి కార్తికేయ పరకాయ ప్రవేశం చేసేసరికి అది బతుకుతుంది. దాని శరీరంలో ఉన్నది కార్తికేయ అని గ్రహిస్తుంది సంజనా.

ఆ కోడెగిత్త తన కొమ్ములతో స్వామి సత్యానందను పొడిచి చంపేస్తుంది. ఆ రకంగా శత్రుసంహారం పూర్తవుతుంది. అయితే జనానికి, పోలీసులకి, మీడియాకు అర్థంకాని విషయం ఒక్కటే. చనిపోయిన కోడెగిత్త బతకడం ఏమిటి? స్వామీజీని చంపాక తిరిగి అది చనిపోవడమేమిటనేది.

ఢిల్లీలో సాదూభాయ్ పోగానే అతని భార్య సుదీపమీద కన్నేస్తాడు మాఫియా లీడరు గజేంద్రతోడా. ఆమెను కలసి నీకు మగతోడుగా ఉంటానంటాడు. ఆమె అతన్ని లక్ష్యపెట్టదు. సుదీప పర్సనల్ మెయిడ్ మందాకిని, సుదీపను ఓదారుస్తుంది.

విష్ణుచంద్ర గజపతి మహదేవ్‌తోపాటు ఢిల్లీ వస్తాడు కార్తికేయ. ప్రధానమంత్రితో కార్తికేయ ఎఫెక్ట్ గురించి చర్చించేందుకు వస్తారు.

ఎక్కడ గజేంద్రతోడా వచ్చి తనని బలవంతం చేస్తాడోనని మందాకిని సలహామీద బెడ్‌రూమ్‌లో దాక్కుంటుంది సుదీప. సుదీప ఇంటికి వచ్చిన కార్తికేయను గుర్తుపడతాడు దీనారామ్. అతను సైంటిస్ట్ అని, సాదూభాయ్ శరీరంలోకి ప్రవేశించింది అతనేనని గ్రహిస్తుంది మందాకిని.

ఇక జరగబోయేది చదవండి.



పెద్ద మనసు చేసుకొని డబ్బిస్తే అతనికి మగ తాజ్ మహల్ కట్టించేస్తా... లేదు అనుకుంటే మీరే వచ్చి చూడండి. త్వరగా కిందకు రండి" అంటూ తొందర చేసింది మందాకిని.

"అది సరేనే... ఆ దుర్మార్గుడు గజేంద్ర తోడా వస్తాడని భయంగా ఉంది. పాపం మధ్యలో ఇతను..."

"ఊరుకోండమ్మా. తనే వందలమందిని చంపినోడు. అవసరమయితే ఈ తోడాని కూడా వాళ్ళకి తోడుగా పంపిస్తాడు. హీరో పక్కనుండగా విలన్ గురించి భయమేంటి మేడమ్. రండి. కాదంటే ఒక్క విషయంలో మీరు జాగ్రత్తగా ఉండాలి"

"ఏ విషయం?"

"అతడి తీరుచూస్తుంటే మాటిచ్చినందుకు ఓసారి ముఖం చూపించివెళ్ళిపోదామని వచ్చినట్టుంది. ఇక్క డెవరూ తెలీనట్టే మాట్లాడుతున్నాడు. జారిపోకుండా మీరు గట్టిగా పట్టుకుంటే లైఫంతా మీకు నిశ్చింత. మీరు కూడా అతనెవరో తెలీనట్టే ఉండి అతనిచేతే నిజం ఒప్పించాలి. ధైర్యంగా రండి చెప్తాను"

"ఓకే. పద వస్తున్నాను"

మందాకిని కిందకు వెళ్ళిపోయింది. అయిదు నిమిషాల్లో అద్భుతంగా సింగారించుకుని రెడీ అయి కిందకు దిగింది సుదీప. ఆమె వచ్చేసరికి కార్తికేయ సాదూభాయ్ నిలువెత్తు ఫోటోముందు కళ్ళుమూసుకుని సాదూభాయ్ ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటూ మౌనంగా నిలబడున్నాడు.

అతడ్ని చూడగానే ఆశ్చర్యసంభ్రమాలతో అలాగే చూస్తూండిపోయింది సుదీప. మందాకిని చెప్పిందానికన్నా ఎక్కువ అందంగా ఉన్నాడనిపించింది. మనసు మన్మథ వికారానికి లోనయింది. పదే పదే చూడాలనిపించే మగసిరి అతడి సొంతం.

అదుపు తప్పుతున్న మనసును ఒడిసిపట్టుకుంటూ గొంతుపెకల్చి "ఎవరూ?" అంది పొడిగా.

తలతిప్పి చూశాడు కార్తికేయ. సుదీప! ఎవరిని చూడాలని ఇన్ని రోజులూ మనసు ఆరాటపడిందో ఆ సౌందర్యరాశి. పక్షందినాలు తన ప్రేమామృతం పంచి స్వర్గం తలపించిన గుజరాతీ సమ్మోహనాస్త్రం. మెరుపుతీగలా మైమరిపించే అదే అందం.

కాని ఆ సోగ కళ్ళలో ఏదో కనిపించని దిగులు. ముఖంలో బెదురు ఎందుకో అర్థంకాలేదు. బహుశా సాదూభాయ్‌ని ఎడబాసిన బాధకావచ్చునిపించింది. ఆత్మీయురాల్ని దర్శించగానే మనసు పులకిస్తోంది. కాని తన మనసులో భావాలు ముఖంలో ప్రతిఫలించకుండా జాగ్రత్తపడుతూ "నమస్తే మేడమ్" అంటూ పలకరిస్తూ దగ్గరకొచ్చాడు.

"అయామ్ కార్తికేయ. మీవారు సాదూభాయ్ చాలా కాలంగా తెలిసిన మనిషి. పనివుండి రెండురోజుల క్రితమే ఢిల్లీ వచ్చాను. మిమ్మల్ని పరామర్శించి నా సంతాపం తెలియజేయాలని వచ్చాను. ఆయన పోవటం చాలా బాధ కలిగించిన విషయం. మీరు ఎలా ఉన్నారు?" అనడిగాడు కార్తికేయ.

ఓసారి అతడిని ఎగాదిగా చూసి "కూర్చోండి" అంటూ సోఫా చూపించి తనూ ఎదురుగా కూర్చుంది సుదీప. కార్తికేయ మాటలు వింటుంటే అన్పించింది మందాకిని అంచనా కరక్టేనని. ఎక్కడా మాటల్లో దొరక్కుండా జాగ్రత్తపడుతున్నాడు.

"థాంక్యూ" అంటూ కూర్చున్నాడు కార్తికేయ.

"ఏం తీసుకుంటారు... కాఫీ, టీ...?"

"నోనో.... అవేం వద్దు"

"మా ఇంటినుంచి ఏమీ తీసుకోకూడదన్న గట్టి నిర్ణయంతోనే వచ్చారా?"

"అయ్యో, అలాగేమీ కాదు.. టీ తాగేవచ్చాను"

"పోనీ ఆపిల్ జ్యూస్ తీసుకోండి. మీకు ఇష్టంగదా"

అడిగింది మందాకిని.

"నాకు ఇష్టమైంది ఆపిల్ జ్యూస్ అని మీకు ఎలా తెలుసు?" ఆశ్చర్యాన్ని కప్పిపుచ్చుకుంటూ అడిగాడు. లోనికి పోబోతూ ఆగి తిరిగిచూసింది మందాకిని.

"ఎలాగంటే... సాదూభాయ్ సాబ్ మీ గురించి చెప్పారు"అంది పెదాలమీద దాటీదాటని నవ్వుతో.

అది నిజంకాదని కార్తికేయకు తెలుసు. కొంపదీసి తనెవరో వీళ్ళు కనిపెట్టేశారా? ఓరగా సుదీప వంక చూశాడు. ఆమెచూపులు తనమీదే ఉన్నాయి. ఆ చూపుల్లో ఆశ్చర్యం తొణికిసలాడుతోంది... సాదూభాయ్‌గా ఉండగా అలవాట్లు వీళ్ళింకా గుర్తుపెట్టుకున్నారా. మందాకిని చాలా తెలివైందని తెలుసు.

ఆమెతో కాస్త జాగ్రత్తగా ఉండాలి. ఆలోచించే లోపలే మందాకిని వచ్చి ఆపిల్ జ్యూస్ బాటిల్ ఓపెన్ చేసిచ్చింది. ఓ గుక్కతాగి బాటిల్ టీపాయ్‌మీద ఉంచి సుదీపవంక చూశాడు.

"మీకు సాదూభాయ్ ఎడబాటు పూడ్చలేనిది. అలా జరిగివుండకూడదు. ఆయన పోయాడంటే నేనే ఆశ్చర్యపోయాను. ఏమైనా మన చేతుల్లో ఏదీ లేదుగదా. మీరు ధైర్యంగా ఉండాలి. చెప్పండి మేడమ్ ఎలా ఉన్నారు?" పరామర్శిస్తూ అడిగాడు.

"నాకో డౌటు" అంది మందాకిని.

"అడుగు. ఏంటది?"

"మీరు చూస్తే క్లాస్. సాదూభాయ్ మాస్. సైంటిస్టుకి మాఫియాకి స్నేహం ఎలా?"

"నేను సైంటిస్ట్‌నే. కాని నేను చెప్పకుండానే నీకెలా తెలిసింది" మరోసారి షాకవుతూ అడిగాడు.

"చెప్పారు చెప్పారు. డోర్ బయట మీరు చెప్పారు. అయామ్ సైంటిస్ట్ కార్తికేయ అన్నారు"

సందేహంగా చూశాడు కార్తికేయ. బాగా గుర్తు. తన పేరుమాత్రమే చెప్పాడు. సైంటిస్ట్‌గా చెప్పలేదు. అయినా మందాకినికి తెలిసిపోయింది. తననే ఫూల్‌ని చేస్తోంది. తనగురించిన సమాచారం ఎక్కడో లీకయి ఉండాలి. తను త్వరగా వెళ్ళిపోవటం మంచిది.

"ఓకే మేడమ్. టైమైంది ఇక నేను వెళ్తాను" అంటూ సోఫాలోంచి లేచాడు.

సుదీప కనులు అతడ్నే దీనంగా చూస్తున్నాయి. దుఃఖం ఆగలేదు. ఎంతో ఆశతో ఎదురుచూస్తేతీరా వచ్చి అంటీఅంటనట్టు పొడిగా నాలుగు మాటలు చెప్పి వెళ్ళిపోవడం సుదీపను చాలా బాధకు గురిచేసింది. అదీ ఇప్పుడున్న చిక్కుపరిస్థితిలో.

అందుకే చేతుల్లో ముఖం దాచుకుని ఏడ్చేసింది. ఆమెకు బాధ కలిగించిన విషయం ఏమిటో తెలీక మందాకినివంక చూశాడు. "ఏమైంది?" అడిగాడు.

"బాధ... భయంవల్ల కలిగిన బాధ" చెప్పింది.

"భయం దేనికి?"

"దేనికి అంటే ఏం చెప్పను. అండలేని ఆడదంటే అందరికీ లోకువే. సాదూభాయ్ బతికున్నంత కాలం ఈ ఇంటివంక చూడ్డానిక్కూడా భయపడేవాళ్ళు ఇప్పుడంతా మారిపోయింది. చెప్పుకోవడానికి భర్తనేవాడు లేడు. వయసు సొగసు డబ్బున్న ఆడదంటే వీధికుక్కకి కూడా అలుసే. మా మేడమ్ పరిస్థితి అదే. తలుచుకుంటే గుండె తరుక్కుపోతోంది"

ఆ మాటలు వింటూ నిటారుగా కూర్చున్నాడు కార్తికేయ. మందాకిని మాటల్నిబట్టి సుదీప హ్యాపీగా లేదని అర్థమవుతోంది... అరక్షితస్థితిలో ఆమెను వదిలేసి తను ఇటు తొంగిచూడకుండా పారపాటు

చేశాడేమో అన్పించింది. ఆమెకు కష్టమనగానే కాసేపు తనను తాను మర్చిపోయాడు. "ఏం జరుగుతోంది? ఊళ్ళో చెత్తగురించి చెప్పకు. ఎవడన్నా ఇబ్బంది పెడుతూంటే చెప్పు" అని అడిగాడు.

"అవును ఇబ్బందిపెట్టి ఏడ్పిస్తున్నాడు..." అని చెప్పింది మందాకిని.

"సాదూభాయ్ పెంచిపోషించిన కుక్క గజేంద్ర తోడా. సాదూభాయ్ పోగానే వాడిప్పుడు మాఫియా లీడరయ్యాడు. తను ఉంచుకుంటానంటూ గత కొద్దిరోజులుగా వాడు మా మేడమ్‌ని వేధిస్తున్నాడు. మూడు రోజులు గడువిచ్చాడు.

ఇవాళ వచ్చి మేడమ్‌ని తన అడ్డాకు ఎత్తుకుపోతానంటూ బెదిరిస్తున్నాడు. మేడమ్‌ని ఎలా కాపాడుకోవాలో తెలీక ఆందోళనపడుతూండగా మీరొచ్చారు. ఆ గజేంద్రతోడాకి భయపడి ఇంతసేపూ మేడమ్ బెడ్‌రూమ్‌లో దాక్కున్నారు తెలుసా? మీరు వచ్చారంటే బయటికొచ్చారు. గజేంద్రతోడా ఏ క్షణంలో వచ్చి లాక్కుపోతాడోనని భయపడుతున్నాం"

మందాకిని మాటలతో కార్తికేయకు పరిస్థితి బోధపడింది. సుదీపవంక చూశాడు. ఆమె ఇంకా దుఃఖిస్తూనే ఉంది. జాలేసింది. అన్నీ ఉండి ఆమె అనాథ గావటానికి తనే కారణం. ఆదుకోవటం తన ధర్మం ఏదో చెప్పబోతూ ఆగి ముఖద్వారంవంక చూశాడు.



సుడిగాలిలాగా దూసుకొచ్చి పోర్టికోలో ఆగింది ఓ కారు. దాని వెనకే ఒక వ్యాను. కారులోంచి దిగుతూన్న గజేంద్ర తోడాను చూసి వణికిపోయింది సుదీప.... చివ్వున లేచి కార్తికేయ వెనక నిలబడింది.

"వచ్చేశాడు. వాడే గజంద్రతోడా. మీరు ఈ దారుణాన్ని ఆపాలి..." అంటూ అర్థించింది మందాకిని.

వాడిని చూడగానే కార్తికేయ పిడికిళ్ళు బిగుసుకున్నాయి. కార్తికేయ వచ్చిన పని వేరు... ఇక్కడ జరుగుతోంది వేరు. తను ఎవరో తెలీకుండా పలకరించి వెళ్ళాలని వచ్చాడు. ఆవేశంతో ఆ విషయం మర్చిపోయి లేచి నిలబడ్డాడు.

ఆ పిలుపుతో మబ్బు వీడిపోయినట్టయింది. ఇంతవరకు తన పేరు చెప్పలేదు. కార్తికేయ తనను పేరుపెట్టి పిలిచాడు. సుదీప కూడా గమనించింది.

ఇంతలో గజేంద్రతోడా పెద్ద పెద్ద అంగలతో లోనకొచ్చేశాడు. వెనకే పదిహేనుమంది గూండాలు మారణాయుధాలతో ఎంటరైపోయారు.

కొందరు బైటవున్నారు. అక్కడే వున్న దీనారామ్ కంగారుగా చూస్తున్నాడు. మందాకిని సుదీప చేయి పట్టుకుని మెట్లవైపు లాక్కుపోయింది. వస్తూనే కార్తికేయను విచిత్రంగా చూశాడు గజేంద్రతోడా. హాలంతా నిర్లక్ష్యంగా పరికించాడు.

పనివాళ్ళుతప్ప తమని అడ్డుకునేవాళ్ళెవరూ కనబడలేదు. వంటావార్పు చూసే ఇద్దరు ఆడాళ్ళు, పనులు చేసే ముగ్గురు నౌకర్లు కిచెన్‌సైడ్ నిలబడి భయంగా చూస్తున్నారు. మెట్లపైన మందాకిని వెనక నిలబడి వుంది సుదీప.

"ఏంట్రా ఇది?" అంటూ వెంటవచ్చిన తన మనుమల్ని చూసి ఫెళ్ళున నవ్వాడు గజేంద్రతోడా.

కత్తులు, ఇనపరాడ్లవంటి మారణాయుధాలతో ఎవడు అడ్డంపడ్డా చంపి సుదీపను లాక్కుపోవడానికి సిద్ధంగా ఉన్నారంతా. "కిరాయిగూండాల్ని కాపలా ఉంచుకుంటుందని మనం భారీ ఎత్తున వస్తే ఇక్కడేమిట్రా ఎవరూ కనబడ్డు. వీడుమాత్రం ఎవడో నిట్రాడులా నిలబడేవున్నాడు. ఏయ్! ఎవడ్రా నువ్వు?" అంటూ కార్తికేయవంక చూశాడు.

"నేనా... వీళ్ళకి తెల్సినవాడ్ని. ఈ కుక్కల్ని వెంటేసుకొచ్చావ్.... నువ్వెవరు?" అడిగాడు కార్తికేయ.

"నేనెవరో చెప్తే గుండాగిపోతుంది నీకు. నా మనుషులు కుక్కలు కాదురా. నెత్తురు తాగే పిశాచాలు. చూడ్డానికి చాలా సుకుమారంగా ఉన్నావ్. అనవసరంగా ఛస్తావ్. పో... పారిపో. ఏయ్ సుదీప. మర్యాద దక్కించుకున్నావ్‌కాదే.నీకిచ్చిన గడువుతీరిపోయింది. వస్తావా లాక్కెళ్ళనా?" అరిచాడు గజేంద్రతోడా.

"వచ్చావ్‌గా. తొందరేముంది. ఒక్క నిముషం ఆగు బ్రదర్. మందాకిని ఓసారిలారా..." అంటూ కూల్‌గా పిలిచాడు కార్తికేయ.

పరుగున మెట్లు దిగి వచ్చింది మందాకిని.

తన సెల్‌ఫోన్ చేతి వాచీ తీసి ఆమె చేతికిచ్చి మెట్లవైపు పంపించాడు. అంతేకాదు పనివాళ్ళని పేరు పేరునా పిలిచి "మీరెవరూ హాల్లో ఉండొద్దు. లోనకెళ్ళిపోండి. అరే దీనారామ్. వీళ్ళ తాలూకు బయట ఎవరన్నా ఉంటే వాళ్ళని కూడా లోనకి పంపించి బయటినుంచి తలుపులు మూసెయ్‌రా.... పిలిచేవరకు తీయొద్దు" అంటూ హెచ్చరించాడు.

మందాకిని సుదీపలు ముఖముఖాలు చూసుకున్నారు. అర్థమయిపోయింది. ఏ మూలనో ఇంకా సందేహం ఉన్నా అది తుడిచిపెట్టుకుపోయింది.

చెప్పకుండా ఇంట్లో అందరి పేర్లూ తెలిసినట్టు పిలుస్తున్నాడంటే అతనే... వచ్చింది సాదూభాయ్ శరీరంలోకి పరకాయప్రవేశం చేసినవాడేనని ఖచ్చితంగా తేలిపోయింది. ఈలోపల కార్తికేయ తీరు చూసి భగ్గున మండిపడ్డాడు గజేంద్రతోడా.

"ఎవడ్రా నువ్వు? ఒక్కడివి.... ఇంతమందిని కొట్టే మొనగాడివా? ఏంట్రా నీ ధైర్యం? సుదీపను ఎత్తుకు వెళ్ళకుండా ఆపగలవా? ఒక్క బుల్లెట్ చాల్రా... ఛస్తావ్" అంటూ ఎనుబోతులా మీదికొచ్చేస్తూ రివాల్వర్ తీసి తలకు గురిచేశాడు. మెరుపులా కార్తికేయ రివాల్వర్ వాడి గొంతుమీద ఆనింది.

"రివాల్వర్ నీ దగ్గరేకాదు. నా దగ్గరా ఉంది. నువ్వు చెప్పింది కరక్టేరా. చంపడానికి ఒక్క బుల్లెట్ చాలు. కాని సరదా ఏం తీరుతుంది. రివాల్వర్లు

నన్ను సి.ఎమ్.ని చేస్తేనే సమస్యలు పరిష్కరిస్తానని చెప్పను. మీరు ఓట్లు వేసినా వెయ్యకున్నా సమస్యలపై పోరాడతాను.

-పవన్‌కళ్యాణ్, జనసేన అధినేత



తప్పులు సహజం

పనిలో ఎవరూ పర్‌ఫెక్ట్ కాదని, తప్పులు చేయడం సహజమని, ఇందుకు తానూ అతీతం కాదని వాస్తవిక దృక్పథంలో చెపుతున్నది బ్యూటీ గాళ్ రకుల్‌ప్రీత్‌సింగ్.

"తప్పులు చేయనివారుండరు. నా సినిమా నేను చూసుకున్నప్పుడు నా నటనలోనూ తప్పులు కనిపిస్తుంటాయి. అయితే, ఎన్ని తక్కువ తప్పులు చేశామన్నది ముఖ్యం. నేను నా సినిమా చూసుకుంటున్నప్పుడు ఓ ప్రేక్షకురాలిగానే ఆలోచిస్తాను. దాంతో లోపాలు ఇట్టే తెలిసిపోతుంటాయి.ఎప్పటికప్పుడు నా పనితీరును విశ్లేషించుకుంటుంటా" అంటూ సెల్ఫ్ డబ్బా మోగించింది.



విలన్ రూపం

టెలివిజన్ సీరియల్స్‌తో ఆకట్టుకున్న మౌనీ రాయ్ వెండితెరపై విలన్‌గా దర్శనం ఇవ్వబోతున్నది. హిందీ 'బ్రహ్మాస్త్ర' సినిమాలో మౌనీ రాయ్‌ది విలన్ పాత్ర.

"నా పాత్ర గురించి ఇప్పుడే ఎక్కువగా చెప్పకూడదు. సినిమాలో ఏకైక విలన్‌ను నేనే. ఇది మాత్రం చెప్పగలను" అని తెలిపింది. బుల్లితెరపై 'నాగిని'గా మెప్పించిన మౌనీరాయ్ వెండితెరపై విలన్‌గా ఎంతలా మెప్పిస్తుందో చూద్దాం.

వద్దుగాని మర్యాదగా ఇచ్చెయ్. కాసేపు సరదాగా కొట్టుకుందాం" అంటూ గజేంద్రతోడానుంచి రివాల్వర్ లాక్కొని రివాల్వర్లు రెండూ జేబుల్లోకి తోసేశాడు. విస్తుపోయి చూస్తున్నాడు గజేంద్రతోడా.

ఇంత ధైర్యంగా తనముందు నిలబడింది ఎవరో వాడికి అర్థంకాలేదు. కొంచెం కూడా అతడి కళ్ళలో భయం ఛాయలు కన్పించటం లేదు. చాలా స్థిమితంగా కూల్‌గా ఉన్నాడు.

ఏమిటి వీడి ధీమా? ఒకే ఒక్కడు... ఇంత సుకుమారంగా ఉన్నాడు. తనను, తన మనుషుల్ని కొట్టి తరిమేద్దామనే.... చూస్తా వీడి పొగరేమిటో అనుకుంటూ కోపంతో రెచ్చిపోయి పిడికిలి బిగించి సడెన్‌గా కార్తికేయ ముఖంమీదికి విసిరాడు.

అది తాకితే ఏమయ్యేదోగాని వాడు ఇలాంటి చిలిపి పని ఏదో చేస్తాడని కార్తికేయ ముందే ఊహించాడు. వాడి పిడికిలి ముఖాన్ని తాకేలోన కుడిపాదం చివ్వున లేచి గజేంద్రతోడా పక్కటెముకల్ని దారుణంగా తాకింది.ఎంత వేగంగా అంటే గజేంద్రతోడా కళ్ళముందు ప్రపంచం ఒక్కసారిగా గిర్రున తిరిగింది.

ఎముకలు విరిగినంత బాధతో కెవ్వున అరుస్తూ వెనక్కి విరుచుకు పడిపోయాడు.వాడి కళ్ళు కార్తికేయనే ఆశ్చర్యంగా చూస్తున్నాయి. వాడి వెంట వచ్చిన గూండాలంతా ఏదో విచిత్రం చూసినట్టు గుడ్లప్పగించి చూస్తున్నారు.

"చంపండిరా... వాడ్ని చంపేయండి" బాధను ఓర్చుకుంటూ గొంతుచించుకొని అరిచాడు గజేంద్రతోడా. ఇక వాడేమైంది చూడలేదు కార్తికేయ. చిరుత పులిలా వాడి మనుషులమీదికి దూకాడు. అరుపులు కేకలు ఆర్తనాదాలతో హాలు మొత్తం ఒక్కసారిగా మారుమోగింది. రణరంగాన్ని తలపించింది.

మెట్లపైన నిలబడిన సుదీప మందాకినులు తమ కళ్ళను తామే నమ్మలేకపోతున్నారు. చూస్తోంది కలో నిజమో కూడా అర్థంకాలేదు. ఒక్కడు.. ఒకే ఒక్కడు. ఇసుమంతయినా నదురూబెదురూ లేకుండా అంత మందితో తలపడ్డం నమ్మశక్యంగాకుండా ఉంది.

మారణాయుధాలతో చుట్టుముట్టినవాళ్ళని ఆయుధం పట్టుకోకుండా ఎలా మట్టికరిపించవచ్చో కార్తికేయను చూసి తెలుసుకోవాలనిపించింది.

తలుపులు మూసి గెడపెట్టి బైటవున్న దీనారామ్ కూడా కిటికీలోంచి లోన జరుగుతోందంతా చూస్తూనే ఉన్నాడు. కార్తికేయ పోరాటం చూస్తుంటే ఆ రోజు తమ మనుషులమీద దాడి చేసిన చిరుతపులి గుర్తొస్తోంది. మార్షల్ ఆర్ట్స్‌లో మాస్టర్ కార్తికేయ.

వచ్చినవాళ్ళు సాధారణ గూండాలు. చేతుల్లో కత్తులు, ఇనపరాడ్లు ఉన్నా కార్తికేయను ఏమీ చేయలేకపోతున్నారు. కాళ్ళు చేతులే ఆయుధాలుగా శత్రువుల ఆయుధాలకు అందకుండా వెంట్రుకవాసిలో తప్పించుకుంటూ ఒడుపుచూసి ఒక్కొక్కడ్ని చావు దెబ్బ కొట్టి పడగొట్టేస్తున్నాడు. ప్రాణం పోదుగాని అంతపనీ అవుతోంది గూండాలకి.

ఈలోపల బాధను ఓర్చుకుంటూ కార్తికేయను పడగొట్టాలని మరో ప్రయత్నం చేస్తూ మీదికొచ్చాడు గజేంద్రతోడా. రెండోసారి కూడా భంగ పడ్డాడు. దారుణమైన దెబ్బలు తిని సోఫా వెనక్కి పరుగెత్తాడు. కేవలం పదేపదినిమిషాలు నడిచిందా పోరు. హాల్లో సోఫాలు తిరగబడ్డాయి.

అద్దాలు పగిలాయి. చాలా వస్తువులు ధ్వంసమయ్యాయి. చూస్తూండగానే హాలు కార్పొరేషన్ డంపింగ్ గ్రౌండ్‌లా మారిపోయింది. వాటిమధ్య తలోపక్క కిందపడి దొర్లుతున్నారు గూండాలు.

కాళ్ళు విరిగి కొంధరు, చేతులు విరిగి కొందరు, చావుదెబ్బలు తిని కొందరు. వాళ్ళ మూలుగులు రోదనలతో హాలు హోరెత్తింది.

చివరిగా సోఫాలో వెనకపడివున్న గజేంద్రతోడాని లేపి చితగ్గొట్టి లాక్కొచ్చి మెట్లముందు పడేశాడు.

"చెప్పరా. మేడమ్ సుదీపకు సారీ చెప్పు వదిలేస్తాను" అంటూ హెచ్చరించాడు.

గజేంద్రతోడాకి తన పరిస్థితి అర్థమైపోయింది. చెప్పకపోతే చంపేస్తాడని భయం వేసి నెమ్మదిగా తలెత్తి మెట్లపైనున్న సుదీపను చూస్తూ "సారీ... సారీ బాబీ" అన్నాడు బుద్ధొచ్చినట్టు.

మందాకిని కిందకొచ్చి కార్తికేయ రిస్ట్‌వాచీ సెల్ ఫోన్ అందించింది. చేతికి వాచీపెట్టుకుని ఫోన్ అందుకుంటూ సుదీపవంక చూశాడు. ఇప్పుడామె కళ్ళలో భయం పోయి ప్రసన్నంగా చూస్తోంది.

"అరే దీనారామ్. తలుపులు తెరవరా. ఎవడన్నా పారిపోవాలని చూస్తే కాళ్ళు విరగ్గొట్టెయ్. పోలీసులు వచ్చేవరకు ఎవడూ తప్పించుకోకూడదు"అనరిచాడు. దీనారామ్ వీధితలుపులు బార్లా తెరిచాడు. పోలీసుల నగానే అదిరిపడి చూశాడు గజేంద్రతోడా. "సారీచెప్తే వదిలేస్తానన్నావ్. ఇదేమిటి?" అని అరిచాడు.

"కొట్టకుండా వదిలేస్తానన్నాను. మిమ్మల్ని వదిలేస్తా అనలేదు. సాదూభాయ్ పోగానే అంత గొప్పోడివైపోయావ్‌రా నువ్వు. మేడమ్ సుదీపనే ఎత్తుకెళ్తావా. అడిగేవాళ్ళు లేరనుకున్నావా.

ఆమెకు ఎవరూ లేరనుకున్నావా. నీ పేరాశ నిన్ను పతనం చేసిందిరా. నీ చరిత్రకు సమాధి కట్టేస్తాను" అంటూ పోలీసులకు ఫోన్ చేశాడు.

వదిలేయమని, జీవితంలో ఎప్పుడూ ఇటు కన్నెత్తి చూడమని గజేంద్రతోడాతోపాటు గూండాలు కూడా చాలా బ్రతిమిలాడారు. కాని ఇసుమంతయినా కనికరం వాళ్ళమీద చూపించలేదు కార్తికేయ.

ఫోన్‌చేసిన పదో నిముషంలో మూడు పోలీస్‌వాహనాలు రివ్వురివ్వున సుదీప నిలయం కాంపౌండ్‌లోకి దూసుకొచ్చాయి. అవి వచ్చేవరకు కార్తికేయతోసహా అంతా ఎక్కడివాళ్ళక్కడ నిలబడేవున్నారు.

ఒక సి.ఐ.తోసహా ఇద్దరు ఎస్సైలు ఇరవైమంది పోలీసులు వాహనాలు దిగి లోనకు వచ్చేశారు. వస్తూనే హాల్‌లో దృశ్యం చూసి ఆశ్చర్యచకితులయ్యారు.

"వీళ్ళందర్నీ ఎవరు కొట్టారు?" షాక్ నుంచి తేరుకుంటూ అడిగాడు సిఐ.

"నేనే కొట్టాను" అంటూ తననుతాను పరిచయం చేసుకున్నాడు కార్తికేయ.

ఇంకా ఉంది

ఒక వ్యక్తి గోప్యత అన్నింటికన్నా గొప్పది. దాన్ని ఎవరూ భగ్నం చేయరాదు.

-దీపక్ మిశ్రా

భారత ప్రధాన న్యాయమూర్తి



నేనెవరో తెలుసా!

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు పోస్ట్‌కార్డ్‌పై రాసి స్వాతి చిరునామాకు **25 ఆగష్టు 2018 తేదీలోగా** పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతి ద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

మన దేశంలో రాజకీయ నాయకులకు దక్కినంత గౌరవం నిజంగా దేశంకోసం పని చేసినవారికి దక్కదు. శాస్త్రవేత్తలు, పరిశోధకులకు అసలే దక్కదు. రాజకీయ నాయకులులా స్వార్థం చూసుకోరు సైంటిస్టులు. వారికి దక్కే సౌకర్యాలు తక్కువే. అయినా తమ మేధస్సుతో దేశాన్ని ప్రగతి బాటలో నడిపించాలని చూస్తారు.

అందులో కొందరిని మాత్రమే ప్రభుత్వం గుర్తిస్తుంది. ప్రభుత్వాలు ఇవ్వగలిగిన అవార్డులు ఇచ్చి సత్కరిస్తాయి. అయితే అటు ప్రభుత్వమే కాకుండా ఆ సైంటిస్టుతో కలిసి పనిచేసినవారు ఆయన్ని చిరకాలం గుర్తుపెట్టుకుని గౌరవించటం ఒక గొప్ప విశేషమే. మన దేశంలోని నగరాలలో జాతీయ ప్రాంతీయ నాయకుల పేర్లతో వీధులు వుంటాయి.

ఇప్పుడు జిల్లాలకు నాయకుల పేర్లు పెడుతున్నారు. ఇదంతా ఇటీవల కాలంలో వ్యక్తిపూజ పెరిగిన రాజకీయ నేపథ్యంలో జరుగుతున్నవి.

ఇప్పుడు ఊరి పేర్లు, నగరాలలోని ప్రాంతాల పేర్లు కూడా ఛోటామోటా రాజకీయ నాయకులకే.రౌడీలుగా ప్రజలందరికీ తెలిసిన వ్యక్తుల పేర్లతో పేటలు వెలుస్తున్న కాలం ఇది.కాని అందుకు భిన్నంగా అప్పుడప్పుడే ఒక నగరంగా రూపుదిద్దుకుంటున్న ఒకరాష్ట్ర రాజధానిలోని ఒక ప్రాంతానికి ఒక సైంటిస్టు పేరు పెట్టుకున్నారు అక్కడి ప్రజలు.

ఎంతోమందికి ఉపాధి చూపించిన పరిశ్రమను స్థాపించి నిర్వహించిన శాస్త్రవేత్త ఆయన.ఇప్పుడు ఆ ప్రాంతం చాలా బిజీ ప్రాంతం. కాని ఒకనాడు అది రాళ్ళురప్పలతో, చెట్లు, పుట్టలతో నిండివుండేది. అటువంటిచోట తన భాషాజాతికోసం ఒక పరిశ్రమను తీసుకువచ్చాడు ఒక ఆంధ్రుడు.

తాను అంతగా సౌకర్యాలు లేని ఆ ప్రదేశంలో పరిశ్రమను స్థాపించి,దేశ ప్రగతికి దోహదపడాలనుకున్నాడు. వేలమందికి ఉద్యోగ ఉపాధి చూపాలనుకున్నాడు. కాని తన పేరు శాశ్వతం కావాలనుకోలేదు. ఆయనలోని ఆ నిస్వార్థ చింతనే అభిమానులచేత ఆయన జీవించి వున్నకాలంలోనే ఆ ప్రాంతానికి ఆయన పేరుపెట్టటం, అది ఒక పేరు పొందిన టౌన్‌షిప్‌గా తయారవటం జరిగింది.

ఆయన పుట్టింది గోదావరి తీరంలో. కోస్తా ప్రాంతంలో సాంప్రదాయబద్ధ కుటుంబంలో పుట్టిన ఆయనకు, నాడు అటువంటి కుటుంబాల వారందరికీ ఆసరాగా దొరికిన నవీన విద్యనే ఎంచుకున్నాడు. డిగ్రీవరకు తాను తన ప్రాంతంలోనే చదువుకున్నప్పటికీ ఎమ్.ఎస్.సి. చెయ్యటానికి బెనారస్ హిందూ యూనివర్శిటీకి వెళ్ళాడు.

అప్పుడు ఆ విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్స్‌లర్ మరో ఆంధ్రుడు, గతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్స్‌లర్‌గా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్.

తన కోస్తా ప్రాంతంనుండి వచ్చిన ఆ కుర్రాడిలోని వైజ్ఞానిక పరిజ్ఞానం రాధాకృష్ణన్‌ని ఆకట్టుకుంది. ఆ విశ్వవిద్యాలయంలోనే పరిశోధక విద్యార్థిగా కూడా చేరాడు. అక్కడ పరిశోధన చేస్తున్న సమయంలోనే రాధాకృష్ణన్ సహాయంతో ప్రతిష్ఠాత్మక టాటా స్కాలర్‌షిప్‌కి ఎంపికయ్యారు.

అప్పటికి ఇంకా దేశానికి స్వాతంత్ర్యం రాలేదు. అయినా దేశంలోని మేధోసంపత్తిగల యువతీ యువకులను గుర్తించి, విదేశాలలో శిక్షణకు పంపేందుకు టాటాలు స్కాలర్‌షిప్‌లు ఇచ్చేవారు.

10.8.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు:
1. కమల(దాస్) సురయా,
2. మైస్టోరీ.
విజేత: మంగెన గంగాధరరావు
ఇరగవరం (పోస్ట్ & మండల్) 534 217
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

విదేశంలో సంపాదించిన విజ్ఞానంతో తిరిగి వచ్చి దేశాభివృద్ధికి వారు సహాయపడతారన్నది టాటాల ఆలోచన. అలా వారు ఎందరినో ప్రోత్సహించి వుండవచ్చు. కాని వారిలో ఎంతమంది వారు ఆశించినరీతిలో దేశానికి ఉపయోగపడ్డారో తెలియదు.కాని ఈ ఆంధ్రుడుమాత్రం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసి వెనక్కి వచ్చాడు.

దేశానికి ఈలోగా స్వాతంత్ర్యం వచ్చింది. విదేశాలలో పనిచేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలు, పరిశోధకులను స్వదేశానికి రమ్మని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆహ్వానించాడు. వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తానని వాగ్దానం చేశాడు. అలా దేశానికి తిరిగి వచ్చినవారిలో హోమీబాబా, విక్రమ్ సారాభాయ్‌లతో సూరి భగవంతం అనే ఆంధ్రుడూ వున్నారు.

అటువంటివారితో కలిసి పనిచేసే అవకాశం ఈ యువ ఆంధ్రుడికి దక్కింది. టాటా స్కాలర్‌షిప్‌మీద అమెరికా వెళ్ళి వచ్చిన ఆయన బొంబాయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో హోమీబాబా ఆహ్వానంమీద చేరాడు. అక్కడ కాస్మిక్ కిరణాలమీద పరిశోధన చేశారు.

నాడు తొలి ప్రయోగంలోనే విజయం సాధించిన ఆ యువకుడిని వదులుకోదలచుకోలేదు హోమీబాబా. అక్కడే ప్రమోషన్ ఇచ్చాడు.

స్వతంత్ర భారతదేశం అటామిక్ శక్తిని శాంతికి ఉపయోగించాలన్న ఆలోచనతో బాబా పేరున అటామిక్ రీసెర్చ్ సెంటర్‌ని ఏర్పాటుచేసింది 1953లో. అందులోకి వెళ్ళారు ఈయన.

అక్కడ ఆసియా ఖండంలో తొలి న్యూక్లియర్ రియాక్టర్‌కి రూపకల్పన జరిగింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో,స్వదేశీ సిబ్బందితో న్యూక్లియర్ రియాక్టర్ డిజైనింగ్, మానిటరింగ్‌లో ఈ ఆంధ్రుడిదే ప్రధానపాత్ర. ఈ న్యూక్లియర్ రియాక్టర్ నుండి అణు విద్యుత్‌శక్తి అందించేలా చేయటంలో ఆయనదే ముఖ్యపాత్ర. తొలి విజయం ఇచ్చిన ఉత్సాహంతో మరో రెండు న్యూక్లియర్ రియాక్టర్స్‌ని నిర్మించారు.

తన సారథ్యంలో భవిష్యత్తులో దేశానికి అవసరమైన న్యూక్లియర్ సైంటిస్టులను తయారుచేసి, శిక్షణనిచ్చారు. ఆయన ఇచ్చిన సూచనలు, సమర్పించిన నివేదికల ఆధారంగానే దేశం అణువిద్యుత్ రంగంలో ముందుకు వెళ్ళింది.

ప్రతి సమస్యనుండి ఒక కొత్త ఆలోచన పుడుతుంది. చైనా యుద్ధంలో భారత్ ఓడిపోయింది. ఆ ఓటమితో నేర్చుకున్న పాఠం,భారతదేశం ఎలక్ట్రానిక్స్ రంగంలో వెనకపడివుంది.

ఎలక్ట్రానిక్స్‌ని విరివిగా ఉపయోగించాలి. అందుకోసం ఏం చెయ్యాలనేదానిని నిర్ణయించేందుకు భారత ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

నలుగురు సభ్యులుగల ఆ కమిటీకి అధ్యక్షుడు హోమీబాబా.కాగా అందులో ఇద్దరు ఆంధ్రులే.

విదేశీ పరిజ్ఞానంమీద ఆధారపడక, యువశాస్త్రవేత్తలు, ఇంజనీర్లను ప్రోత్సహించి పాశ్చాత్య దేశాలకు పోటీగా ఎలక్ట్రానిక్ రంగాన్ని అభివృద్ధి చెయ్యాలని ఆ కమిటీ సూచించింది.

దాని ఫలితంగా ఒక పెద్ద ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించే నిర్ణయం భారత ప్రభుత్వం తీసుకుంది. ఆ పరిశ్రమ ఎక్కడ స్థాపించాలన్నప్పుడు ఆ కమిటీలో వున్న ఇద్దరు ఆంధ్రులు కలిసి తెలుగువారి రాజధాని నగరంలో పెడితే బాగుంటుందని చెప్పి ఒప్పించారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాజధానికి ఒక భారీ పరిశ్రమ వచ్చింది. ఆ పరిశ్రమ స్థాపన, నిర్వహణ భారమంతా ఆయనమీదే వేసుకున్నారు.

ఐదు దశాబ్దాలక్రితం ఆయన వేసిన పునాది, ఆ పునాదిమీద నిర్మించిన ఆ ఎలక్ట్రానిక్ పరిశ్రమను దశాబ్దంపైగా నడిపించిన ఘనత ఆయనది. ఆయనను ప్రభుత్వం 'పద్మ' అవార్డులతో సత్కరిస్తే, సైంటిఫిక్ బృందాలు ఆయనకు గౌరవ డాక్టరేట్ డిగ్రీలు, ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు ఇచ్చి గౌరవించాయి.

అలా ఒక ప్రముఖ పరిశ్రమను హైదరాబాద్‌కి అందించిన ఘనత ఆయనది. ఇంతకీ...

1. ఆ ఆంధ్రుడి పేరేమిటి?

2. ఆయన ద్వారా రూపుదిద్దుకున్న సంస్థ పేరు ఏమిటి?

ప్రేమా మా ఇంటికి రావూ



₹ 9,999 బహుమతి కథ

శ్రీ జ్యేష్ఠ

ఖరీదైన పడవలాంటి కారు నెమ్మదిగా వచ్చి భవంతి పోర్టికోలో ఆగింది. చేతులకి తెల్లటి గ్లౌవ్స్ వేసుకున్నవ్యక్తి కారు దగ్గరకి వచ్చి వినయంగా డోర్ తీశాడు. శిరీష కారు దిగింది. అతను నిటారుగా నిలబడి సెల్యూట్ చేశాడు.

అది చూడకుండానే ఆమె గబగబా మెట్లెక్కి భవంతిలోకి అడుగుపెట్టింది. నేరుగా తన రూము లోకి వెళ్ళబోతుండగా పర్సనల్ సెక్రటరీ ఆమె దగ్గరకు వచ్చి ఒక కవరు అందించాడు.

"ఏమిటిది?" అడిగింది శిరీష.

"అమెరికానుంచి వచ్చిందమ్మా" గౌరవంగా జవాబిచ్చాడతను.

"తెరిచి అందులో ఏముందో చూడలేకపోయావా?"

"లేదమ్మా కవరుమీద 'స్ట్రిక్ట్‌లీ పర్సనల్' అని రాసుందమ్మా.. అంతేకాదు ఇన్స్యూర్‌చెయ్యబడిందికూడా"

"సరే చూస్తాను. అక్కడపెట్టి వెళ్ళు" వాలుకుర్చీలో అలసటగానే వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది శిరీష. ఒక అయిదు నిమిషాలతర్వాత కళ్ళుతెరిచి కవరు తీసి తిప్పి చూసింది. 'ఫ్రమ్ సుమన్' అన్న అక్షరాలు చూసి ఆమె కళ్ళు మెరిశాయి. అది తన కొడుకు అమెరికా నుంచి రాసిన ఉత్తరం.

'సుమన్' తను జీవితంలో సాధించిన విజయాలకీ, తన ఆశయాలకీ తనకు లభించిన బహుమతి. కాదు తన ఊపిరికూడా. వాడు ఇప్పుడు తన ప్రాణం. చివరిగా తనుజీవితంలో కోరుకున్నది. అందుకు తను చేసినసాహసానికీ, వాడు సజీవ నిదర్శనం. తను లేక పోతే వాడులేడు. వాడులేకుండా తనూ ఉండదు.

శిరీష మనసు గతంలోకి వెళ్ళిపోయింది.

"ఏమిటే నువ్వు మాట్లాడుతున్నది? నేను విన్నది సరిగ్గానే విన్నానా?" అడిగింది సుభద్రమ్మ.

"నేనన్నది, నువ్వు విన్నది కరక్టేనమ్మా. నేను అసలు పెళ్ళే చేసుకోనని చెబుతున్నాను" బదులిచ్చింది శిరీష. సుభద్రమ్మ గుండెపట్టుకుని కుర్చీలో వెనక్కి వాలింది. ఈ తలతిక్క కూతురి మనస్తత్వం, పట్టుదలా ఆమెకి కొత్తకావు.

తండ్రి కలగజేసుకున్నాడు.

"మరి పెళ్ళిచేసుకోకుండా ఏం చేద్దామనుకుంటున్నావమ్మా?" ఒక్కగానొక్క కూతుర్ని అనునయంగా అడిగాడు శరభయ్య.

"నేను ఉద్యోగం చేస్తాను నాన్నా. కొంత డబ్బు సంపాదించాక అది పెట్టుబడిపెట్టి వ్యాపారం చేద్దామనుకుంటున్నాను.

"మరి నీకు జీవితం, అందులో కష్టసుఖాలు అనుభవించడం అనేవీ అక్కర్లేదుటే?" ఆవేశంగా ఊగిపోతూ అడిగింది సుభద్రమ్మ.

"నువ్వూరుకో సుభద్రా. అనవసరంగా బీపీ పెంచుకోకు. నేను మాట్లాడుతానుగా"

"నాకు బీపీ పెరగడం కాదు, చావే వచ్చేట్టుంది దీని మాటలతో" అంది సుభద్రమ్మ.

"ఛ! ఏం మాటలవి? నేను దానికి తర్వాత మెల్లిగా సర్దిచెప్తాలే" శరభయ్యా ఊరడించాడు భార్యని.

శిరీష అక్కడనుంచి బయటకు వెళ్ళిపోయింది.

'దాని బాగోగులు చూసేదెవరు? చెప్పుకోదగిన ఆస్తిపాస్తులు లేవు. అన్నదమ్ములు లేరు. అయినా ఇదెక్కడి విడ్డూరం? ఏ ఆడపిల్లయినా అసలు పెళ్ళే చేసుకోనంటుందా?' సుభద్రమ్మకి ఆలోచనలతో ఆరోగ్యం దెబ్బతినసాగింది.

"పోనీ దాని ప్రాణస్నేహితురాలు మనోరమతో చెప్పిస్తేనో?" సుభద్రమ్మ శరభయ్యకి సలహా ఇచ్చింది. ఇద్దరూ కాసేపు ఆలోచించారు.

మనోరమా, శిరీష చిన్నప్పటి నుంచి అక్కచెల్లెళ్ళలానే పెరిగారు. శిరీష కన్నా మనోరమ ఒక్క ఆరునెలలే పెద్ద. ఇద్దరిదీ మంచి స్నేహం. ఎన్నోసార్లు మనోరమ సలహా మీద శిరీష తన మొండిపట్టుదల వదిలేసేది.

"సరే చెప్పించి చూడు. అదైనా ఫలిస్తుందేమో?" ఎక్కడో ఏ మూలో కొంత ఆశ ఉంది శరభయ్యకి కూడా. మనోరమకి అప్పటికే పెళ్ళయిపోయింది.

పండంటి బాబుతో తిరిగి మొన్ననే విజయవాడ అత్తారింటికి వెళ్ళిపోయింది. శరభయ్య మనోరమకి ఉత్తరం రాశాడు. ఉత్తరంలో కుశల ప్రశ్నలైనాక, తనకొచ్చిన కష్టం గురించీ, శిరీష మొండిపట్టుదల గురించి క్లుప్తంగా రాశాడు. చివర తన మనసులో మాట బయటపెట్టాడు.

"అమ్మా నువ్వు చిన్నదానివైనా అర్థిస్తున్నాను... కొంచెం వీలుచూసుకుని వచ్చి శిరీషకి నచ్చచెప్పు. నీ మేలు ఈ జన్మలో మరిచిపోలేను. ఈ ముసలి వయసులో మాకు కొంత సాయం చెయ్యమ్మా"

మరో రెండురోజుల్లో మనోరమ శిరీష ఇంటికి బిడ్డతో సహా వచ్చేసింది.

"అదేమిటే? మొన్నేగా విజయవాడ వెళ్ళావ్. అప్పుడే మొగుడు మొఖం మొత్తాడా ఏమిటి?" శిరీష నవ్వుతూ అడిగింది మనోరమని.

"అదేం కాదులే, ఆయన ఏదో క్యాంపుకి వెళ్ళారు. మా అత్తామామలు కూడా ఊరెళ్ళారు. ఒక్కర్తినీ ఉండటం ఎందుకని ఇటు వచ్చేశాను. అయినా నేను నీతో ఓ రెండురోజులు గడపకూడదా ఏమిటి?" మనోరమ ఎదురుప్రశ్న వేసింది.

"అయ్యో నువ్వు నాతో ఉంటానంటే నాకంతకన్నా కావలసిందేమిటి? అలాగే ఉండు" అంది శిరీష.

మూడోరోజు రాత్రి మనోరమ శిరీషను డాబా మీదకు తీసుకుపోయింది.

పుచ్చపువ్వులా వెన్నెల కాస్తుంది. "నేను నీతో మాట్లాడాలి" అంది మనోరమ శిరీషతో.

"అనుకున్నాను. నువ్వు అందుకే వచ్చి ఉంటావని" అంది శిరీష.

"ఛఛ! అదేంకాదులేవే. అయినా నీ విషయాల గురించి నాకు క్యూరియాసిటీ ఉండకూడదా"

"సరే చెప్పు" శిరీష మోకాళ్ళమీద తలానించి అడిగింది.

"అసలు ఈ జన్మలో పెళ్ళే చేసుకోనన్నావుట?" మనోరమ సూటిగా అడిగేసింది.

"అవును చేసుకోను" శిరీష దృఢంగా చెప్పింది.

"అదెలాగే? అందరి ఆడవాళ్ళలా నీకు సంసార సుఖం అక్కర్లేదా?" అంటూ మనోరమ విస్మయంగా అడిగింది.

"సంసారంలో ఉండే సుఖం కావాలంటే పెళ్ళే చేసుకోవాలా?" అంది శిరీష.

మనోరమకి మతిపోయింది. "పెళ్ళిచేసుకోకుండా సంసార సుఖం ఎలా వస్తుందే నీకు?"

"ఎందుకు రాదు? వన్‌నైట్ స్టాండుల్లో అంతకన్నా ఎక్కువ వస్తుంది. థ్రిల్ కూడా ఉంటుంది"

"వన్‌నైట్ స్టాండులా? అవేమిటి?" అమాయకంగా ప్రశ్నించింది మనోరమ.

"పిచ్చిముఖమా నీకేం తెలియదు. వన్‌నైట్ స్టాండింగ్ అంటే నువ్వు నీకిష్టమైన మగాడితో పెళ్ళయినవాడైనా, కానివాడైనాసరే, ఒక రాత్రి కాపురంచెయ్యడం. శృంగారపరంగా గడపడం.

అందులో ఏ సంబంధమూ ఏర్పడకుండా సుఖం కోకొల్లలుగా వస్తుంది" అంది శిరీష.

"అంటే వ్యభిచారం చేస్తావన్నమాట?"

"అలా ఎవరంటారు? ఇది అరేంజ్‌మెంట్ ఫర్ కన్వీనియన్స్. ఇందులో సుఖం తప్ప బాదరబందీలు ఉండవు" అంది శిరీష.

మనోరమకి తల తిరిగిపోయింది. "నీకిలాంటి పిచ్చి ఊహలు ఎందుకొస్తాయే? మాకెవరికీ రావు ఎప్పుడూ?"

"మీరంతా రాతికాలపుమనుషులు. ఓ పట్టాన మారరు. రోజులు మారినకొద్దీ మనమూ మారాలి. ఒక మగాడితో తాళి కట్టించుకుని, జీవితమంతా వాడికి బానిసలా పడివుండటం నాకసలు ఇష్టంలేదు. నాకేకాదు, ప్రస్తుతం కాపురాలు చేస్తున్న స్త్రీలలో డెబ్భయిశాతం మందికి పైగా కూడా ఇష్టంలేదు. అయినా విధికి తలవంచి జీవితాలు సాగిస్తున్నారంతే. నేనలాంటి గత్యంతరం కల్పించుకోను"

మనోరమకి అంతా అయోమయంగా ఉంది.

"మరి ఏమిటి ఆ వన్‌నైట్ స్టాండులేవో అన్నావు. అందులో నీకు గర్భం వస్తేనో?"

"రాదు. ఆ జాగ్రత్తలు ముందే తీసుకుంటాను. ఎవడిద్వారానో పిల్లాడ్నో, పిల్లనో కని వాడిచేత కోర్టు నోటీసులు అందుకునే పరిస్థితి నాకక్కర్లేదు. నేను కేవలం సుఖంకోసమే వాటిని అనుసరించదల్చుకున్నాను" అంది శిరీష.

"మరి ఇంక బిడ్డల్ని కనవా? పిల్లాపాపలతో ముద్దూ మురిపాలు తీర్చుకోవా?"

"ఎందుకు తీర్చుకోను. నాకెప్పుడు కావలసివస్తే అప్పుడు బిడ్డని కంటాను... పెంచుకుంటాను"

మనోరమకి పూర్తిగా మతిపోయింది. కోపం కూడా వచ్చింది. "ఏమిటీ నీ పిచ్చిమాటలు. ఎవరికీ పిల్లల్ని కననంటావ్, మళ్ళీ బిడ్డల్ని కంటానంటావ్? నీకు మతి ఉండే మాట్లాడుతున్నావా?" మనోరమ మండిపడింది శిరీష మీద.

"పిచ్చిముఖమా, ఇప్పుడు బిడ్డని కనడానికి మగాడు అవసరంలేదు. ఇంకో సంగతి ఈ మధ్య పేపర్లో ఒక వార్త వచ్చింది చదివావా?" "ఏమిటది?"

"పిల్లల్ని కనే హక్కు ఆడదానికి పుట్టుకతో వచ్చిన హక్కు. ఆ హక్కుని స్త్రీ ఎప్పుడైనా స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు. గర్భం దాల్చవచ్చు. పిల్లల్ని కనవచ్చు. ఆ పిల్లలకి తండ్రెవరు? అని అడిగే హక్కు ఎవరికీ లేదు. ఇప్పుడు అప్లికేషన్స్‌లో తండ్రి పేరు కూడా రాయక్కర్లేదు. నువ్వు చదవలేదా?"

పిచ్చిపట్టినదానిలా మనోరమ శిరీష వైపు కాసేపు చూసి నిట్టూర్చి నిలబడింది. "తల్లీ నీకో దండం. నువ్వు మాట్లాడినది నాకేదీ అర్థంకావడం లేదు. నన్ను ఇంక వదిలెయ్యి" మనోరమ బిడ్డని తీసుకుని ఆ మర్నాడే ఊరికి వెళ్ళిపోయింది.

'మిస్ శిరీష.. పి.హెచ్.డి. ఫ్రమ్ హార్వర్డు యూనివర్సిటీ ఆఫ్ ఎకనామిక్స్' డిగ్రీవైపు గర్వంగా చూసుకుంది శిరీష. అతి ఉన్నతమైన డిగ్రీతో ఎనిమిదేళ్ళ



తర్వాత తిరిగి ఇండియాలో అడుగుపెట్టింది తను.

ఎన్ని తంటాలుపడిందో ఈ క్వాలిఫికేషన్ పొంద డానికి. ఈ ఎనిమిదేళ్ళలో మధ్యలో ఒక్కసారిమాత్రం ఇండియాకి వచ్చింది. అదీ తన తండ్రి పోయినప్పుడు. తల్లిని తనతో అమెరికా రమ్మంటే ససేమిరా రానంది. ఇండియాలోనే ఉంటానంది.

ఆమెకి కూతురంటే ఒకరకమైన భయం పట్టు కుంది. పరిస్థితులకి విరుద్ధంగా ప్రవర్తించే కూతురు ఎలాంటి మనస్తాపాలు కలిగిస్తుందో అని ఆమె భయం. చేసేదేంలేక తల్లిని మేనమామ ఇంట్లో వదిలిపెట్టి తిరిగి వెనక్కి వెళ్ళిపోయింది.

ఇన్నేళ్ళ తరువాత మళ్ళీ ఇండియాలో అడుగుపెడు తోంది. శిరీష మనసులో కొన్ని వేల ఆలోచనలు... లోన్ తీసుకుని బిజినెస్ స్టార్టు చెయ్యాలి. ఏ బిజినెస్? ఎంత లోను తీసుకోవాలి? ఎక్కడ బిజినెస్ మొదలు పెట్టాలి? ఎలాంటి పార్ట్‌నర్స్‌ని ఎన్నుకోవాలి? మధ్యలో వేరే ఆలోచనలు, అమ్మ తనతో ఉంటుందా?

అసలు తన దగ్గరకి వస్తుందా? ఎలాగైతేనేం శిరీష ఇండియాలోనే బిజినెస్ మొదలుపెట్టడం నాలుగు ఏళ్ళు తిరక్కుండానే బిజినెస్‌లో సక్సెస్ సాధించడం పెద్ద బిజినెస్ మేగ్నెట్ అయిపోవడం అన్నీ వరసగా జరిగిపోయాయి. ఇప్పుడు శిరీష ఉండేది ఇల్లుకాదు... భవంతి. ఆరు కార్లూ, అడుగు తీసి అడుగువేస్తే సేవలందించే నౌకర్లూ.

శిరీషకి ఇప్పుడు ముప్పయి మూడు ఏళ్ళు. ఏమి

> తలచుకుంటే ఒక్క నిమిషంలో 'ముఖ్యమంత్రిని' కాగలను కాని ఆ ఉద్దేశ్యం, ఆసక్తి లేదు. ఆ పదవిలో కూర్చుంటే ఇలా స్వేచ్ఛగా వుండలేను.
>
> -హేమమాలిని, బి.జె.పి. ఎమ్.పి.



సాధించినా, ఎంత సిరిసంపదలున్నా ఏదో చెప్పలేని వెలితి జీవితంలో శిరీషకి. ఆ వెలితేమిటో ముందర తెలియలేదు. ఐతే ఒక్కటి మాత్రం ఆమెకి అవగత మైంది. తన జీవితమంతా ఇంతవరకూ తను మాన సిక సంఘర్షణలకి లోనౌతూనే ఉంది. అది ఇప్పుడు కూడా తప్పడంలేదు. జీవితంలో తను అలిసిపోతు న్నట్టు అనిపించసాగింది. శిరీషకి క్రమేపీ తన మాన సిక అసంతృప్తికి కారణం ఆమెకి అర్థమైంది.

'తను అందరి ఆడవాళ్ళలా లేదు. వారి జీవితంలో బిడ్డలు ఉన్నారు. తన జీవితంలో లేరు. పోనీ ఎవరి నైనా తెచ్చి పెంచుకుంటేనో?' ఆలోచన వచ్చింది శిరీ షకి. అందుకు ఆమె విప్లవ మనస్తత్వం అంగీకరించ లేదు. పెళ్ళిచేసుకుని బిడ్డల్ని కంటే? కాని ఈ వయ సులో పుడతారని నమ్మకంలేదు.

అయినా పెళ్ళిచేసుకుని ఇంకొకరి అధీనంలో ఉండటం ఆమెకి అస్సలు ఇష్టంలేదు. 'తానే బిడ్డని ఎందుకు కనకూడదు? తను తన స్నేహితురాలు మనోరమకి చెప్పింది కూడా అదేకదా. తనకి శారీరక సుఖం ఇంక అవసరంలేదు. అది ఎప్పుడో పుష్క లంగా అనుభవించింది. ఈ బిజినెస్ ఆలోచనలవల్ల అందులో ఆసక్తి కూడా కలగడంలేదు.

అయితే మనసులో ఈ వెలితిని తొలగించాలి. తనూ తల్లిననిపించుకోవాలి. ఈ సంఘం హర్షిం చినా, హర్షించకపోయినా తానూ ఓ బిడ్డని కనాలి. ఆ బిడ్డని పెంచి మాతృత్వంలోని అనుభూతిని పొందాలి. బిడ్డని తాను ఇక్కడే కనక్కర్లేదు.

ఏ దేశంలోనైనా ఎంతకాలమైనా గడపడానికి తన బిజినెస్ విస్తరించడంవల్ల ఆస్కారం ఏర్పడింది తనకి. చివరికి బిడ్డని కని, పెంచాలనే నిర్ణయానికి వచ్చింది శిరీష. కంప్యూటర్ తెరిచి అందులో ఆర్టిఫిషియల్ ఇన్‌సెమ్‌నేషన్ సెంటర్సు, స్పెర్మ్ బ్యాంకులు ఎక్కడు న్నాయో వెతకసాగింది. అందులో ఉన్న రూల్స్ అన్నీ వివరంగా తెలుసుకోవడం మొదలుపెట్టింది.

ఆరుపెట్టెలనిండా సామాన్లుసర్ది నౌకర్లుకార్లలో పెట్టేశారు. మేడమ్ ఎంతకాలం బయటకు వెళ్ళాలో దాన్నిబట్టి సామాన్లు సర్దిపెట్టెయ్యడం వాళ్ళకి పరి పాటే. ఏవో కొన్ని స్పెషల్ దుస్తులు మాత్రం రెండు పెట్టెల్లో శిరీషే సర్దుకుంటుంది.

ఆఫీసు సెక్రటరీలు వాళ్ళూ బిజినెస్‌కి సంబంధిం చిన కాగితాలు వేరే సూట్‌కేసుల్లో సర్దేశారు.

"మేడమ్ ఎక్కడికి వెళుతుంది?" ఒక నౌకరు ఇంకో నౌకరు చెవిలో గుసగుసలాడాడు. "ఏమో మళ్ళీ ఏడాదివరకూ రాదట" రెండో నౌకరు భయంగా స్వరం తగ్గించి జవాబిచ్చాడు. కార్లన్నీ వరసగా ఎయిర్ పోర్టువైపు తాచుపాముల్లా జారిపోయాయి.

పదకొండు నెలల తర్వాత శిరీష తిరిగివచ్చింది. ఎయిర్‌పోర్ట్‌నుంచి రెండే రెండు కార్లు వచ్చాయి. మొదటి కార్లోనించి, శిరీషను ఎయిర్ పోర్టులో రిసీవ్ చేసుకున్న ఆఫీసు సెక్రటరీ, వెనక సీట్లోనుంచి శిరీష ఇద్దరే దిగారు.

రెండో కార్లోంచి ఇద్దరు ఆయాలు, ఒక నర్సూ, మడిచి ఉన్న తెల్లటి ఖరీదైన రగ్గులో ఒక పసిపాపని జాగ్రత్తగా పట్టుకుని దిగారు. కారు దిగిన శిరీష గబ గబా మెట్లెక్కి లోపలికి వెళ్ళిపోయింది. పాపని తీసు కుని నర్సులు హడావుడిగా ఆమె వెనకాల పరిగె ట్టారు. "అమ్మగారు ఎవరో బిడ్డని దత్తత తీసుకున్నారట. ఇంక ఆ బాబు ఇక్కడే పెరుగుతాట్ట" ఈవార్త అతి నెమ్మదిగా బంగళా అంతా వ్యాపించింది.

అసలు ఆ బిడ్డ శిరీషకి పుట్టిన బిడ్డేనని చాలా మందికి అనుమానం కలిగింది. అయితే ఆ విషయం కదిపే ధైర్యం ఎవరికీ లేదు.

గతంలోంచి వాస్తవంలోకి వచ్చిన శిరీష ఉత్తరం తెరిచి చదవడం సాగించింది.

అమ్మా, నేను బాగానే ఉన్నాను. చాలాకాలం ఆలో చించిన తర్వాత ఈ ఉత్తరం నీకు రాస్తున్నాను.

నువ్వు చాలా గొప్పదానివమ్మా. నీ జీవితం నీలా స్వేచ్ఛను కోరుకునే ఎందరో స్త్రీలకి ఆదర్శం అవు తుంది. అసలు నువ్వు నీ జీవితంలో సాధించిన విజ



స్వంత యత్నాలు

ప్రతిభ వుండాలేకాని, ఎటువంటి సినీ నేప థ్యం లేకపోయినా రాణిస్తారనడానికి కృతీసనన్ ఓ ఉదాహరణ. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఈ ఢిల్లీపిల్ల కృతి తనదైన శక్తితో బాలీ వుడ్ నిచ్చెనలు ఎక్కే ప్రయత్నాలు చేస్తున్నది.

"ప్రతి ఒక్కరికీ ఎవరి స్వంత ప్రయాణం వారికి ఉంటుంది. ఇక్కడ పుట్టి, పెరిగిన వారి స్థితి గతులు నాకు తెలియవు. పరిశ్రమలో గుర్తింపు పొందిన కుటుంబంనుంచి వచ్చినందుకు బహుశా వారికి మరోరకం ఒత్తిడి ఉంటుందేమో?

నా వరకు నాకు ఏది మంచి, ఏది కాదు అని చెప్పేవారే పరిశ్రమలో లేరు. ఎన్నో ఆడిషన్లు చేసి, ఫలితాలకోసం ఎదురుచూశాను. సినీ నేపథ్యం లేనివారు నిలదొక్కుకోవాలంటే కొంత సమయం పడుతుంది కదా" అని చెప్పింది.

యాలని చూస్తే నాకు ఆశ్చర్యం కలుగుతుంది. ఒక స్త్రీ,ఎక్కడా ఏ ఆధారమూలేని స్త్రీ, సమాజంలో ఇన్ని సాధించి, ఇంత ఎత్తుకి ఎదగగలగడం, నాకేకాదు, చాలామందికి విభ్రాంతి కలుగజేస్తుంది.

అందుకేగా సొసైటీలో నీకంత పేరు ప్రఖ్యాతులూ, అవార్డులూ, సన్మానాలూ. నిన్నుచూసి ఏ కొడుకైనా గర్వపడాల్సిన విషయంకదమ్మా.అప్పటిదాకా చదివిన శిరీష మనసు తేలికైంది. అలసట ఎగిరిపోయింది.

కుర్చీలో కళ్ళుమూసుకుని తన్మయత్వంగా వెనక్కి వాలింది. ఈ మాటలు అందరి ద్వారా విన్నదానికన్నా కొడుకు ద్వారా తెలుసుకోవడం ఆనందంగా ఉంది. మళ్ళీ ఉత్తరం చదవడం సాగించింది.

'కాని నేను నిన్ను చూసి గర్వపడటం లేదమ్మా' ఉలిక్కిపడింది శిరీష. "ఎందుకో నీకు తెలియాలంటే ఈ ఉత్తరం పూర్తిగా చదువమ్మా. ఈ ఉత్తరంలో స్వచ్ఛమైన నా మనసులోని భావాల్ని నీ ముందర పరుస్తున్నాను. నా జీవితంలో కొన్ని ప్రశ్నలు మిగిలి పోయాయి.వాటికిసమాధానం చెప్పగలవా అమ్మా?

అమ్మా నువ్వు ఎప్పుడైనా సాయంత్రం వేళల్లో మన తోటలో వున్న పక్షిగూళ్ళను చూశావా అమ్మా?బహుశా నీకంత వ్యవధి లేకపోవచ్చు. కాని నేను చాలాసార్లు చూశానమ్మా.నాకెంతో అపురూపమైన దృశ్యంఅది.


ఒక అందమైన గూడు, అందులో ఒక మగపక్షి, ఆడపక్షి, ఎక్కడినుంచో ఆహారం తీసుకువచ్చి వాటి పిల్లలనోళ్ళల్లో పెట్టడం, అవి అరుస్తూ సందడి చేస్తూ ఆ తిండిని ఆత్రంగా తినడం, ఎంత అపూర్వ మైన దృశ్యం అది? ఆ పక్షుల్ని చూశాక నా పసివయ సులో ఎన్నో ఊహలు కలిగేవమ్మా.

ఒక చిన్న అందమైన ఇల్లు, అందులో నువ్వూ నేనూ, నాన్నా, మీ ఇద్దరి ఒళ్ళోనూ నేను ఆడుకుంటూ నువ్వు నాకు నోట్లో పెట్టే ముద్దలు తినడం, ఇలాంటి దృశ్యాన్ని నువ్వెప్పుడైనా ఊహించావా అమ్మా? నేనేం పాపంచేశానని నాకలాంటి జీవితం లభించలేదు? దీనికి సమాధానం నువ్వే చెప్పాలి.

నాకు తొమ్మిదేళ్ళ వయసులో నీకు గుర్తు ఉందా అమ్మా? స్కూల్లో నా తోటిపిల్లలతో తగవుపడ్డాను. వాళ్ళు నలుగురు చేరి నన్ను కొట్టారు. నన్నుకిందకి తోసేశారు.చేతులమీద దెబ్బలు,మోకాళ్ళ మీద దెబ్బలు, నా చొక్కా చిరిగిపోయింది.

వాటన్నిటికీ నేనేం బాధపడలేదు ఎక్కువ. కాని అందులో ఒకడు మాత్రం 'అబ్బలేనినా...' అని నన్ను తిట్టాడు. ఆ మాటలు నా మనసుకి పెద్దగాయాన్నే చేశాయి. ఇంటికొచ్చిన నన్ను ఆయాలు సేద తీర్చారు. దెబ్బలకి మందు రాశారు.

నీకు అర్జంటుగా ఫోను చేశారు. కాని రాత్రి పన్నెండువరకూ నువ్వు ఇంటికి రాలేదు. ఏడ్చి ఏడ్చి పడుకున్నాను. ఆ తర్వాత ఆ సంఘటన గురించి విచారణ జరిపించి, నీ పరపతిని ఉపయోగించి ఆ కుర్రాళ్ళకి శిక్షపడేలా చేశావు. అయితే ఆ సమయంలో నీకు నా శరీరం మీద గాయాలే



కనిపించాయి గాని, నా మనసుకి అయిన గాయం ఎప్పుడైనా గుర్తించావా అమ్మా? ఆ మనసు గాయా నికి శిక్ష ఎవరికి వేస్తావమ్మా?

స్కూల్లో నేనింక చదవనని మొరాయిస్తే నన్ను తీసుకెళ్ళి మదనపల్లిలో ఇంపీరియల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్పించావు. అక్కడా నేను దూషణ, భూషణ తిరస్కా రాలు అన్నీ నిశ్శబ్దంగా భరించాల్సివచ్చింది. అయితే అవి నా ప్రత్యక్షంగా జరిగేవి కావు.

పరోక్షంగా నాకు వినబడేవి, కనబడేవి.నేను ఎవ్వరి తోనూ ఎక్కువ మాట్లాడేవాడిని కాను. నాకు గర్వం అనుకునేవారు. ఒకరోజు స్టూడెంటు గుంపుని దాటి నేను వెళ్ళిపోతుండగా నాకు వినబడ్డ మాటలేమిటో తెలుసా అమ్మా?

'వీడేదో పెద్ద ధనవంతుడినని విర్ర వీగుతున్నాడు. అసలు వాడి తండ్రెవరో వీడికి తెలియదు'ని ఒకడంటే, పోనీ వాళ్ళఅమ్మకైనా తెలుసా? అని మరొకడన్నాడు. అందరూ గొల్లున నవ్వారు.

అప్పుడే నా మనసుకి పెద్దగాయమే అయిందమ్మా. నేనెందుకు ఏ పాపం చెయ్యకుండా ఇలాంటి మాటలు వినాల్సి వస్తుంది? అసలు వీళ్ళఅందరికీ ఇలాంటి సమాచారం ఎలా తెలుస్తుంది? చివరికి నా అదృష్టవ శాత్తూ, ఫారిన్ సీటు రావడం, ఇక్కడే చదువుకుని ఏదో చిన్న ఉద్యోగంలో స్థిరపడటం జరిగింది. ఇక్కడ నాగురించి ఎవ్వరూ పట్టించుకోక పోవడంవల్ల ప్రశాంతంగా ఉంది ఇప్పుడు నా మనసు.



లౌకికవాదం,
స్వేచ్ఛావాదం లేకుండా
ప్రజాస్వామ్యం లేదు.
-పినరాయి విజయన్,
కేరళ సి.ఎమ్.

సాధ్యమయినంతవరకు గతాన్ని మనసులోంచి బయటకు నెట్టేస్తున్నానమ్మా.

అమ్మా! స్త్రీకి స్వేచ్ఛ అవసరమే, కాదనను. కాని ప్రకృతినియమాలకే విరుద్ధంగా ప్రవర్తించే స్వేచ్ఛ ఏ స్త్రీకీ, ఎప్పటికీ ఉండకూడదమ్మా.

ఆ స్వేచ్ఛ వల్ల కలిగే అనర్థాలు వారిమీద ప్రభావం చూపకపోయినా, వారిమీద ఆధారపడిన వాళ్ళ జీవితాలని ఎంత నరకయాతన పెడతాయో నీకు తెలియాలనే ఈ విషయాల్ని నీకు రాస్తున్నానమ్మా. అయినా జీవితంతో వ్యాపారం తగదమ్మా.

ఇప్పుడు నా జీవితంలో నాకో తోడు దొరికింది. ఆమెపేరు క్యాథరిన్. చాలా పేద అమ్మాయి. క్యాథరిన్ కేవలం నా ప్రేమని పంచుకోవడానికే నా జీవితంలోకి రావడంలేదమ్మా. నా మనసిక సంఘ ర్షణల్లో సాంత్వన కలగజెయ్యడానికి వస్తుంది.

అందువల్ల పొరపాటునైనా క్యాథరిన్‌ని నానుంచి దూరంచెయ్యాలనే ప్రయత్నం చెయ్యకు. ఒకవేళ నువ్వు అలా ఆలోచించినా, అందుకు ప్రయత్నించినా మొట్టమొదట ఈ లోకంనుంచి తప్పుకునే వ్యక్తిని నేనే అవుతానమ్మా. మేమిద్దరం ప్రస్తుతం నేను చిన్న ప్పుడు కన్న కలల్లాంటి గూడు ఒకటి కట్టుకుని ఆనందంగా జీవించ దల్చుకున్నాం.

నా పాత జీవితపు ఛాయలేమీ నామీద పడకుండా ఉండాలని కోరుకుంటున్నానమ్మా, మరొక కొత్త జీవితం ప్రారంభిస్తున్నాం.

నీకు నాదొక విన్నపం. బహుశా నేను నీ దగ్గరనించి కోరే ఆఖరికోరిక అనుకో. అదేమిటో వింటావా అమ్మా!

దయచేసి మా ఉనికిని తెలుసుకోవడానికి ప్రయత్నించకు. మా జీవితంలో ఎప్పుడూ అడుగుపెట్టకు. మమ్మల్ని స్వేచ్ఛగా ఇలా బతకనియ్యి. 'దయ చేసి మా ఇంటికి ఎప్పుడూ రావద్దమ్మా' సుమన్.

హెల్త్ బిట్స్



భోజనం చివర స్వీట్

భోజనం చేసిన తర్వాత తీపి పదార్థం తినమంటారు మన ఇంట్లో వుండే పెద్దలు. ఇంటిలో స్వీట్ లేకుంటే ఓ చిన్నబెల్లంముక్క నోట్లో వేసుకునే పద్ధతి వుంది కొందరి ఇళ్ళలో. దీనికి కారణం అంతవరకు తిన్నటువంటి ఆహార పదార్థాలలో కారం, మసాలా దినుసులు వుంటాయి. వాటి ప్రభావాన శరీరంలోని జీర్ణరసాలు చురుకుగా ఉత్పత్తి అవుతాయి.

వాటి ప్రభావం అవసరంమించి కూడా వుండవచ్చు. అటువంటి జీర్ణరసాల ప్రభావాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు భోజనం చివరిలో తీపి పదార్థం తినమంటారు. అది కడుపులోని గడబిడను తగ్గించి ప్రశాంతతను ఇస్తుంది. ◆

బాస్ కోపం

కొంతమంది బాస్‌లు తన కింది సిబ్బందిమీద చీటికిమాటికి చిరాకుపడుతుంటారు.

ఆ కోపాన్ని భరించే సిబ్బందికి ఆ క్షణంలో అది బాధ కలిగించినా దీర్ఘకాలంలో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ఇది ఎంతో సహకరిస్తుంది.

ఎవరైతే అవతలివారి కోపానికి గురవుతారో వారిలో టెస్టోస్టిరోన్ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఆ కోప ముఖం వారి మనసులో పాతుకుపోతుంది.

అలా ఎవరిలో అయితే ఆ హార్మోన్ స్థాయి పెరిగిందో వారిలో పనితీరు మెరుగైంది.

బాస్ తిట్టును పౌరుషంగా తీసుకుని మరోసారి అలా తిట్లు తినకూడదు, మన స్థాయిని మెరుగుపరుచుకోవాలి అని భావించినవారిలో సమర్థత పెరిగి చివరిగా బాస్ మెప్పు పొందగలుగుతారు.

అలా కాక ఆ తిట్లను అవమానంగా భావించుకుని కుచించుకుపోయినవారిలో పనితీరు మరీ తగ్గిపోతుంది.మరిన్ని తప్పులు చేస్తారు.విషయాలు నేర్చుకోవటానికి, నైపుణ్య పెంపుదలకు, మెరుగైన ప్రదర్శనకు బాస్ కోపం సహాయపడుతుంది. ◆

చెమట ఆపే మందు

చంకలో చెమట అధికంగా పోసి దుర్గంధం వెలువడటం కొందరి ఇబ్బంది. నలుగురిలోకి వెళ్ళినప్పుడు చిరాకుపెట్టేఆ ఇబ్బందిని పరిష్కరించేందుకు కనుక్కున్న 'క్యుబ్రెక్సా' అనే ఔషధంతో కూడిన గుడ్డకు ఇటీవలే అమెరికాలోని ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి మంజూరు చేసింది.

ఈ గుడ్డ తీసుకుని చెమటపోస్తున్న భాగంమీద రుద్దుకుంటే ఆ ప్రదేశంలో చెమట తగ్గుతుంది. ఆ గుడ్డకున్న రసాయనం స్వేద గ్రంథుల పని మందగించేలా చేస్తుంది. దీనిని తొమ్మిదేళ్ళు దాటినవారెవరైనా ఉపయోగించవచ్చంటున్నది తయారీ సంస్థ.



Courtesy : THE WEEK

చెమట తగ్గిందని ప్రయోగాత్మకంగా ఉపయోగించినవారంతా అంటున్నారు. ఐతే సహజంగా పనిచేసే స్వేదగ్రంథుల పనితీరును రోజువారీ అడ్డుకునే రసాయన ప్రభావం దీర్ఘకాలంలో ఎలా వుంటుంది అనే దానికి ఆ సంస్థ నుండి సమాధానం లేదు. ◆

తల్లినిబట్టే

పిల్లలు భారీకాయులుగా తయారవటానికి కారణం తల్లుల అలవాట్లేనని తేలింది. ఆరోగ్యకర అలవాట్లు తల్లికి వుంటే పిల్లల రూపం అదుపు తప్పదు. దాదాపు 25 వేలమంది పిల్లలను, వారి తల్లులు దాదాపు 17 వేలమందిని పరిశీలించారు.

అధ్యయన సమయంలో 1200 మంది పైచిలుకు వుంటే 5.3 శాతంమంది పిల్లలు భారీకాయులయ్యారు. వారి తల్లుల జీవనవిధానం పరిశీలించగా లోపం తల్లులలో వుందని తేలింది.

పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను, శుభ్రమైన వాతావరణంలో, శుచిగా వండిపెడుతున్న తల్లుల పిల్లల శరీర రూపాలలో ఎటువంటి మార్పు



కనిపించలేదు. వేళకు ఆహారం తినటం, కొద్దో గొప్పో వ్యాయామం చెయ్యటం చేసే తల్లుల పిల్లలు భారీకాయులు కాలేదు. తాము మంచి అలవాట్లు పాటిస్తూ పిల్లలకు చక్కని అలవాట్లు నేర్పినప్పుడు 82మంది శాతం పిల్లలు వయసుకు తగిన రూపంతో ఎదిగారు.

తమ శరీర బరువు వయసుకు తగినట్లుగా చూసుకున్న తల్లుల పిల్లలు భారీకాయులుగా మారటం యాభై ఆరు శాతం తక్కువగా వుంది. ◆

మందులతో డిప్రెషన్

ఎడాపెడా తమంత తాముగా మందులు వేసుకునే వారు, ఎడాపెడా మందులు రాసే డాక్టర్లు కూడా తమ పద్ధతిని మార్చుకోవాలి. సాధారణ అనారోగ్యాల కోసం వేసుకుంటున్న చాలా రకాల మందులు డిప్రెషన్‌ని తెస్తున్నాయి.

పాతికవేలమంది రోగులను పరిశీలించగా వారిలో మూడోవంతుమందికి వారువేసుకుంటున్న మందుల సైడ్ ఎఫెక్ట్ డిప్రెషన్‌గా తేలింది.

ఆ మందులలో 24 శాతం మందులు రోగులను ఆత్మహత్య ఆలోచనలు చేసేలా చేస్తున్నది. ఒకటి కాకపోతే మరొకటి తగ్గిస్తుందని వైద్యులు ఒకేదానికి నాలుగైదు మందులు రాస్తున్నారు.

ఆ మందులు పెరిగినకొద్దీ డిప్రెషన్ పెరుగుతోంది. యాంటాసిడ్స్, పెయిన్ కిల్లర్స్, బి.పి. మాత్రలు, కుటుంబ నియంత్రణ మాత్రలు వంటివన్నీ డిప్రెషన్‌కి గురిచేస్తున్నాయి.

పైన చెప్పిన మందులు వాడే వారిలో 15 శాతం మంది తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళుతున్నారు. మందులు అనారోగ్యం తగ్గించి, జీవించేలా చెయ్యాల్సిందిపోయి స్వయంగా ప్రాణం తీసుకునేవైపు నెట్టటం ఒక రకమైన విచిత్రం. ఆచితూచి మందులు ఇవ్వాలి, మందులు వేసుకోవాలి అనేది సూచన. ◆

మీకు తెలుసా!

పొగ తాగే అలవాటును వదిలేస్తే, ఆ అలవాటు మానుకున్న ఐదు సంవత్సరాలకల్లా ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 40 శాతం పడిపోతుంది. మధ్యవయసులో సిగరెట్ మానేసినవారు మంచి ఆరోగ్యవంతులవుతారు. చివరివరకు సిగరెట్ కొనసాగిస్తే క్యాన్సర్ ప్రమాదం పెంచుకున్నట్టు.



Happiness is such great nourishment that it transforms a person from weak into powerful

ఫర్ U

బ్రేక్‌ఫాస్ట్ మానొద్దు

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎందుకు లావయిపోతున్నామని సమీక్షించుకుంటే ఉదయంవేళ ఉపాహారాన్ని మానేయడం కారణం కాగలదు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ మానివేయడంవల్ల తప్పకుండా లావయిపోతారని అమెరికన్ శాస్త్రజ్ఞులు వెలువరించిన తమ తాజా అధ్యయనాల్లో గుర్తించారు.

క్రమంతప్పకుండా బ్రేక్‌ఫాస్ట్‌చేసే వారితో పోల్చితే, తరచూ మానేసేవారు లేదా అస్సలు చేయనివారు బరువు పెరుగుతున్నట్లు గుర్తించారు.

అంతేకాదు, ఉదయం ఆహారాన్ని తీసుకోనివారికంటే తీసుకునేవారి ఆరోగ్యంకూడా చాలా మెరుగ్గా వుంటుందని,రోజంతా తగిన శక్తిసామర్థ్యాలతో వుండాలంటే బ్రేక్‌ఫాస్ట్ తిని తీరాలని వారు పేర్కొన్నారు. ◆

బీటాకెరొటిన్ అవసరం

కొవ్వును కరిగించే శక్తి కలిగిన ఒక రకమైన కెరొటినాయిడ్.

విటమిన్ 'ఎ'గా పేర్కొనే ఫైటో న్యూట్రియంట్లు వాటిలో ఉంటాయి.

ఈ పోషకాలు శరీరంలోకి వచ్చాక విటమిన్ 'ఎ'గా మారతాయి.

సాధారణంగా పసుపు, ఆరెంజ్ రంగుల పండ్లు, కూరగాయల్లో బీటా కెరొటిన్ ఉంటుంది.

కొన్ని ఎరుపు,పచ్చరంగుల పండ్లు, కూరగాయల్లో వుంటుంది. కణాలు దెబ్బతినకుండా బీటాకెరొటిన్ పరిరక్షిస్తుంటుంది. రోజుకు పదిహేను నుంచి నూట ఎనభై మిల్లీగ్రాముల బీటాకెరొటిన్ అవసరం అవుతుందని నిపుణులు సిఫార్సు చేస్తుంటారు.

క్యారెట్‌లో ఎక్కువగా లభిస్తుందని భావిస్తారు కాని, చిలకడదుంపల్లో కూడా పుష్కలంగా లభిస్తుంది. ఆకుపచ్చమొలకల్లోనూ వుంటుంది. ◆

మసక వెలుతురు వల్ల...

కళ్ళు జిగేల్‌మనే వెలుగెలా మంచిది కాదో, మసకవెలుతురూ అంతకంటే మంచిది కాదంటున్నారు నిపుణులు. రోజులో ఎక్కువ భాగం మసక వెలుతురులో పనిచేసేటువంటి ఉద్యోగులు, ఇతర ప్రొఫెషనల్స్‌కు మెదడు నిర్మాణం దెబ్బతింటుందని, వారి జ్ఞాపకశక్తి, గ్రహణ శక్తి ప్రభావితం అవుతాయని పరిశోధనల్లో గుర్తించారు.

నాలుగు వారాలపాటు సరైన,చాలినంత వెలుతురులో పనిచేసినవారిపై అధ్యయనాలు నిర్వహించగా, వారి మెదడు శక్తి మరింతగా పెరిగినట్లు గుర్తించారు. న్యూరాన్ల నడుమ ఆరోగ్యవంతమైన స్థితిని నిలబెట్టగల న్యూరోట్రాఫిక్ ఫ్యాక్టర్లు సైతం మసక వెలుతురులో పనిచేయడంవల్ల దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ◆

డయాబెటిస్ నియంత్రణ

టైప్ 2 డయాబెటిస్‌ను అడ్డుకోగల శక్తి వాల్ నట్స్‌కు ఉందని అధ్యయనాల్లో గుర్తించారు.రోజుకు 3 టీస్పూన్లు వాల్ నట్స్ తింటుంటే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

మెదడు, గుండె సంబంధిత రుగ్మతలు, క్యాన్సర్ వంటి వ్యాధులు రావని పలు పరిశోధనల్లో రుజువైంది. ఇప్పుడు తాజాగా మధుమేహాన్ని అడ్డుకోవడానికీ ఉపకరిస్తుందని గుర్తించారు. ◆

జీర్ణశక్తి

వర్షాకాలంలో వచ్చే రుగ్మతల జాబితా ఎక్కువగానే వుంటుంది. వీటి బారినపడకుండా వుండాలంటే శరీరంలో తగిన నిరోధకశక్తి వుండాలి. జీర్ణశక్తి కూడా సక్రమంగా వుండాలి.

కాబట్టి ఈ సీజన్‌లో ఆహారంపట్ల అత్యంత జాగ్రత్తలు అవసరం అవుతాయి. నిల్వవున్న పదార్థాలు అస్సలు తినకూడదు. ముఖ్యంగా నీటి విషయంలో జాగ్రత్త వహించాలి.

మిరియాలు, శొంఠి, లవంగాలు వంటివి ఎక్కువగా తీసుకుంటుండాలి. పాలలో, టీలో కలుపుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్ల బారినపడరు. జీర్ణశక్తి బావుంటుంది. ఓ కప్పు వేడి పాలలో అరటీస్పూన్‌పసుపు కలుపుకుని తాగుతుంటే ఎలర్జీలు తగ్గుతాయి.

రొమాంటిక్ కథలంటేనే ఇష్టం

మూడుపదులు దాటేసిన నేహా శర్మ చిత్రపరిశ్రమలోకి 'చిరుత'తో ప్రవేశించింది. ఇది పదకొండేళ్ళనాటి కథ. తర్వాత 2010లో హిందీలో 'క్రూక్'తో అరంగేట్రంచేసింది కాని పెద్దగా వర్కవుట్ కాలేదు.

అయినా కెరీర్‌ను స్థిరంగా కొనసాగిస్తూ సాగుతున్నది.

ఇటీవల హాట్‌హాట్‌పోజులతో ఓ మేగజైన్ కవర్‌గాళ్‌గా కనువిందు చేసింది. ఆమెతో ఇంటర్వ్యూ విశేషాలు :

బాలీవుడ్‌లో తొలి అడుగు విఫలం అయినందుకు ఫీలయ్యారా?

సహజంగానే ఫీలవుతాం కదా.నిజాయితీగా చెప్పుకోవాలంటే నా తొలి దక్షిణాది చిత్రం హిట్టయింది. కాబట్టి నా మొదటి బాలీవుడ్ సినిమా ఫెయిలవుతుందని నేను అనుకోలేదు. ఒకసారి ఉన్నతి చూశాక, ఇలా జరుగుతుందనుకోలేదు. నిరుత్సాహపడ్డాను. నన్ను ఆ వైఫల్యం ప్రభావితం చేసిన మాట నిజం.

పరిశ్రమకు,కొత్తవాళ్ళకు సక్సెస్ కష్టమన్న అభిప్రాయం మీకుందా?

కష్టం అని అనను కాని, ప్రేక్షకులు ఆసక్తి చూపాలంటే బాక్సాఫీస్ సక్సెస్ అవసరమని భావిస్తాను. తొలి విజయాలకు ప్రతిభ, రూపంకంటే బాక్సాఫీస్ సక్సెసేఎక్కువగా కారణమవుతుంది.

జయాపజయాలపట్ల మీకున్న అభిప్రాయం ఏంటి?

నేను కొన్ని సినిమాలు చేశాక అర్థం చేసుకున్న విషయం ఏమిటంటే మన నియంత్రణలో కొన్ని అంశాలు వుండవు. ఇదంతా బిజినెస్‌లో పార్ట్-అంతే. సినిమా విజయం సాధిస్తుందా? లేదా? అన్న సంగతిని పక్కన వుంచితే, ఏ సినిమా చేసినా పూర్తి హార్డ్‌వర్క్ చేయడం అవసరమని నమ్ముతాను.

తొలినుంచి మీకు నటి కావాలన్న కోరిక ఉండేదా?

లేదు.నేనెప్పుడూ ఫ్యాషన్ డిజైనర్ కావాలని కోరుకునేదాన్ని. దుస్తులంటే ఇష్టం. వాటితో ఏం చేసినా నచ్చుతుంది. తెలుగు సినిమా అవకాశం వచ్చినప్పుడు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పట్లో అదెంత పెద్దసంగతో నాకు అర్థం కాలేదు. తర్వాత నా సినీ ప్రయాణాన్ని బాగా ఎంజాయ్ చేశాను.

మరి మీరు ఆ ప్రయాణాన్ని పోరాటంగా సాగించారా?

దీన్ని నేను ఆసక్తిదాయక ప్రయాణంగా చెప్పుకోవాలి. చిత్ర పరిశ్రమ నాకు పూర్తిగా ఫారెన్‌ల్యాండ్ వంటిది. కాబట్టి పరిశ్రమ పనితీరు గురించి అవగాహన చేసుకోవడానికి నాకు కొంత సమయం పట్టింది. ఆ తర్వాత నెమ్మదిగా భాగం అయ్యాను.

ఖచ్చితంగా దీన్ని లాంగ్ స్ట్రగుల్ అనే చెప్పుకోవాలి. అయితే ఈ ప్రయాణాన్ని వెనుతిరిగి చూసుకుంటే గర్వంగానే ఫీలవుతాను. ఎటువంటి రాజీ లేకుండా నా స్వంత కాళ్ళపై ఆధారపడి సాగించాను.

కొత్తవారికి ప్రతిభ, అందం ఉంటే సరిపోదన్నారుకదా. ఎందుకు?

అవును. ఇది నిజం. ఎంత ప్రతిభ ఉన్నాసరే, ఆ విజయానికి సాక్ష్యం లేకపోతే ప్రజలు ఆసక్తి చూపరు. కాబట్టి, బాక్సాఫీసు వద్ద విజయం సాధించాల్సి

వుంటుంది. గత సినిమా ఎలా ఉందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ పట్టించుకుంటారు. నేను కూడా కొన్ని పాత్రలపట్ల ఎగ్జయిట్ అవుతుంటా. ప్రేక్షకులు తెర మీద నన్నుచూసి గుర్తుంచుకుంటే చాలు. ఊరికే చెట్లచుట్టూ తిరిగి, పాటలుపాడే పాత్రలు నాకు వద్దు.

ఎటువంటి సినిమాల్ని చేయడానికి ఇష్టపడతారు?

విభిన్న పాత్రలు చేయాలన్నది నా కోరిక. ఐతే నా కెరీర్‌ను అవి భిన్నంగా తీర్చిదిద్దగలగాలి.

వాస్తవిక జీవితంలో మీరు రొమాంటిక్‌గా వుంటారా?

అవును. గట్టిగా చెప్పాలంటే డైహార్డ్ రొమాంటిక్. పాషన్ అనేది నా రెండో పేరు. అందమైన కథలు చదవడం నాకు ఇష్టం. కాబట్టి ఫెయిరీ-టేల్ రొమాన్స్‌ను ఇష్టపడతాను.

ప్రేక్షకుల అభిప్రాయాలు మారతాయని భావిస్తుంటారా?

అవును. బాక్సాఫీసు వద్ద సినిమాలు బాగా ఆడుతుంటే, ప్రేక్షకులు, ఇతరులు కూడా గౌరవిస్తారు.

ఓ వ్యక్తిగా నా జయాపజయాలవల్ల నేనెప్పుడూ మారలేదు.

తెరపై శృంగార సన్నివేశాలు చేయడానికి సంశయిస్తారా?

మాది బీహార్‌లోని చిన్నపట్టణం. కాబట్టి, కొన్ని సన్నివేశాల్లో సర్దుబాటుకు నాకు కొంత సమయం పట్టింది. చిన్న పట్టణానికి చెందిన వ్యక్తి మనస్తత్వం నాకు సహజంగానే వుంటుంది కదా. నాకు నేను ఓ గీత గీసుకున్నాను. ఏం చేయాలి? ఏం చేయకూడదు అని.

విధిని నమ్ముతారా?

విధిఅనేది వుంటుంది-నిజమే.కాని, పూర్తిగా దాన్నే విశ్వసిస్తూ కూర్చోలేం. ఏదైనా మంచి జరిగితే అదృష్టం అంటారు. అయితే, కేవలం అదృష్టంతో పనులు సాగవు కదా.

కృషి వుంటేనే సక్సెస్ వస్తుంది, అప్పుడే అదృష్టం వుంటుంది.

ఈ పదేళ్ళలో పరిశ్రమలో స్నేహితులు ఏర్పడ్డారా?

లేదు. పెద్దగా ఇక్కడెవరూ స్నేహితులు లేరు. నేను చాలా సినిమాల్లో నటించలేదు కదా.నేను కలిసి పనిచేసిన వారితో మాత్రమే స్నేహం వుంది.


రాబోయే ఐదేళ్ళలో మీరెలా ఉంటారని భావిస్తున్నారు?

సంతోషంగా నాకిష్టమైన పనులు చేస్తూ, మంచిసినిమాలు చేస్తూ,మామూలుగా జీవితాన్ని ఎంజాయ్ చేస్తాను కాని, నాది ఒత్తిడిపడే తత్వం కాదు అంటూ ముగించింది నేహాశర్మ.

అయినపూరి సుజాత






2X11=22
2X2=4

సీరియల్





నూకరత్నం ఆదేశాన్ని పంచవటి లోని ఆడవాళ్ళందరూ సపోర్టు చేస్తూ తు.చ. తప్పకుండా పాటించాలని తీర్మానించారు.

ఆ రోజు లంచ్‌కోసం వేరే ఆలోచన పెట్టుకోకుండా తన బ్యాగులో ఉన్న నాలుగు బ్రెడ్ స్లైసులూ, జామ్‌తో కలిపి తిన్నది నిత్య.

మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ ప్రధాన భవనంలోనికెళ్ళి నాని ప్రవర్తన, తీరుతెన్నులు వగైరా మరింత క్లోజ్‌గా అబ్జర్వ్ చెయ్యాలన్నది ఆమె ప్లాన్.

అందుకోసం క్యాజువల్‌గా వేసుకునే చుడీదార్ లోనికి మారి, భుజంచుట్టూ చున్నీ వేసుకుని పంచవటి బయటికి వచ్చి ప్రధాన భవనానికి పోయే కాలి బాటలో నడిచింది నిత్య.

ముఖ్య భవంతి ప్రధాన ద్వారం గుండా నేరుగా నడిచింది నిత్య. ఆమె కొత్తగా వచ్చిన అధికారిణి అని తెలిసి నప్పటికీ సహాయ నిరాకరణ కారణంగా అక్కడ డ్యూటీలో ఉన్న పనివాళ్ళెవరూ ఆమెకు ఎదురుపడకుండా తప్పు కుంటున్నారు. ఏదో పనుల్లో లీనమై పోయినట్లూ, ఆమెవైపు చూడనట్లూ నటిస్తున్నారు.

మెట్లగుండా నడిచి నేరుగా రెండో అంతస్థు చేరుకుంది నిత్య. కారిడార్ గుండా నడిచి గది సమీపానికి చేరుకుని అక్కడ ఆగింది. లోపలినుంచి మాటలు వినిపిస్తున్నాయి.

ఇద్దరు టీచర్లు రవళి, మంజుల నానిచేత ఇంగ్లీషు చదివించే ప్రయత్నం చేస్తున్నారు. వైట్ బోర్డ్‌మీద మార్కర్ పెన్‌తో రాసిన ఇంగ్లీష్ వాక్యాల్ని రవళి చదువుతుంటే మంజుల, నాని పక్కన కూర్చొని ఆ పదాలని పలకడం ఎలాగో ముఖకవళికల ద్వారా, పెదాల కదలికల ద్వారా నానికి అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నిస్తోంది.

"ప్లే ఇన్ ది గ్రౌండ్... సింగ్ ఏ సాంగ్... వాక్ ఇన్ ది స్ట్రీట్..." ఇలా రాసున్న చిన్న చిన్న ఇంగ్లీషు వాక్యాల్ని బట్టీపట్టడం కొనసాగుతోంది.

ఎదుగుదల లోపించిన నాని ఆ పదాలను వల్లెవేయలేకపోతున్నాడు. అతని చేతకానితనం టీచర్లు ఇద్దరికీ చికాకు తెప్పిస్తున్నది. అతను బోర్డు మీద దృష్టి కేంద్రీకరించలేకపోవడానికి కారణం ఆసక్తి లేక కాదు. శక్తిలేక. ఆటిజం వ్యాధిగ్రస్థులు కుదురుగా కూర్చోలేరు. కదలికలు వారి స్వాధీనంలో ఉండవు. అసంకల్పితంగా చేతులతో చరుచుకుంటుంటారు.

కాళ్ళూ, వేళ్ళూ అలా కదులుతూనే ఉంటాయి. మెడ అటూ ఇటూ వాలిపోతుంటుంది. నోటిని తెరిచి ఉంచేసి చొంగ కారుస్తూంటారు.

ఇవేవీ పరిగణనలోనికి తీసుకోని మంజుల అతని చేతులను కదలకుండా పట్టేసుకుని, కాళ్ళని తొక్కిపెట్టి ఉంచుతూ, తలని తిన్నగా బోర్డువైపు చూసేలా ఉంచుతూంటే రవళి బట్టీ పట్టించడానికి ప్రయత్నిస్తోంది.

బయట్నుంచి కిటికీ గుండా నిత్య ఇదంతా గమనిస్తున్న విషయం టీచర్లకి తెలియదు. తమ బాధ్యత సరిగా నిర్వర్తించలేకపోతే ఉద్యోగం పోతుందన్న భయం, కోపంగా పరిణమించి ఆ కసిని తన ఉడుంపట్టులో చూపిస్తోంది మంజుల.

ఆమె చేతుల్ని విడిపించుకునేంత శారీరక బలం లేక గింజాకుంటున్నాడు నాని. అసలు చదువంటే ఏంటో, ఇలా ఎందుకు చేయాలో అన్న అవగాహన ఏమీలేని అపరిపక్వ మనసుతో అయోమయంగా చూసే నాని కళ్ళవెనక ఉన్న బాధని అర్థం చేసుకోవడం అందరికీ సాధ్యం కాదు.

జరిగిన కథ

నాని 'ఆటిజం' అనే వ్యాధి బారిన పడ్డాడని అర్థం చేసుకుంటుంది నిత్య. నువ్వు ఫారిన్‌లో డాక్టర్ చదివినదానివి. మా బాబు సమస్యకు పరిష్కారం కనుక్కో. నీకు ఇచ్చిన ఆరునెలల గడువులో నానీని మగాడిని చెయ్యాలి. కోటి రూపాయలు ఇస్తాను. వాడి మగతనాన్ని నిర్ధారణ చెయ్యాలి అని చెబుతుంది జయప్రభ.

ఆమె చెప్పింది విని షాకవుతుంది నిత్య. మొదట ఆ కాంట్రాక్ట్ విరమించుకుంటుంది. ఆ తరువాత తల్లిని బతికించుకునేందుకు జయప్రభ పెట్టిన కండిషన్‌కి ఒప్పుకోవాలని నిర్ణయించుకుంటుంది. (5) జయప్రభ ఇచ్చిన అడ్వాన్స్‌తో తల్లికి ఆపరేషన్ చేయిస్తుంది.

తర్వాత ఆమె జయప్రభ భవంతికి వచ్చి ఆటిజం గురించి తను స్టడీ చేసిన విషయాలను వివరిస్తుంది జయప్రభకి.

పిల్లవాడిమనస్తత్వంనుంచి తాను నానీని ఎలా పరిపూర్ణమయిన వ్యక్తిత్వంతో తీర్చిదిద్దాలనుకుంటోందీ వివరణ ఇస్తుంది. పంచవటిలోకి ప్రవేశించిన నిత్యపట్ల అక్కడి పనివారందరిలో తిరస్కారధోరణి కనిపిస్తుంది. నాని కూడా మనతోనే ఉంటాడని సోమయ్యతో చెబుతుంది నిత్య. ఇకచదవండి.

సాయంత్రాకుంచి

"సరిగ్గా చెప్పిచావరా దరిద్రుడా... వసపెట్టి చంపుతున్నావ్.... ఇరిటేషన్ వస్తుంది" ఫ్రస్ట్రేషన్ భరించలేక నానిని తిట్టిపోసింది రవళి. నాని ఆ పదాలను సరిగ్గా పలకలేకపోవడం అతని తప్పు ఎంతమాత్రమూ కాదనీ, తెలిసినా విచక్షణ కోల్పోవడం అసలు తప్పని చెప్పడానికి అక్కడెవరూ లేరు.

ఇదంతా కిటికీలోనించి వీక్షిస్తున్న నిత్యకి ఇక్కడి చదువు తీరుతెన్నులపై పూర్తి అవగాహన వచ్చింది.

కిటికీ పక్కనుంచి కదిలి తలుపు తోసుకుని లోపలికి నడిచింది.

ఆమెని చూసి ఒకింత షాక్‌కి గురయ్యారు రవళి, మంజులా.

"హాయ్... నేనెవరనేది మీకు తెలిసే ఉంటుంది. బట్ లెట్ మీ ఇంట్రడ్యూస్ మై సెల్ఫ్..." చిన్న పాజ్ ఇచ్చి మళ్ళీ చెప్పడం కంటిన్యూ చేసింది నిత్య.

"నా పేరు నిత్య. బేసికల్లీ అయామ్ ఏ డాక్టర్... పీజీ డిస్-కంటిన్యూడ్. ఇక్కడ ఆర్నెల్లు ఉంటాను. నానికి అన్ని రకాల ట్రీట్‌మెంట్స్ ఇవ్వడం, క్యూర్ చెయ్యడం నాకిచ్చిన టాస్క్. అన్ని రకాలంటే దట్ ఇంక్లూడ్స్ సైకలాజికల్ ట్రీట్‌మెంట్ ఆల్సో..."

నిత్య గడగడా చెపుతున్న మాటలను బిత్తరపోయి వింటున్నారు రవళి, మంజుల ఇద్దరూ కూడా.

"మీకు తెలిసేవుంటుంది, ఈ ఆరు నెలలూ నానికి సంబంధించిన అన్ని విషయాలనూ నేను లీడ్ చేస్తానని. ముఖ్యంగా టీచింగ్ మెథడ్స్ మార్చాలి"

ఈమె వస్తూనే మనమీద పడిందేంటీ అన్నట్లు ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు ఇద్దరు టీచర్లూ. ఎటువంటి హావభావాలూ మొహాన కనపడనీయకుండా నిత్య చెప్పే మాటలు వింటున్నారు.

"ఈ నాలుగ్గోడల ఇరుకు ప్రపంచం నుంచి బయటికి వెళ్ళాలి..." అర్థోక్తిలో అంటూనే వివరించింది నిత్య-

"రేపట్నుంచి నాని ఉండేది ఇక్కడ కాదు. పంచవటిలో. సో... నాని ఎక్కడ ఉంటే మనంకూడా అక్కడే. సోమయ్యకి చెప్పి మీ బస ఏర్పాట్లు పంచవటికి షిఫ్ట్ చేసుకోండి" వస్తూనే పెనుమార్పులకు స్వీకారంచుట్టిన నిత్య ఇంకా ఎలాంటి షాకులు ఇస్తుందో అన్న భయం మదిలో మొదలయింది.

అసలు తమ ఉద్యోగాలుంటాయా ఊడతాయా అన్న మీమాంస మొదలైంది ఇద్దరిలో. మేడమ్ సెలక్ట్ చేసి నియమించిన క్యాండిడేట్ కాబట్టి ఎలాంటి



> ఊహించని గౌరవంగా
> సి.ఇ.ఓ. పదవి వచ్చింది...
> ఆ గౌరవం
> నిలబెట్టుకునేందుకు ఇరవై
> నాలుగేళ్ళు శ్రమపడ్డాను.
> -ఇంద్రానూయి, పెప్సీ సి.ఇ.ఓ.

స్పందననూ వ్యక్తపరచలేని స్థితిలో ఉండిపోయారు... కుర్చీకి ఆనుకుని నిలబడిన కొత్తగా వచ్చిన నిత్యను విచిత్రంగా చూస్తున్నాడు నాని.

గత వారం ఆమెను చూసినా అతనికి గుర్తులేదు. నానిని చూసి పలకరింపుగా నవ్వింది నిత్య.

వీల్‌ఛెయిర్లో ఓ పక్కకి వాలిపోయిన నాని, కళ్ళు పెద్దవిచేసి తదేకంగా చూస్తున్నాడు తప్ప ఆమె నవ్వుకి ఏ రకంగానూ స్పందించలేదు. కానీ ఎవరూ అని ప్రశ్నిస్తున్నట్లు మాత్రం శబ్దం చేశాడు. నానికి నిత్య ఎవరన్నది అర్థంకాలేదు.

అతనికి తానెవరో తెలియజెప్పాలని అనుకుంది నిత్య. రవళి దగ్గరకెళ్ళి ఆమెని తాకి ఒక వేలుని చూపిస్తూ "టీచర్ నెంబర్ వన్" అంది.

అలాగే మంజులని తాకి రెండు వేళ్ళని చూపించి "టీచర్ నెంబర్ టూ". అప్పుడిక తన భుజాన్ని తట్టుకుని మూడు వేళ్ళని చూపించింది.

"సో... అయామ్ టీచర్ నెంబర్ త్రీ" అంది. ఆమె సంజ్ఞలన్నింటినీ చాలా జాగ్రత్తగా గమనించిన నాని, ఆమె మాటలకు ప్రతిస్పందిస్తూ చిన్నగా నవ్వాడు. అలా నవ్వుతూనే కణత మీద కొట్టుకున్నాడు.

మంజుల అతని చేతులను కట్టడి చెయ్యబోతూంటే వారించింది నిత్య- "లెట్ హిమ్ ఎక్స్‌ప్రెస్ ది వే హీ వాంట్స్" అంటూ.

మంజుల తన ప్రయత్నాన్ని విరమించుకుంది.

నాని దగ్గరకు వెళ్ళి అతని భుజముపై చెయ్యివేసింది నిత్య. "నానీ... నీకు పాఠాలే కాదు, పాటలు నేర్పుతా. ఆటలు ఆడిస్తా... నా దగ్గరకి వస్తావా?" నిత్య మాటల్లోని ఆటా పాటా అనే పదాలు అతనికి సంతోషాన్నిచ్చాయి. ఆమె ముఖకవళికల్లోని నాటకీయత అతన్ని ఆకట్టుకుంది.

కళ్ళు తిప్పుతూ తలాడిస్తూ చిన్నగా అరుస్తూ తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు నాని. "గుడ్‌బాయ్..." అంటూ అతని భుజాన్ని తట్టి నిత్య టీచర్లిద్దరి వైపూ తిరిగింది.

"నాని ఆలనాపాలనా చూసుకోవడానికి ఇద్దరు ఆయాలు ఉన్నారుగా? గత వారం ఇక్కడకి వచ్చినప్పుడు చూశా. వాళ్ళేరీ?" అడిగింది నిత్య.

"కారిడార్లో ఆ చివర వున్న గదిలో ఉన్నారు. మేం టీచింగ్ క్లాస్ తీసుకునేటప్పుడు వాళ్ళు అక్కడ రిలాక్స్ అవుతారు..." వివరం చెప్పింది రవళి.

"ఓకే... వాళ్ళ పేర్లేంటి?"

"పెద్దామె పేరు జానకి, ఇంకొకామె భాగ్యలక్ష్మి..." అంటూ సమాధానం ఇచ్చింది మంజుల.

"అబ్బాయిగారి పర్సనల్ కేర్ టేకింగ్ కోసం మేల్ ఆయా కూడా ఉన్నాడు. చంద్రరావు అతని పేరు. తనుకూడా ఆ పక్క గదిలో ఉంటాడు"

"ఓకే ఓకే... సరే... వాళ్ళని కలిసి వస్తాను" బయటికి నడిచింది నిత్య.

తను అక్కడనుంచి నిష్క్రమించగానే ఇద్దరూ తనని తిట్టుకుంటూ మాట్లాడుకోవాల్సినవి చాలా ఉంటాయని ఆమెకు తెలుసు.

ఆమె ఊహని నిజంచేస్తూ తిట్టడం



ఆనందం ఆనందం

కన్నడ పరిశ్రమలో అభిమానతార అయిన రన్యారావు ఇప్పుడు టాలీవుడ్‌కు చేరింది. 'ఆయుష్మాన్‌భవ' సినిమాలో ఆమె కూడా ఓ హీరోయిన్.

"టాలీవుడ్‌వంటి గొప్ప పరిశ్రమలో అవకాశం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. నాలోని నటనా ప్రతిభను ప్రదర్శించడానికి ఇదో గొప్ప అవకాశం.

స్క్రిప్టు, నా పాత్ర చాలా నచ్చాయి. పైగా కొత్త పరిశ్రమలోకి ప్రవేశించడం ఎప్పుడూ ఎగ్జయిటింగ్‌గానే ఉంటుంది. నా కన్నడ, తమిళ తొలి సినిమాలు నాకెంతో స్ఫూర్తినిచ్చాయి. అక్కడివారు నన్ను బాగా స్వాగతించారు. తెలుగులోనూ అటువంటి స్పందనే రాగలదని భావిస్తున్నాను" అని తెలిపింది అందాల తార రన్యారావు.

మొదలెట్టింది రవళి. "ఇలా కాలేజీ నుంచి బయటికి రాగానే డాక్టరయి పోతుందా? ప్రాక్టీసు ఏం లేకపోయినా డాక్టర్ అని చెప్పేసుకుంటోంది"

"పెద్ద పెద్ద సీనియర్ డాక్టర్‌లే ఈ మెంటల్‌ోడిని బాగు చెయ్యలేక చేతులెత్తేశారు. అలాంటి ఈ పిల్ల ఆర్నెల్లో మొత్తం నయంచేసేస్తుందట.కామెడీగా లేదూ?" వంతపాడింది మంజుల.

"ప్రాక్టికల్ నాలెడ్జి లేకుండా థియరీతో నెట్టుకొచ్చేద్దామనుకునేవాళ్ళు ఇలానే ఉంటారు. ఆమే డాక్టరంట... ఆమే టీచరంట. చివరికి ఆమే ఆయా అంట. ఇక మనమేమిటంటా?" దీర్ఘాలు తీస్తూ వెక్కిరించింది రవళి.

"పాతికేళ్ళబట్టీ ఉన్న ఈ దరిద్రుడి రోగాన్ని బ్రహ్మదేవుడు కూడా క్యూర్ చెయ్యలేడు. నా లెక్క ప్రకారం ఆర్నెలల్లో ఈ డాక్టరమ్మ కూడా మెంటలెక్కి చెప్పాపెట్టకుండా ఇక్కడ్నించి చెక్కేస్తుంది"

ఇలాపదినిమిషాలసేపు కొనసాగింది సంభాషణ, తలుపుదగ్గర అలికిడయినట్లనిపించి టక్కున మాటలు ఆపేశారు ఇద్దరూ. మళ్ళీ నిత్య వచ్చిందక్కడికి "వాళ్ళ ముగ్గురికీ కూడా చెప్పాను. రేపట్నుంచీ మనమందరం ఛలో పంచవటి" అని నవ్వుతూ చెప్పిందామె.

బలవంతపు నవ్వు తెచ్చుకున్నారు రవళి, మంజుల... ఈ భవంతిలో సోమయ్య ఎక్కడ వుంటాడన్నది ఆరా తీసి అటువైపు నడిచింది నిత్య.

ఆమెవెళ్ళిపోయిందని నిర్ధారించుకోగానే టీచర్లూ, ఆయాలు కలిశారు.

ఒకరికొకరు ఓదార్పు అందిస్తూ సాంత్వన పొందేలా నిత్యపై కారాలూ, మిరియాలూ నూరుతూ కాలక్షేపం చేశారు. మధ్యలో ఏవేవో మాట్లాడ్డానికి ప్రయత్నించే నానిని విసుక్కుంటూ ఎవరూ చూడకుండా అతనిపై చెయ్యి చేసుకుంటూ వాళ్ళ రచ్చబండ సమావేశాన్ని కొనసాగించారు.

ఆ రాత్రి పంచవటిలో...

పనులు ముగించుకుని పంచవటికి చేరుకున్న మగవారి బుర్రల్లోకి నిత్య గురించి వండి వడ్డించిన ఊహాత్మక విషయాలని చొప్పించిన ఆడవాళ్ళు సహాయనిరాకరణ కొనసాగిస్తుంటే, వాళ్ళవల్ల ప్రభావితులైన మగవాళ్ళు నొసలు చిట్లించిన మొహాలతో ఎగాదిగా చూస్తుంటే, అసలేం అర్థంకాకపోయినా ఆమె తమ శత్రువర్గానికి చెందిన వ్యక్తి అని అర్థం చేసుకున్న పిల్లల గుంపు అంతా ఇప్పుడేదయినా సంఘటనో, దుర్ఘటనో జరుగుతుందేమో అన్న ఎగ్జైట్‌మెంటుతో ఎదురు చూస్తుంటే... ఇదంతా తనకేం పట్టనట్లు కూల్‌గా ఉన్న నిత్య... తన హావభావాల్లోనూ,బాడీలాంగ్వేజ్‌లోనూ అదే ప్రశాంతతను ప్రదర్శిస్తోంది.

ఉన్నది కొద్ది మాసాలే అయినా ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యావిధానాలున్న ఫిన్లాండు యూనివర్సిటీలో కోర్ సబ్జెక్టులేకాకుండా అసోసియేటెడ్ మెడిసిన్ విభాగాల్లోనూ ఆమె నేర్చుకున్న విషయాలు ఇప్పుడు అక్కరకువస్తున్నాయి. మాబ్ సైకాలజీమీదా, సైకలాజికల్ డిజార్డర్స్‌మీదా ఆమెకి ఉన్న అవగాహనా, పరిణతి ఇప్పుడు ఉపయోగపడుతున్నాయి.

అంచేతే అంతమంది తనని వ్యతిరేకిస్తున్నా ధైర్యంగా ఉండగలుగుతున్నది, ధీమాగా ఫేస్ చేయగలుగుతున్నది.

రాత్రి తొమ్మిదిన్నర సమయంలో ఎవరికివారు తమ ప్లేట్ తెచ్చుకుని కామన్ కిచెన్‌లోనికి వచ్చి బల్లలమీద ఉంచిన ఆహార పదార్థాలను వడ్డించుకుని నడింవాకిట్లోనికి పోయి తింటున్నారు. ఎవరైనా పిలుస్తారేమోనని కొద్ది నిమిషాలు చూసింది నిత్య. అటువంటి ఛాయలు కనపడలేదు.

ఇక ఉపేక్షించడం మానేసి తన బ్యాగులో ఉన్న ప్లాస్టిక్ ప్లేట్ తీసుకుని కిచెన్‌లోకి వెళ్ళింది. తనక్కావలసినవి వడ్డించుకుని రూముదగ్గరకొచ్చి తలుపుకి ఎదురుగా కారిడార్ మెట్టుమీద కూర్చొని తినడం మొదలెట్టింది.

ఐదేళ్ళ వయసునుంచి పదిహేనేళ్ళ వయస్సు వున్న పిల్లలే కాకుండా, పదహారూ... ఇరవై వయసు యుక్తవయసు వాళ్ళూ తననే విచిత్రంగా చూస్తూ ఏవో కబుర్లు చెప్పేసుకుంటూ మధ్య మధ్య నవ్వేసుకుంటుంటే యథాలాపవు వీక్షణలతోనే ఆమూలాగ్రం పరీక్షిస్తూ, కాస్త విలక్షణమయిన లక్షణాలతో కనిపించినవాళ్ళని మరింత గమనిస్తూ మైండ్‌లో రిజిష్టర్ చేసుకుంటోంది నిత్య.

ఆలా డిన్నర్ కార్యక్రమం ముగిసింది. రాత్రి పదకొండప్పుడు నడిం వాకిట్లో అలికిడి తగ్గింది. ఒక వ్యక్తి కారిడార్ మూలనున్న స్విచ్ బోర్డ్ దగ్గరకు వెళ్ళి చిన్న లైటు వెలిగించి పెద్ద లైట్లను ఆర్పేశాడు.

రేపటినుంచి మొదలుపెట్టబోయే పనులగురించి ఆలోచిస్తూ గదితలుపు దగ్గరికి చేరేసి ఓ కార్నర్‌లో ఉన్న నవారు మంచంమీద వాలిపోయింది నిత్య. కొద్ది నిమిషాల వ్యవధిలో ఆమె నిద్రలోనికి జారుకుంది.

తలుపు దబదబా చప్పుడు అవుతుంటే ఉలిక్కిపడి నిద్రలోంచి లేచాడు చంద్రరావు. చేతి వాచీలో టైమ్ ఏడున్నర అయ్యిందని గుర్తించి అదిరిపడి పక్కమీదనుంచి లేచాడు.

పెద్దమంచంమీద నాని ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు.నానీ రూమ్‌లో రాత్రి పూట అతన్ని కనిపెట్టుకోవడానికి అతని గదిలో సోఫాలో పడుకునే చంద్రరావు నానికి కావలసినవి ఏర్పాటుచెయ్యడం, చెయ్యిపట్టుకుని బాత్‌రూమ్‌కి తీసుకువెళ్ళడం, మంచినీళ్ళు కావాలన్నప్పుడు అందించడము, పక్క సర్ది దుప్పటి పరవడం... ఇలా నానికి సంబంధించిన వ్యక్తిగతమైన పనులకోసం నియమించబడ్డ చంద్రరావుకి నిన్నటి రోజున నిత్య వచ్చి అజమాయిషీ చేసేవిధంగా మాట్లాడేసరికి పైకి కలవరపడ్డాడు.

లోలోపల కోపం పెట్టుకున్నాడు. ఆ ఆలోచనలతో రాత్రి సరిగా నిద్రపట్టలేదు. ఇప్పుడిలా తలుపు చప్పుడుకి చటుక్కున లేచాడు. తలుపు తెరిచి అక్కడ నిత్యను చూసి మరింత బిగుసుకుపోయాడు చంద్రరావు.

పెళ్ళయితే ఏంటట!

బాలీవుడ్ ప్రేమపక్షులు అలియా భట్, రణబీర్‌కపూర్‌ల కబుర్లు అదే పనిగా వినపడుతున్నాయి.

వీరి నడుమ ప్రేమ చిగురించిందనేది బాలీవుడ్ కబురు. త్వరలోనే ఇద్దరూ ఒకటి కాబోతున్నారన్న వార్తలూ జోరుమీదున్నాయి.

అలియాభట్ కెరీర్ బ్రహ్మాండంగా ఉందికాబట్టి పెళ్ళికి ఇంకొన్నాళ్ళు వెయిట్ చేస్తుందన్న స్నేహితుల వాదనా గట్టిగానే ఉంది. వీటన్నింటికీ అలియాభట్ స్పందించడం లేదు కానీ, ఈ మధ్య సోషల్ మీడియాలో జరిగిన చిట్‌చాట్‌లో మాత్రం పెళ్ళి తర్వాత కెరీర్‌ను వదులుకునే ప్రసక్తే లేదని చెప్పింది.

"నటన బోర్ కొట్టేంతవరకూ పని చేస్తూనేవుంటా. అయినా పెళ్ళయిన తర్వాత కూడా కథానాయికలుగా రాణించినవాళ్ళు మన దేశంలో చాలామంది ఉన్నారు" అనిచెప్పింది. దీని భావమేమిటో...





పసిమొగ్గలపై అత్యాచారం జరగటం నాలో భయమే కాదు బాధను కలిగిస్తోంది.
-మేనకాగాంధీ, కేంద్రమంత్రి

"ఈ రోజునుంచీ మన యాక్టివిటీ స్టార్ట్ అవుతుందని చెప్పాగా చంద్రావ్? నానీని తీసుకుని మనం పంచవటికి వెళ్ళాలి.." అంది నిత్య.

నిన్న ఆమె చెప్పిన మాటలని అంత సీరియస్‌గా తీసుకోని చంద్రరావ్ ఇప్పుడిలా సూటిగా ప్రశ్నిస్తున్న నిత్యను చూసి తడబడిపోయాడు.

"కొంచెం హెల్త్ బాగోలేక అలా ఉండిపోయాను మేడమ్... అరగంటలో నానిని రెడీ చేస్తాను... మీరు కొంచెం వెయిట్ చేస్తే" అన్నాడు.

"హాల్లో కూర్చుంటాను. రెడీకాగానే కిందకి వచ్చేయండి..." వెనక్కి తిరిగి కదులుతూ టీచర్‌లనూ, ఆయాలనూ అలర్ట్ చెయ్యడానికి అటుపక్క గదుల వైపు నడిచింది నిత్య.

'అనుకున్నది సరేమిరా జరగాలనుకునే మొండిఘటంలాగా ఉందీమె' అని గొణుక్కుంటూ పనిలో పడ్డాడు చంద్రరావు. నానీని నిద్రలేపి, కాలకృత్యాలు తీర్చుకునేందుకు సాయపడి, స్నానం పూర్తిచేసి బట్టలు వేసేందుకు ఇంచుమించు గంట పట్టింది.

1991లో సంస్కరణల ద్వారా అత్యంత వేగంగా వృద్ధిచెందే భారత ఆర్థిక వ్యవస్థకు పునాది వేశాం.
-మన్మోహన్‌సింగ్, మాజీ ప్రధాని



నానీని వీల్ ఛెయిర్లో తీసుకువెళ్ళి నిత్య ముందర ఉంచాడు చంద్రరావు. "హాయ్ నానీ, గుడ్‌మార్నింగ్" అంటూ నవ్వుతూ, చెయ్యి ఊపుతూ గ్రీట్ చేసింది నిత్య. నోటితో విచిత్రమయిన శబ్దాన్ని ఇస్తూ నవ్వాడు నాని. కష్టమ్మీద గుడ్‌మార్నింగ్ అంటూ చెప్పేప్రయత్నం చేస్తూ రెసిప్రొకేట్ అయ్యాడు.

"రోజూ ఉదయాన్నే నిద్ర లేచి ఇలాగే ఫ్రెష్‌గా తయారయిపోతావా నానీ... గుడ్ హ్యాబిట్" చక్రాల్లాంటి కళ్ళను అర్థవంతంగాతిప్పుతూ, నవ్వుతూనే అంది నిత్య.

అవునన్నట్లు తలని పైకీ కిందకీ ఊపాడు నాని. అలా ఇరవైసెకన్లపాటు ఊపుతూనే మళ్ళీ ప్రశంసకోసం ఎదురు చూశాడు. అతని భుజాన్ని తట్టి మెచ్చుకోలుగా చూసింది నిత్య "వెరీనైస్..." అలా అంటూనే అతని బట్టల్ని పరీక్షగా చూసింది. మళ్ళా అదే తీరున నలిగిన బట్టలూ, అపసవ్యంగా వేసిన చొక్కా గుండీలూ, పక్కకి లాక్కుపోయిన కాలరూ, ఓ పక్క కిందకి జారిన స్లీవ్, మడతలుపడ్డ ప్యాంటూ...

"చంద్రరావ్ నేనెప్పుడు చూసినా నాని ఇలానే కనిపిస్తున్నాడు, మంచి బట్టలు లేవా?" చంద్రరావువైపు తిరిగి కాస్త అసహనాన్ని ప్రదర్శించింది నిత్య.

"ఉన్నాయండీ... కానీ వేసుకోడు, వెయ్యనివ్వడు. మనం ట్రై చేసినా రచ్చ కీడుస్తాడు..." అని సమర్థించుకుంటూ అన్నాడు చంద్రరావు. ఈమెవరు నన్ను క్వశ్చిన్ చెయ్యడానికి అనే కోపం అతని హావభావాల్లో దాగడంలేదు.

అదే సమయంలో జానకీ, ఆ వెనకే భాగ్యలక్ష్మీ వచ్చారు. ఒక ప్లేటులో పెరుగన్నం కలిపి తెచ్చింది. నాని నోట్లో పెరుగన్నం ముద్దని కుక్కడానికి జానకి ప్రయత్నించడం, నాని ఆమె చేతిని తోసేస్తూ పక్కకి తల తిప్పేయడం. నాని చేతులనీ, తలనీ భాగ్యలక్ష్మి పట్టుకుని కదలకుండా ఉండేలా చూడ్డం.

"నానీ... నీ బ్రేక్‌ఫాస్ట్ అయిపోగానే మనం బయల్దేరదాం. చలో పంచవటీ" నిత్య కూడా ఎగ్జయిట్ అవుతున్నట్లు హావభావాలను చూపగానే అందుకు తగ్గట్టు స్పందించాడు నాని.

నాలుగ్గోడల మధ్య ఎప్పుడూ చూసే మొహాలకుబదులు జనంమధ్య ఉండడము నానికి ఇష్టమని అతని మొహాన కనబడే భావాలు చదవగలిగేవారికి అర్థమవుతుంది.

"పంచవటి... పంచవటి..." నోరు తిరిగినంతమేరకు అక్షరాలు పలుకుతూ ఉత్సాహాన్ని వ్యక్తపరిచాడు. రవళి, మంజుల వచ్చీరాగానే అందరూ శ్రీ ప్యాలెస్ నుంచి బయల్దేరారు. వీల్ ఛైర్‌మీద నానీని కూర్చోబెట్టి చంద్రరావు తోసుకుంటూ ముందు నడుస్తుండగా అతనిపక్కనే నడిచింది నిత్య.

ఆమెని ఫాలో అయ్యారు మిగతా వాళ్ళు. పిక్నిక్‌కో, ఎక్స్‌కర్షన్‌కో వెళ్తున్నప్పుడు పిల్లల్లో ఉండే ఆనందం నానీ కళ్ళల్లో కనబడుతుంది.

నోటంట ఏవో శబ్దాలతో హ్యాపీనెస్‌ని ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాడు.

ప్రాజెక్టు మొదలుకాబోయే ఎగ్జయిట్‌మెంటుతో నిత్య, ఛేంజింగ్ ఆఫ్ ప్లేస్ ఎగ్జయిట్‌మెంట్‌తో నానీ వుండగా మిగిలినవాళ్ళంతా ముడుచుకున్న మొహాలతో కనిపిస్తున్నారు.

పంచవటిలో నడివాకిలి మధ్యన వీల్ ఛెయిర్‌మీద కూర్చున్న నాని చుట్టూ పరికిస్తున్నాడు.

చాలా అరుదుగా కనపడే నాని ఇక ఇక్కడ ఉండడానికే వచ్చాడన్న విషయము తెలుసుకుని కుతూహలంగా చూస్తున్నారు పనివాళ్ళ పిల్లలు.

గోడచాటునా, స్తంభాలచాటునా నిలబడి నానీని పరీక్షగా చూస్తున్నారు. 'ఈ పెద్దింటబ్బాయి ఇక్కడ ఉండడం ఎందుకూ అన్న ప్రశ్నకి జవాబు దొరక్క పోయినా తమ స్వేచ్ఛకి భంగం కల్గుతుంది కదా!' అనే ఆలోచన వాళ్ళందర్లోనూ సుడులు తిరుగుతోంది.

దూరంగా తచ్చాడుతున్న పిల్లలంతా తనదగ్గరికి వస్తే బావుణ్ణు. వాళ్ళందరితో కలిసి ఆడుకుంటే బాగుంటుంది కదా అనే ఊహ నాని కళ్ళల్లో కాంక్షిస్తోంది. సరిగ్గా ఆ సమయంలో ప్లేసు ఏదైనా తమ డ్యూటీ తాము చెయ్యాలి కదా అనుకున్నారు రవళి, మంజుల.

రవళి ఇంగ్లీషు పుస్తకం పట్టుకు వచ్చింది. "నానీ మనం చదువుకోవాలి" పుస్తకాన్ని తను అందుకుని ఇంగ్లీషు పదాలు చదివించడానికి రెడీ అయ్యింది మంజుల.

అంతే... నాని మొహంలో రంగులు మారాయి. చెంపలు ఎర్రబడిపోయాయి. ఛెయిర్ హ్యాండ్ రెస్ట్‌ని పట్టుకుని గట్టిగా ఊపేశాడు. అరచేత్తో కణతల మీద కొట్టుకున్నాడు. పిడికిలి బిగించి పళ్ళు గట్టిగా కరిచి పట్టుకుని ఊగాడు. వెర్రిగా కేకపెట్టాడు.

అందరూ ఇటుతిరిగి చూశారు. కాస్త దూరంలో నిలబడి సోమయ్యతో మాట్లాడుతున్న నిత్య పరిగెత్తుకొచ్చింది "ఏమయ్యింది?" అంటూ.

ఇంకా ఉంది



హాయిగా తినేస్తా

పిడికెడంత నడుంతో నాజూగ్గా ఉండే పూజాహెగ్డే ఎంతలా ఆహార నియంత్రణలు పాటిస్తుందోనని సహజంగానే అంతా అనుకుంటుంటారు. అయితే, నాజూకుదనంకోసం నోరుకట్టుకుని ఉండనక్కర్లేదంటున్నది పూజాహెగ్డే. ప్రస్తుతం ఆమె చేతి నిండా సినిమాలే.

'మీ ఫిట్‌నెస్ మంత్ర ఏమిటీ?' అని ఆమెను కదిలిస్తే చక్కని నవ్వే సింది. "డైటింగ్‌పట్ల నాకు నమ్మకం లేదు. ఏం తింటున్నానన్న విషయంలో మాత్రం శ్రద్ధ వహిస్తుంటాను. చిరుతిండ్లకు దూరంగా ఉంటాను.

అన్నం తినడం చిన్నప్పటినుంచీ అలవాటు. అందుకే ఇప్పుడు కూడా కడుపునిండా అన్నం తినడానికి వెనుకాడను, ప్రతిరోజూ తప్పనిసరిగా వర్కవుట్స్ చేస్తుంటాను" అని తెలిపింది పూజాహెగ్డే.

జ్వరమా!

జ్వరం అనేది దానికదే అనారోగ్యం కాదు. అదో లక్షణం. చిన్నపిల్లల్లో జ్వరం రావడమన్నది సహజం. చాలా కేసుల్లో ఎంతమాత్రం హాని చెయ్యనిది. తీవ్రమైన అనారోగ్యాన్ని సూచించదు. ఎటువంటి ప్రమాదానికీ దారితీయదు.

ఎటువంటి హానికర హెచ్చరికలూ లేకుండా, కేవలం జ్వరం మాత్రమే ఉన్నప్పుడు భయపడాల్సింది అసలేలేదు. అది సాధారణ జ్వరం మాత్రమే.

సాధారణంగా శారీరక ఉష్ణోగ్రత 37 సెంటీగ్రేడ్ లేదా 98.60 ఫారెన్ హీట్ డిగ్రీలు వుంటుంది. అంటే 38 సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ ఉన్నా లేదా 100.40 ఫారెన్ హీట్ కంటే ఎక్కువ ఉన్నా జ్వరం వుందని మనం అర్థం చేసుకోవాలి.

చాలామంది తల్లిదండ్రులు మా బిడ్డకు రోగనిరోధకశక్తి తక్కువ. అందుకే మళ్ళీ జ్వరం వచ్చింది అంటుంటారు. నిజానికి ఒక రకంగా చెప్పుకోవాలంటే జ్వరం అనేది పిల్లల దృఢమైన రోగ నిరోధకవ్యవస్థకు సూచనలాంటిది.

సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించి, అడ్డుకోవడానికి సహకరించే లక్షణం. శరీరం కొన్ని వైరస్‌లు, బ్యాక్టీరియాను న్యూట్రలైజ్‌చేసుకోగలప్రక్రియ. చాలా వైరస్‌లు, బ్యాక్టీరియా వేడిలో మనుగడ సాగించలేవు.

ఇంకొంచెంలోతుగా వెళ్ళి విషయాలు పరిశీలించుకోవచ్చు. మెదడులో 'హైపోథాలమస్' అనే భాగం వుంటుంది. ఇది అనేక శారీరక ప్రక్రియలకూ అంటే ఆకలి, దాహం, నిద్ర, హార్మోనల్ కార్యకలాపాలకు కంట్రోల్ నాబ్ మాదిరి పనిచేస్తుంది.

శారీరక ఉష్ణోగ్రతను కూడా నిర్వహించే శారీరక థర్మోస్టాట్. చాలాభాగం వైరస్‌వల్ల ఇన్‌ఫెక్షన్ సోకినప్పుడు శారీరక రోగనిరోధకవ్యవస్థ పైరోజెన్లు అనే రసాయనాలు ఉత్పత్తి చేస్తుంది.

రక్తప్రసరణ ద్వారా ఈ పైరోజెన్లు హైపోథాలమస్‌కు చేరతాయి. అప్పుడు శారీరక ఉష్ణోగ్రత ఒకటి, రెండు డిగ్రీలు పెరుగుతుంది.

స్వంతంగా తగ్గించవచ్చా?

కొద్దిగా ఉష్ణోగ్రత పెరిగినప్పుడు చల్లని నీటితో శరీరాన్ని తుడవడం, సిరప్ వేయడం వంటి ప్రాథమిక



Courtesy : SANANDA

చికిత్సలు స్వంతంగా చేసుకోవచ్చు. అయితే ఒకటికి మించి ఎక్కువరోజులు సాగినా, ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి రాకపోయినా, ఇతరత్రా అసౌకర్యాలున్నా తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలి.

ఉష్ణోగ్రత

పిల్లల జ్వరాన్ని చేతితో తాకి చూసి, వేడినిబట్టి ఉష్ణోగ్రత స్థాయిని అంచనా వెయ్యకూడదు. నాణ్యమైన థర్మామీటర్‌తోనే జ్వరాన్ని చూడాలి.

పిల్లల వయస్సునుబట్టి చేతికిందా, నోటిలోనా, చెవివెనుకా అన్నది నిర్ణయించుకుని, తదనుగుణమైన థర్మామీటర్ వాడాలి. నుదుటిపై పెట్టే కెమికల్ థర్మామీటర్లు విశ్వసించతగినవి కావు.

లక్షణాలు : మామూలు జ్వరం అయితే పర్వాలేదు. కాని, లక్షణాలు తీవ్రంగా కనిపిస్తే వెంటనే పిల్లల వైద్యుల వద్దకు తీసుకువెళ్ళాలి.

జ్వరం మందులు

- జ్వరం తగ్గాలన్న ఏకైక లక్ష్యంతోనే చికిత్స అందివ్వకూడదు.
- జ్వరం 38 సెంటీగ్రేడ్ కంటే లేదా 100.4 ఫారెన్ హీట్ కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పిల్లలు కాస్తంత అసౌకర్యంగా ఫీలవుతారు.

పారాసిటమాల్ వంటి సిరప్‌లు వాడాలి. వైద్యుని సలహాలేకుండా యాంటీబయాటిక్స్ వంటివి అస్సలు వాడకూడదు.

హానికరమైన లక్షణాలు

పిల్లలు జ్వరంగాఉన్నప్పటికీ సాధారణ చురుకుదనం కనబరుస్తున్నా,నవ్వుతూ, ఉత్సాహంగా వున్నా, సులువుగా మేలుకుంటున్నా, పెదవులు గులాబీవర్ణంలోనే ఉన్నా, మూత్రం మామూలుగా పాస్ చేస్తున్నా భయపడాల్సిన పనిలేదు.

అలాకాకుండా చర్మం పేలవంగా మారుతున్నా, పిలిచినప్పుడు స్పందించకపోయినా, మగతగా వుంటున్నా, బలహీనంగా ఏడుస్తున్నా, శ్వాసలో తేడా కనిపించినా, కళ్ళు, నోరు పొడిబారిపోతూ, మూత్రం సరిగ్గా పాస్ చెయ్యకపోయినా, శరీరంపై ర్యాష్‌వస్తున్నా, తరచూ వాంతులు చేసుకుంటున్నా వెంటనే వైద్య సహాయం చాలా అవసరం.

జ్వరంబాగా ఎక్కువైనప్పుడు ఒక్కోసారి ఫిట్స్ వచ్చే ప్రమాదం వుంటుంది.

కాబట్టి అంత టెంపరేచర్ పెరగనివ్వకూడదు. జ్వరం రెండుమూడు రోజుల దాకా తగ్గకపోయినా ఇతరత్రా పరీక్షలు అవసరం అవుతాయి.

ఏదేమైనా పిల్లలకు జ్వరం రావడమనేది సహజం. కంగారుపడి, ఆందోళన చెందనక్కర్లేదు.

సమయానుకూలంగా అవసరమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటే చాలు.

ఇంట్లో ఏం చేయాలి?

- పిల్లలకు పూర్తిగా దుప్పటి కప్పడంలాంటివిచెయ్యకూడదు. తేలికపాటి, సౌకర్యవంతమైన వస్త్రాలు ధరింపచేయాలి. సౌకర్యపూరిత వస్త్రాలన్నవి ప్రథమ నిబంధన. వార్మ్ స్పాంజ్ బాత్‌లు జ్వరం తగ్గిస్తాయన్నదానికి శాస్త్రీయబద్ధమైన ఆధారాలు ఏవీలేవు. కాబట్టి అవి చెయ్యవద్దు.
- పిల్లలు సరైనహైడ్రేషన్‌లో వుండాలి. స్తన్యం తాగే వయసున్న పిల్లలైతే ఎక్కువసార్లు పాలివ్వాలి. పెద్దపిల్లలైతే నీరు, తేలికపాటి జ్యూస్‌లు ఇస్తుండాలి. కొబ్బరినీళ్ళయితే ఇంకా మంచిది.
- తినడంకంటే తాగడం ఎక్కువ ముఖ్యం.
- తినడానికి బలవంతపెట్టవద్దు. ఆకలివేస్తే వాళ్ళే తింటారు.

కదిలే బొమ్మల కబుర్లు

అస్సలు వదులుకోను

'లోఫర్' భామ దిశాపటానీ యాక్షన్ సినిమాలంటే చెవికోసుకుంటుందట.

"చిన్నతనంనుంచీ యాక్షన్ సినిమాలను వదిలిపెట్టకుండా చూసేదాన్ని. అటువంటి సినిమా విడుదలైతే మొదటిరోజు మొదటి ఆటే చూసేసేదాన్ని.

నేను ఎటువంటి సినిమాలు చేసినా, యాక్షన్ సినిమాల్లో అవకాశం వస్తే మాత్రం అస్సలు వదులుకోను.ఆ అవకాశం వస్తే, పెద్ద అదృష్టంగా భావిస్తాను" అంటున్న ఈ 'భాగీ 2' పిల్లకు ఫిట్‌నెస్‌కు సంబంధించి బాలీవుడ్‌లో పెద్ద పేరే ఉంది. ◆



చేసింది ఒక్కటే ఐనా

ఒకే ఒక్క సినిమా 'ఆర్‌ఎక్స్ 100'తో పాయల్ రాజ్‌పుత్ అమాంతం ఫేమ్ అయిపోయింది. తొలి తెలుగు సినిమాలోనే రొమాంటిక్ సన్నివేశాల్ని సైతం అద్భుతంగా పండించిన పాయల్ రాజ్‌పుత్ పట్ల దర్శక నిర్మాతలు ఆసక్తి చూపుతున్నారు.

ఇటువంటి ఆరంభ దశలోనే తన కెరీర్‌ను మలుపు తిప్పగల సినిమాలనే ఎంచుకోవాలన్న ఆలోచనలో వుందట.

గత ఏడాదే పంజాబీ చిత్రాలతో కెరీర్‌కు శ్రీకారంచుట్టింది ఈ ఢిల్లీభామ. ఇప్పటికే మూడు, నాలుగు పంజాబీ సినిమాలు ఈమె చేతిలో వున్నాయి. గ్రాడ్యుయేషన్ తర్వాత యాక్టింగ్‌లో డిప్లొమా చేసిన పాయల్‌కు ఆదినుంచీ నటించాలన్న కోరిక ఉందట. ◆



Review

మ్యారేజ్ డాక్యుమెంటరీ

ఇన్ని దశాబ్దాలుగా సినిమాలు తీస్తూ వస్తున్న నేపథ్యంలో కొత్త కథలు వుండవు. కొత్తగా చూపించడం మాత్రమే వుంటుంది. బ్లాక్ అండ్ వైట్‌లో చెప్పింది, ఈస్టమన్ కలర్‌లో, ఆపై సినిమా స్కోప్, సెవెన్టీ ఎమ్‌ఎమ్‌లో, ఇప్పుడు డిజిటల్ కరెక్షన్, కలర్‌ఫుల్ టెక్నాలజీతో. అంతే.

అదే సమయంలో ఇప్పుడు సినిమామేకర్లకు మరో సమస్య కూడా. అయితే కుర్రాళ్ళను గేలమేసి లాగాలి. లేదా ఇంట్లోని ఆడవారిని ఏదోవిధంగా రప్పించాలి. ఈ రెండూ కాదంటే 'బాహుబలి' మాదిరిగా ఏదో కాల్పనిక జగత్తులోకి తీసుకెళ్ళాలి.

ఇవేవీ కాకుండా జస్ట్ సినిమా మాత్రమే తీస్తాం అంటే జనాలు థియేటర్‌కు రావడంలేదు.

అందుకే ఫేస్‌బుక్‌లో తరచూ కనిపించే నిన్నటి రోజులు, మొన్నటి తీపిగుర్తులు చూసి ఆనందించే జనాలకోసం అన్నట్లుగా 'శతమానం భవతి' సినిమా తీసి చూపించారు దిల్‌రాజు.

అది జనాలకు పిచ్చపిచ్చగా నచ్చేసింది. సో మరో సారి అలాంటి ప్రయత్నమే చేద్దాం అని,మన పెళ్ళిళ్ళు, తంతులు వగైరాలు తెరమీదకు తెచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి ఇదేమీ కొత్త ప్రయత్నం కాదు. కొత్తగా చూపించే ప్రయత్నం మాత్రమే.


అయిదురోజులపెళ్ళి అనేదాన్ని స్క్రీన్‌మీదకు తెచ్చిన 'వరుడు', పెళ్ళి పట్టింపులు, ఆచారాలమీద తీసిన 'మొగుడు', 'పెళ్ళిసందడి'పై తీసిన ఇంకా అనేకానేక సినిమాలు గుర్తుకువస్తాయి 'శ్రీనివాస కళ్యాణం' లైన్ వింటే.

అయితే ఆ గుర్తులు అలా వున్నా కూడా, జనాల్ని కూర్చోపెట్టగలిగే ప్రయత్నం మాత్రం నిర్మాత దిల్ రాజు, దర్శకుడు సతీష్ వేగ్నేశ చేశారు. అది అసలు విషయం.'శ్రీనివాస కళ్యాణం'లో మరీ క్లిష్టమైన కథేం లేదు. ఓ పల్లెటూరి సాంప్రదాయ ఉమ్మడి కుటుంబంలో కుర్రాడు శ్రీనివాస్ (నితిన్) కాలాన్ని సైతం డబ్బుగా చూస్తూ, ఆర్థిక సంబంధాలే అన్నీ అనుకునే బడా ఆసామీ (ప్రకాష్‌రాజ్) కూతురు శ్రీదేవి (రాశీ ఖన్నా) ప్రేమించుకుంటారు.

పెద్ద కూతురు విషయంలో ఎదుర్కొన్నఇబ్బంది మళ్ళీ ఎదుర్కోకూడదని, పెళ్ళికి ముందే విడాకుల పత్రంమీద అల్లుడు సంతకం తీసుకుంటాడు మామ. ప్రతిపెళ్ళితంతులోనూ స్వయంగా పాల్గొనే షరతు మీద సంతకం పెడతాడు అల్లుడు. అలా తొలిసగం పూర్తిచేసుకున్న సినిమా మలిసగంలో ఎలా సాగుతుందన్నది మిగిలిన కథ.

'శతమానం భవతి' సినిమా విజయం ఇచ్చిన స్ఫూర్తితో మానవసంబంధాలమీద సినిమా తీయాలని అనుకోవడం వరకు బాగుంది.

దానికి మన పెళ్ళి పద్ధతులు అన్నీ అద్దకం వేయాలన్న ఆలోచనకూడా బాగుంది.కానీ అసలుపాయింట్



కన్నా, ఈ తంతులు ఎక్కువకావడం, వాటిపై వివరణలు ప్రవచనాల మాదిరిగా వుండడం అన్నది 'శ్రీనివాస కళ్యాణం' సినిమాకు అసలు సమస్య.

సినిమాలో మంచి విషయాలే చెప్పారు. మంచిగానే చెప్పారు. కానీ ఆ చెప్పిన తీరు మాత్రం సూక్తిముక్తావళి మాదిరిగా వుండడం అన్నది ఓ మైనస్.

ఇక హీరో అతగాడి ఫ్రెండ్స్, హీరో ప్రేమ వ్యవహారం ఏదీ కూడా అంత ఎగ్జయిట్‌మెంట్‌గావుండదు. అయితే అలా అని మరీ బోర్‌గా కూడా వుండదు. అలా కూల్‌గా సాగిపోతుందంతే.

అందంగా కనిపించే హీరోయిన్, అందమైన లొకేషన్లు, కలర్‌ఫుల్ చిత్రీకరణ ఇలా అన్నింటినీ అలా చూసేయడం తప్ప, ప్రేక్షకుడు మరీ ఇన్వాల్వ్ అయిపోవడమో, ఎగ్జయిట్ అయిపోవడమో అన్నది పెద్దగా అవసరం పడదు. హీరో ప్రేమను హీరోయిన్ ఇంట్లో చెప్పిన వైనం కూడా ఇలాగే వుంటుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ కూడా సేమ్ టు సేమ్. అక్కడ పెద్దగా మెలోడ్రామా కానీ, కాన్ఫ్లిక్ట్ కానీ వుండదు.

సినిమా ద్వితీయార్థం ఎలా వుండబోతోందో అన్నది ఊహాతీతంగా ఏమీ వుండదు.

పెళ్ళిపద్ధతులు, వాటి పర్యవసానంగా మెటీరియలిస్టిక్ మనిషి ప్రకాష్‌రాజ్ మారడం అన్నది క్లియర్ అని ఊహకు అందుతూనే ఉంటుంది.

మనిషి కాలానికి అనుగుణంగా పరిణామక్రమం చెందాడు. ఆచారాలు, పద్దతులు కూడా అలాగే కాలానికి కొన్ని రాలిపోతాయి. కొన్ని నిలుచుంటాయి. నిజానికి పెళ్ళి అంటే ఊళ్ళో అన్ని కులవృత్తులకు కాస్త ఉపాధి కల్పించే వ్యవహారంగా మనవాళ్ళు డిజైన్ చేశారు. అసలు ఇప్పుడు ఆ కులవృత్తులే మాయం అయ్యాయి. ఇక వాటికోసం డిజైన్ చేసిన పద్ధతులు ఎలా వుంటాయి.

సినిమాలో చూపించిన కొన్ని తంతుల కారణంగా మనిషి మారిపోవడం అన్నది అంతగా కన్విన్సింగ్ లేదు. కానీ అలా కన్విన్స్‌చేయడం కోసమే క్లైమాక్స్‌లో ప్రకాష్‌రాజ్ చేత చిన్నసైజు ఉపన్యాసం ఇప్పించారు. క్లైమాక్స్ విషయంలోనే కాదు, చాలా విషయాల్లో మాటల వివరణే ఎక్కువ వుంది సన్నివేశాల ద్వారా చెప్పడం కన్నా.

ఇలాంటి సమస్య రావడానికి కారణం ఒక్కటే. పెళ్ళితంతులు చూపించడానికి కథ అల్లుకున్నారు తప్ప, కథలో భాగంగా పెళ్ళితంతులు రాలేదు. అదే అసలు మైనస్. అయితే సినిమాకు ప్లస్ పాయింట్లు లేవా అంటే చాలానే వున్నాయి.

సినిమా ఎక్కడా గాడి తప్పలేదు. స్ట్రయిట్ టు నెరేషన్ అన్నట్లుగా వెళ్ళింది. మరీ అతి చేయలేదు. పైపైన తేల్చుకుంటూ వెళ్ళారు తప్ప, మరీ మెలోడ్రామాను బీభత్సంగా చొప్పించేయలేదు. అందువల్ల సినిమా చూసేయగలిగినట్లే వుంటుంది తప్ప, మరీ తీసిపారేసేంత కాదు. సినిమా తొలి సీన్ నుంచి చివరి వరకు కలర్‌ఫుల్‌గా వుండేలా చూసుకున్నారు.

రాశీఖన్నా చాలా గ్లామరస్‌గా వుంది. నితిన్ కూడా బాగున్నాడు. ప్రకాష్‌రాజ్ మినహా మిగిలినవారికి పెద్దగా పాత్రలూ లేవు, నటించే అవకాశమూ లేదు. నితిన్, రాశీఖన్నాలు కూడా కొత్తగా నటించింది ఏమీ లేదు. వారి లుక్స్ మాత్రమే ప్లస్.

ఫస్ట్ హాఫ్‌లో కాస్త తొంగిచూసిన ఫన్ ద్వితీయార్థంలో మిస్ అయింది. మిక్కీ జె మేయర్ సంగీతంలో రెండుమూడు పాటలు బాగున్నాయి. ఒక పాట బాగా లేదు. పైగా రాంగ్‌ప్లేస్‌మెంట్ కూడా అయింది. చాలా డైలాగులు కాస్త ప్రవచనాల్లావున్నా, అదే సమయంలో కాస్త ఆలోచింపచేసేలా కూడా వున్నాయి.

అసలు ఈ సంగతులు అన్నీ అలా వుంచితే ప్రకాష్‌రాజ్ సినిమాలో చేసిన తప్పేమిటి? పెళ్ళికి ముందే విడాకుల పత్రం రాయించుకోవడమా? అసలు దానికి దారితీసిన వైనం సినిమాలో ఎందుకు వదిలేశారు. పెద్ద అమ్మాయి బ్రతుకు అలా అయింది, పెద్ద అల్లుడు ఇబ్బందిపెడుతున్నాడు అనే కదా? రెండో అమ్మాయి కోసం జాగ్రత్త తీసుకున్నది?

ఈ పాయింట్ కన్నా మరేదన్నా పాయింట్‌పై సినిమా కన్ఫ్లిక్ట్ సెట్‌చేసి వుంటే బాగుండేదేమో? అల్లుళ్ళతో సమస్యలు ఎదుర్కొనే ఏ ఆడపిల్ల తండ్రీ ప్రకాష్‌రాజ్ చర్యను తప్పుగా చూడకపోవచ్చు.

అఫ్ కోర్స్ సినిమా కోణం అది కాదు. కేవలం పెళ్ళిని చూపించడంవరకే. అందుకే కథ వీక్‌అయింది. సినిమా డాక్యుమెంటరీ అయింది.

ప్లస్‌పాయింట్స్...
కలర్‌ఫుల్ విజువల్స్, సంగీతం


మైనస్‌పాయింట్స్...
సరైన కథ లేకపోవడం

పంచ్‌లైన్
పెళ్ళి సీడీ వచ్చేసిందే బాలా!

Review

విశ్వరూపం - టూ - బోరింగ్

సాధారణంగా భారీ యాక్షన్ సినిమాలు అంటే రెండుగంటల కోసం నాలుగుగంటల అవుట్‌పుట్ షూట్‌చేస్తారు. అయితే ఎడిటింగ్ అయిన తర్వాత రెండు గంటలు లేదా ఆపైన అవుట్‌పుట్ అలాగే వృధాగా వుండిపోతుంది.



వీటిల్లో కొన్నింటిని సరదాగా డిలీటెడ్ సీన్లు అంటూ విడుదలచేస్తుంటారు.అభిమానులు చూసి సరదాపడతారని. కానీ అలా డిలీటెడ్‌సీన్లు అన్నీ అలా వుంచి, వాటికోసం ఓ థ్రెడ్ అల్లుకుని, కొన్ని సీన్లు అదనంగా షూట్‌చేసి, ఇవీ అవి కలిపేసి, పార్ట్ 2 అని వదిలేస్తే ఎలా వుంటుంది? అచ్చం 'విశ్వరూపం 2' మాదిరిగా వుంటుంది.

ఎప్పుడో ఏళ్ళకిందట 'విశ్వరూపం' సినిమా వచ్చింది. అప్పట్లోనే రెండోభాగం ప్రకటించారు. కానీ ఇదిగో అదిగో అంటూ వాయిదాలుపడుతూ పడుతూ, ఇప్పటికి విడుదలయింది.

కమల్‌హాసన్ సినిమాలమీద, అతని మేకింగ్ మీద ఆసక్తి వున్నవాళ్ళంతా థియేటర్‌కు పరుగులు పెడితే మిగిలేది ఆయాసం తప్ప ఏమీకాదు.

అసలు ఏ ఉద్దేశంతో రెండో భాగం అని అన్నారో? మరోమిషన్ అనుకోవాలో? మొదటి మిషన్ పర్యవసానం అనుకోవాలో? ఇంకా ఏమేమీ అనుకోవాలో అర్థంకాదు. సుదీర్ఘ నిడివితో కూడిన సినిమాను భరించడం కష్టం అని సినిమా విశ్రాంతి వేళకే అర్థం అయిపోతుంది.

'విశ్వరూపం' పార్ట్ వన్‌లో తీవ్రవాదుల్లో కలిసిపోయి, వారిని మట్టుపెట్టిన ఇండియన్ ఏజెంట్ విసామ్ (కమల్‌హాసన్), మిగిలిపోయిన టెర్రరిస్ట్ ఉమర్ ఖురేషి(రాహుల్ బోస్) కోసం వెదుకులాట ప్రారంభిస్తాడు. అదే టైమ్‌లో ఖురేషీ కూడా విసామ్‌ను చంపాలని చూస్తుంటాడు.

చివరకు విసామ్ ఏ విధంగా ఖురేషీని పట్టుకున్నాడన్నది సినిమా. విసామ్ భార్య నిరుపమగా పూజాకుమార్, కొలీగ్‌గా ఆండ్రియా మామూలే.

'విశ్వరూపం 2'సినిమాకు పెద్ద సమస్య స్క్రీన్‌ప్లే. ముఖ్యంగా పార్ట్‌వన్ చూసి బోలెడు ఏళ్ళు అయింది. 2013లో వచ్చిందా సినిమా. ఆ సినిమాలో అప్పుడేం జరిగింది సీన్ టు సీన్ గుర్తుపెట్టుకోవడం కష్టం.

'విశ్వరూపం 2'లో మూడు రకాల సీన్లు కనిపిస్తుంటాయి. ఒకటి 'విశ్వరూపం 2' కోసం ప్రత్యేకంగా చిత్రీకరించినవి.

రెండు'విశ్వరూపం'లో జనం చూసి నవి, మూడు 'విశ్వరూపం'లో చూపించకుండా డిలీట్ చేసి, పార్ట్ 2 కోసం పక్కనపెట్టినవి.

అయితే ఈ మూడూ కలిపి ప్రెజెంట్ చేయడంలో ఇంతా అంతా గందరగోళంకాదు. ఆరంభంలో అంత గజిబిజిగా వుండదు. కానీ రాను రాను విశ్రాంతి దగ్గరకువెళ్తుంటే, అసలు కమల్ తన రెండోపార్ట్‌లో ఏంచెప్పాలనుకుంటున్నాడు. ఏంచేయాలనుకుంటున్నాడు అన్నది క్లారిటీగా అర్థం కాదు.

ముస్లిం అయిన హీరో దేశభక్తుడు. శాస్త్రి అనే పేరు పెట్టుకున్న ఆఫీసర్ దేశద్రోహి.

ఎలా ఆడుతున్నాయి?

- 'గూఢచారి' ఫస్ట్ వీకెండ్ ఓ ఊపు ఊపింది కానీ మండేనాటికి చల్లబడిపోయింది. టోటల్‌గా అయిదారు కోట్లకు మించి షేర్ సాధించేలా కనిపించడంలేదు.
- 'చిలసౌ' మంచి టాక్‌ను, అది కూడా హండ్రెడ్ పర్సెంట్ పాజిటివ్ టాక్‌ను తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు లేవు. హీరో మారివుంటే వేరుగా వుండేదని ట్రేడ్ సర్కిళ్ళ టాక్.
- 'సాక్ష్యం' సినిమా అమ్మకాల మేరకు కలెక్షన్లు ఎలాగూ రావు. కానీ సరైన పెద్ద సినిమా లేకపోవడంతో, షేర్ వస్తోంది. అలా అలా లాభాలు కాకున్నా, నష్టాలు తగ్గిస్తుందని అంచనా.
- 'శ్రీనివాస కళ్యాణం' సినిమా మంచి బజ్ మధ్య విడుదలయింది. కానీ కమర్షియల్ సక్సెస్ అనుమానంగానే వుంది. ◆

రాజకీయాలు చేయకుండా వుంటే టెర్రరిజం ఎప్పుడో అంతమైపోయేది. ఇలాంటి అభిప్రాయాలు కొన్ని మాత్రం అర్థం అవుతాయి. కొన్ని కొన్ని సీన్లు, డైలాగులు, టేకింగ్ బాగానే అనిపిస్తుంది. హాలీవుడ్ ప్రభావం చాలా వుంది అని అర్థం అవుతుంది.

కానీ సినిమా మొత్తం మీద అలాంటి ఫీల్ చాలా తక్కువసార్లు మాత్రమే కలుగుతుంది. ఎక్కువసార్లు కలిగే ఫీలింగ్ ఒక్కటే. అసలు కమల్ ఏం చూపించాలనుకుంటున్నాడు? ఏం చెప్పా లనుకుంటున్నాడు? అన్నదే.

అసలే కథనం అంతా గజిబిజిగా ఒకసారి ముందుకు, మరోసారి వెనక్కు, ఇంకోసారి పక్కకు అన్నట్లు నడుస్తుంటే, ఇది చాలదన్నట్లు, తల్లి (వహీదా రెహమాన్) కొడుకు (కమల్)ల సెంటిమెంట్ సీన్లు ఒకటి.

బాండ్ స్టయిల్ సినిమాలకు అస్సలు సెట్ కానివి. అలాగే కమల్‌హాసన్ స్టయిల్ సరసాలు, ఇద్దరు హీరోయిన్ల ముద్దుల హీరోగా వ్యవహారాలు. ఇవన్నీ కేవలం సినిమాకు దేశీ పోకడలు అద్దేప్రయత్నం తప్ప వేరుకావు.

ముక్కలు ముక్కలుగా కొన్ని సినిమాల టేకింగ్ బాగుంటే బాగుండివుండొచ్చు. లేదా ఒకటి రెండు పొలిటికల్ సెటైర్ డైలాగులు, భలే అని అనిపించితే అనిపించొచ్చు. కానీ ఇదంతా వన్ టు టూ పర్సెంట్ వ్యవహారం మాత్రమే. మిగిలిన సినిమా అంతా అతుకుల బొంత, అయోమయపు సంత.

ఇక ద్వితీయార్థం మొత్తం చూసేసిన తరువాత అర్థం అవుతుంది. దీనికంటే ఫస్ట్‌హాఫ్‌నే బెటర్ అని. అదీ 'విశ్వరూపం 2' స్పెషాలిటీ.

ఇలాంటి సినిమాలో కమల్‌హాసన్ మరీ గొప్పగా అద్భుతంగా చేసింది లేదు. అతగాడు అద్భుతమైన నటన ప్రదర్శించిన సినిమాలు ఎన్నో వున్నాయి. ఈ సినిమాలో కమల్ అలా అలా చేసేశాడు అంతే.

ఆండ్రియా, పూజాకుమార్ మామూలే. పూజాను, ఆండ్రియాను కాస్త గ్లామర్‌టచ్‌కు వాడారు అంతే.


టెక్నికల్‌గా కూడా సినిమా అంతంతమాత్రంగానే వుంది. కొన్ని యాక్షన్ సీన్లు బాగున్నాయి. నేపథ్య సంగీతం ఓకె. పాటలు ఏవీ రిజిస్టర్ కావు.

టోటల్‌గా ఒక్కమాటతో చెప్పాలంటే 'విశ్వరూపం' డిలీట్ సీన్లతో కలిపి కుట్టిన ముక్కల చొక్కాలా వుంటుంది 'విశ్వరూపం 2'

ప్లసపాయింట్స్...
టైటిల్
కమల్

మైనసపాయింట్స్...
అన్నీ... అన్నీ... అన్నీ

పంచ్‌లైన్
విశ్వరూపం డిలీటెడ్ సీన్లు



చివరి రోజుల్లో...

విక్రమ్ బాత్రా (1974-1999)

> "నేను మన జాతీయ జెండాని శత్రుశిబిరంపై ఎగరవేసి అయినా వస్తా లేదా జాతీయ జెండా కప్పబడి వస్తా" ఏదైనా ఆ మువ్వన్నెల పతాకంతోనే నా జీవితం, అంటూ ధైర్యంగా ప్రకటించి వెళ్ళాడు. ఇక అక్కడనుండి మొదలైంది విక్రమ్ బాత్రా సాహసోపేత పోరాటం.

కార్గిల్ విజయ్ దివస్ ప్రతి ఏటా జూలై 26న భారతదేశం జరుపుకునే వీరోచిత దినోత్సవం. స్వతంత్ర భారతదేశం నేటివరకు చేసిన నాలుగు యుద్ధాలలో చిట్టచివరిది. అత్యంత కఠినమైన వాతావరణంలో జరిగినది.

అటువంటి యుద్ధంలో పనిచేసేందుకు సాహసం, శరీర దారుఢ్యం రెండూ కలిగిన యువ అధికారులను ప్రత్యేకంగా ఎంపికచేసి పంపించారు. అలా కార్గిల్‌కి పంపబడిన సైనిక అధికారులలో ఒకడు కెప్టెన్ విక్రమ్ బాత్రా.పాకిస్తానీ సైనికదళాలకు విక్రమ్ అంటే వణుకు. పాకిస్తానీయులు విక్రమ్ బాత్రాకి పెట్టిన మారుపేరు షేర్‌షా (రాజసింహం).

విక్రమ్ బాత్రాది హిమాచల్‌ప్రదేశ్‌లోని పాలంపూర్. తండ్రి స్కూల్ హెడ్మాస్టర్, తల్లి టీచర్. కవల పిల్లల్లో పెద్దవాడు కాబట్టి లవుడి పేరున లవ్ అని ఇంట్లో పిలుచుకునేవారు. స్కూల్ స్థాయిలోని ఆటలలో, చదువులో దిట్ట అనిపించుకున్నాడు.

ఇంటర్మీడియెట్ తర్వాత బి.ఎస్.సి. మెడికల్ సైన్స్ కోర్స్ చండీఘర్‌లో చదివాడు. డిగ్రీ స్టూడెంట్‌గా ఎన్.సి.సి.లో చేరటం విక్రమ్ బాత్రా జీవితాన్ని మార్చింది. రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొన్న ఎన్.సి.సి. క్యాడెట్ అయ్యాడు. అప్పుడే హాంగ్‌కాంగ్‌లోని మర్చెంట్ నేవీలో ఉద్యోగం ఆఫర్ వచ్చింది.

కాని దేశసేవలో తరించాలని ఆ ఉద్యోగంలో చేరలేదు. ఎందుకలా అని ఎవరో అడిగితే "డబ్బే జీవితం కాదు" అని స్పష్టంచేశాడు విక్రమ్ బాత్రా. సైనికదళాలలో చేరటమే లక్ష్యంగా సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పరీక్ష రాసి సెలక్ట్ అయ్యాడు.

1996 సంవత్సరంలో డెహ్రాడూన్‌లో ఇండియన్ మిలటరీ అకాడమీలో శిక్షణకి చేరి 1997కల్లా శిక్షణ ముగించి జమ్మూ కాశ్మీర్ రైఫిల్స్‌లో అధికారిగా చేరాడు విక్రమ్ బాత్రా. అక్కడనుండి యువ సైనికదళాల అధికారులకు ఇచ్చే ప్రతి ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచాడు విక్రమ్ బాత్రా. ప్రత్యేక కమెండో శిక్షణ ముగించాడు విక్రమ్ బాత్రా.

1999 సంవత్సరం ప్రారంభంలో సొంత ఊరు వచ్చినప్పుడు స్నేహితులతో సరదాగా గడుపుతుండగా యుద్ధం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి జాగ్రత్త అని ఒక ఫ్రెండ్ హెచ్చరిస్తే "నేను మన జాతీయ జెండాని శత్రుశిబిరంపై ఎగరవేసి అయినా వస్తా లేదా జాతీయ జెండా కప్పబడి వస్తా" ఏదైనా ఆ మువ్వన్నెల పతాకంతోనే నా జీవితం అంటూ ధైర్యంగా ప్రకటించి వెళ్ళాడు.

సెలవు ముగించి తిరిగి డ్యూటీలో చేరాడు. జూన్ 5న కార్గిల్ యుద్ధం మొదలైంది. కెప్టెన్ విక్రమ్ బాత్రాకి యుద్ధభూమికి రమ్మని కబురు వచ్చింది. మరుసటిరోజుకే తన సైనికులతో ద్రాస్‌కి చేరాడు.

అక్కడినుండి పన్నెండుగంటలు ప్రయాణంచేసి పాకిస్తానీ చేతులనుండి వెనక్కి తీసుకున్న టొలాంగ్ చేరాడు. ఇక అక్కడనుండి మొదలైంది విక్రమ్ బాత్రా సాహసోపేత పోరాటం.

హిమాలయాల్లోని పాయింట్ 5140 అనేది చాలా కీలకం. దానిని మన అధీనంలోకి తెచ్చుకోవాలి. అక్కడ మాటువేసివున్న పాకిస్తానీయులను శిఖరం నుండి తొలగించాలి. నేరుగా వెళితే పైనుండి వచ్చే శత్రుగుళ్ళకు సైనికులు హతమవుతారు.

రెండో మార్గం ఏటవాలుగా కాక నిటారుగా వుంటుంది. అటునుండి సైనికులు వస్తారని పాకిస్తానీయులు ఊహించలేదు. ఆ మార్గం ఎంచుకున్న కెప్టెన్ విక్రమ్ బాత్రా, అతని తోటి ఆఫీసర్ సంజీవ్ జామ్వాల్‌తో "తెల్లవారేసరికి ఆ శిఖరంమీద టీ తాగుతాం చూడండి" అంటూ బయలుదేరారు.

వాగ్దానం చేసినట్టే గబగబా ఎగబాకి పైకి చేరి ఎనిమిదిమంది పాకిస్తానీయులను మట్టుబెట్టి శిఖరం 5140 మీద త్రివర్ణ పతాకం ఎగరవేశారు. అక్కడ నుండి మరింత బలగాలు వచ్చేవరకు ఆ పాయింట్‌ని కాపాడి ఆ తర్వాత తిరిగి బేస్ క్యాంప్‌కి వచ్చారు.

అప్పటికి జూన్ 26 వచ్చింది. ఇక ఇప్పుడు మనం, పట్టుకోవాల్సింది పాయింట్ 4875. దానిమీదకు దాడికి ఎవరిని పంపాలా అని ఆలోచిస్తున్నప్పుడు పైఅధికారులతో "నేను వుండగా మరెవరి గురించిన ఆలోచన ఎందుకు నేనే వెళతా" అంటూ ముందుకొచ్చాడు కెప్టెన్ విక్రమ్ బాత్రా.

కెప్టెన్ విక్రమ్ బాత్రాకి అపజయం అనే మాట నచ్చదు. తాను వెళితే శత్రువు చిత్తవ్వాల్సిందే. అదే జరిగింది. మూడురోజుల్లో శత్రువును పారద్రోలి పాయింట్ 4875ని కూడా చేజిక్కించుకున్నారు.

"ఇప్పటిదాకా నువ్వు మమ్మల్ని ఓడించావు ఇక మేము నిన్ను చంపేస్తాం... ఇన్షాఅల్లా" అని విక్రమ్ బాత్రాని హెచ్చరించారు వైర్‌లెస్‌లో."నేను కాదురా.... మిగిలిన మీ సైనికులు చావుకు సిద్ధంగా వుండండి" అంటూ తిరుగు సందేశం పంపించాడు. శత్రువు ఆ శిఖరం ఒక మూల పొంచి వున్నాడు. ఆ మూల నుండి అతడిని తరిమికొట్టాలి.

జ్వరంగా వుంది. నువ్వు వెళ్ళవద్దని పై అధికారులు చెప్పినా వినకుండా ఆ చీకటిలో శిఖరంపైకి ఎగబాకాడు. శత్రువుకి కనిపించకుండా ఒక రాయి చాటును నక్కి శత్రువు ఫైరింగ్ గన్‌పై హ్యాండ్‌గ్రెనేడ్ విసిరాడు. శత్రు సైనికులు, గన్ పేలిపోయింది. తెల్లవారేలోపు ఆ శిఖరం పట్టుకోవాలి.

అదొక్కటే విక్రమ్‌బాత్రా ఆలోచన. మిగిలిన సైనికులను తన వెంట పైకి రమ్మని, తాను తుపాకీ ఎక్కుపెట్టి ముందుకు దూకాడు. కనిపించిన వాడినల్లా బానెట్‌తో పొడిచి, బంకర్‌లో వున్న మెషిన్ గన్ నుండి మందుగుండు కురిపించేవారిమీద దూకి, కాల్చి చంపాడు అక్కడున్నవారందరినీ. ఆ ప్రదేశం భారత్ స్వాధీనమైంది.

చాలా దూరంనుండి శత్రువులపై ఫైరింగ్ చేస్తున్నాడు. ఆ ఫైరింగ్‌లో కాలు దెబ్బతిన్న మరో అధికారిని రక్షించేందుకు బంకర్ వదిలి రాబోయాడు. కింది స్థాయి సైనికులు మేము వెళతాం, మీరు వద్దని చెప్పినా విక్రమ్ బాత్రా వినలేదు.

మీ అందరికీ పెళ్ళాం,పిల్లలున్నారు.లోపలికిపోండి అని చెప్పి తాను ఒక్కడే వెళ్ళి గాయపడిన సైనికాధికారిని నెమ్మదిగా బంకర్‌లోకి తెస్తుండగా శత్రువు తూటా నేరుగా విక్రమ్ గుండెలో దిగింది.

గాయపడిన ఆ అధికారిని రక్షించి, తాను ప్రాణత్యాగం చేశాడు జూలై 7న. ఆపైన మరో 19 రోజులకు కార్గిల్‌యుద్ధం ముగిసింది.పాతికేళ్ళులేని అటువంటి సైనికుల త్యాగాలవల్లనే మనం భద్రంగావున్నాం.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

ఉత్తమ ప్రశ్న-సమాధానం

❖ జి.సమీర్‌కుమార్, కరీంనగర్
ముందుంది ముసళ్ళ పండగ అని మన పూర్వీకులు ఎందుకన్నారు?
రాచరికాలు పోయి రాజకీయాలు వస్తాయని.

❖ ఎమ్.కృష్ణ, కాకినాడ
అరబ్‌షేక్ నోరు విప్పితే?
పెట్రోల్ వాసన.

❖ కె.నరేష్‌బాబు, వి.వి.పాలెం
సంసారి-సన్యాసి?
చెవులు మూసుకునేవాడు సంసారి, ముక్కు మూసుకునేవాడు సన్యాసి.

❖ వై.ముత్యాలరావు, రాయకుదురు
రోజూ మన కాళ్ళు పట్టుకునేవి?
జోళ్ళు.

❖ ఎల్.వి.మూర్తి, మార్టేరు
కోరికలే గుర్రాలైతే?
చివరకు గాడిదలా చాకిరీ చేస్తూ కూడా బతకాల్సి వస్తుంది.

❖ పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట
ఇప్పటి తారల్ని ఏమనొచ్చు?
నటీ 'మనీ'లు.

❖ టి.వి.రామకృష్ణ, కొత్తపేట
మర్యాదస్తుడైన భర్త?
"శ్రమ ఇస్తున్నాను, ఏం అనుకోకు" అంటూ భార్యని దగ్గరకు తీసుకునేవాడు.


❖ ఎల్.ఆర్.కె.రావు, బరంపురం
చేతులు కాలేదెవరికి?
ఏదైనా చేతకానివారికి.

❖ ఎన్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
'తప్పుచేసేందుకు ముందు ఏంచేస్తే 'మంచిది'?
'తప్పు'కోవడం.

❖ డి.వి.చంద్రశేఖర్, కర్నూలు
రెండో ప్రపంచ యుద్ధం ఎప్పుడు జరిగింది?
మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత.

❖ కె.చిట్టిబాబు, గోపాలపురం
ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఆర్పలేని మంటలు?
కడుపు 'మంట'లు.

ఈ కార్టూన్ మీదే



"పెళ్ళి తర్వాత కూడా నన్ను ఇలాగే ప్రేమిస్తావా గోపీ..." అంది రాధ. "ఆయన ఒప్పుకుంటానంటే నాకేమీ అభ్యంతరం లేదు రాధా"

"నాలో మీకు బాగా ఇష్టమైనదేమిటండీ... నా అందమైన ముఖమా! నా సెక్సీ రూపమా!" అడిగింది భార్య. "ఏమీ లేకున్నా అన్నీ వున్నాయనుకునే నీ ధైర్యమే నాకు ఇష్టమైంది"

స్టార్ హోటల్లో ఒక క్షణం కరెంట్ పోయింది. అక్కడ స్టీవర్డ్ ముద్దుపెట్టుకున్నాడు ఒక కస్టమర్‌ని. ఏమిటీ! ఈ న్యూసెన్సంటూ కోప్పడ్డాడు కస్టమర్.
"క్షమించండి సార్... మీరు అనుకోలేదు... మీ ఆవిడనుకున్నాను" అంటూ వేడుకున్నాడు స్టీవర్డ్.

సర్దార్ హుకుమ్‌సింగ్ లోక్‌సభకు స్పీకర్‌గా వుండేవాడు. ఆయనకు వయసు బాగా పెరిగింది.
ఒకసారి ఒక సభ్యుడు ఆయనను సంబోధిస్తూ రెస్పెక్టెడ్ మేడమ్ అన్నాడు పొరపాటున. "సభలో వున్నవారు నవ్వారు" "ఏం పరవాలేదు... అసలు వయసు దాటింది... ఇప్పుడు సార్ అన్నా మేడమ్ అన్నా పెద్దతేడా లేదని" హుకుమ్‌సింగ్ అనేసరికి లోక్‌సభలో మరోసారి నవ్వులతో నిండిపోయింది.

తమిళనాడు తొలి కాంగ్రెసేతర సి.ఎమ్. అన్నాదురై. ఆయన ఒక దేవదాసి పుత్రుడు. తండ్రి ఎవరో తెలియదు. రాజకీయ ప్రారంభదశలో తండ్రి ఎవరో తెలియని విషయం ఎత్తిచూపి ఎద్దేవాచేసేవారు.
అందుకే అన్నాదురై "అది మీ దృష్టి లోపం... మీరు కమలంకిందున్న బురదను చూసే మనుషులు... మీలాంటివారికి కమలంవంటి నేను కనిపించను" అనేసరికి ఆ విమర్శలు ఆగిపోయాయి.

B హ్యాపీ

కొత్తగా ఉద్యోగంలో చేరిన కంప్యూటర్ ఆపరేటర్ ఉదయంనుండి సాయంత్రంవరకు పనిచేయటం చూసిన బాస్ అతడిని మెచ్చుకుందామని "ఏం చేశావు ఇప్పటివరకు" అని అడిగాడు.
"ఈ కంప్యూటర్ కీబోర్డులో అక్షరాలన్నీ అడ్డదిడ్డంగా వున్నాయి సార్... అందుకే వాటిని పీకి ఎ, బి, సి, డిలు వరుసగా అమర్చాను"

సినిమా హాల్ నిండుగావుంది.సినిమాలహాలులో ఒక ప్రేక్షకుడు ఒకటే దగ్గుతున్నాడు. దాంతో పక్క వాళ్ళకు విసుగు, కోపం వచ్చాయి.
అందులో ఒకరు "ఏం నీ దగ్గర కర్చీఫ్ లేదా" అని అడిగాడు. "వుంది కాని నేను ఎవరికి ఇవ్వను" అంటూ మళ్ళీ దగ్గటంలో మునిగిపోయాడు.

అబ్రహాం లింకన్ పెళ్ళికొడుకుగా ముస్తాబై చర్చికి బయలుదేరాడు.
మధ్యలో ఎదురైన కుర్రాడు ఒకడు "ఎక్కడికి సార్ వెళుతున్నారు" అని అడిగితే "నరకానికి" అంటూ నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

అవకాశం కోసం ఎదురుచూస్తూ కూర్చొనవద్దు. నేటి అవకాశమే మహత్తరమైనది.


Glenmark
PERFORMANCE IS AS MUCH SWEATING IT OUT AS NOT SWEATING EVEN A BIT.
candid Activ
Sweat Control Talc
EXPERT ANTIPERSPIRANT
Dermatologically tested
100g
INDIA'S 1ST ANTIPERSPIRANT TALC*
ANTI-SWEAT
ANTI-BODY ODOR
ANTI-ITCHING
ANTI-SORENESS
INTRODUCING CANDID ACTIV
THE EXPERT ANTIPERSPIRANT TALC
Created with a superior performance formula to keep sweat at bay, Candid Activ gives your skin refreshing dry comfort, so that your confidence always soars and your performance never limits. Making sure you focus on all the activities you indulge in, regularly.
candid Activ
BBDO INDIA
*Body talc with antiperspirant agent

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2018-20

